27-11Pg1exHMNWJQE:Layout 1 11/27/22 12:06 AM Page 1

నాలెడ్జ్ గది
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
27-11-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 297, పేజీలు : 10+6 వెల : 8.00

**వచ్చే బడ్జెట్‌లో 400 వందే భారత్ రైళ్లు**

**మహిళలపై రామ్‌దేవ్‌బాబా వివాదాస్పద వ్యాఖ్యలు** 5లో

# రాజ్యాంగ స్ఫూర్తితో 'సంక్షేమం'



రాజ్యాంగ దినోత్సవంలో ప్రసంగిస్తున్న సిఎం జగన్

## ● అందరికి క్రమశిక్షణ నేర్పే మార్గదర్శి రాజ్యాంగం: సిఎం జగన్ ● రాష్ట్రంలో రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో 50% మహిళలకే ● వచ్చే ఏప్రిల్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగం స్ఫూర్తితోనే రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని సిఎం జగన్ అన్నారు. ప్రజాస్వామ్యం,సామ్యవాద చరిత్రలోనే అత్యంత ఘనమైనది బాబాసాహేబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అన్నారు.అందరికి క్రమ శిక్షణను నేర్పే మార్గదర్శి రాజ్యాంగమన్నారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన ఈ వేడుకల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సీఎం జగన్ నివాళులర్పించారు.గవర్నర్ బిశ్వభూషణ్ సీఎం జగన్‌లతో సహా ఈకార్యక్రమానికి హాజరైన వారందరితో తామంతా అహరహం రాజ్యాంగ పరిరక్షణకు త్రికరణశుద్ధితో కృషిచేస్తామని ముక్తకంఠంతో ప్రమాణం చేయించారు.అనంతరం.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ 80 దేశాల రాజ్యాంగాలను అధ్యయనంచేసి మన రాజ్యాంగం రూపొందించారన్నారు. "భారత రాజ్యాంగం ఎంతో గొప్పది, అందరికి క్రమశిక్షణ నేర్పే రూల్‌బుక్ రాజ్యాంగం" అన్నారు. "అందరికి రాజ్యాంగదినోత్సవ శుభాకాంక్షలు, అనేక కులాలు,మతాలతో మిళితమైంది మన దేశమన్నారు. 72ఏళ్లుగా ఈ రాజ్యాంగం సామాజిక వర్గాల చరిత్రను తిరగరాసిందని సిఎం జగన్ అన్నారు.19వేలకుపైగా వేర్వేరు భాషలు, కులాలు, ప్రాంతాలు కలిగిన దేశానికి రాజ్యాంగం నియామావళి పుస్తకంగా మారిందన్నారు.సామాజిక ప్రతీకగా మన రాజ్యాంగం నిలుస్తోందన్నారు.
దేశం మారడటానికి ప్రపంచంతో పోటీ పడటానికి రాజ్యాంగం రచించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగమే మనసంఘం సంస్కర్త అన్నారు. రాజ్యాంగం అణగారిన వర్గాలకు అండగా నిలిచిందన్నారు.రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ అంజలి ఘటిస్తున్నామన్నారు.
2023 ఏప్రిల్‌లో విజయవాడలో 125 అడుగుల బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నామన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.ఈ క్రమంలో 30లక్షల మందికి పేదలకు నివేశన స్థలాలు,ఇళ్ళు ఇస్తున్నామన్నారు.రాజధాపి ప్రాంతంలో పేదలకు ఇళ్ల ఇస్తామంటే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని కొన్ని రాజకీయ వర్గాలు వాదిస్తున్నాయన్నారు. ఇటువంటి రాజ్యాంగ వ్యతిరేక శక్తులు పేద విద్యార్థులకు ఆదునిక విద్య వద్దనే రీతిలో వ్యవహరిస్తున్నాయన్నారు.పేద వర్గాలకు చెందిన విద్యార్థులకుఆంగ్లమాధ్యమం అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. అయితే ≫2



శ్రీహరికోట నుంచి నిప్పులు చెరుగుతూ నింగికి దూసుకెళ్తున్న పిఎస్ఎల్వి సి-54 రాకెట్

## రెండు వేర్వేరు కక్ష్యల్లో 9 ఉపగ్రహాలు

### పిఎస్ఎల్వి సి-54 రాకెట్ ప్రయోగం సక్సెస్

### షార్‌లో రెండు గంటలు పైగా ఉత్కంఠ

### ఇఒఎస్ 06 ఉపగ్రహంతో సముద్రాలపై అధ్యయనం

### ఇక అంతరిక్షం నుంచి చేపల సమూహం గుర్తింపు

### భూటాన్ శాట్‌తో బలపడిన బంధం

### ఇస్రో అంతరిక్ష విజ్ఞానంలో కొత్త అధ్యాయం : ప్రధాని మోడీ

పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట

అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాలు ఎన్నెన్నో జరుగుతున్నప్పటికీ శనివారం మధ్యాహ్నం ఇస్రో ఒక సరికొత్త చరిత్ర సృష్టించింది. పిఎస్ఎల్వి సి-54 రాకెట్ అంతరిక్షంలో ప్రవేశించిన తర్వాత ఒక పెద్ద ఉపగ్రహాన్ని క్షేమంగా కక్ష్యలో జారవిడిచి మళ్లీ దిశను మార్చుకొని కిందికి దిగి ఎనిమిది చిన్న ఉపగ్రహాలను వేరే కక్ష్యలోకి చేర్చింది. దీనితో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఎటువంటి సంక్లిష్టమైన ప్రయోగం అయినా సక్సెస్ సాధించి తీరుతామన్న నమ్మకాన్ని రెట్టింపు చేసుకున్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ఈ ప్రయోగ విజయం తర్వాత మన అంతరిక్ష విజ్ఞానంలో కొత్త అధ్యాయం మొదలైందని సగర్వంగా ట్వీట్ చేశారు. శనివారం శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్‌సెంటర్ (షార్) నుంచి నాలుగు దశల నిర్మాణం కలిగిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 56వ రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి శాస్త్రవేత్తలు ముందుగా ప్రకటించినట్లుగానే సరగ్గా 11.56 గంటలకు ఈ రాకెట్ తొమ్మిది ఉపగ్రహాలతో నిప్పులు చెరుగుతూ నింగికి ఎగిసింది. అక్కడికి అతి దగ్గరలో వీక్షకుల గ్యాలరీలో పదివేల మందికి పైగా చప్పట్లు కేరింతలతో ఈ రాకెట్ ప్రయోగాన్ని తిలకించారు. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో భారత శాస్త్రవేత్తలతో పాటు కమర్షియల్ ఉపగ్రహాల రూపకర్తలు, భూటాన్ దేశానికి చెందిన ప్రతినిధులు, ఆ దేశమంత్రి ఉన్నారు. సాధారణంగా పిఎస్ఎల్వి రాకెట్ ప్రయోగాలంటే ≫2

## భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ప్రామాణికం

### -గవర్నర్ హరిచందన్



అంబేద్కర్‌కు నివాళిని అర్పిస్తున్న గవర్నర్ హరిచందన్

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత ప్రామాణిక విలువలు కలిగిన అత్యుత్తమ రాజ్యాంగం భారతదేశానికి ఉందని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ప్రపంచంలో చెక్కు చెదరని ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశం ఇతర దేశాలతో చక్కటి దౌత్య సంబంధాలను కలిగి ఉన్నాయన్నారు. రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితోనే ప్రధాని నరేంద్ర మోడీ అత్యంత సాహసోపేతంగా ప్రపంచ యుద్ధాన్ని నియంత్రించారన్నారు. రష్యా,ఉక్రెయిన్ దేశాల నడుమ జరుగుతున్న యుద్ధాన్ని ఇతర దేశాలు భాగస్వామ్యం కాకుండా నియంత్రించగలిగారన్నారు. రష్యా మనకు సుదీర్ఘకాలం నుంచి మిత్రదేశంగా ఉందని,చైనా ప్రతికూల ఆలోచనలతో ఉందన్నారు.అయినప్పటికి ప్రధాని మోడీ తటస్థగా వ్యవహరించారన్నారు. సంక్షోభ ≫2



శనివారం సుప్రీంకోర్టులో జరిగిన రాజ్యాంగ దినోత్సవంలో ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న సిజెఐ చంద్రచూడ్

## ప్రాథమిక విధులు మరవొద్దు

### రాజ్యాంగ దినోత్సవ సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశం మరింత ఉన్నతశిఖరాలకు ఎదగాలంటే పౌరులు తమ ప్రాథమిక విధులను నిర్వర్తించడం ప్రథమ కర్తవ్యంగా భావించాలని పేర్కొన్నారు. భారత్ శతాబ్ది స్వాతంత్ర్య వేడుకలవైపు పయనిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కుల కర్తవ్య విదినిర్వహణను విస్మరించకూడదన్నారు. రాజ్యాంగదినోత్సవం సందర్భంగా సుప్రీంకోర్టులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ నేడు మొత్తంప్రపంచమే భారత్ వైపుచూస్తోందని, దేశంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమంతోపాటు సత్వర అభివృద్ధి, ఆర్థిక వృద్ధికి ప్రపంచ దేశాలు ఆకర్షితులవుతున్నాయన్నారు. మహాత్మాగాంధీ సూచించిన సూత్రాలను గుర్తుచేస్తూ రాజ్యాంగంప్రసాదించిన ప్రాథమిక హక్కులతో తమ బాధ్యతలను చిత్తశుద్ధితో ప్రతి పౌరుడు నిర్వర్తించాలని మరింత అంకితభావంతో వ్యవహరించాలని సూచించారు. అది ఒక వ్యక్తి అయినా లేక సంస్థ అయినా సరే మన విదులు మనకు తొలి ప్రాధాన్యంగా ఉండాలన్నారు. ప్రస్తుతం ≫2

## కొత్త సిఎస్‌గా అరమణే!

**విజయవాడ, నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన ప్రధాన కార్యదర్శిగా గిరిధర్ అరమణే పేరు తెరమీదకు వచ్చింది.1988 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం రక్షణశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారుజ ఈ మేరకు గిరిధర్‌ను రిలీవ్ చేయాలని కేంద్రానికి లేఖ రాసినట్లు సమాచారం.ఇప్పటికే శనివారం సీఎంతో జగన్ గిరిధర్ అరమణ బేటీ అయ్యారు.రక్షణ శాఖ కార్యదర్శిగా ప్రస్తుతం పనిచేస్తున్న దిశలో ఆయన సమావేశానికి సంబంధించి వచ్చిన కథనాలకు ≫2

## 6511 పోలీసు ఉద్యోగాల భర్తీ

### హోంగార్డులకు కేటగిరీల వారీగా 5 నుంచి 25% రిజర్వేషన్లు

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలీస్‌శాఖలో భారీగా ఉద్యోగాలను భర్తీ చేయనున్నది.ఇందుకు సిఎం జగన్ అనుమతిని ఇచ్చారు.ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి జగన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రచరిత్రలో తొలిసారిగా పోలీసు నియామకాల్లో హోంగార్డులకు రిజర్వేషన్లు కల్పించారు. సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్),ఎపీఎస్పీ, ఎస్ఏఆర్‌సీపీఎల్,కానిస్టేబుళ్ల పోస్టుల ఎంపికలో వారికి రిజర్వేషన్ కల్పించారు. అంతేకాకుండా పోలీసుశాఖల కమ్యూనికేషన్లు, ఫిట్టర్- ఎలక్ట్రీషియన్, మెకానిక్స్, డ్రైవర్ పోస్టుల నియామకాల్లోను రిజర్వేషన్లు కల్పించారు.ఈ రిజర్వేషన్లు పురుష,మహిళా హోంగార్డులకు వర్తిస్తాయి. ఆయా కేటగిరిలను అనుసరించి 5 నుంచి 25శాతం వరకు రిజర్వేషన్లు హోంగార్డులకు వర్తిస్తాయి. రాష్ట్రంలోని 6,511 పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు ముఖ్యమంత్రి జగన్ హోంశాఖ అధికారుల సమావేశంలో ప్రకటించారు. నియామక ప్రక్రియను త్వరగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఒకటి.రెండు రోజుల్లో దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు హోంశాఖ వర్గాలు తెలిపాయి. పోలీసు పోస్టుల భర్తీ కోసం డిసెంబర్‌లో దరఖాస్తుల స్వీకరించి, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాత పరీక్ష, ఫిజికల్ టెస్టులు నిర్వహించనున్నట్లు ≫2



శనివారం మధ్యప్రదేశ్‌లో పాదయాత్రచేస్తూ ఒలింపిక్స్ మెడలిస్ట్ బాక్సర్ విజేందర్ సింగ్‌తో కలిసి మీసం మెలేస్తున్న రాహుల్ గాంధీ

## మీసం మెలేసిన రాహుల్ 2లో

## త్వరలో 10 పోర్టుల రాష్ట్రంగా ఎపి: విజయసాయి

**విశాఖపట్నం, నవంబరు 26, ప్రభాతవార్త:** పారిశ్రామిక ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. దేశంలో అత్యధిక ఎగుమతి, దిగుమతులు నిర్వహించే 10 పోర్టులు ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీర ప్రాంత అభివృద్ధి, పోర్టుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టిసారించడం ద్వారా ఈ ఘనత సాధ్యపడిందని అన్నారు.

**ఎపి సిఎం ఎంఎస్ యాప్‌తో పట్టణాల్లో రోడ్డుసమస్యలకు చెక్**

పట్టణాభివృద్ధిశాఖకు సంబంధించి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే లక్ష్యంతో నిర్మాణాత్మక వ్యవస్థ ఏర్పాటుపై జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పారదర్శకత, సాంకేతికతకు పెద్దపీట వేసే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇందుకోసం ఏపీ సీఎం ఎంఎస్ పేరిట ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తోందని అన్నారు. ఈయాప్ ద్వారా నగరాలు, పట్టణాల్లో రోడ్డు సంబంధిత సమస్యలపై ప్రజలు ఫోటో తీసి అప్లోడ్ చేయగానే నిర్థిష్ట వ్యవధిలోగా మరమ్మతులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటుందని ≫2

## ఏదీ బ్రహ్మోత్సవ 'బహుమానం'!

### నెలన్నర రోజులు దాటినా ఉలుకూపలుకు లేని టిటిడి

### ఉద్యోగులకు చెల్లింపులపై రకరకాల అపోహాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు బ్రహ్మదేవుడే స్వయంగా కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామికి జరిపించే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు తరలి వచ్చే అశేషభక్తజనానికి చిన్నపాటి అసౌకర్యం, ఇబ్బంది తలెత్తకుండా సౌకర్యాలు కల్పించడంలో టిటిడి యంత్రాంగం(ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది) అహర్నిశలు సేవలందిస్తారు. ఈ బ్రహ్మోత్సవాల రోజుల్లో ఆలయంలో మూలవిరాట్టుదర్శనంతో బాటు మాఢవీధుల్లో రోజుకు రెండు వాహనసేవలను వీక్షించేలా సకల సౌకర్యాలు కల్పించడంలో ఉద్యోగుల పాత్ర కీలకం. సంవత్సరంలో అన్ని రోజులు, ప్రత్యేక పర్వదినాల్లో సేవలందించడం ఒక ఎత్తయితే బ్రహ్మోత్సవాలు జరిగే ఆ తొమ్మిదిరోజులు భక్తులకు అందించే సేవలు మరో బాధ్యతతో కూడుకుంటాయి. అంతటి విశిష్టత ఉన్న ఆ రోజుల్లో రాత్రి,పగలుకష్టించి సేవలందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే బహుమానం ప్రకటించడం ఆనవాయితీ. ఐదారుదశాబ్ధాలనుంచి బ్రహ్మోత్సవ బహుమానాన్ని ఉద్యోగులకు టిటిడి యాజమాన్యం చెల్లిస్తుంది. ఇలా తిరుమల తిరుపతితోబాటు పరిసరాల్లోని ఆలయాల్లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికీ ఈ బహుమానం వేతనంతోబాటు చెల్లిస్తారు. ఇదీ ఏటా జరిగే తంతు. అయితే గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా బ్రహ్మోత్సవాలు మాఢవీధుల్లో నిర్వహించకపోవడం, స్వామివారి ఆదాయానికి భారీగా గండిపడటంతో బహుమానం చెల్లించలేకపోయింది. ఈ ఏడాది తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య గత తొమ్మిదినెలలుగా అనూహ్యంగా రెట్టింపుకావడం, భక్తులు ముడుపులుగా చెల్లించే కానుకల హుండీ ఆదాయం దాదాపు వెయ్యికోట్ల రూపాయలపైమాటగానే చేకూరింది.
ఈ నేపధ్యంలో గత అక్టోబర్ 5వతేదీ తిరుమలలో వెంకన్న బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా విజయవంతంగా ముగిశాయి. ఆ తరువాత బ్రహ్మోత్సవ బహుమానం టిటిడి యాజమాన్యం ప్రకటించాల్సి ఉంది. అయితే ఈ ఏడాది ఉద్యోగ సంఘాల్లో బ్రహ్మోత్సవ బహుమానంపై అపోహాలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు అధికారుల తీరుతో తిరుమలకొండపై బ్రహ్మోత్సవాలు జరిగాయని, కొండపై భక్తులకు సేవలందించిన ఉద్యోగులు, సిబ్బందికి ≫2

## ఆరుగురు ఐఎఎస్ అధికారుల బదిలీ

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తాజా ఆరుగురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేసింది.శనివారం ఆ మేరకు ఉత్తర్వులను జారీ చేసింది.ఎస్,తేజ్‌భరత్‌ను తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టరుగా బదిలీ చేసింది. చామకూరి శ్రీధర్‌కు సీసీఎల్ఏలో విజిలెన్స్ జాయింట్ సెక్రటరి పోస్టింగ్ ఇచ్చింది.అపరాజితసింగ్‌ను కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించింది. మహేష్‌కుమార్‌ను పంచాయతీరాజ్ శాఖ అదనపు కమీషనర్‌గా బదిలీ చేసింది.
టీ. నిశాంతిను నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించింది. ఎన్,మౌర్యను సాధారణ పరిపాలన శాఖ రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



రాకెట్ ప్రయోగ విజయం తర్వాత షార్‌లో శాస్త్రవేత్తల విజయ దరహాసం

# రాజ్యాంగ స్ఫూర్తితో 'సంక్షేమం'

≫కొన్ని రాజకీయపక్షాలు ఈ అంశాన్ని వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఈ నయా అంటరానితనం నుంచి విద్యార్థులకు సీబీఎస్ఈ అమలు చేస్తున్నామన్నారు. సంస్కరణల ద్వారా అసమానతలు, అహంకారం, పెత్తందారితనంపై దండయాత్ర చేస్తున్న ప్రభుత్వం తమదన్నారు. మహిళల ఆర్థిక సామాజిక అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. గ్రామ స్వరాజ్యానికి రూపకల్పన చేసిన ప్రభుత్వం మనదన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో మార్పులుతీసుకొచ్చామన్నారు. గ్రామ సచివాయాలు, వాలంటీర్ల వ్యవస్థను అమలు చేస్తున్న తొలి రాష్ట్రం అన్నారు. ఎపి, నామినేటేడ్ పదవులు, పనుల్లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలకు 50 శాతం ఇస్తున్న ప్రభుత్వం మనదేనన్నారు. అక్కా చెల్లిమ్మల పేర్లతోనే ఇళ్ల పట్టాలు ఇస్తున్నామన్నారు. అభివృద్ధి అనేక సంక్షేమ పథకాలతో తారతమ్యాలను తొలిగించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మంత్రి మండలిలో 70శాతం బీసీలు, ఎస్సీలు. ఎస్టీలు. మైనార్టీలేనన్నారు. శాసనసభా స్పీకరుగా బీసీని, మండలి చైర్మన్‌గా ఎస్సీని, మండలి డిప్యూటీ చైర్మన్‌గా మైనార్టీ వ్యక్తిని నియమించామన్నారు. రాష్ట్రంలోని ప్రజలంతా వర్గాలకు అతీతంగా అభ్యున్నతిని సాధించాలనే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. అంబేద్కర్ ఆశించిన రీతిలో పేదరిక నిర్మూలనను కీలక లక్ష్యంగా స్వీకరించామన్నారు. ప్రతి కుటుంబానికి ఇళ్ళుఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ మహనీయుడు ఆశయాలకు అనుగుణంగా మహిళలు, విద్యా సామాజిక రంగాల్లో అభ్యున్నతిని సాధించడానికి వీలుగా పలుచర్యలు చేపట్టామన్నారు. స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామానికి, రాజ్యాంగానికి సమానత్వాని ఆచరణలో అర్థం చెపుతూ రాష్ట్ర అభివృద్ధిపథంతో ముందడుగు వేస్తున్నామని సగర్వంగా చెబుతున్నామని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రాజ్యాంగం పట్ల అపారగౌరవంతో మూడేళ్ల తమ పరిపాలనలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా అన్ని వర్గాలకు సమన్యాయం చేసేవిధంగా ముందుకు సాగుతున్నామన్నారు. వ్యవసాయరంగానికి 1.27లక్షకోట్లుకుపైగా వ్యయం చేస్తున్నామన్నారు. మూడేళ్లన్నర ఏళ్లలో గ్రామ సచివాలయాల్లోగాని, ఇతర ప్రభుత్వరంగ సంస్థల్లోగాని భారీగా శాశ్వత ఉద్యోగాలను ఇచ్చామన్నారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో భారీగా ఉద్యోగాలను అందించామన్నారు. తమ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు పాలన, ఆర్థికస్వాలంబన, సామాజిక రంగాల్లో అండగా నిలుస్తున్నామన్నారు. తమ మంత్రి మండలిలో 72శాతంఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. హక్కులు అందరికి సమానంగా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. హకులు, వాటి అమలు మధ్య తేడాలను రూపుమాపాలని చర్యలు చేపట్టామన్నారు. రేపు అనేది ప్రతి ఒక్కరికి భవిష్యత్తుపై భరోసా ఇవ్వాలన్నారు. అనేక కారణాలతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని, వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని కోరుకున్నారన్నారు. న్యాయబద్ధంగా రావాల్సిన వాటా రావాలని కోరుకున్నారన్నారు. అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా మరింత అభివృద్ధిని కోరుకున్నారు. గత ప్రభుత్వ బకాయిలన్ని చిరునవ్వుతో మెసామన్నారు. స్వాతంత్ర్యం ప్రాణవాయువులాంటిదని మహాత్మాగాంధీ గాంధీజీ తెలిపారన్నారు. అది ముమ్మాటికి నిజమన్నారు. మన స్వేచ్ఛను, రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగం చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు. పేదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగులేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలు మరింతగా అభివృద్ధి చెందాలన్నారు.

# 9 ఉపగ్రహాలు

≫భారత శాస్త్రవేత్తలకు సక్సెస్ సాధించడం అలవాటైన పని. అయితే ఈ సారి ఈ రాకెట్ ప్రయోగంలో సరికొత్త మార్గం ఎంచుకున్నారు.

**రెండు వేర్వేరు కక్ష్యలలో..**

పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ మోసుకెళ్లిన మన భారతీయ భూ పరిశీలన ఉపగ్రహం 1117 కిలోల బరువు ఉన్న ఇఓఎస్-06 మొదట ఒక కక్ష్యలో ప్రవేశించింది. ఈ రాకెట్ ప్రయోగం అప్పటికే సగానికి మించి విజయవంతమైనట్లు లెక్క. సముద్ర అధ్యయనాల కోసం ఇస్రో రూపొందించిన ఓషన్ శాట్ తరహా ఉపగ్రహం కక్ష్యలో చేరడంతో మొదటిసారి హర్షధ్వానాలు మిన్నంటాయి. అప్పుడే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు మిషన్ డైరెక్టర్ ఎస్ఆర్ బిజు, శాటిలైట్ డైరెక్టర్ టి.సెల్వీలు మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచే మాట్లాడి ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. ఈ రాకెట్ మన ఉపగ్రహాన్ని 17 నిమిషాల 21 సెకన్లలో నిర్ణీత భూ నిర్ణీత సూర్యానువర్తన ధ్రువ కక్ష్యలోకి విడిచిపెట్టింది. అప్పటికి భూమికి 742 కిలోమీటర్ల దూరంలో ఈ దృశ్యం చోటుచేసుకుంది. రాకెట్‌లో అమర్చిన శక్తివంతమైన వ్యవస్థలు మన ఉపగ్రహం విడిపోయే దృశ్యాలను స్పష్టంగా చిత్రీకరించింది. అయితే ఆ తర్వాతే అసలు పరీక్ష మొదలైంది. రాకెట్ వేగాన్ని నియంత్రిస్తూ వేరే దశకు మార్చి కిందికి రప్పించడం ఈ ప్రక్రియ. అప్పటికి మూడు దశలు ముగించుకొని కేవలం నాల్గవ ద్రవ ఇంధన దశ హీట్‌షీల్డ్‌లో మిగిలిన ఎనిమిది ఉపగ్రహాలు మాత్రం ఉన్నాయి. శాస్త్రవేత్తలు సైతం ఊపిరి బిగబట్టి ఈ ప్రయోగాన్ని వీక్షించారు. క్రమేణా విజయతీరాల వైపు రాకెట్‌లోని నాల్గవ దశ శాస్త్రవేత్తల లక్ష్యం మేరకు నడిచింది. ఈ దశలో ట్రస్ట్ ఫైరింగ్ మోటార్ల వల్ల ఇది సాధ్యమైంది. ఈ క్రమంలో ఆర్బిట్‌లను మార్పు చేస్తూ స్టార్ట్.. స్టాప్‌లు సరిచేసుకుంటూ రాకెట్‌ను భూకేంద్రాల నుంచే నడిపించారు. మొదట ధ్రువ స్పేస్ వారు రూపొందించిన అతి చిన్న ఉపగ్రహం థైబోల్ట్ భూమికి 516 కిలోమీటర్ల దూరంలోని సూర్యాను వర్తన ధ్రువకక్ష్యలో ప్రవేశించింది. ఆ తర్వాత వెంటవెంటనే మన రాకెట్ నుంచి యూఎస్ఏ స్పేస్ ఫ్లైట్ వారు ప్రయోగించిన ఆస్ట్రోక్యాస్ట్ ఉపగ్రహాలు నాలుగు వరుసగా కక్ష్యలో చేరాయి. అనంతరం ఫిక్సెల్ ఇండియా వారు రూపొందించిన ఆనంద్ ఉపగ్రహం శాస్త్రవేత్తల లక్ష్యాన్ని చేరుకొని కక్ష్యకు చేరడంతో ఇస్రోలో ఆనందం తొణికిసలాడింది. ఇక మిగిలిన ఇండో భూటాన్ ఉపగ్రహం ఐఎన్ఎస్ 2బి మీద అందరి కళ్లూ కేంద్రీకృతమయ్యాయి. రెండు దేశాల శాస్త్రవేత్తలు ఆసక్తిగా ఎదురు చూశారు. యూఆర్‌రావు స్పేస్ సెంటర్లో భూటాన్ శాస్త్రవేత్తలు, ఇస్రో శాస్త్రవేత్తలు కలిసి సంయుక్తంగా రూపొందించిన ఐఎన్ఎస్ 2బి ఉపగ్రహం భూమికి 528 కిలోమీటర్లదూరంలో క్షేమంగా విడిపోయింది. ఈ దృశ్యాలు కూడా ఇస్రో చిత్రీకరించింది. అప్పటికి రాకెట్ ప్రయోగం జరిగి 125 నిమిషాలు సమయం తీసుకుంది.

**ప్రధానితో పాటు పలువురి అభినందనలు**

పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ ప్రయోగ విజయంతో ప్రధాని నరేంద్రమోదీతో పాటు పలువురు ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. ఇటువంటి ప్రయోగాలు మరిన్ని విజయవంతంగా జరపాలని ఆకాంక్షించారు. ఈ రాకెట్ ప్రయోగం తర్వాత కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జయశంకర్ కొత్తఢిల్లీ నుంచి శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతూ మాట్లాడారు. భూటాన్ దేశపు విదేశీ కమ్యూనికేషన్ల శాఖ మంత్రి థైమాదోన్యన్ వాంగ్డి మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి మాట్లాడుతూ తమ కోసం ఒక ఉపగ్రహాన్ని రూపొందించి ప్రయోగించిన భారత ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. రెండేళ్ల నుంచి ఈ ఉపగ్రహ తయారీలో పాలుపంచుకుంటున్నామని తెలిపారు. 2019లో మోడీ భూటాన్ వచ్చినప్పుడు తమకు ఇచ్చిన హామీ మేరకు ఉపగ్రహాన్ని తయారు చేసి ప్రయోగించారని, ఇది తమ దేశంలోని భూపరిశీలనకు ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. అనంతరం ఇస్రోఛైర్మన్ ఎస్.సోమనాథ్ మాట్లాడుతూ ఈ ప్రయోగం ఇస్రోలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపిందని చెప్పారు. ఇందుకు సహకరించిన భారత ప్రభుత్వానికి కృతజనతలు తెలిపారు. మొత్తం తొమ్మిది ఉపగ్రహాలు కూడా ఖచ్చితమైన కక్ష్యలలో చేరి బాగా పనిచేస్తున్నాయని చెప్పారు. సోలార్ ప్యానళ్లు విచ్చుకొని శాటిలైట్ల పనితీరు భూకేంద్రాలకు అందినట్లు చెప్పారు. ధ్రువ స్పేస్ ఫిక్సెల్ ఇండియా వారితో పాటు స్పేస్ ఫ్లైట్ వారు కూడా ఆయా ప్రాంతాల నుంచి ఉపగ్రహాల పనితీరును తెలుసుకొని ఆనందం వ్యక్తపరిచారు.

# ప్రామాణికం

≫పరిస్థితుల్లో సైతం రష్యా, ఉక్రెయిన్ దేశాల అధ్యక్షులతో ఆయన మాట్లాడగలిగారన్నారు. యుద్ధానికి దూరంగా భారత్‌దేశం తటస్థవైఖరితో ఉందన్నారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏపీ ప్రభుత్వం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సిఎం జగన్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ స్ఫూర్తిదాయక ప్రసంగం చేస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు తలమానికంగా నిలిచిందన్నారు. పౌరుల హక్కులు నిర్భయంగా నిర్భీతీగా నిజాయితీగా నిలద్రొక్కునేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు. స్వేచ్ఛగా భావ ప్రకటనను చేసుకునే అంశాలను వెల్లడించారు. 70దశకంలో దేశంలో చోటు చేసుకున్న జయప్రకాశ్‌నారాయణ ప్రజా స్వామిక ఉద్యమం, జనతా పార్టీ నేతృత్వంలో మొర్జాజీదేశాయ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం వంటి ప్రజాస్వామిక వ్యవస్థలోని మార్పులను గవర్నర్ హరిచందన్ తన ప్రసంగంలో ప్రస్తావించారు.



శనివారం కాశ్మీర్‌లో ఇగవర్నెన్స్‌పై జరిగిన సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జితేంద్రసింగ్

# ఏదీ బ్రహ్మోత్సవ 'బహుమానం'!

≫మాత్రమే బహుమానం చెల్లిస్తే బావుంటుందనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ తీవ్రంగా చర్చజరుగుతున్నట్లు చెబుతున్నారు. కానీ బ్రహ్మోత్సవాలు తిరుమలకే పరిమితంకాదని, తిరుపతిలోనూ ఉద్యోగులు పలు రకాలుగా ప్రణాళికప్రకారం విధులు నిర్వహిస్తారనేది ఉద్యోగ సంఘాల నాయకులు చెబుతున్నారు. ఈ నేపధ్యంలో టిటిడిలో ఇదివరకు ఎలాంటి ఆనవాయితీ అమలుచేశారో అదే ప్రకారం బ్రహ్మోత్సవ బహుమానం చెల్లించాలనే వాదన వినిపిస్తున్నారు.

**బహుమానంపై తర్జనభర్జనలు!**

సాధారణంగా ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే టిటిడి యాజమాన్యం బహుమానంపై ఓ ప్రకటన చేస్తుంది. అయితే ఈ ఏడాది నెలన్నరరోజులుపైగానే కావస్తున్నా ఇప్పటి వరకు బ్రహ్మోత్సవ బహుమానం చెల్లింపుపై ప్రకటన వెలువరించకపోవడం వెనుక అపోహలు వ్యక్తమవుతున్నాయి. టిటిడిలో ప్రస్తుతం 6,500 మంది వరకు శాశ్వత ఉద్యోగులు, సిబ్బంది, 12వేలమంది వరకు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉన్నారు. శాశ్వత ఉద్యోగులకు 16వేల రూపాయలు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి 8వేల రూపాయలు బహుమానం చెల్లిస్తారు. అయితే ఇప్పటికే బ్రహ్మోత్సవ బహుమానం మంజూరు విషయంపై టిటిడి ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు కన్వీనర్లు గోల్కొండ వెంకటేశం, జి.వెంకటరమణారెడ్డి, జె.భాస్కర్, ఎం.ప్రసాదరావు, ఎస్.కల్పన, ఎం.నాగార్జున తదితరులు ఏకంగా టిటిడి పాలకమండలి చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కలసి విజ్ఞప్తి చేశారు. టిటిడిలో తిరుమల, తిరుపతిలో ఉన్న ఉద్యోగులందరికీ బహుమానం వర్తింపజేయాలని కోరారు. దీనిపై ఛైర్మన్ సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

అయితే త్వరగా బ్రహ్మోత్సవ బహుమానం ప్రకటన చేసి అపోహాలు తొలగించాలని కోరుతున్నారు. ఇప్పటికే టిటిడి ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు బ్రహ్మోత్సవ కానుకగా ఒక పెద్ద లడ్డు, ఒక వడ కూడా అందించారు.

## వారం - వర్జ్యం

**27-11-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తె అనూరాధ
చవితి రా.08-13; పూర్వాషాఢ సా.04-47
వర్జ్యం రా.01-08 ల 02-48
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:26/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 479679
2nd Prize Rs.7000/- 77639
3rd Prize Rs.3500/-
15605 18185 28375 34344 43732
45168 63808 65614 82104 89621
4th Prize Rs.200/-
1171 2424 2575 2809 3646 5219 5263
5734 8753 9977
5th Prize Rs.100/-
1838 2254 3138 5154 6133 6355 6435
8240 8624 9442
6th Prize Rs.50/-
0127 1253 2455 4603 6314 7067 8581
0137 1284 3191 4640 6365 7072 8582
0327 1594 3315 4659 6391 7254 8603
0340 1688 3516 4685 6483 7307 8632
0498 1703 3553 4864 6547 7348 8734
0615 1727 3582 5129 6550 7556 8820
0653 1834 3602 5169 6571 7684 8968
0662 1894 3708 5651 6671 7939 9176
0780 1903 3878 5683 6722 8229 9431
0838 1918 4294 5749 6725 8440 9847
0947 2089 4411 5811 6791 8445
0957 2188 4412 5865 6803 8492
1008 2265 4489 5964 6815 8498
1098 2290 4511 6056 6821 8521
1247 2388 4588 6170 7036 8531

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 637887
2nd Prize Rs.7000/- 27111
3rd Prize Rs.3500/-
23602 27489 31824 33084 38440
47966 48159 63152 71965 89509
4th Prize Rs.200/-
0540 1257 2338 3959 4602 5661 5981
7209 8227 9457
5th Prize Rs.100/-
1840 2272 2358 4074 6688 6946 7563
7923 8950 9196
6th Prize Rs.50/-
0302 2242 3590 4549 6171 7917 8868
0424 2315 3683 4735 6210 8082 8951
0630 2385 3725 5048 6235 8137 9099
0684 2404 3761 5049 6478 8173 9106
0728 2446 3811 5133 6608 8265 9116
0983 2464 3891 5243 6722 8302 9305
1098 2624 3921 5616 6724 8367 9378
1212 2854 3980 5655 7053 8395 9461
1358 2932 4022 5845 7272 8496 9513
1365 2966 4153 5856 7319 8509 9618
1473 3104 4278 5862 7332 8616
1585 3271 4297 6009 7519 8639
1820 3318 4304 6044 7795 8732
1882 3422 4478 6076 7838 8750
2232 3562 4506 6079 7844 8846

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:26/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 372846
2nd Prize Rs.7000/- 22207
3rd Prize Rs.3500/-
22506 22690 38875 41860 51833
64686 71545 71838 84029 87104
4th Prize Rs.200/-
2167 2611 2689 3430 3435 3596 4108
4518 6808 7372
5th Prize Rs.100/-
1090 1395 2015 2079 4394 5248 6996
8151 8414 9307
6th Prize Rs.50/-
0186 2236 3720 4772 6731 7738 9195
0292 2357 3787 5336 6801 7755 9219
0838 2465 3838 5392 6864 7775 9306
1030 2536 3904 5395 6913 7812 9346
1095 2647 3967 5591 6988 7829 9488
1208 2730 3978 5644 7035 8075 9539
1211 2745 3994 5651 7085 8209 9774
1273 2823 4228 5677 7154 8260 9899
1407 2847 4257 5823 7181 8416 9904
1409 2956 4275 6006 7195 8754 9990
1548 2971 4364 6055 7344 8827
1699 2999 4529 6168 7360 8838
1940 3089 4536 6181 7492 8954
2062 3275 4568 6530 7587 9060
2078 3625 4753 6713 7717 9073

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 578392
2nd Prize Rs.7000/- 25325
3rd Prize Rs.3500/-
00683 04943 05724 19834 20435
25768 30710 35453 37163 45902
4th Prize Rs.200/-
0192 0476 0643 1787 2652 4042 5574
5799 6031 6725
5th Prize Rs.100/-
0940 0971 1031 4590 5526 5779 6732
9136 9350 9913
6th Prize Rs.50/-
0065 0887 2551 4029 5828 7434 8788
0135 0924 2639 4082 5859 7546 8958
0196 0996 2676 4257 6009 7580 8993
0370 1001 2686 4514 6011 7671 9213
0407 1283 3031 4645 6147 7714 9384
0516 1317 3037 4648 6205 7751 9600
0522 1421 3039 4687 6447 7905 9685
0550 1462 3231 4892 6661 7974 9784
0583 1484 3320 5023 6687 8086 9889
0641 1592 3423 5098 6778 8258 9964
0665 1646 3588 5100 7039 8409
0731 1753 3646 5436 7074 8436
0736 2258 3667 5533 7079 8473
0811 2434 3728 5537 7145 8598
0821 2484 4022 5661 7425 8688

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:26/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 585624
2nd Prize Rs.7000/- 65011
3rd Prize Rs.3500/-
02729 03240 09909 09979 38688
50486 63552 82162 87159 97630
4th Prize Rs.200/-
2611 3201 5569 6040 6986 7012 8140
8603 9091 9172
5th Prize Rs.100/-
0531 1177 2244 2796 4734 5801 6226
6849 8604 9476
6th Prize Rs.50/-
0266 1936 3716 4955 6210 7476 9240
0347 2081 3722 5125 6222 7608 9284
0386 2347 3791 5132 6373 7621 9286
0478 2544 3845 5305 6392 7624 9439
0584 2591 3943 5362 6538 7869 9470
0706 2829 4080 5391 6811 7870 9495
0907 2832 4120 5616 6826 8357 9535
0991 3079 4381 5754 6968 8528 9634
1049 3165 4474 5782 7034 8649 9680
1285 3355 4520 5837 7068 8847 9978
1520 3364 4552 5856 7104 8865
1584 3433 4553 5929 7297 9015
1591 3472 4765 5937 7399 9033
1863 3523 4813 6006 7400 9082
1883 3607 4929 6087 7415 9181

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 417685
2nd Prize Rs.7000/- 29930
3rd Prize Rs.3500/-
10996 19466 25055 38200 47693
66045 73323 84070 96919 97831
4th Prize Rs.200/-
0027 0931 1582 2305 4598 6285 6331
6710 6967 8314
5th Prize Rs.100/-
0573 3095 3622 5833 6411 6476 7264
7687 7821 9684
6th Prize Rs.50/-
0035 1091 2943 4863 6008 7835 9293
0134 1376 2946 4990 6026 7908 9413
0235 1592 3165 5062 6189 7987 9482
0273 1671 3307 5277 6306 8029 9495
0284 1694 3336 5309 6405 8140 9828
0405 1824 3343 5329 6483 8212 9843
0431 2025 3455 5359 6869 8278 9856
0541 2145 3532 5430 6901 8393 9861
0610 2149 4035 5515 7085 8464 9872
0622 2297 4109 5581 7122 8583 9961
0662 2388 4341 5727 7422 8602
0813 2605 4510 5737 7470 8616
0987 2852 4571 5942 7494 8709
1019 2856 4714 5969 7765 8949
1034 2860 4841 5974 7804 8978

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:26/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 748306
2nd Prize Rs.7000/- 04910
3rd Prize Rs.3500/-
04885 16052 33053 38451 45904
48979 64923 68098 76679 90356
4th Prize Rs.200/-
0906 1984 2925 4396 5969 6315 6447
6502 6979 9026
5th Prize Rs.100/-
1863 2248 3856 4173 4178 4739 5994
7701 8675 9710
6th Prize Rs.50/-
0073 1098 2024 3469 5479 7649 9202
0116 1134 2101 3480 5558 7748 9203
0124 1155 2268 3542 5631 7762 9336
0143 1179 2475 3569 5922 7818 9361
0239 1182 2479 3714 6098 7847 9516
0261 1201 2555 3872 6177 8023 9518
0350 1206 2576 4228 6234 8039 9520
0400 1370 2664 4291 6374 8204 9640
0586 1508 2693 4371 6477 8407 9655
0602 1668 2757 5003 6498 8414 9945
0604 1704 2918 5205 7103 8438
0641 1824 3078 5238 7299 8460
0713 1913 3121 5323 7387 8461
0794 1962 3129 5343 7522 8531
0943 2021 3224 5436 7625 8628

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 925777
2nd Prize Rs.7000/- 97901
3rd Prize Rs.3500/-
00828 04403 17869 19327 38719
39378 61833 68637 86290 96504
4th Prize Rs.200/-
1133 2360 2805 3199 3617 3913 5538
7222 7373 7614
5th Prize Rs.100/-
0013 0685 1197 2222 4745 5330 7339
8244 9425 9620
6th Prize Rs.50/-
0097 2402 3215 4939 5832 7375 8699
0245 2429 3237 4975 6057 7591 8880
0403 2494 3518 5008 6077 7628 8944
0497 2495 3647 5099 6080 7677 9193
0615 2510 3694 5168 6260 7684 9316
0632 2550 3911 5211 6268 7814 9479
0786 2669 4043 5282 6367 7846 9546
0794 2900 4160 5292 6369 7862 9800
0890 2949 4172 5301 6476 8052 9807
1054 2951 4259 5385 6525 8194 9871
1264 3050 4343 5450 6655 8198
1273 3129 4422 5525 6668 8205
1429 3158 4577 5689 6700 8228
2000 3159 4602 5753 7212 8381
2393 3184 4652 5799 7365 8603

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:26/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 523992
2nd Prize Rs.7000/- 55688
3rd Prize Rs.3500/-
04396 25810 30665 42387 43268
44693 47259 51614 52586 73659
4th Prize Rs.200/-
0482 1684 2986 4048 5330 5576 5956
8332 8718 8823
5th Prize Rs.100/-
0257 0951 1861 2464 3075 5670 6959
8887 9709 9832
6th Prize Rs.50/-
0039 1552 2826 5006 6477 8010 9210
0040 1637 2940 5013 6604 8064 9494
0058 1932 3305 5025 6621 8129 9542
0067 2062 3444 5071 6627 8174 9570
0249 2075 3803 5076 6736 8229 9571
0540 2131 3886 5235 6770 8418 9606
0629 2167 3890 5431 6868 8512 9720
0660 2258 3910 5456 6930 8621 9803
1086 2348 4077 5544 7059 8630 9900
1106 2360 4130 5681 7203 8634 9972
1168 2439 4293 6121 7307 8698
1265 2466 4314 6162 7484 8831
1443 2500 4804 6239 7655 9076
1487 2623 4891 6293 7922 9168
1549 2806 4900 6305 7970 9199

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 137241
2nd Prize Rs.7000/- 47849
3rd Prize Rs.3500/-
22963 24437 49210 57183 59526
65640 74559 83511 89449 98702
4th Prize Rs.200/-
1930 2869 4429 4590 4859 5398 5459
7528 8733 9798
5th Prize Rs.100/-
0345 2255 3001 3852 4514 5639 6291
7916 9228 9835
6th Prize Rs.50/-
0076 1413 2925 4415 5773 7552 8730
0139 1432 2966 4460 5781 7738 8777
0436 1434 3027 4564 5911 7794 8905
0578 1709 3135 4687 5936 7813 9201
0654 1768 3425 4715 5993 7946 9208
0680 1906 3528 4927 6014 7949 9318
0744 1919 3544 4938 6394 7964 9439
0914 1979 3700 5016 6604 8100 9664
0919 2102 3759 5127 6664 8121 9763
0973 2121 3769 5181 6756 8133 9999
1043 2344 3990 5267 6852 8271
1059 2422 4011 5309 6908 8297
1084 2851 4073 5435 6921 8329
1343 2862 4307 5496 7331 8413
1361 2866 4370 5541 7518 8553

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:26/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 859718
2nd Prize Rs.7000/- 61901
3rd Prize Rs.3500/-
15588 26438 37321 48813 59395
61111 72301 83245 83862 94133
4th Prize Rs.200/-
1240 2884 3434 3792 3962 4932 5152
5582 5719 6857
5th Prize Rs.100/-
3129 3999 4061 5223 7098 7696 8962
9124 9188 9588
6th Prize Rs.50/-
0390 1608 3043 4321 5587 6668 8942
0447 1664 3079 4436 5676 6750 9049
0450 1694 3165 4687 5704 6753 9059
0605 1706 3198 4729 5713 6971 9189
0621 1860 3220 4732 5767 7593 9324
0623 1931 3266 4823 6023 7782 9427
0659 2315 3326 4842 6092 7928 9531
0681 2323 3356 4918 6190 7965 9704
0686 2492 3515 5024 6282 8030 9967
0773 2494 3574 5047 6294 8039 9969
0783 2531 3676 5144 6338 8249
0852 2656 3782 5163 6535 8435
1103 2697 3816 5234 6541 8479
1268 2718 4136 5462 6545 8595
1362 2840 4311 5487 6580 8731

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 647859
2nd Prize Rs.7000/- 71192
3rd Prize Rs.3500/-
14512 25875 36504 47231 58250
69176 69796 71865 82781 93434
4th Prize Rs.200/-
0226 0355 4671 5389 5853 6346 6526
7471 7799 9946
5th Prize Rs.100/-
0332 1626 2656 2719 5051 6194 6275
6754 8424 8854
6th Prize Rs.50/-
0081 1370 2901 4089 5422 6585 8464
0109 1510 3206 4269 5633 6663 8587
0219 1688 3216 4295 5739 7253 8769
0345 1727 3245 4361 5766 7333 8969
0391 1824 3266 4411 5780 7366 9110
0417 1849 3316 4445 5837 7616 9556
0502 1853 3392 4470 5916 7727 9584
0509 1916 3454 4472 6084 7734 9674
0658 1920 3492 4558 6090 7903 9720
0795 1981 3502 4808 6168 7967 9910
0838 2138 3620 4814 6172 8048
1097 2386 3721 4895 6278 8065
1127 2569 3799 4962 6279 8183
1270 2592 3812 5073 6438 8231
1331 2877 3938 5228 6564 8352

# మీసం మెలేసిన రాహుల్

## జోడో యాత్రలో సరదా ఇన్నింగ్స్

భోపాల్, నవంబరు 26: కన్యాకుమారినుంచి కాశ్మీర్‌వరకూ ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడోయాత్రకు ప్రజలనుంచి విశేష ఆదరణ లభిస్తోంది. దీనికితోడు రాహుల్ కూడా విభిన్న శైలిని ప్రదర్శిస్తూ అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్నారు. ప్రార్థనా మందిరాల్లో పూజలు, మఠాధిపతుల ఆశీస్సులు వంటివి తీసుకోవడంతోపాటు ప్రతిచోటా మీడియాతో ముచ్చటిస్తూ తనదైన శైలిలో వ్యాఖ్యలుచేస్తూ జోడోయాత్రకు ప్రాచుర్యం పెంచారు. యాత్ర ప్రారంభంనుంచి రాహుల్ గాంధీ వార్తల్లో నిలుస్తున్నారు. స్థానిక ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తోంది. యాత్రకు సంబంధించి ఏదో ఒక వీడియో వైరల్ అవుతూ వస్తోంది. కొత్తగా ఇపుడు మధ్యప్రదేశ్‌లో పర్యటించిన రాహుల్ మీసాలు మెలేయడం కనిపించింది. ఈ వీడియో ఇపుడు నెట్‌లో చక్కర్లు కొడుతోంది. ఒలింపిక్స్ మెడలిస్టు బాక్సర్, కాంగ్రెస్‌నేత విజేందర్‌సింగ్ ఆయాత్రలో పాల్గొన్నారు. అదేసమయంలో ఇద్దరూ తమతమ మీసాలు తిప్పారు. హర్యాన్వీస్టైల్‌లో తమ మీసాలు తిప్పారు. అంతేకాదు బాక్సింగ్ పంచ్ ఇస్తునట్లు కూడా ఫోజు ఇచ్చారు. ఈ విడియోను కాంగ్రెస్ పార్టీ తన ట్విట్టర్ హ్యాండిల్‌పై పోస్టుచేసింది. రాహుల్ గాంధీ విజేందర్‌సింగ్‌తోపాటు ప్రియాక కూడా పక్కనే కనిపిస్తుంది హర్యానాలోని భివానిజిల్లాకు చెందిన విజేందర్‌సింగ్‌గత లోక్‌సభ ఎన్నికల్లో దక్షిణ ఢిల్లీసీటునుంచి పోటీచేసి ఓటమిచెందారు. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో రజతపతకం గెలిచాడు. జోడోయాత్ర చేపడుతున్న రాహుల్ గాంధీగడ్డం మీసాలు పెంచుతున్న విషయంతెలిసిందే. ఇప్పటికే ఆయన వేషధారణపై బిజెపినేతలు పలువిమర్శలు ఛలోక్తులు చేస్తున్నారు. అసోం సిఎం హిమంతశర్మ రాహుల్‌గాంధీని చూస్తే సద్దాం హుస్సేన్ కనిపిస్తున్నారని ఎద్దేవాచేసిన సంగతి తెలిసిందే.

# కొత్త సిఎస్‌గా అరమణే!

≫ భిన్నంగా ఆయన కాబోయే ఏపీ సిఎస్ అవుతున్నారనే వార్తలు బలీయంగా ప్రచారంలోకి వచ్చారు. మొదట ఈ పదవికి మున్సిపల్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మిని నియమిస్తారనుకున్నారు. అయితే అనారోగ్య కారణాలు, అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే ఆమె పదవి విరమణ చేయాల్సివుంది. జవహర్‌రెడ్డి విషయంలో అనారోగ్య సమస్య లేకున్నా, పదవి విరమణ గడువు దగ్గరగా ఉందంటున్నారర. ఈ సమస్య జవహర్‌కు ఎదురవుతున్న దృష్ట్యా సీఎం జగన్ గిరిధర్ అరమణే ప్రతిపాదనపై ఉన్నట్లు సమాచారం

# త్వరలో 10 పోర్టుల రాష్ట్రంగా ఎపి

≫ అన్నారు. నెల రోజుల్లో ఏపీ సీఎం ఎంఎస్ యాప్ అందుబాటులోకి రానుందన్నారు. రాజాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు శనివారం దేశ ప్రజలందరూ గుర్తు చేసుకున్నారని, ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా కోనసీమ జిల్లాకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుపెట్టి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆ మహనీయునిపై ఉన్నగౌరవాన్ని చాటిచెప్పిందని గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా చిన్న పిల్లల్లో రోజు రోజుకీ పెరుగుతున్న మీజిల్స్ వ్యాధి కేసులు ఆందోళన కలిగించే అంశమని విజయసాయిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు వైద్య నిపుణులతో టీంలు, కమాండ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.

# పోలీసు ఉద్యోగాల భర్తీ

≫ సమాచారం. అభ్యర్థులు పూర్తి వివరాలకు హెచ్‌టిటిపిఎస్://పిఎస్‌సి.ఎపి.జిఓవి.ఐఎన్/ వెబ్‌సైట్ చూడవచ్చునని అధికార వర్గాలు తెలిపాయి. పోలీసుశాఖలో 387 సివిల్ ఎస్ఐ పోస్టులు, 96 ఏపీఎస్పీ ఎస్ఐ పోస్టులు, 3508 సివిల్ కానిస్టేబుల్ పోస్టులు, 2520 ఏపీఎస్పీ కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తారు. ఎస్ఐ పోస్టులకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత అర్హతగా ఉంటుంది. కానిస్టేబుల్ పోస్టులకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులవ్వాలన్నారు.

# ప్రాథమిక విధులు మరవొద్దు

≫ ఆజాదికా అమృత్‌కాల్ నడుస్తోందని, ఈ పవిత్రసమయంలోనే మన విధులను మనం అంకితభావంతో నిర్వర్తించాలని కోరారు. అదేసమయంలో మోడీ 26/11 ముంబయి ఉగ్రదాడుల్లో అసువులు బాసిన వారిని స్మరించుకున్నారు. 2008లో రాజ్యాంగ దినోత్సవం రోజున మనం ఈ దుర్ఘటనను చవిచూసామని, ఉగ్రమూకల దాడిలో విలువైన ప్రాణాలు పోగొట్టుకున్నారని, సైనికవీరులు అమరులయ్యారన్నారు. రాజ్యాంగ దినోత్సవం రోజున మనం ఆ విషాదాన్ని అనుభవించామన్నారు. సుప్రీం కోర్టులోశనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కొన్ని కొత్త కార్యాచరణను కూడా ప్రారంభించారు. ఇకోర్టుప్రాజెక్టులతో కక్షిదారులు, న్యాయవాదులకు సేవలందించే కొత్తప్రాజెక్టును అమలుచేసారు. అంతేకాకుండా వర్చువల్ జస్టిస్‌బుక్ జస్ట్ఐఎస్ మొబైల్‌యాప్ 2.0, డిజిటల్‌కోర్టు, ఎస్3వాస్ వెబ్‌సైట్లను కూడా ప్రారంభించారు.

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ ఖర్చులు అధికం. సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

**వృషభం:** చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరు. వాహన యోగం.

**మిథునం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. శుభ వార్తలు వింటారు. గృహ ప్రాప్తి.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. కుటుంబంలో కలతలకు ఆస్కారం.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. ఉద్యోగులకు స్థాన చలనం. వివాదాలు తీరుతాయి.

**కన్య:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. చిరకాల కోరిక తీరుతుంది.

**తుల:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి చేసుకుంటారు. ధన యోగం.

**మకరం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలవుతాయి. ప్రయాణం లాభిస్తుంది.

**కుంభం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** గృహ రుణాలు మంజూరు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
64.50కోట్లు
మరణాలు-66.33 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 347
మరణాలు - 3

**తెలంగాణలో**

తాజా కేసులు- 14
మృతులు -0

27-11Pg3exHMNWJQE:Layout 1 11/27/22 12:00 AM Page 1



# 25 రోజులకు వందకోట్లు దాటిన వెంకన్న ఆదాయం

## కానుకల రూపంలో రూ.104.98కోట్లు రికార్డు

**పి.పద్మనాభమ్ /తిరుమల**

కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి అశేషసంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో, అందుకు రెట్టింపుగా మొక్కుబడుల రూపంలో హుండీ కానుకలు అనూహ్యంగా రికార్డుస్థాయిలో చేకూరుతోంది. ఏనెలకానెల హుండీ ఆదాయం 120-140కోట్ల రూపాయలపైమాటగానే లభిస్తోంది. తాజాగా ప్రస్తుత నవంబర్‌నెలలో గడచిన 25రోజుల హుండీ ఆదాయం 104.98కోట్లు రూపాయలు చేకూరింది. 17లక్షలమంది పైగా భక్తులు వెంకన్నను దర్శించుకున్నట్లు టిటిడి వర్గాల గణాంకాలు. రానున్నఐదురోజులకు కూడా సుమారుగా 25కోట్ల రూపాయల వరకు హుండీకి ఆదాయం లభించే అవకాశం ఉందని అంచనా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవమ్, సప్తగిరీశుడు శ్రీవేంకటేశ్వరుని పలు రకాల దర్శనాలతో సంతృప్తికరంగా దివ్యమంగళరూపాన్ని వీక్షిస్తున్నారు.రోజువారీగా సరాసరి 80వేలమంది



వరకు భక్తులు దర్శించుకొంటుండటంతో ,వడ్డీకాసులవానికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. గత జులైనెలలో హుండీ కానుకలు ద్వారా 139.45 కోట్లు రూపాయలు, ఆగస్టునెలలో 140.14కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. సెప్టెంబర్‌లో 122.19కోట్లు రూపాయలు హుండీ ద్వారా రాగా, అక్టోబర్‌లో కానుకల ద్వారా హుండీ ఆదాయం 122.19కోట్లు రూపాయలు లభించింది. ఇలా ప్రతినెల నెలా హుండీ ఆదాయం రికార్డుస్థాయిలో రెట్టింపవుతోంది.

ఈనెలలో స్వామివారి హుండీకిలభించిన ఆదాయం పరిశీలిస్తే ఈనెల 5వతేదీ 82,604మంది భక్తులకు దేవుని దర్శనం కల్పించగా, కానుకల రూపంలో హుండీకి 5.57కోట్లు రూపాయలు లభించింది. 21న 5.22కోట్లు రూపాయలు, 23న 4.68కోట్లు, 18న 4.53కోట్లు, 14న 4.77కోట్లు, 13న 4.85కోట్లు, 11న 4.66కోట్లు, 19న 4.90కోట్లు 7వతేదీ4.52కోట్లు రూపాయలు ఇలా వరుసగా రోజువారీగా సరాసరి 4కోట్లు రూపాయలు దాటింది. కరోనా వైరస్ ముగిసిన తరువాత ఇదివరకు తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే నమోదుకాని హుండీ ఆదాయం గడచిన ఎనిమి దినెలలుగా అత్యధికంగా రెట్టింపవుతోంది. ప్రస్తుతం నవంబర్‌నెలలో 25రోజుల హుండీ ఆదాయమే 104.98కోట్లరూపాయలు చేరుకోవడం రికార్డుగా టిటిడి వర్గాలు పేర్కొంటున్నాయి. సరాసరిగా తిరుమలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య 25లక్షలమంది వరకు ఉంటున్నారు. లక్షలాదిమంది భక్తులు దర్శనానంతరం సమర్పించుకుంటున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది. టిటిడి వర్గాలు అంచనా వేయని రీతిలో నెలనెలా 120-140కోట్ల రూపాయలు పైగానే వెంకన్నకు హుండీ ఆదాయం చేకూరుతుండటంతో 2022-23 వార్షిక బడ్జెట్ మార్పులు (అంచనావేసింది 2,800కోట్ల వరకు) ఉంటుందని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక బడ్జెట్ అంచనాలు 3400కోట్లు రూపాయల వరకు రూపొందించే సూచనలు కనిపిస్తున్నాయి. ఒక్క హుండీద్వారానే ఆదాయం 1500కోట్లు రూపాయలు వరకు చేరుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. గత ఏడునెలల్లో దాదాపు వెయ్యికోట్లు రూపాయలు పైగానే హుండీద్వారా వెంకన్నకు ఆదాయం చేకూరడం విశేషం.



రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణేకు వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందిస్తున్న సిఎం జగన్

## సిఎం జగన్‌ను కలిసిన రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణే

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణే (ఎపీ క్యాడర్ ఐఏఎస్) శనివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఆయనకు సిఎం జగన్ సాదర పూర్వకంగా స్వాగతం పలికారు. ఆయనను ఘనంగా సత్కరించి, శ్రీవెంకటేశ్వరస్వామి ప్రతిమను ప్రభుత్వ పక్షాన అందజేసారు.అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ శాఖకు సంబంధించిన పలు ప్రాజెక్టులపై ఇరువురి నడమ కొద్ది సేపు చర్చ జరిగింది. రక్షణ ప్రాజెక్టులకు ప్రభుత్వ సహకరిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మరిన్ని ప్రాజెక్ట్‌ల ఏర్పాటుకు అవకాశాలున్నట్లు తెలిపారు.కేంద్రంకు రక్షణ ప్రాజెక్ట్‌ల విషయంలో తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని సిఎం జగన్ గిరిధర్ అరమణేకు తెలిపారు.కేంద్రం నుంచి రాష్ట్రానికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని sంద్ర రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణే తెలిపారు.

ముఖ్యమంత్రితో సమావేశం అనంతరం కేంద్ర రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణ వెళ్లారు. అక్కడ జరిగిన ఎన్‌సిసి పునిత్ సాగర్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని డిఫెన్స్ రంగానికి సంబంధించిన పలు అంశాలపై మార్గదర్శనం చేసారు.ఆ రంగంలో అనుసరించిన విధానాలు తదితరంశాలు తెలిపారు.



## కొండపై ట్రా(టా)ఫిక్!

### భక్తులు నడచివెళ్లలేని అవాంతరాలు

**తిరుమల, నవంబరు 26, ప్రభాతవార్తప్రతినిధి:** రోజువారీగా లక్షమంది వరకు భక్తులు వస్తున్న తిరుమలకొండపై ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో భక్తులు నడచివెళ్లలేని పరిస్థితిలో వాహనాలు రోడ్డుపైనే ఆగిపోతూ ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. శనివారం మధ్యాహ్నం వరాహస్వామి అతిథిగృహాల ప్రాంతంలో భక్తులను కొండపై స్థానిక క్షేత్రాల సందర్శన, అవసరాల నిమిత్తం మరోచోటుకు తీసుకెళ్లేందుకు పలువురు ట్యాక్సీడ్రైవర్లు తమ వాహనాలను వరాహస్వామి విశ్రాంతి గృహాల ప్రాంతంలో ఆపివేశారు. దీంతో భారీగా వాహనాలు బారులుతీరి నిలచిపోయాయి. సుమారు 20నిమిషాలుపైగా భక్తులు కూడా ఇబ్బందిపడ్డారు. తిరుమలలో పెళ్లిళ్ల సీజన్ కావడం, భక్తులు, పెళ్లి బృందాలు చేరుకోవడంతో ట్యాక్సీ వాహనదారుల అవగాహనలోపంతో కష్టాలు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు కొండపై పలు ముఖ్యప్రాంతాల్లో నిలబడి నియంత్రించాలని భక్తులు కోరుతున్నారు.

# భూటాన్‌తో బలపడిన భారత్ బంధం

### భూటాన్ శాట్ ప్రయోగ విజయంలో కీరోల్ మనదే: ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), నవంబరు 26 ప్రభాతవార్త:** ఆసియా దేశాల్లో మనకు అతి సమీపంలో ఉన్న భూటాన్ దేశంతో సన్నిహిత సంబంధాలు ఒక్క ఉపగ్రహంతో బలపడ్డాయి. శనివారం మధ్యాహ్నం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ భూటాన్ శాట్ ఉపగ్రహాన్ని పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ ద్వారా విజయవంతంగా కక్ష్యలోకి చేర్చింది. ఐఎన్ఎస్ 2బి పేరుతో 18.28 కిలోల బరువు ఉన్న ఈ శాటిలైట్‌ను యుఆర్‌రావు స్పేస్‌సెంటర్ శాస్త్రవేత్తలు బెంగుళూరులో నిర్మించారు. భూటాన్‌కు చెందిన పలువురు శాస్త్రవేత్తలు ఈ రాకెట్ నిర్మాణంలో పాలుపంచుకున్నారు. గతంలో భూటాన్ స్వయంగా ఉపగ్రహాన్ని తయారు చేసి ప్రయోగించుకున్న దాఖలాల్లేవు. కేవలం భారతదేశం మొదటిసారి ఆసియా శాట్ ప్రయోగించినప్పుడు అందరితో కలిపి భూటాన్ కూడా ఆ ఉపగ్రహ సేవలు అందుకుంది. అయితే 2019 ఆగస్టులో భారత ప్రధాని నరేంద్ర మోడీ భూటాన్ పర్యటనలో వారికి ఒక ఉపగ్రహాన్ని తయారు చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు భూటాన్‌కు చెందిన డిఐటిటి విభాగపు శాస్త్రవేత్తలు మన ఇస్రోతో కలిసి ఉపగ్రహాన్ని తయారు చేసి శ్రీహరికోట నుంచి ప్రయోగించేలా ఏర్పాట్లు మొదలయ్యాయి.

అయితే ఇంతలోనే రెండేళ్ల పాటు కరోనా ఇబ్బందులు ఎదురయ్యాయి. వాటిని అధిగమించి ఇస్రో ఈ శాటిలైట్‌ను రూపొందించి శనివారం విజయవంతంగా ప్రయోగించింది. భూటాన్ దేశానికి చెందిన సమాచార శాఖ మంత్రి ఖైమాడోన్యన్ వాంగ్డీ, ఆ దేశానికి చెందిన అంబాసిడర్ (ఆర్‌బిసి



షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

న్యూఢిల్లీ) నామ్‌గేల్, ఇతర శాస్త్రవేత్తలు, భూటాన్ అధికారులు షార్ కేంద్రానికి వచ్చి ఈ ప్రయోగ సన్నాహాలలో పాల్గొన్నారు. శనివారం వీరంతా ఒకరినొకరు అభినందించుకున్నారు. ఇండియా, భూటాన్ శాటిలైట్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఇస్రోకు చెందిన రవిచంద్రబాబు వ్యవహరించారు. మిషన్ డైరెక్టర్‌గా ఎస్ఆర్ బిజు ఉండగా, మన దేశీయ ఉపగ్రహం ఇఓఎస్ 06కు శాటిలైట్ డైరెక్టర్‌గా టి.సెల్వి వ్యవహరించారు. ఇదిలావుంటే భూటాన్ శాట్‌తో పాటు శనివారం విజయవంతంగా కక్ష్యలో చేరిన 1117 కిలోల బరువు ఉన్న మన ఇఓఎస్ 06 శాటిలైట్‌ను కూడా యుఆర్‌రావు స్పేస్‌సెంటర్‌లోనే రూపొందించారు. ఈ సముద్ర అధ్యయనాల ఉపగ్రహంలో అత్యంత శక్తివంతమైన ఉపకరణాలు, కెమెరాలు అమర్చారు. ఇది సముద్రంలోని వివిధ మార్పులను పసిగడతాయి. ముఖ్యంగా ఓషియన్ కలర్ మానిటర్ ద్వారా సముద్రంలో మార్పులతో పాటు సముద్రం లోతుట్లో సమూహంగా ఉండే చేపలను గుర్తించి మత్స్యకారులకు సమాచారం అందించే సౌలభ్యం ఇందులో ఉంది. ఫిక్సిల్ ఇండియా వారు 16.51 కిలోల బరువు ఉన్న ఆనంద్ శాట్‌ను రూపొందించి పిఎస్ఎల్‌వి సి-54 ద్వారా ప్రయోగించారు.

ఇవన్నీ ఒక ఎత్తయితే అతి చిన్న ఉపగ్రహాలను ధ్రువ స్పేస్ ఇండియా వారు థైబోల్ట్ పేరుతో నిర్మించారు. ఇవి రెండు కలిపి కేవలం 1.45 కిలోలుగా ఉన్నాయి. ఇక కమర్షియల్ శాటిలైట్లలో ఆస్ట్రో క్యాస్ట్‌కు చెందిన నాలుగు ఉపగ్రహాలు ఉన్నాయి. ఇప్పటికి ఇస్రో 385 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టి వాణిజ్య లాభాలను ఆర్జించింది. అందులో కేవలం పిఎస్ఎల్‌వి రాకెట్ల ద్వారా ప్రయోగించినవి 349 ఉపగ్రహాలు ఉండటం విశేషం. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఇస్రోతో ఒప్పందం చేసుకున్న తర్వాత రాకెట్ల ప్రయోగాలు విరివిగా జరుగుతున్నాయి. విదేశీ ఉపగ్రహాలు, ప్రైవేటు రాకెట్లు ఇబ్బడిముబ్బడిగా షార్‌కు తరలివస్తున్నాయి. శనివారం మధ్యాహ్నం శ్రీహరికోటలోని మీడియా సెంటర్‌లో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇనుమడించిన ఉత్సాహంతో మాట్లాడారు. సంక్లిష్ట దశలలో ఉపగ్రహాలను ప్రవేశపెట్టిన ఆనందం శాస్త్రవేత్తల కళ్లల్లో తొణికిసలాడింది.



'చెన్నకేశవ శతకం'గ్రంథాన్నిఆవిష్కరిస్తున్న అతిథులు

### 'హాస్యబ్రహ్మ' శంకరనారాయణ

## 'చెన్నకేశవ శతకం' ఆవిష్కరణ

**మార్కాపురం, నవంబర్ 26, ప్రభాతవార్త:** మార్కాపురం వాస్తవ్యుడైన ప్రముఖ జర్నలిస్టు హాస్యబ్రహ్మ శంకర నారాయణ చెన్నకేశ శతకం గ్రంథాన్ని రచించటం అభినందనీయమని శ్రీరస్తు సాహితీసాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి కెవీ. రమణారెడ్డి అన్నారు. శ్రీరస్తు సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ శంకరనారాయణ రచించిన చెన్నకేశవ శతకం గ్రంథాన్ని శనివారం సాయంత్రం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు.. మార్కాపురం హైస్కూలు, కాలేజీల్లో చదువుకున్న శంకరనారాయణ దేశ విదేశాల్లో వేలాది కార్యక్రమంలు చేసి మార్కాపురం కీర్తిని ఇనుమడింపజేశారని అన్నారు.. స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి కళాశాలలో శంకరనారాయణ తమకు సీనియర్ అని , 1974 నవంబర్ 16న శంకరనారాయణ చెన్నకేశవ ఆలయంలోనే నాటి ప్రముఖ జర్నలిస్టు ఓవి రమణయ్య అధ్యక్షతన తొలి అష్టావధానం చేశారని అన్నారు. చెన్నకేశవ స్వామి భక్తులైన సాహితీవేత్తలకు శంకరనారాయణ రచించిన ఈ శతకం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ప్రముఖ జర్నలిస్టు సమాజ సేవ రత్న ఒరుగంటి మల్లిక్ అధ్యక్ష్యతవహించారు. జర్నలిస్టులు ఓవి రమణయ్య, ఆర్.చెంచయ్య శంకరనారాయణను ప్రోత్సహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూధనశాస్త్రి,ఎస్‌వి కెపి కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఇమ్మడిశెట్టి బాలసుబ్బారావు, సాహితీవేత్త అన్నపురెడ్డి వీరారెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని శంకరనారాయణనుఅభినందించారు. అనంతరం పుస్తక రచయిత శంకరనారాయణ మాట్లాడుతూ, తాను చిన్నతనం నుంచి మార్కాపురంతో మమేకమయ్యానని, చెన్నకేశవస్వామి మీద ఉన్న తనను అన్ని విధాలా నడిపిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ కాలేజీ ప్రిన్సిపాల్ జిసి వెంకటరెడ్డి ఈ శతకాన్ని అంకితం తీసుకున్నారు.. శంకరనారాయణ సహవిద్యార్థి జిసి వెంకటరెడ్డి ఈ గ్రంథం ప్రచురణ బాధ్యతను స్వీకరించటం విశేషం... చదువుకునే రోరజుల్లో జంటకవుల్లా కార్యక్రమాలు నిర్వహించేవారమని అన్నారు. కార్యక్రమంలో శంకరనారాయణను అతిథులు ఘనంగా సత్కరించారు. శ్రీరస్తు సాహితీ సాంస్కృతిక సంస్థ కోఆర్డినేటర్ టి.ప్రతాపరెడ్డి పర్యవేక్షించారు.

## రాష్ట్రపాలనపై విమర్శలు మానుకోవడం శ్రేయస్కరం

### - ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

**రాజవొమ్మంగి, నవంబరు 26, ప్రభాతవార్త:** రాజ్యాంగబద్ధంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం సమన్యాయ పాలనను అందిస్తుంటే ప్రతిపక్షపార్టీ ప్రభుత్వపాలనపై విమర్శలు పనిగా పెట్టుకుందని మానుకోకపోతే ప్రజలు బుద్ధిచెబుతారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక యంపిడిఓ కార్యాలయ సమీపంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసారు. అనంతరం జరిగిన పాత్రికేయులు సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాలతో ప్రతీ ఇంటా సంక్షేమం కోరుతూ పథకాలను అవినీతికి అవకాశం లేకుండా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలో జమచేసే పద్ధతిని ఈప్రభుత్వ పాలనలో ప్రారంభమైందన్నారు. అనంతరం రాజవొమ్మంగిలో రూ.20 లక్షలు నిధులుతో సిసి నిర్మాణ పనులు, జెడ్డంగిలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

# సచివాలయ సిబ్బంది వలంటీర్లపై ప్రజలే నిఘావుంచాలి



### మంత్రి అంబటి రాంబాబు

**నరసాపురం (ఇరగవరం) ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతి గ్రామంలోనూ పరిపాలనా వ్యవస్థను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని గ్రామ సచివాలయ వ్యవస్థను వాలంటీర్ల వ్యవస్థను ప్రజలకు త్వరతగతిన పనులు జరిపేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆ వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నదీ లేనిది గమనించడానికి ప్రజలే నిఘా పెట్టాలని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఏ గ్రామంలో సమస్యలు వస్తే ఆ గ్రామంలోనే పరిపాలనా కార్యాలయాలను రైతు భరోసా కేంద్రాలను వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటుచేయడం దేశంలోనే మొదటిసారిగా ఎపిలో జరిగిందని మంత్రి అన్నారు. ఇరగవరం మండలం కత్తవపాడు గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సచివాలయాల్లో 11 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని వాటి పనితీరును ప్రజలు అనునిత్యం గమనించాలన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన పునరుద్ఘాటించారు. పేదలకు అర్హులకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ధనవంతులకు కాదన్నారు. ఇందుకోసం ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1 లక్షా 72 వేల 516 కోట్లు ఒక్క బటన్ నొక్కి ప్రజల ఖాతాల్లోకి జమచేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు.

రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఏ పనైనా తమ కార్యకర్తల ద్వారానే చేయాలని కలెక్టర్‌లకు చెప్పేవారని కానీ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కలెక్టర్‌లతో ప్రతి పేదవాడికి సంక్షేమం అందాలని చెప్పారని స్పష్టంచేసారు. ఆ ప్రభుత్వంలో పెన్షన్ తీసుకోవాలంటే అనేక చోట్ల వృద్ధులు సొమ్మసిల్లి పడిపోయే రోజులున్నాయని ఇప్పుడు వాలంటీర్లు ఇంటికివెళ్లి తెల్లవారుజామునే పెన్షన్‌లు ఇస్తున్నారని గుర్తుచేసారు. రైతులకు ఆన్‌లైన్ ద్వారా ధాన్యం కొనుగోలుచేసే అవకాశం రావడంతో ప్రతి బస్తాకు అదనంగా రూ.200లు లాభం వస్తుందని తెలిపారు.శెట్టిబలి కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య తదితరులు మాట్లాడారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయానికి తరలి వస్తున్న అతిధులు

### శివయ్య సేవలో దేవెగౌడ కుటుంబ సభ్యులు



**శ్రీకాళహస్తి,నవంబరు 26 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి అతిథుల తాకిడి పెరుగుతుంది. వారాంతంలో ఓ వైపు అధికారులు, మరో వైపు రాజకీయ నాయకులు పాల్గొంటున్నారు. శనివారం ముక్కంటీశుని సేవలో మాజీ ప్రధాని దేవగౌడ్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు. దేవగౌడ్ మనవడు ప్రస్తుత హాస్సన్ నియోజకవర్గ పార్లమెంటు సభ్యుడు ప్రజ్వల్‌రేవన్న కుటుంబసభ్యులతో వచ్చారు.వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వారికి స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్షరెడ్డి స్వాగతం పలికారు. ఆలయంలో మహిమాన్వితంగా నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకోవాలని రేవన్న కోరగా వెంటనే ఆలయాధికారులు ఏర్పాట్లు చేసారు. ప్రత్యేక రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వారికి పూజలు జరిపించారు.తరువాత ఆయన కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి కర్నాటక వాసులతో పాటు మాజీ ప్రధాని దేవగౌడ్‌కు ఎంతో బంధం ఉంది. ఆయన ప్రధానిగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు.అంతేకాక ఆయన జన్మదిన వేడుకలను ఇక్కడ జరిపించుకున్నారు. ఆయన ఓ సాదాసీదా భక్తుడుగా ఇక్కడి నిత్యాన్న ప్రసాదంలో భోజనం చేసారు.ఇక్కడి పూజల పట్ల ఎంతో నమ్మకం కల్గిన ఆయన నిత్యం ఆలయంతో అనుబంధం కల్గి ఉన్నారు.ఈనేపథ్యంలో ఆయన కుమారుడు ముఖ్యమంత్రిగా ఇక్కడి ఆలయంలో పూజలు జరిపించుకున్నారు.ఇలా వారి అనుబంధంతో కర్నాటకలో భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత కాలసర్పదోష నివారణ పూజలను పంజాబ్, హర్యానా హైకోర్టు చీఫ్ జస్టిస్‌సంజీవ్‌బెర్రి కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శనివారం కుటుంబ సభ్యులతో కలసి శివయ్య సేవలో పాల్గొని పూజలుజరిపించు కున్నారు.వారికి పూజల అనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఏర్పాట్లను ఎపిఆర్ఓ శ్రీనాథ్, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్‌రాజులు పర్యవేక్షించారు.

# బిసిలను గుర్తించిన ఘనత జగన్‌దే



మీడియాతో మాట్లాడుతున్న బిసి మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు

### బిసి మంత్రులు, ప్రజా ప్రతినిధులు

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబడిన వర్గాలకు చెందిన వారిని ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నుముకగా గుర్తించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ అన్నారు. డిసెంబరు8న విజయవాడలో భారీ ఎత్తున బీసీ సదస్సును నిర్వహిస్తామని తెలిపారు.ఈ సదస్సుకు సీఎం జగన్ హాజరయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బిసిలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. ఈ క్రమంలో తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వేదికగా బీసీ మంత్రులు, నేతలు కీలకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం బిసి సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ మాట్లాడుతూ బిసిల గురించి ఎన్నికల ముందు నుంచే ఆలోచించిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు.బీసీ వర్గాల జీవన విధానంలో మార్పులు తీసుకుని రావడానికి జగన్ బిసి డిక్లరేషన్‌ను ప్రకటించారని తెలిపారు. విజయవాడలో నిర్వహించే బిసి సదస్సులో టీడీపీ బీసీలకు చేసిన ద్రోహాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు.ఈ ప్రభుత్వం బీసీల ఆత్మగౌరవాన్ని ఏ విధంగా పెంచిందనేది వివరిస్తామన్నారు.వైసీపీ బీసీల పార్టీ అన్నారు. ఈ వర్గాలన్నింటికి వైకాం గ్రెస్ ప్రభుత్వం మద్దతుగా నిలవడంతో టిడిపి తట్టుకోలేక పోతుందన్నారు.జగన్ ప్రభుత్వంలో ఎంతో న్యాయం జరిగిందన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీసీ వర్గాలు జగన్మోహనరెడ్డి నెత్తిన మెస్తాయన్నారు. బిసి విద్యార్థులకు చంద్రబాబు 1995లో ఏమీ చేయనందునే సాఫ్ట్‌వేర్ బూమ్‌లో వారు అవకాశాలు చేజిక్కించుకోలేక పోయారన్నారు. మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గ్రామ సర్పంచి నుంచి మంత్రుల వరకు బిసిల ఆత్మీయ సదస్సులో పాల్గొంటారన్నారు. విజయవాడలో నిర్వహించే బీసీల సదస్సుకు 10వేలమంది ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.మేం చేసిన మేలును ప్రజల్లోకి తీసుకుని వెళ్తామన్నారు.దీంతో పాటు సదస్సులో భవిష్యత్తులో ఇంకా ఏమీ చేయాలనే దానిపై మేథోమథనం చేస్తామన్నారు.

గత మూడున్న ఏళ్లలో బీసీ వర్గాలకు సీఎం జగన్ రూ.88 వేల కోట్లు కేటాయించార న్నారు. చంద్రబాబు హయంలో రూ.500కోట్లు లోపు కేటాయించారన్నారు.బీసీ నేత శాసనమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ 139 బీసీ కులాలను ఒకే గొడుగు కిందకు తీసుకుని వచ్చి సంక్షేమ ఫలాలను అందించారన్నారు. 56 బిసి కులాల కార్పోరేషన్లు ఏర్పాటు చేసారన్నారు. రాజమహేంద్రవరం లోక్‌సభ సభ్యులు మార్గాని భరత్ మాట్లాడుతూ బీసీలకు మేం చేసామని చెబుతున్న లెక్కలు మేం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి ఒక బటన్ నొక్కగానే వారి ఖాతాల్లో జమవుతున్నాయన్నారు.రాజమహేంద్రవరం ఎంపీ సీటును ఒక ఎంపీకి ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దన్నారు.బీసీల తోకలు కత్తిరిస్తామన్న చంద్రబాబు ఇప్పుడు తమపై మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు.

27-11Pg4 :Layout 1 11/27/22 11:58 PM Page 1



కనీసం రేంజర్ జీవిత త్యాగమైనా పోడు సమస్యకు పరిష్కారం చూపగలదా అంటే ఒక్కమాటలో అవుననే పరిస్థితి లేనేలేదు. 13.12.2006 తేదీకి ముందు గిరిజనులైతే రెండుతరాలు, గిరిజనేతరులైతే మూడు తరాల పాటు, అడవుల్లో పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుంటే..,అదిగో అలాంటివారిని గుర్తించి, వారికి ఆ భూములపై సకల రికార్డు హక్కులిమ్మని ఆ కేంద్ర చట్టంచెప్పింది. లబ్ధిదారుల గుర్తింపు కూడా "పెసా" కమిటీల ద్వారా గ్రామ సభలు నిర్వహించి, అప్రూవ్ చేయాలని, ఇలా ఆమోదం పొందిన వారికిమాత్రమే పోడు పట్టాలివ్వాలని చట్టంలో పొందుపరిచారు. కానీ జరిగిందేమిటి? నాటి ప్రభుత్వాల పరస్పర విరుద్ధ నిర్ణయాలతో ఈ ఫారెస్ట్‌డ్వెల్లర్స్ ఏక్ట్ కాస్తా అపార్థాలకు దారితీసి అంతా గందరగోళమైంది. ఈ చట్టం రాష్ట్రపతి ఆమోదం పొందిందో లేదో "అడవుల్ని ఎవరు నరికేసినా పట్టాలిచ్చేస్తారు" అంటూ పలు రాజకీయపార్టీలు వారి స్వార్థ ప్రయోజనాలకోసం తప్పుదారి పట్టించేశారు. అడవుల్ని నరికించేశారు. పరిస్థితులు అదుపు తప్పుతున్నాయని, అటవీహక్కుల చట్టంలోని ప్రయోజనాలను హైజాక్ చేసేందుకు, బోగస్ లబ్ధిదారులు పుట్టుకొస్తున్నారంటూ, ఆరోజుల్లోనే కేంద్రరాష్ట్ర నిఘాసంస్థలు ప్రభుత్వాలను హెచ్చరించినా,ఎవ్వరూ పట్టించుకోలేదు. ఈరోజుప్రభుత్వం చిత్తశుద్ధితో "లబ్ధిదారుల గుర్తింపుకోసం" గ్రామసభలను ముమ్మరం చేసింది. ఐతే ఈ సభల్లో 2006 డిశెంబర్ 13 తరువాత పోడు పొజిషన్‌కి వచ్చినవారూ ఉన్నారు, ఉంటారు, సహజం. కానీ వీళ్ళని ఎంపిక చేయడం జరిగే పనికాదు. చట్టంలో పొందుపరచిన కటాఫ్‌డేట్‌కి లోబడి లబ్ధిదారులను గుర్తించి, తత్తిమా వాళ్ళని వదిలేసేపరిస్థితి ప్రస్తుతానికైతే లేదని అటవీ సిబ్బందే వాపోతున్నారు.ఏం చేయలేని పరిస్థితుల్లో తాము మాత్రమే సమిధలమవుతున్నామని వారుపడుతున్న ఆవేదన హృదయవిదారకమే. ఇలాంటి సందర్భాల్లోనే వేదాంత ధోరణి పుట్టుకొచ్చి " కాలమే పరిష్కారం చూపాలి" అంటూ అందరూ మనసు దిటవు చేసుకోవడం మినహా చేసేదేముంది ?

# పోడు సమస్యకు గ్రామ సభ పరిష్కారం చూపగలదా?

**జాగు వెంకటరత్నం**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూభాగంలో 24 శాతం అనగా 26.9లక్షల హెక్టార్‌లలో అటవీ ప్రాంతం కలిగి ఉంది. అట్టి అటవీప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 33శాతానికి పెంచాలనే లక్ష్యంతో హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. ఒక పక్క ఇటువంటి చెట్లను పెంచుతూ పర్యావరణాన్ని కాపాడుతూ ప్రభుత్వం వివిధ దశల్లో పథకాలను అమలు చేస్తుండగా మరోపక్క అటవీ భూముల ఆక్రమణ, చెట్లునరికివేత వంటి విధ్వంసకర చర్యలకు పర్యావరణం తీవ్రంగా నష్టపోతుంది. ఇటువంటి చర్యల వలన 2,94,693 హెక్టర్‌ల భూమి ఆక్రమణలో ఉన్నట్లు తెలుస్తుంది. అంటే 24శాతం ఉన్న అడవి 11శాతానికి పరిమితమైనట్లు సర్వేలు తెలియజేస్తున్నాయి.దేశంలోనే అత్యంత వేగంగా అడవులు అంతరించిపోయే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, దీనిపై దిద్దుబాటు చర్యలు చేపట్టాలని,పర్యావరణాన్ని కాపాడుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 2011 తరువాత ఒక్క సెంటు భూమి కూడా అటవీభూములను నరికితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడవులలో అనేక తెగలకు చెందిన గిరిజనులు నివాసం ఉంటూ అడవి తల్లినే నమ్ముకుని అడవుల్లోదొరికే రకరకాల పంటలతో పాటు గుట్టలపైన, వాగుల వెమ్మట మొక్కజొన్న, సజ్జలు,రాగులు వంటి పంటలను పండించుకుంటూ అడవి బిడ్డలుగా జీవనం సాగిస్తుంటారు.ఇట్టి ప్రశాంతమైన అటవీప్రాంతాలలోసరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌ఘడ్ నుండి వలస వాదులుగా వచ్చిన వలసగిరిజనులు (గొత్తికోయలు),గిరిజనేతరులు ఈ అటవీభూములపై కన్నేసి లక్షలాది ఎకరాలను పోడుకొట్టి అడవుల ధ్వంసానికి నాందిపలికారు. ఇట్టి పరిస్థితులను పసిగట్టిన స్థానిక గిరిజనులు సైతం కాపాడాల్సిన అడవులను పోడు పేరుతో లక్షలాది ఎకరాలను నరికి వాటికి హక్కుపత్రాలు కల్పించమని ఉద్యమబాట పట్టారు. ఓటు బ్యాంకును అస్త్రంగా ఉపయోగించుకుని రాజకీయాలు చేస్తున్న పార్టీలు పోడు భూముల సమస్యను అనువుగా మలుచుకుని పార్టీల బలాలు పెంచుకోవడం కోసం పోడుభూముల ఉద్యమానికి ఆజ్యంపోశారు. సంప్రదాయబద్ధంగా చేసుకునే వ్యవసాయం కొరకు సాగులోకి తీసుకువచ్చిన అటవీభూములపై హక్కుపత్రాలు కల్పించమని సంవత్సరాల తరబడి పోడు భూముల గిరిజన రైతులు ప్రభుత్వాలను కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 28జిల్లాల నుండి 2,845 గ్రామపంచాయతీల నుండి 4,14,353 దరఖాస్తులు 12,46,846 ఎకరాలకు పోడు భూముల హక్కు పత్రాలు కల్పించమని ప్రభుత్వానికి సమర్పించుకున్నారు. ఇట్టి ధరఖాస్తులను పరిశీలించిన ప్రభుత్వం 11లక్షల ఎకరాలకు హక్కుపత్రాలు కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి



అటవీ పోడుభూముల హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేసింది. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం పోడు భూములను కలిగి ఉన్న రైతులకు హక్కులు కల్పించాల్సి ఉంటుంది. 2005 డిశంబర్ 13కు ముందు అటవీ భూములను సాగుచేసుకుంటున్న గిరిజనులందరికి ఆ భూములపై హక్కు కల్పిస్తూ పట్టాలు ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వ సర్వేప్రకారం 2006 అటవీహక్కుల చట్టం ఆచరణలోనికి వచ్చిన నాటిని 1.60వేల ఎకరాలకు మాత్రమే హక్కు కల్పించేందుకు అర్హత ఉన్నది.2006 అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఆర్‌వోఎఫ్‌ఆర్) క్రింద కొంతమందికి పట్టాలు ఇవ్వడం జరిగింది. అప్పుడు చేసుకున్న దరఖాస్తులు వేలసంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయి. ఈచట్టం ప్రకారం గిరిజనులకు కానీ, గిరిజనేతరులకు కానీ మూడుతరాలుగా (కనీసం75సంవత్సరాలు) అక్కడ నివాసం కలిగిఉంటే వారికి సహజంగా అటవీ భూములపై హక్కులు కల్పించాల్సి ఉంది. ఈ చట్టం ప్రకారం 2017 చివరి నాటికి 11 లక్షల ఎకరాలకు హక్కులు కల్పించాలంటూ 1,86,534 దరఖాస్తులు అయ్యాయి. వీటిలో 6,30,714 ఎకరాలకు గాను,1,83,10 మంది రైతుల నుండి వ్యక్తిగతంగా దరఖాస్తులు తీసుకున్నారు. సామూహిక (కమ్యూనిటీ) కేటగిరి కింద 4,70,605 ఎకరాలకు 3,427 మంది దరఖాస్తులు చేసుకున్నారు. దీనిలోఅయితే అప్పటికే దరఖాస్తు చేసుకున్న పత్రాలను పరిశీలించి నిబంధనలకు విరూద్ధంగా ఉన్న 82,572 దరఖాస్తులను రద్దు చేశారు. అదేవిధంగా 9,743 ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచారు.ఈ చట్టం ప్రకారం ఒక కుటుంబానికి గరిష్టంగా 4హెక్టార్ల భూమి మాత్రమే సాగుచేసుకునేందుకు అవకాశం ఉంది. ఈ నిబంధన ప్రకారం పోడుసాగులో ఉన్న మిగిలిన భూముల్లో ఫారెస్టు అధికారులు మొక్కలు నాటడం ప్రారంభించారు. దీంతో ఫారెస్టు అధికారులకు పోడు భూమిరైతులకు మధ్యఘర్షణ వాతావరణం మొదలైంది.ఇట్టి ఘర్షణ వాతావరణాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల పరిష్కార దిశగా కార్యాచరణ సిద్ధం చేసింది. అయితే అడవుల్లో ఆదివాసీలకే హక్కు ఉండాలని, కేంద్రం ప్రభుత్వం 5వ షెడ్యూల్డ్‌లో చేరుస్తూ 1/70చట్టాన్ని తెచ్చింది. ఆదివాసీ గిరిజన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం అంతరించిపోతుందని గిరిజన తెగలనుఉద్దేశ్యంతో తీసుకొచ్చిన ఈ చట్టాన్ని అనేకమంది ధిక్కరిస్తూ అనేక వేలఎకరాల అటవీ భూములు గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నట్లు సర్వేలో తేటతెల్లమైంది. సంవత్సరాల తరబడి జటిలంగా ఉన్న పోడుభూముల వ్యవహారాన్ని పరిష్కరించడానికి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పోడురైతులకు పట్టాలు ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక జీవో 140ను జారీ చేసింది. ఈ జీవో ద్వారా గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాను పరిగణలోకి తీసుకుని అటవీ, రెవెన్యూశాఖ అధికారులు సర్వే ప్రారంభించారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) పరిధిలో ఉన్న పోడు భూముల వ్యవహారంలో ఇప్పటికే 50శాతం సర్వే పూర్తిచేశారు.రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో పోడుభూముల కోసం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసి ఒక్కోజిల్లాలో ఒక్కొక్కమంత్రిని ఇంచార్జ్‌గా నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాలలో ఈ పోడుభూముల సమస్య అధికంగా ఉంది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్, అదిలాబాద్, మహబూబాబాద్ జిల్లాలలో అధికంగా పోడు భూముల సమస్య ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామస్థాయిలో సర్వేలను నిర్వహిస్తున్నారు. ఇట్టి సర్వేలను ఆయా జిల్లాల కలెక్టర్‌లు, ఐటిడిఏ పీవోలు, అదనపు కలెక్టర్‌లు ఆకస్మికంగా తనిఖీ చేస్తూ సర్వేసిబ్బందిని పలుసూచనలు ఇస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెంలో 349 గ్రామపంచాయతీ పరిధిలోని 750గ్రామాలలో గిరిజనులు, గిరిజనేతరులు సాగు చేసుకుంటున్నారు. గత సర్వేరిపోర్టు ఆధారంగా17,47,971ఎకరాలుండగా అటవీ విస్తీర్ణం 10,13,698 ఎకరాలున్నట్లు నివేదికలుచెప్తున్నాయి. ఇందులో పోడు భూములు2,94,890 ఎకరాలలో సాగులో ఉన్నట్లు అధికారులు గుర్తించారు.ఇందులో 64,491మంది గిరిజనులు, 18,246 మంది గిరిజనేతరులు హక్కు పత్రాలు కోసం దరఖాస్తుచేసుకున్నారు. అత్యధికంగా పినపాక నియోజకవర్గంలో పోడుభూములు సాగులోఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం పోడుభూముల సమస్యను పరిష్కరించడం కొరకు140 జీవోను జారీచేయడంపై గిరిజన ప్రజాప్రతినిధులు హర్షంవ్యక్తంచేశారు. అయితే క్షేత్రస్థాయిలో సర్వేకొరకు వెళ్ళిన అధికారులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అత్యధిక శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురవ్వడంతో పోడు రైతుల నుండి తీవ్రవ్యతిరేకత వస్తున్నట్లు తెలుస్తుంది.అయితే ఇట్టిసర్వేకు సంబంధించిన సమాచారం మొత్తం ప్రభుత్వంగోప్యంగా ఉంచుతున్నట్లు సమాచారం. పోడుభూముల సమస్య క్రమేపీకల్లోల పరిస్థితులకు దారితీస్తున్నది. చాలా ఏళ్ళుగా ఈ వ్యవహారంలో ఓముగింపు రాకపోగా రానురానూ ఆరోగ్యకర వాతావరణం కనుమరుగైపోతున్నది. ఇందుకు కారణాలేవైనా, కారకులెవరైనా, నిబద్ధతగల రేంజి ఆఫీసర్ శ్రీనివాసరావుని మనం పోగొట్టుకున్నాం. రోజులు గడిచేకొద్దీ గాయాన్ని అందరం మరచిపోవచ్చుకానీ ఈ మలుపు చాలా ప్రమాదకరమైంది.పోలీస్ తరహాలో ఆయుధాలిచ్చినా,బిఎస్‌ఎఫ్ స్థాయిలో రక్షణ వలయాలను సమకూర్చినా,ఈ భద్రతా సమూహాలేవీ " పోడు సమస్యకు" ఏవిధమైన పరిష్కారం చూపలేవు. ఇది లేనప్పుడు పోడుభూముల ఆశావహుల డిమాండ్‌ని తీర్చలేరు. అది తీరనప్పుడు అటవీశాఖ ఇదే విధంగా ఏళ్ళతరబడి మానసిక సంఘర్షణ అనుభవించి తీరాల్సిందేనా అనేది వారి ఆందోళన. ●

---

మధ్యప్రదేశ్

# గెలుపు నడక!

**ఎ.వి.వి ప్రసాద్**

రాహుల్ సాగిస్తున్న 'భారత్ జోడో యాత్ర' చినుకులా మొదలై తుపానుగామారుతోంది. గతవారం, అంతకు ముందు వారం ఈ యాత్రలో రాహుల్ చేసిన ప్రసంగాలు, ఆయన యాత్రనుసాగించిన తీరుచూస్తే కొద్ది రోజులలోనే ఎంతో మార్పువచ్చిన విషయం స్పష్టంగా కనిపిస్తుంది. ఆయనసోదరి ప్రియాంక గాంధి కూడా యాత్రలో పాల్గొనడంతో 'రాహుల్ మిషన్'కు కొత్తకళ వచ్చినట్లయింది. గత గురువారం (24 నవంబరు)ప్రియాంక యాత్రలో పాలుపంచుకొనే సరికి దాదాపు సగందూరాన్ని రాహుల్ చుట్టేశారు. సెప్టెంబరు ఏడవ తేదీన కన్యాకుమారిలో జోడోయాత్ర ప్రారంభించేసరికి కనిపించిన రాజకీయ వాతావరణం వేరు, ఇప్పుడు కనిపిస్తున్నది వేరు. జనం మధ్యకువచ్చి, ఆ జనంతో చేతులుకలిపి,దారి పొడవునా వారి సమస్యలు తెలుసుకుంటూ,అక్కున చేర్చుకొంటూ రాహుల్ సాగిస్తున్న ఈయాత్ర రానురాను ప్రజాదరణ పెంచుకోవడమేగాక, అగ్రశ్రేణి రాజకీయ నేతలందరిని ఆలోచింపేట్లు చేస్తున్నదని కూడా అనిపిస్తోంది.నిన్న శనివారానికి రాహుల్ యాత్ర 80 రోజులు పూర్తిచేసుకొంది. తమిళనాడులోని కన్యాకుమారిలో మొదలుపెట్టి కేరళ, కర్ణాటక,ఆంధ్ర,తెలంగాణ, మహారాష్ట్రను దాటి మధ్యప్రదేశ్ చేరుకొంది. గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడడంతో మధ్యలో అక్కడ కూడా రాహుల్ తనవంతు ప్రచారంచేసి వచ్చారు. రెండు సభల్లో ప్రసంగించి అక్కడి కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్‌ను పెంచారు. గుజరాత్ ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడానికి బిజెపి యత్నిస్తుండగా,అక్కడ అధికారాన్ని కైవసం చేసుకొనడానికి కాంగ్రెస్,ఆప్ కూడా యథాశక్తి ప్రయత్నిస్తున్నాయి.అయితే దేశమంతా యాత్రచేస్తున్న రాహుల్ గుజరాత్ ఎన్నికల ప్రచారంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించలేకపోయినా,పార్టీలోని మిగిలినముఖ్యనేతలందరు అక్కడే తిష్టవేయడంతో పార్టీలో కొంతమేరకు ఆశలు చిగురిస్తున్నాయి.ఈదశలో ప్రియాంక యాత్రలోకి ప్రవేశించడం పార్టీవర్గాలలో మరిన్ని ఆశలను చిగురింపచేస్తున్నదనే చెప్పాలి. గత గురువారం 78వ రోజున ప్రియాంక, ఆమెభర్త రాబర్ట్ వాద్రా, కుమారుడు రెహాన్ కూడా యాత్రలో పాల్గొన్నారు.వారిని చూసేందుకు ప్రజలుకూడా పెద్దసంఖ్యలో తరలిరావడంతో, కొన్ని కిలోమీటర్ల మేర జనప్రవాహం ఒక్కటే కనిపించింది. ముఖ్యంగా గిరిజనులతో రాహుల్, ప్రియాంక మమేకంకావడం,వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టడం,అటు బిజెపిని కూడా ఆలోచింపచేశాయనడంలో సందేహంలేదు. గుజరాత్‌లో ఉధృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ప్రధానిమోడీ, అమిత్‌షాలు అందుకే రాహుల్‌పై తమ వాగ్బాణాలను గురి పెడుతున్నట్లు కనిపిస్తుంది.



రాహుల్‌గాంధీ

మధ్యప్రదేశ్‌లో ఐదు లోక్‌సభ, 26అసెంబ్లీనియోజకవర్గాల పరిధిలో దాదాపు 380కి.మీ.మేర రాహుల్ యాత్ర సాగుతోంది.తర్వాత రాజస్థాన్‌లోకి ప్రవేశిస్తుంది. అయితే అక్కడి నుంచే ఆయనకు తలనొప్పి మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.మిత్రపక్షం డిఎంకె అధికారంలో ఉన్న తమిళనాడులోగానీ, ఎపి, తెలంగాణ, మహారాష్ట్రల్లోగానీ రాహుల్ యాత్రకు ఎక్కడా ఏ సమస్య ఎదురు కాలేదు.రాహుల్ తెలంగాణపర్యటనలో ఉండగానే మునుగోడు ఉపఎన్నిక జరిగింది.ఒక దశలో రాహుల్ మునుగోడు ప్రచారానికి వెళ్లవచ్చనే అంతా భావించారు. కానీ పరిస్థితిని ఊహించారేమో! మునుగోడును టచ్ చేయకుండానే యాత్రసాగిపోయింది. అలాగే ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో యాత్ర జరుగుతుండగానే పొరుగున గుజరాత్‌లో అసెంబ్లీపోలింగ్ మొదటి దశ(డిసెంబరు 1న) జరుగనుంది.పూర్తిస్థాయి అసెంబ్లీ ఎన్నికలు కావడం, అక్కడి ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా భావించడంతో సూరత్,రాజ్‌కోట్‌లోరెండు బహిరంగసభల్లో రాహుల్‌ప్రసంగించి వచ్చారు. ఇంత వరకు అంతా సజావుగానే సాగినా, మధ్యప్రదేశ్ పూర్తయి రాజస్థాన్‌లోకి ప్రవేశించగానే రాహుల్‌కుకొన్ని సమస్యలు ఎదురయ్యే సూచనలే కనిపిస్తున్నాయి. నిజానికి రాజస్థాన్‌లో కాంగ్రెస్‌ప్రభుత్వమేఅధికారంలో ఉన్నది. కానీ ముఖ్యమంత్రిగా ఉన్న అశోక్ గెహ్లాట్, ప్రత్యర్థి సచిన్ పైలట్‌మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుండంతో దాని ప్రభావం రాహుల్ యాత్రపై కూడా పడవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. రాహుల్ పాదయాత్రలో ఇప్పటిదాకా కాంగ్రెస్ పాలితరాష్ట్రాలులేవు. మొదటిసారి రాజస్థాన్ ఎదురు కాబోతోంది.అక్కడ గుర్జార్ల ప్రభావం అధికం.అక్కడ ఎవరు పర్యటించినా వారిని ఆకట్టుకొనేవిధంగా వ్యవహరించవలసిందే. విజయ్‌సింగ్ భైంస్లా గుర్జార్లనేతగా కాంగ్రెస్‌లో కీలక పాత్రనే పోషిస్తున్నారు. వారందరు సచిన్‌పైలట్‌ను బలపరచడం,ఆయన్ని ముఖ్యమంత్రిని చేయనిపక్షంలో జోడోయాత్రను అడ్డుకొంటామని హెచ్చరించడం ప్రస్తుతం వివాదాస్పదమవుతోంది. మధ్యప్రదేశ్,రాజస్థాన్ రెండూ వచ్చేయేడాది అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతూండడంతో అన్నివర్గాల మధ్యసయోధ్యకుదుర్చుతూ యాత్ర సాగించడం రాహుల్‌కు కొంత సమస్యగానే మారవచ్చు.మధ్యప్రదేశ్ ప్రాచరంలో ఉండగానే పర్యావరణవేత్త మేధాపాట్కర్ వంటివారు కూడా యాత్రలో పాల్గొనడంతో అదికూడా కొంత వివాదాస్పదమవుతోంది. రాహుల్ పర్యటనలో చాలా చోట్ల విద్యావేత్తలు, సినీనటులు, కళాకారులు కూడా రాజకీయనేతలతో పాటుపాల్గొనడం,సంఘీభావం ప్రకటించడం జరుగుతోంది. అయితే కొందరు పాల్గొనడాన్ని బిజెపి వంటి పార్టీలు వివాదాస్పదం చేయడంతో రాహుల్‌కు అది కూడా ఒకసమస్యగా మారుతోంది.ఇప్పుడు ప్రియాంక గాంధీకూడా యాత్రలోకి వచ్చారుగనుక ఆమె మద్దతుదారులుకూడా నేరుగా యాత్రలో పాల్గొనడం జరుగుతుంది.యాత్ర బలోపేతానికి ఇది తోడ్పడినా, వివాదాస్పదం కాకుండా కాశ్మీర్ చేరగలిగితే లోక్‌సభ ఎన్నికల్లో కనీసం8నుంచి 10శాతం ఓట్లు కాంగ్రెస్ పెంచుకునే సూచనలు కనిపిస్తున్నాయి.అదే జరిగితే రాహుల్ ప్రయత్నం జయప్రదమైనట్లే అనుకోవాలి. ●

---

మలేసియా

# మలేసియాలో మళ్లీ సంకీర్ణం

**గన్ని మోహన్**

ఆసియా ఖండంలోని కీలక దేశం మలేసియాలో ఎట్టకేలకు రాజకీయ అనిశ్చితికి ఆదేశ రాజు తెరదించారు. రాజు అల్‌సుల్తాన్ అబ్దుల్లా సుల్తాన్ అహ్మద్‌షా ప్రధాని పదవికి మాజీ డిప్యూటి ప్రధానిగా పని చేసిన అన్వర్ ఇబ్రహీంను ఎంపిక చేసారు. అయితే అన్వర్ కూటమి 83 సీట్లు గెలుచుకున్నప్పటికీ మలేసియా ప్రజలు ఎక్కువగా ఆయన అతివాద సిద్ధాంతాల ప్రాబల్యం తమకు చేటుతీసుకురాగలదన్న భావనలో ఉన్నారు. అంతేకాకుండా 3.30 కోట్ల జనాభా ఉన్న మలేసియాలో మూడింట రెండొంతుల మంది చైనా, భారతీయ మైనార్టీజాతులకు సంబంధించిన వారే ఎక్కువ మందిఉన్నారు. ఈదశలో రెండేళ్లలోనే నాలుగోప్రధానిని ఎన్నుకోవాల్సిన దుస్థితి మలేసియాకు ఎదురైందన్న భావనను తుడిచిపెట్టేందుకు దేశ రాజు తన ఎంపికలో అన్వర్ ఇబ్రహీంకే మొగ్గు చూపించారు. ఇబ్రహీం పార్టీ పకాటన్ హరపన్ కూటమి పీపుల్స్ జస్టిస్‌పార్టీ ఈ నేత అన్వర్ ఇబ్రహీం ప్రస్తుత ఎన్నికల్లో 82సీట్లు గెలిచింది. ఇది కాకుండా పెరికతాన్ నేషనల్ కూటమిలో ప్రధానపార్టీ బిఇఆర్ ఎస్‌ఎటియు ఈపార్టీనే మలేసియన్ యునైటెడ్ ఇండొజీనియస్ పార్టీగా పేర్కొంటారు. ఆపార్టీకి మొహి యుద్దీన్ యాసిన్ నేతగా కొనసాగుతున్నారు. ఆ పార్టీకి ఈఎన్నికల్లో 73 సీట్లు వచ్చాయి. ఇదేకూటమిలో మరో కీలకపక్షం పాన్ మలేసియన్ ఇస్లామిక్‌పార్టీ ముద్దుగా పిఎఎస్ అని పిలుచుకుంటారు. ఇవి కాకుండా బారిసాన్ నేషనల్ కూటమి యునైటెడ్ మలేసియా నేషనల్ ఆర్గనైజేషన్ ఈపార్టీకి నాయకుడు ఇస్మాయిల్ సబ్రీ యాకూబ్ నేతగా ఉన్నారు. ప్రస్తుతం 30 సీట్లు గెలుచుకుంది. ఏదిఏమైనా 222 స్థానాలున్న మలేసియా పార్లమెంటుకు ఏ ఒక్కపార్టీకి మెజార్టీ స్థానాలు రాలేదు. ఏపార్టీకైనా అధికారంలోకి రావాలంటే కనీసం 122 స్థానాల మెజార్టీ అవసరం అవుతుంది. మెజార్టీమార్కు రాకుండా హంగ్ పార్లమెంటువైపు నడవడంతో మలేసియా రాజు తనకున్న విశేషాధికారాలతో అన్వర్ ఇబ్రహీంను ఎంపిక చేసారు. అన్వర్ ఎంపికపట్ల ఇతర పార్టీనేతల్లో భారీ ఎత్తున నిరసన ఉన్నప్పటికీ అంతర్గతంగా అసమ్మతి పెరుగుతున్నప్పటికీ రాజాజ్ఞతో ఎవ్వరూ నోరుమెదపలేకపోతున్నారు. దీనికితోడు గత ప్రభుత్వాలన్నీ కూడా అవినీతితో కూరు కునిపోయి ఇతర ప్రధానులు జైలుశిక్షను అనుభవిస్తున్న దాఖలాలు కూడాఉన్నాయి. ప్రస్తుతం పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ప్రధాన పార్టీలు కాకుండా చిన్న పార్టీలుకూడా సీట్లు సాధించాయి. గబుంగాన్ పార్టీ సరావక్ ప్రధాన పక్షంపార్టీ



అన్వర్

పెసాకా భూమి పుత్ర బెర్సాతు పార్టీనాయకుడు అబాంగ్ జోహారి ఒపాంగ్ ఈ కూటమికి 23స్థానాలు వచ్చాయి. ఇక గబుంగాన్ రక్యాత్‌సభా ఈ కూటమిలో బెర్సాతు సభావర్గంతోపాటు ప్రధాన నేత హాజీజీ నూర్ కొనసాగుతున్నారు. ఈ కూటమికి ఆరుసీట్లు వచ్చాయి. వీటితోనపాటే షఫీ అబ్దాల్ నాయకత్వంలోని వారిసాన్ పార్టీ మూడు సీట్లు గెలిస్తే లారీ షీన్‌జురైద కుమారుద్దీన్ పిబిఎంపార్టీ ఒకే ఒక్కసీటు గెలిచింది. ఇక మాజీ ప్రధాని మహతీర్ మహ్మద్ నాయకత్వంలోని పెజుయాంగ్‌పార్టీ ప్రధాన పక్షంగా ఉన్న జిటిఏ కూటమి ఒక్కసీటుకూడా గెలిచింది లేదు.ఉపఎన్నికల్లో భారీ స్థానాలు గెలుచుకుంటున్న యుఎం ఎన్‌ఒ ముందస్తు ఎన్నికలకోసం తీవ్రంగా కృషిచేసిసాధించినా మెజార్టీ స్థానాలు సాధించలేకపోయింది. ఆరుదశాబ్దాలకు పైగా పాలించిన యుంఎఎన్‌ఒ లెక్కలు తప్పడంతో ఇపుడు కొత్తగా ఏర్పడే సంకీర్ణంలో చిన్న పార్టీగానే కొనసాగుతోంది. ఎన్నికల ప్రచారంలో పెరికతాన్ నేషనల్‌కు గ్రామీణ ప్రాంతాల మలయ్ తెగల మద్దతు కూడా ఎక్కువ లభించింది. పిఎస్‌నేత మహియుద్దీన్ యాసిన్ గతంలో యుఎంఎన్‌ఒలోనే కొనసాగారు. కానీ 2015లో అధికారంలో ఉన్న పార్టీయుఎంఎన్‌ఒ నేత. అప్పటిప్రధాన మంత్రి నజీబ్‌రజాక్ అవినీతిని యాసిన్ ప్రశ్నించడంతో పార్టీ నుంచి వైదొలగాల్సి వచ్చింది.నజీబ్ ప్రస్తుతం 12ఏళ్లజైలు శిక్షలో ఉన్నారు. అవినీతి ఆరోపణలతో యుఎంఎన్‌ఒపై 2018 ఎన్నికల్లో మరో సంకీర్ణం విజయం సాధించింది. కానీ రెండేళ్లకే పతనం అయింది. 2020లో యాసిన్ మలేసియా ప్రధానిగా కొనసాగారు.2021లో యాసిన్ కూడా పదవీచుత్యుడై యుఎంఎన్‌ఒకు చెందిన ఇస్మాయిల్ యాకూబ్ సబ్రీ ప్రధాని పీఠంలోకి వచ్చారు. ఆయనహయాంలో ద్రవ్యోల్బణం పెరిగి ఆర్థిక అస్థిరత పెరిగిపోవడంతో కరోనా లాక్‌డౌన్‌కాలం నాటి నష్టాలు వంటివి ఆయనకు చెడ్డపేరు తెచ్చాయి. పిఎన్ పార్టీ సొంతంగా 44 స్థానాలు సాధించినా ఆ పార్టీనేత హాదీ అవాంగ్‌కు నోటి దురుసుతనం కారణంగా దేశాన్ని నడిపించలేరన్న భావన కూడా వ్యక్తం అవుతోంది. వీటన్నింటి నేపథ్యంలోనే ఇపుడు కొత్తనాయకుడిగా గతంలో ప్రధాని చేసిన అనుభవం ఉన్న అన్వర్ ఇబ్రహీంను నియమించారు. 1997లో ప్రధాని మహతీర్ మహ్మద్ సెలవులో వెళ్లినపుడు ఆయన రెండు నెలల ఆపద్ధర్మ ప్రధానిగా కూడా వ్యవహరించారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న హంగ్‌పార్లమెంటు నుంచి గట్టెక్కించి రాజకీయ అస్థిరతను పారద్రోలేందుకు ఇపుడు మలేసియా రాజు మలేసియా జాతీయ పాలనపై అవగాహన ఉన్న అన్వర్ ఇబ్రహీంకే మొగ్గు చూపించారు. ఇపుడు పాలన దిశగా ఇతర మిత్రులను కలుపుకుంటేతప్ప విశ్వాసంపరంగా అన్వర్‌అధిగమించే స్థాయిలేదు. ఆ దిశగానే ఇపుడు కీలకమైన మంత్రి పదవులను తోటి మిత్రులకు కట్టబెట్టడం, వారి రాజకీయ చరిత్రను ముందేపసిగట్టి ఆ దిశగా అడుగులు వేస్తేతప్ప అన్వర్‌కు రాజకీయంగానూ, పాలనాపరంగానూ భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండబోదని చెప్పుకోవచ్చు.ప్రస్తుతం ఎన్నికైన ప్రధాని ఇపుడు ఆదిశగానే చేస్తున్న కసరత్తులు ఆయనకు రాజకీయ భవిష్యత్తును ప్రసాదిస్తాయని నిస్సందేహాంగా చెప్పవచ్చు. ●

---

# మోడీ 'కంచుకోట'పై మళ్లీ కాషాయజెండా?



పతకమూరు దామోదర్ ప్రసాద్

జాతిపిత మహాత్మా గాంధీ, భారత తొలి హోంమంత్రి 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్, ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ 'జన్మభూమి' కర్మభూమి అయిన గుజరాత్‌రాష్ట్రంలో 15వ శాసనసభ 182 స్థానాలకు డిసెంబర్ 1, 5వ తేదీలలో జరిగే ఎన్నికల ప్రచారం ఉధృతస్థాయికి చేరుకొంది. 1995లో 121 స్థానాలు గెలిచి అధికారంలోకి వచ్చిన కమలం పార్టీ అప్రతిహతంగా గత 27 ఏళ్లుగా అధికారం చెలాయిస్తూ మళ్లీకూడా అధికారం తమదేననే ధీమాతో ఉన్నా,సాంప్రదాయకంగా తలపడే కాంగ్రెస్ పార్టీతోబాటు ఈసారి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీపార్టీ బరిలోకి దిగడంతో ముక్కోణపు పోటీ నెలకొంది. ఆమ్ ఆద్మీపార్టీ ఉచిత విద్యుత్, మెరుగైన విద్య,వైద్యం అంటూ నినాదాలతో గుజరాత్ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తుండటంతో కమలనాథులు ఎన్నికల్లో గెలవడానికి సర్వశక్తులూఒడ్డుతున్నారు. ఆమ్ ఆద్మీపార్టీ కేజ్రీవాల్ ఆరునెలల ముందునుండే గుజరాత్ ఎన్నికలపై కేంద్రీకరించి ఇసుదాన్‌గద్వీ (బిసి)ని తమ సిఎం అభ్యర్థిగా ప్రకటించి ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. హిందుత్వాన్ని ఆలంబనగా చేసుకున్న కేజ్రీవాల్ పార్టీ 'జై శ్రీరామ్' నినాదాలిస్తూ భారతీయ కరెన్సీపై లక్ష్మీ,గణేశుల చిత్రాలు ముద్రించాలని కోరుతూ, తాము అధికారంలోకి వస్తే అయోధ్య రామాలయ సందర్శనకు ఉచిత యాత్రా సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేస్తూ పట్టణాలు, నగరాలలోని బిజెపి మద్దతుదార్ల ఓట్లను ఆకర్షించేప్రయత్నంచేస్తోంది. ఈ యేడాది మార్చినాటికి ఏడుకోట్ల జనాభాకు చేరుకున్న గుజరాత్‌లో మొత్తం ఓటర్లు నాలుగుకోట్ల 91లక్షలు కాగా వారిలో మహిళలు రెండుకోట్ల 37లక్షలు, పురుషులు రెండు కోట్ల 53 లక్షలు. తొలి విడతగా 89 స్థానాలకు డిసెంబర్ 1న, రెండోవిడత ఉత్తరమధ్య గుజరాత్ 93స్థానాలకు డిసెంబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 8న ఫలితాలు ప్రకటిస్తారు.విస్తీర్ణంలో 6వ పెద్దరాష్ట్రంగా, జనసంఖ్యలో దేశంలో 9వస్థానంలో ఉన్న గుజరాత్‌లో వ్యవసాయం, వర్తక, వాణిజ్యాలు పరిశ్రమలే ప్రధాన జీవనాధారాలు. దాదాపు 1శాతం జనాభాగల గిరిజన ఆదివాసీలకు 27,తొమ్మిది శాతంజనాభాగల దళితులకు 13అసెంబ్లీ స్థానాలు రిజర్వుచేశారు. మూడు దశాబ్దాలుగా అధికారంలోలేకపోయినా కాంగ్రెస్ పార్టీ 40 శాతం ఓటుబలం కలిగి గట్టిపోటీ ఇస్తున్నా మోడీప్రభ, కమలనాథుల ఎన్నికల రణతంత్రంతో నిలబడలేకపోతోంది.పటేళ్లను దువ్వి ఆకర్షించడానికి బిజెపి అధినాయకత్వం అనేక చర్యలు చేపట్టి ఒకశాతం జనాభాలేని జైనులకుచెందిన విజయ్ రూపానిని సిఎం పదవినుండి తప్పించి భూపేంద్ర పటేల్‌కు ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టింది. భూపేంద్ర ప్రస్తుతం ఘట్లోడియా స్థానం నుండి పోటీ చేస్తున్నారు.పటేదార్ అనామర్ ఆందోళనకు నాయకత్వంవహించిన యువతనే హార్దిక్‌పటేల్ (29)ని బిసిల సమస్యలపై పోరుకు దిగిన అల్పేష్‌ఠాకుర్‌ను బుజ్జగించి కమలం పార్టీలో చేర్చుకున్నారు.ఉనాలో దళితులకోసం పోరాటంచేసి అందరిదృష్టిని ఆకర్షించిన జిగ్నాష్‌మేవానీ కాంగ్రెస్‌లోచేరి ఆపార్టీ తరపున గాంధీనగర్‌నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. గుజరాత్ జనాభాలో దాదాపు 15శాతం ఉన్నపటేళ్లు ప్రధానంగారైతువర్గం. 50అసెంబ్లీ స్థానాల్లో పటేళ్ల పాత్రకీలకం.మరో 40స్థానాల ఫలితాలనుసూరత్ నగరంలో నాలుగు అసెంబ్లీ ఫలితాలను ప్రభావం చేయగలరు. అందుకే కాంగ్రెస్ 42,బిజెపి 45,ఆమ్ ఆద్మీపార్టీ 46 స్థానాలను పటేల్ కులస్తులకు కేటాయించాయి. యువనేత హార్దిక్‌పటేల్ ఇప్పుడు అహ్మదాబాద్‌లోని విరామ్‌గావ్ నుండి కమలం గుర్తుపై కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే లఖాబోయ్ చార్వాడ్‌నుండి గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. బిజెపి లేవాపటేళ్లకు 25,కద్వాపటేళ్లకు 20, బిసిలకు అత్యధికంగా 58మంది అభ్యర్థులకు (వారిలో ఠాకుర్లే అధికం)15మంది ఎస్సీలు, 28మంది ఎస్టీలకు టికెటిచ్చి అందరి ఆదరణతో ఈసారి 150స్థానాలు గెలవగలమని ధీమాతో ఉంది. ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల తేదీల ప్రకటనకుకొన్ని నెలల ముందే ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి కమలం పార్టీ గెలిపించడానికి గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. భారత్ జోడో యాత్రకు రెండు రోజులు విరామం ప్రకటించి కాంగ్రెస్‌నేత రాహుల్ సూరత్ సౌరాష్ట్రలలో ఎన్నికల ప్రచారం చేస్తూ కేంద్రం, గుజరాత్‌లలోని బిజెపి ప్రభుత్వాలు బడాపెట్టుబడిదార్ల కోసమే పనిచేస్తున్నాయని, పేదలూ రైతుల



కోసం కాదని నిశితంగా విమర్శించారు.పెద్ద పారిశ్రామికవేత్తలకు లక్షలకోట్ల రుణాలు మాఫీచేస్తూ పేద మధ్యతరగతి, రైతువర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నారనీ ప్రధాని మోడీ డాంబికాలుపోతున్నారనీ కమలం పార్టీ ఓటు ద్వారా గద్దెదించాలనీ రాహుల్ గుజరాత్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ రాహుల్ విమర్శలను తిప్పికొడుతూ వారిది రాజవంశం. తాను సామాన్యుడిననీ, రాముడు, కృష్ణుడు కాలం నుండి ఆదివాసీలున్నా కాంగ్రెస్ వారి బాగోగులు పట్టించుకోలేదన్నారు. తొలి విడత ఎన్నికలు జరిగే కచ్, సౌరాష్ట్ర ప్రాంతాలలో ఎన్నో ప్రచారం సభల్లో ప్రసంశించిన మోడీ గుజరాత్ అభివృద్ధికి కమలం సుపరిపాలనే కారణమన్న ఆదునిక గుజరాత్‌ను నిర్మించింది తామేనన్నారు. కమలం గుర్తుకు ఓటేస్తే తనకు ఓటేసినట్లేనీ, మళ్లీ గెలిపించి నవ గుజరాత్ నిర్మాణానికి నాంది పలకాలనీ, రెండింజన్ల (కేంద్ర,రాష్ట్రం) ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత వేగంగా అమలు చేసి సుపరిపాలన అందిస్తామనీ ప్రధాని ఎన్నికలన సభల్లో హామీఇస్తున్నారు. మోడీ ప్రధానిగా ఉన్నందుకే ఎన్నో భారీ ప్రాజెక్టులు గుజరాత్‌కు వచ్చాయి. 38,837 పరిశ్రమలకో తమిళనాడు దేశంలో తొలిస్థానంలో నిలవగా, మహారాష్ట్ర రెండో స్థానంలో ఉండేది. ప్రధాని చొరవ వల్ల గుజరాత్‌లో పరిశ్రమల సంఖ్య 28,479కి పెరిగి,రెండోస్థానంలో నిలిచి 20లక్షలమందికి ఉద్యోగాలు కల్పిస్తోంది.మహారాష్ట్ర (11 కోట్లజనాభా)3వ స్థానంలోకి వెళ్లింది. 2020-21లో మహారాష్ట్రద్రవ్యలోటు రూ.54,618 కోట్లు కాగా గుజరాత్ ద్రవ్యలోటు రూ.33,516 కోట్లు. ఇదే కాలంలో గుజరాత్ స్థూల ఉత్పత్తి (జిఎస్‌డిపి) రూ.18,79,826. ఇది అంతకుముందు సంవత్సరం కంటే 13శాతం అధికం.మోడీ ఆయన బృందం గుజరాత్ నమూనా గురించి ఊదరగొడుతున్నా అభివృద్ధి ఫలాలు అందరికీ అందడంలేదనీ, ఆరోగ్య,వైద్యరంగాలలో సాధించాల్సింది ఎంతోఉందని స్పష్టమవుతోంది. అహ్మదాబాద్‌లో మంచినీరు, విద్యుత్,సౌకర్యాలు మెరుగ్గాఉన్నా గుజరాత్ పల్లెల్లో ఎక్కడ చూసినా మురుగునీరు పారుతూ, చెత్తాచెదారం పేరుకుని అపరిశుభ్రంగా ఉండటం. మట్టిరోడ్లే గతికావడం చూస్తే స్వచ్ఛభారత్ అవశ్యకత గుజరాత్‌లోనే మరింతకాలం కొనసాగాల్సిన అవసరం ఉంది.గుజరాత్ నమూనా వల్ల పట్టణాలు నగరాల్లో మధ్యతరగతి, కొత్త మధ్యతరగతి వర్గాలువెరిసి బిజెపి వారి ఓట్లతోనే 73 స్థానాలకుగాను బిజెపి 55 గెలిచింది. ఈసారికూడా అదే ధీమాతోవున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఇళ్లకు 300యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచితవిద్య, మెరుగైన వైద్యసౌకర్యాలు కల్పిస్తామని,18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.వెయ్యి, యువతకు రూ.మూడువేల నిరుద్యోగ భృతి, రూ.మూడు లక్షల వరకు రైతుల రుణాల రద్దువంటి వాగ్దానాలు చేసింది.దీంతో కలవరపడిన బిజెపికూడా బాలికలకు ఉచిత సైకిళ్లు,కాలేజీ యువకులకుస్కూటర్లు, రైతులకువడ్డీలేని రుణాలవంటి ఉచిత హామీలిస్తోంది.కాంగ్రెస్ కూడా వంటగ్యాస్ సిలెండర్ రూ.500కే ఇస్తామనీ, 300 యూనిట్లవరకు ఉచితవిద్యుత్, పది లక్షల ఉద్యోగాల్పన, రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం,రూ.3వేల నిరుద్యోగ భృతి, మత్స్యకారులకు రూ.మూడు లక్షల వరకు రుణమాఫీ వంటి ఎన్నికల హామీలతో ఆకట్టుకుంటోంది.రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ గుజరాత్ ఎన్నికలను పర్యవేక్షిస్తూ పార్టీ జాతీయనేతలతో ప్రచారం చేయిస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ప్రచారం చేయనున్నారు.ఎన్‌సిపికి మూడు స్థానాలిచ్చి కాంగ్రెస్ 179 స్థానాలకు పోటీ చేస్తోంది. భారతీయ గిరిజన పార్టీ బలం ఆదివాసీల ప్రాంతాలకే పరిమితం.కాంగ్రెస్‌కు ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, బిసి ఓట్లే కీలకం. ఒవైసీ మజ్లిస్‌పార్టీ పోటీకి దిగడం వల్ల పరోక్షంగా బిజెపికి మేలు జరిగి కాంగ్రెస్‌కు కొంత నష్టం జరగవచ్చంటున్నారు.2021 ఫిబ్రవరిలో 8నగరపాలక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో ఆరు బిజెపికి దక్కాయి.సూరత్‌నగర పాలక సంస్థ ఎన్నికల్లో 28కార్పొరేట్ స్థానాలు దక్కడంతో ఆమ్ ఆద్మీపార్టీలో గుజరాత్ పీఠంపై ఆశలు చిగురించాయి.నగరంలో బిజెపి ఓట్లను ఆమ్ ఆద్మీ పార్టీ ఆకర్షిస్తే తమకు ఎక్కువ స్థానాలు వస్తాయని కాంగ్రెస్ ఆశ. గ్రామీణ ఓట్లు చీలితే మేలని కమలం నమ్మకం. గుజరాత్‌లో 90 లక్షల రైతులున్నారు. సేద్యపురంగం సంక్షోభం, కనీస మద్దతు ధర రాకపోవడం వారినిక్రుంగదీస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ 2014నుండి గుజరాత్ నుండి విస్తరించడానికి యత్నిస్తున్నా ఒక్కసీటు గెలవలేదు.ఈసారి ముక్కోణపు పోటీ వల్ల ఓట్లు చాలా వచ్చి పోటీ ప్రధానంగా కాంగ్రెస్, బిజెపిల మధ్య ఉంటుందని మోడీ ప్రధానిగా ఉండటం, అనేక అభివృద్ధి పథకాలు చేపట్టడం వల్ల ఏడవసారి కూడా విజయం తమదేనని, మోడీ కోటపై మళ్లీ కాషాయ జెండా ఎగరడం తథ్యమని కమలనాథుల ధీమా. ●

**(రచయిత: సీనియర్ జర్నలిస్టు)**

# ఆస్ట్రేలియా యువతి హత్యవెనుక మిస్టరీ!

**ఆస్ట్రేలియా, నవంబరు 26:** ఆస్ట్రేలియాలో ఓ యువతిని హత్య చేసి భారత్‌కు పారిపోయిన వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. ఆ యువతిని అతడు ఎందుకు చంపాడో నాలుగేళ్ల తర్వాత కారణం వెల్లడైంది. 2018లో క్వీన్స్ లాండ్‌లో రజ్వీందర్ సింగ్ అనే భారతీయ వ్యక్తి, బీచ్‌లో టోయా కార్డింగ్లే అనే అమ్మాయిని



కడతేర్చాడు. హత్య చేసిన రెండ్రోజుల తర్వాత రజ్వీందర్ ఆస్ట్రేలియా నుంచి పరారయ్యాడు. ఆస్ట్రేలియా ప్రభుత్వం అతడిపై రూ.5.50 కోట్ల నజరానా ప్రకటించింది. అతడిని పట్టించడంలో సాయపడాలంటూ భారత కేంద్ర ప్రభుత్వాన్ని సాయం కోరింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని జిటి కర్నాల్ రోడ్డు వద్ద రజ్వీందర్ సింగ్‌ను స్పెషల్ సెల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని కోర్టులో హాజరుపర్చగా, ఐదు రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించారు. కాగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్న అధికారి ఆసక్తికర సంగతులు వెల్లడించారు. రజ్వీందర్ సింగ్ ఇన్నిస్ ఫాయిల్‌లోని ఓ ఆసుపత్రిలో నర్సుగా పనిచేసేవాడు. హత్య జరిగిన రోజున రజ్వీందర్ సింగ్ భార్యతో గొడవపడి బీచ్‌కు వెళ్లాడు. ఓ ఫార్మసీ వర్కర్ అయిన టోయా అదేసమయంలో తన కుక్కతో షికారుగా బీచ్‌కు వచ్చింది. అక్కడే ఉన్న రజ్వీందర్‌ను చూసి కుక్క అరవడం మొదలుపెట్టింది. దాంతో ఆగ్రహానికి గురైన రజ్వీందర్ సింగ్, కుక్క యజమాని టోయాతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం ఆవేశంతో తన వద్ద ఉన్న కత్తితో టోయాను పొడిచి చంపాడు. ఆమె మృతదేహాన్ని ఇసుకలో పూడ్చివేసి, కుక్కను అక్కడే ఓ చెట్టుకు కట్టేసి పరారయ్యాడు. అరెస్టు భయంతో ఉద్యోగం వదిలేసి, భార్య, ముగ్గురు పిల్లలను కూడా వదిలేసి భారత్‌కు పారిపోయి వచ్చాడు. అతడి అరెస్ట్ కోసం ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇంటర్ పోల్‌ను అప్రమత్తం చేసింది. రజ్వీందర్ సింగ్‌ను అరెస్ట్ చేయడం కోసం ఇంటర్ పోల్ రెడ్ కార్నర్ నోటీసులు జారీచేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు ఈ నెల 21న అతడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీచేసింది. రజ్వీందర్‌ను అరెస్టు చేసిన నేపథ్యంలో త్వరలోనే అతడిని క్వీన్స్ లాండ్ పోలీసులకు అప్పగించనున్నారు.

# గుజరాత్ ఎన్నికల బిజెపి మేనిఫెస్టో విడుదల



## ఆస్తుల విధ్వంసం రికవరీకి ప్రత్యేక చట్టం

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

**గాంధీనగర్, నవంబరు 26:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. కాసేపటి క్రితం బిజెపి మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇందులో ప్రజలకు భారీ హామీలను బిజెపి గుప్పించింది. అయితే ఉచితాలకు పెద్ద పీట వేయకపోవడం గమనార్హం. అభివృద్ధే లక్ష్యంగా మేనిఫెస్టోను రూపొందించినట్లు తెలిపింది. గాంధీనగర్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, గుజరాత్ బిజెపి అధ్యక్షుడు సిఆర్ పాటిల్ మేనిఫెస్టోను విడుదల చేశారు. మేనిఫెస్టోలో : 2036లో ఒలింపిక్ గేమ్స్ నిర్వహణకు గాను గుజరాత్ ఒలింపిక్ మిషన్ ప్రారంభిస్తాం. ఉగ్రముప్పు నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు యాంటి రాడికలైజేషన్ యూనిట్ ఏర్పాటు. ఉమ్మడి పౌరస్మృతి అమలు. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన. మహిళలకు లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు. వ్యవసాయ మార్కెటింగ్ మౌలిక వసతులకు రూ.10 వేల కోట్ల కేటాయింపు. విద్యార్థినులకు కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య. రూ.10వేల కోట్లతో రాష్ట్రంలోని 20 వేల స్కూళ్ల అభివృద్ధి. ఆయుష్మాన్ భారత్ కింద వార్షిక బీమా మొత్తం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు. మహిళలు, వృద్ధులకు ఉచిత బస్సు ప్రయాణాలు. ఒబిసి, ఇడబ్ల్యుఎస్ విద్యార్థులకు ఆర్థిక సాయం. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసంచేసే వారిపై కఠిన చర్యలు. బాగా చదివే కాలేజి విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు. డిసెంబర్ 1,5 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 8న ఫలితాలు వెలువడనున్నాయి. గత ఎన్నికల్లో బిజెపి 99 సీట్లను గెలుచుకోగా, కాంగ్రెస్ 77 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. అయితే ఎన్నికల అనంతరం 14 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపిలో చేరారు. అలాగే సంఘ వ్యతిరేకశక్తులు చేపట్టే ప్రభుత్వ, ప్రైవేటు ఆస్థుల విధ్వంసం జరిగితే వారినుంచే నష్టం రికవరీకి ప్రత్యేక చట్టం అమలుకు తెస్తామని ప్రకటించింది.


# ప్రపంచ దేశాల్లో 64.58 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

## 66.35 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, నవంబరు 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు స్వల్పంగాపెరుగుతూ వస్తున్నాయి. రోజురోజుకూ చిన్న దేశాల్లో ఈ వైరస్‌పట్ల కలవరం పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 64.57 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.35 లక్షలమందిచనిపోయారు. మరో 36,427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.43కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 23.77 కోట్లమందికి వైరస్‌సోకి19.59 లక్షలమందిచనిపోయారు. మరో 7617 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.28 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 11.90 కోట్లకుపైగా నమోదుకాగా 15.63 లక్షలమందిచనిపోయారు. మరో 8120 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.44 కోట్లకుపైగా ఉంటే మరో 29.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.84 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.96 లక్షలమంది చనిపోయారు. మరో 9546 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19. కోట్లకుపైబడితే మరో 69.16 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.49 కోట్లకుపైగా నమోదుకాగా 13.35 లక్షలమందిచనిపోయారు.మరో 10,160 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.31కోట్లకుపైగా ఉంటే మరో 5,36,994 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా నమోదుకాగా 2,58,073 మంది చనిపోయారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాకేసులుంటే వారిలో 2,58,073 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,30,736 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.29 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయ్యాయి. వారిలో 22.157 మందిచనిపోయారు. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,95,758 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

## బాలివుడ్ సీనియర్ నటుడు

# విక్రమ్‌గోఖలే కన్నుమూత



**ముంబయి,నవంబరు 26:** వృద్ధతరం బాలివుడ్ నటుడు విక్రమ్‌గోఖలే కన్నుమూసారు. చలనచిత్రాలతోపాటు పలు టివిసీరియళ్లలోకూడా గోఖలే నటించారు. పూణెలో శనివారం ఆయన తుదిశ్వాస విడిచారని కుటుంబసభ్యులు తెలిపారు. 80 ఏళ్ల గోఖలే హమ్‌దిల్‌దే చుకే, సనమ్, భూభలైయా వంటి సినిమాల్లో నటనకు మంచి గుర్తింపు పొందారు. అనారోగ్యంతో ఆయన్ను పూణెలోని ప్రైవేటు ఆసుపత్రిలో కుటుంబసభ్యులు చేర్పించారు. దీనానాథ్‌మంగేష్కర్ ఆసుపత్రిలోచేరిన గోఖలే చికిత్స పొందుతూనే మృతిచెందినట్లు తేలింది. సకాలంలో చికిత్సలద్వారా ఆయన ఎంతో కోలుకున్నారు. తిరిగి మళ్లీ ఆయన ఆరోగ్యం క్షీణించి విషమపరిస్థితిలోకి వెళ్లింది. ఆసుపత్రిలోనే ఆయన తుదిశ్వాస విడిచినట్లు అటు వైద్యులు, కుటుంబసభ్యులు కూడా తెలిపారు. ఆయన అంతిమ సంస్కార క్రియలు శనివారమే వైకుంఠ్ శ్మశానవాటికలో పూర్తిచేసారు. గోఖలే అగ్నిపీఠ్; ఖుదాగవా చిత్రాల్లోకూడా మంచి పాత్రలు పోషించారు. 2010లో ఉత్తమ నటుడి అవార్డుకూడా సాధించారు. ఘర్ ఆజా పర్దేశి, అల్పవిరామ్, జానా నదిల్‌సే దూర్,సంజీవిని, ఇంద్రధనుష్ వంటి సీరియళ్లలో మంచి పాత్రలుపోషించారు. చంద్రకాంత్‌గోఖలే కుమారుడయిన గోఖలే ముందు మరాఠి సినిమాలతోనే కెరీర్‌ప్రారంభించారు. అఘాత్ సినిమా ఆయన దర్శకత్వంలోనే వచ్చింది. ఆయన చివరిగా అభిమన్యుదాసాని, శిల్పాశెట్టిలు నటించిన నికమ్మ చిత్రం.

## మహిళలపై రామ్‌దేవ్‌బాబా వివాదాస్పద వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,నవంబరు 26:** యోగా గువురురామ్‌దేవ్‌బాబా చేస్తున్న వ్యాఖ్యలు అనేకసార్లు వివాదాస్పదం అవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన మహిళల దుస్తులపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. దాంతో ఆయన మరోసారి వివాదాలు కొనితెచ్చుకున్నట్లయింది మహిళలు ఎటువంటి దుస్తులుధరించకపోయినా బాగుంటారని బాబా అన్నారు. పతంజలి యోగపీఠ్ ఆధ్వర్యంలో థానేలో నిర్వహించిన యోగా సైన్స్ శిబిరం, మహిళల సమావేశంలో బాబా ప్రసంగించారు. మహిళలు చీరెల్లో అందంగా కనిపిస్తారు. సల్వార్‌సూట్‌లలోకూడా అందంగా కనిపిస్తారు. నాకళ్లకు అయితే వాళ్లు దుస్తులు ధరించకున్నా బాగుంటారని అన్నారు. యోగా క్లాసుకు వస్తున్న మహిళలనుద్దేశిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలుచేసారు. కొద్దిరోజులుగా మహారాష్ట్రలో మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యలపై దుమారం చెలరేగేఉతోంది. ఇదేసందర్భంలో యోగా గురు చేసిన వ్యాఖ్యలు మరోసారి కలకలం సృష్టించాయి. పైగా రామ్‌దేవ్ వ్యాఖ్యల సమయంలో మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృతా ఫడ్నవిస్; సిఎం ఏక్‌నాథ్‌షిండే కుమారుడు శ్రీకాంత్ షిండేకూడా ఉన్నారు. వీరి సమక్షంలోనే ఆయన ఈ ప్రకటనచేసారు. రామ్‌దేవ్ వ్యాఖ్యలను మహారాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సచిన్ సావంత్ తీవ్రంగా వ్యతిరేకించారు. రామ్‌దేవ్ అసలు రంగు బయటపడిందన్నారు. మహిళలకు ఆయన ఇచ్చే గౌరవం ఎలాంటిదో అర్థమయిందని ఆయన విమర్శించారు.

## బెంగాల్ సిఎం మమతకు గ్జేవియర్స్ వర్సిటీ గౌరవ డాక్టరేట్

**కోల్‌కత్తా, నవంబరు 26:** పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రికి కోల్‌కత్తాలోని సెయింట్ గ్జేవియర్స్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ప్రధానంచేస్తోంది. రాష్ట్రంలో ఉన్నత విద్యకు ఆమె అందించిన సేవలు, కృషికి నిదర్శనంగా



ఆమెకు గౌరవ డాక్టరేట్ ఇస్తున్నట్లు ప్రకటించింది. వైస్‌ఛాన్సలర్ ఫాదర్ ఫెలిక్స్‌రాజ్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీ పంపించిన ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి కార్యాలయం ఆమోదం తెలిపిందని వచ్చే ఏడాది ఫిబ్రవరి ఆరవ తేదీ జరిగే సంస్థ స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి గౌరవ డాక్టరేట్ ప్రధానంచేయనున్నట్లు తెలిపారు. ఆమెనుంచి అధికారికంగా ఆమోదం లభించిందని ఆమె స్వయంగా అసెంబ్లీలోనే వెల్లడించారని, ఉన్నత విద్యారంగం మరింత విస్తృత వ్యాప్తికి ఆమెచేసిన కృషికి నిదర్శనంగా ఈ డాక్టరేట్‌ప్రధానం చేయాలని నిర్ణయించినట్లు ఫెలిక్స్‌రాజ్ తెలిపారు. అలాగే 2017లో సంస్థ స్థాపనకు ఆమె ఇతోధిక సహకారం అందించా రన్నారు. కోల్‌కత్తాలోని కొత్తనగరంలో ఈ యూనివర్సిటీని ప్రైవేటు రంగంలో స్థాపించారు. తృణమూల్‌కాంగ్రెస్ హయాంలోనే ఈ యూని వర్సిటీకి స్థలం కేటాయించారు. 2018 జనవరిలోనే ప్రభుత్వరంగంలోని కల్‌కత్తా యూనివర్సిటీ ముఖ్యమంత్రికి గౌరవ డాక్టరేట్‌ప్రధానంచేసింది.

# సైనికుల కుటుంబ సభ్యులతో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాటా మంతి



**మాస్కో, నవంబరు 26:** రష్యా సైన్యం ఉక్రెయిన్ ప్రధాన నగరాలపై క్షిపణి దాడులు తీవ్రతరం చేసిన వేళ ఎట్టి పరిస్థితుల్లోనే వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ఉక్రెయిన్ నాయకత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ తమ దేశ సైనికుల కుటుంబసభ్యులను కలిశారు. యుద్ధంలో మరణించిన సైనికుల మాతృమూర్తులకు ఆయన ధైర్యం చెప్పారు. మీ బాధను అర్థం చేసుకోగలను. కుటుంబసభ్యులు లేని లోటును ఎవరూ తీర్చలేరు. నాతో సహా, రష్యా ప్రభుత్వ నాయకత్వం, ఉన్నతాధికారులు మీ బాధను పంచుకుంటున్నాం. మీ ఆప్తుల మరణాలకు సాధారణంగా సంతాపం తెలిపి దానిని చిన్న విషయంగా చూపించే ధైర్యం చేయను. కొడుకులను కోల్పోయి దుఃఖంలో ఉన్న మాతృమూర్తులకు రష్యా ఎప్పటికీ రుణపడి ఉంటుంది. వయసులో చిన్నా, పెద్ద అనే వ్యత్యాసం లేదు. ఏ వయసువారైనా తల్లికి కుమారుడే. మీ కుమారులు దేశం కోసం క్లిష్ట పరిస్థితుల్లో పోరాటం చేస్తున్నారు అని పుతిన్ వారితో చెప్పారు. ఆదివారం రష్యాలో మదర్స్‌డే నిర్వహిస్తున్న నేపథ్యంలో పుతిన్ సైనికులు మాతృమూర్తులకు అభినందనలు తెలిపారు. సైనిక కుటుంబాలకు ఆయన కీలక సూచన చేశారు. యుద్ధం గురించి టివి, ఇంటర్నెట్‌లో నకిలీ సమాచారం వ్యాప్తి చెందుతోందని అన్నారు.

కాబట్టి మీరు చదివే, చూసే ప్రతి విషయాన్ని నమ్మవద్దని సైనికుల కుటుంబసభ్యులను ఆయన కోరారు. వాటిలో చూపించే చెప్పే దానికంటే పరిస్థితులు మరింత క్లిష్టంగా ఉన్నాయని పుతిన్ వారితో చెప్పినట్లు స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి.

ఉక్రెయిన్‌పై యుద్ధానికి ఫిబ్రవరి 27న రష్యా సేనలను పంపిన తర్వాత వారి కుటుంబసభ్యులతో పుతిన్ భేటీ కావడం ఇదే తొలిసారి. యుద్ధం కోసం రష్యా అనుసరిస్తున్న విధానాలపై సైనిక కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పోస్ట్ చేసిన నేపథ్యంలో వారితో పుతిన్ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

# భారత్‌లో కరోనా కేసులు 388, మృతులు 3

## మొత్తం కరోనా బాధితులు 4,46,71,219

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 388 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,71,219కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,35,216 మంది కోలుకోగా 5395 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,608కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,522కి చేరగా,79,86,586 మంది వరకు కోలుకున్నారు.1,48,405మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,819కి చేరింది.అందులో 67,52,512 మంది కోలుకున్నారు.71,487మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,054కి చేరింది.అందులో 40,29,168మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,035కి చేరింది.అందులో 35,55,666 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# రైల్వే ఇంజన్లనూ ఎత్తుకుపోతున్న దొంగలు

## బీహార్‌లో పెచ్చుమీరుతున్న చేతివాటం

**పాట్నా, నవంబరు 26:** బీహార్‌లో దొంగలు పేట్రేగిపోతున్నారు. ఇప్పటివరకూ నగదు, నగలు, ఇతరత్రా విలువైన ఆభరణాలను దోచుకుని వెళ్లేదొంగలు బీహార్‌లో అయితే ఏకంగా రైలు ఇంజన్‌నే ఎత్తుకెళ్లిపోయారు. బరౌనీలోని గడారా యార్డుకు రిపేర్లకోసం తరలించిన రైలు డీజిల్ ఇంజన్‌భాగాలను దొంగలు ఎత్తుకుపోయారు. దానికోసం ఆ దొంగలు ఒక సొరంగం కూడా తవ్వారు. ఆ సొరంగం గుండా దొంగలు యార్డులోకి ప్రవేశించి ఇంజన్లను విప్పి విడిభాగాలను బస్తాల్లో వేసుకుని ఎత్తుకుపోయారు. ముజఫరాపూర్‌లోని ఓ ఇనుప తుక్కు గోడౌన్‌పై పోలీసులు దాడిచేసారు. ఈ సందర్భంగా 13 బస్తాల రైలు ఇంజన్ విడిభాగాలుకనిపించాయి. దాంతో దొంగలు దేన్నీ వదిలిపెట్టడంలేదని తేలిపోయింది. చివరకు పాతకాలంనాటి వారసత్వ సంపదలో భాగమైన ఇంజన్లను ఎత్తుకుపోయి ముక్కలుగాచేసి విక్రయిస్తున్నారు. ముజఫరాపూర్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ పిఎస్ దూబే మాట్లాడుతూ గర్హ్వా యార్డుకు మరమ్మతులకోసం తీసుకువచ్చిన డీజిల్ ఇంజన్ దొంగిలించినందుకు బరౌని పోలీస్‌స్టేషన్‌లో గత వారం కేసునమోదుచేసి ముగ్గురిని అరెస్టుచేసినట్లు తెలిపారు. రైల్వే యార్డుకు సొరందం తవ్వారని దాని ద్వారా ఇంజన్‌కు సంబంధించి లోకోమోటివ్‌భాగాలు ఇతర వస్తువులను బస్తాల్లోకి తీసుకువెళ్లినట్లు తెలిపారు. అయితే దొంగలేకాకుండా అధికారులు కూడా తమ చేతివాటంచూపిస్తున్నారు. గత ఏడాది సమస్తిపూర్ లోకో డివిజన్‌కు చెందిన ఓరైల్వే ఇంజనీర్ పూర్ణియా కోర్టు ఆవరణలో ఉంచిన పాత ఆవిరి ఇంజన్‌ను విక్రయించుకోవడం సంచలనం కలిగించింది.

# అఫ్తాబ్‌పూనావాలాకు 13రోజుల జ్యుడిషియల్‌కస్టడీ

## శ్రద్ధ హత్యతర్వాత డాక్టర్‌తో అఫ్తాబ్ డేటింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 26:** దక్షిణ ఢిల్లీలో తన ప్రియురాలిని 36 ముక్కలుచేసిన దుం హంతకుడు అఫ్తాబ్ పూనావాలాను 13 రోజుల జ్యుడిషియల్‌కస్టడీకి కోర్టు ఆదేశించింది. తన ప్రియరాలు శ్రద్ధావాకర్‌ను 35 ముక్కలుచేసి హత్యచేసిన ఈ దుండగుడికి కోర్టు శనివారం జ్యుడిషియల్‌కస్టడీకి పంపిస్తున్నట్లు ప్రకటించింది. పోలిగ్రాఫ్ పరీక్షలునిర్వహించిన తర్వాత నార్కో విశ్లేషణాపరీక్షలు కూడా నిర్వహించాల్సి ఉంది. సోమవారం నిందితుడికి నార్కో ఆనాలిసిక్ పరీక్షలు కూడా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. పాలిగ్రాఫ్‌పరీక్షలపరంగా అన్ని దశల్లోను పూర్తిచేసామన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు అఫ్తాబ్‌ను తీసుకువచ్చారు. ఢిల్లీలోని రోహిణిలో ఉన్న ల్యాబ్‌కు పాలిగ్రాఫ్ మూడోదశ పరీక్షకోసం తీసుకువచ్చారు. సుమారు ఎనిమిది గంటలపాటు అఫ్తాబ్‌కు పరీక్ష నిర్వహించారు. అఫ్తాబ్ వైఖరి సక్రమంగా ఉండక పోవడంతో అధికారులు ఆతని వాంగ్మూలాలను నమోదుచేయడం కూడా కష్టంగానే భావించారు. శ్రద్ధా వాకర్ హత్యతర్వాత అఫ్తాబ్ డేటింగ్ యాప్‌లో పడిన మహిళను కూడా సంప్రదించారు. వృత్తిరీత్యా డాక్టర్ అయిన మహిళ డేటింగ్ యాప్ బంబుల్‌లో పరిచయం అయింది. అదే ప్లాట్‌ఫామ్‌పై రెండేళ్లక్రితం శ్రద్ధాతో పరిచయం పెంచుకున్నాడు. ఆమహిల ఒక సైకాలిస్టు అని పోలీసులు తెలిపారు. కాగా శ్రద్ధా వాకర్ మృతదేహం విడిభాగాలను వివిధ ప్రాంతాల్లో విసిరేసిన అఫ్తాబ్ ఇప్పటికీ ఆమె తలభాగాన్ని సాధించలేకపోతున్నారు.దొరికిన విడిభాగాలు కూడా శ్రద్ధ శరీరానివేనని చెప్పలేకపోతున్నట్లు తేలింది.

# వచ్చే బడ్జెట్‌లోనే 400కుపైగా వందే భారత్ రైళ్లు

## రైల్వేశాఖ ప్రతిపాదనలు



**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశప్రజలందరికీ వందేభారత్‌రైళ్లలోప్రయాణించే వెసులుబాటు కలుగుతోంది. వచ్చే బడ్జెట్‌లో 300నుంచి 400వరకూ వందేభారత్ రైళ్లనుప్రవేశపెట్టేప్రకటన చేయవచ్చని రైల్వేశాఖ చెపుతోంది. మూడునాలుగేళ్లలో 475 వందేభారత్‌రైళ్లను పట్టాలెక్కించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. వీటికి అదనంగా మరిన్ని వందేభారత్‌రైళ్లనుప్రవేశపెట్టేప్రకటన చేస్తుందని రైల్వేలనుంచే సమాచారం లీక్ అయింది. ప్రస్తుత రైళ్లతోపోలిస్తే వేగంగా ప్రయాణిస్తున్న వందేభారత్‌రైళ్లు సెమీ హైస్పీడ్ రైళ్లుగా భావిస్తున్నారు. గంటకు 180 కిలోమీటర్ల వేగంతో వెళ్లే సామర్థ్యం వీటి సొంతం. ప్రస్తుతం 130 కిలోమీటర్లకే వేగాన్ని పరిమితంచేస్తున్నారు. ప్రస్తుత రైల్వేట్రాక్‌లపై వీటిని వేగంగా నడిపించేలా డిజైన్‌లోనూ మార్పులుచేయనున్నారు. మొదటి స్లీపర్‌కోచ్ వందేభారత్‌రైలు 2024 మొదటి మూడునెలల్లోప్రారంభం అవుతుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ప్రస్తుతం వందేభారత్ రైళ్లను బ్రాడ్‌గేజ్‌నెట్‌వర్క్‌కు అనుగుణంగా తయారుచేస్తుండగా వచ్చే ఏడాదిలో స్టాండర్డ్‌గేజ్‌కు అనుగుణంగా తయారుచేస్తారనితెలిపారు. స్టాండర్డ్‌గేజ్ అయితే అధికవేగంతో రైళ్లుప్రయాణించేందుకు అనుకూలంగా ఉంటుంది. 220 కిలోమీటర్ల వేగంతో వెళ్లేందుకు అనుకూలంగా రాజస్థాన్‌లో ఒకటెస్ట్‌ట్రాక్‌ను నిర్వహిస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు.

## ఓటు హాక్కు ఉంటేనే మహారాష్ట్రలో కాలేజీ సీటు

**ముంబై, నవంబరు 26:** ఓటరుగా నమోదుపై యువతలో పేరుకుపోయిన నిర్లక్ష్యాన్ని తొలగించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాలేజీల్లో ప్రవేశాలను ఓటు హక్కుతో ముడిపెట్టాలని నిర్ణయించింది. అడ్మిషన్ కావాలంటే ఓటు హక్కు తప్పనిసరిగా ఉండాలని రూల్ తీసుకురానున్నట్లు తెలిపింది. పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ కొత్త నిబంధన అమలు చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరోవైపు వచ్చే యేడాది జూన్ నుంచి జాతీయ విద్యావిధానం ద్వారా రాష్ట్రంలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. రాష్ట్ర ఉన్నత విద్యావ్యవస్థలో చదువుతున్న 50 లక్షల మంది విద్యార్థులను ఓటర్లుగా నమోదు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే కేవలం 32 లక్షల మంది మాత్రమే ఓటు హక్కు కోసం ముందుకొచ్చారు. దీంతో యూనివర్సిటీలు, కాలేజీలలో అడ్మిషన్ కావాలంటే ఓటు హక్కు ఉండాల్సిందేనని రూల్ తెచ్చారు. యూనివర్సిటీలలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సును వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# విదేశీ విద్యార్థులపై రిషి సునాక్ ఆంక్షలు

**లండన్, నవంబరు 26:** బ్రిటన్‌లో రిషి సునాక్ ప్రభుత్వాన్ని వలసలు కలవరపెడుతున్నాయి. దేశంలో వలసదారుల సంఖ్య నానాటికీ పెరుగుతుండడంతో దీన్ని నియంత్రించేందుకు కొత్త విధానాన్ని తీసుకురావాలని ప్రధాని సునాక్ యోచిస్తున్నారు. ఇందుకోసం విదేశీ విద్యార్థుల సంఖ్యను తగ్గించడంతో పాటు ఇతర మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలిసింది. వలస వ్యవస్థలను పటిష్టం చేసేందుకు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నాం. వలస దారుల సంఖ్యను తగ్గించేందుకు ప్రధాని సునాక్ పూర్తిగా కట్టుబడి ఉన్నారు అని డౌనింగ్ స్ట్రీట్ అధికార ప్రతినిధి మీడియాకు తెలిపారు. ఇందులో భాగంగానే యుకేకు వచ్చే విదేశీ విద్యార్థులపై కొన్ని ఆంక్షలు విధించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దగా ప్రాధాన్యం లేని డిగ్రీల కోసం వచ్చే విద్యార్థులు, డిపెండెంట్ వీసాలతో వచ్చే విద్యార్థులపై ఈ ఆంఒలు ఉండే అవకాశముంది. అయితే ఈ ఆంక్షలు ఏంటీ, ప్రాధాన్యం లేని డిగ్రీలు అని వేటిని నిర్ణయిస్తారనే దానిపై ఆ అధికార ప్రతినిధి స్పష్టతనివ్వలేదు. బ్రిటన్‌లో ఇటీవల వలసల సంఖ్య భారీగా పెరిగింది. 2021లో 1.73 లక్షల మంది వలసదారులు ఉండగా, ఈ యేడాదికి ఆ సంఖ్య 5 లక్షలు దాటడం విశేషం. అయితే అంతర్జాతీయ విద్యార్థుల్లో ఎక్కువ మంది భారతీయులే ఉన్నారు. దీంతో సునాక్ ప్రభుత్వం ఆంక్షలు విధిస్తే, భారతీయులపైనే అధిక ప్రభావం ఉండే అవకాశముందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అయితే విదేశీ విద్యార్థుల సంఖ్యను తగ్గించడం



ద్వారా వలసలను నియంత్రించడం అనేది చాలా క్లిష్టమైన ప్రక్రియ అని నిపుణులు చెబుతున్నారు. బ్రిటన్‌లో కొన్ని విశ్వవిద్యాలయాలు పూర్తిగా విదేశీ విద్యార్థులపైనే ఆధారపడి నడుస్తున్నాయి. ఒకవేళ ఆంక్షలు విధిస్తే, ఆ యూనివర్సిటీలు దివాలా తీసే ప్రమాదం ఉంది.

## తిమ్మాపురం గ్రామంలో జాయింట్ కలెక్టర్ పర్యటన

పద్మనాభం, నవంబర్ 26 (ప్రభాతవార్త)



విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం విలాస్కాన్‌పాలెం గ్రామపంచాయితీ శివారు గ్రామమైన తిమ్మాపురం గ్రామంలో జగనన్న శాశ్వత గృహ పథకం లబ్ధిదారులను జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్ కలిసి నివాసస్థల ప్రదేశాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి శాశ్వత గృహ పథకంలో ఇచ్చిన పట్టాకు ఆ ప్రదేశం సరిపోయిందో లేదో సరిచూసుకొని ఐదుగురు లబ్ధిదారులతో మాట్లాడటం జరిగిందని ఇదే గ్రామంలో సర్వేనెంబర్ 14లో ఉన్న గ్రామ కంఠాన్ని పరిశీలించి జగనన్న శాశ్వత గృహ పథకం ద్వారా ఇచ్చిన ప్రదేశాలను అధికారు లను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ వెంట భీమిలి ఆర్డీఓ పద్మనాభం ఎమ్మార్వో అధికారులు పాల్గొన్నారు.

## వరి కోతలు కోయవద్దు : వ్యవసాయ అధికారి ఎంవీఎస్ చలం

పద్మనాభం, నవంబర్ 26 (ప్రభాతవార్త)



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో వివిధ గ్రామాల్లో వేసిన వరి పంటను అకాల వర్షాల కారణంగా కోయకుండా వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రైతులకు తెలిపారు, ఇదేవిధంగా పంటను కోసి ఉంటే 100 లీటర్ల నీటికి ఐదు కిలోల ఉప్పు కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.

## రఘులో ఫార్మసీ వారోత్సవాలు ముగింపు వేడుకలు

భీమునిపట్నం, నవంబర్ 26, (ప్రభాతవార్త)



జాతీయ ఫార్మసీ వారోత్సవాల ముగింపు వేడుకలు భీమిలి మండలం దాకమర్రిలోని రఘు ఫార్మసీ కళాశాలలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఆంధ్ర విశ్వ విద్యాలయం ఫార్మసీ కళాశాల ఆచార్యులు, ఫ్యాకల్టీ చైర్మన్ గిరిజ శంకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. వైద్యరంగంలో ఫార్మసీ విద్య ఎంతో కీలకమైనదన్నారు. డాక్టర్లు ఫార్మసిస్టులు వైద్య రంగానికి రెండు కళ్ళు వంటి వారని అన్నారు. ఫార్మసీ విద్యార్థులకు అభివృద్ధి చెందిన అగ్ర దేశాల్లో ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. పరవాడ అరబిందో ఫార్మా కంపెనీ హెడ్ డాక్టర్ బికాస్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ఫార్మా కంపెనీలో ఔషధాలు తయారీ, వాటి ఉపయోగాలు వివరించారు. ఫార్మసీరంగంలో మరిన్ని పరిశోధనలు విస్తృతంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సాంస్కృతిక, క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో రఘు విద్యాసంస్థలు చైర్మన్ ఆచార్య కలిదిండి రఘు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ పండా, కన్వీనర్ డాక్టర్ పూర్ణ నాగశ్రీ, కో కన్వీనర్లు ఎల్.రమణి, శిరీష పండా, అనిత పాణిగ్రహి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ఆనందపురం, నవంబర్ 26, (ప్రభాతవార్త)



పెద్దిపాలెం గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఓఎస్‌జి ఫౌండేషన్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ భావిశెట్టి భారతమ్మ, ప్రభుత్వ న్యాయవాది మరుపిల్లి చిన్నయ్య పాత్రుడు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాజ్యాంగ దినోత్సవ గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్త శిబిరాన్ని వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ప్రారంభించి నిర్వాహకులకు రూ.5000లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది పాత్రుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువత సమాజసేవలో భాగస్వామ్యం కావాలన్నారు యువత ప్రవర్తన బట్టి దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ఓఎస్‌జి ఫౌండేషన్ ప్రతినిధి దలాయి శివ మాట్లాడుతూ ఇంతవరకు 19 రక్త శిబిరాలను ఏర్పాటు చేసి తలసేమియా చిన్నారులకి, సికిల్ సేమియా చిన్నారులకు, గర్భిణులకు రోడ్డు ప్రమాదం జరిగిన యువకులకు గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి సకాలంలో రక్తం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 26 మంది రక్తదానం చేయగా రక్తాన్ని పలాస ప్రాణదాత బ్లడ్ బ్యాంకు సహకరించింది. ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు ఉప్పాడ అప్పారావు, మరుపల్లి సాయి జ్ఞానేశ్వరరావు, లావేటి జగన్నాథరావు, మాజీ సైనికులు హరీష్, ముడసల శ్రీను వెంకట్, వంశి, రాజు, రవి, జగదీష్ భార్గవ్, వంశీ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌పై అవగాహన

మాధవధార, నవంబర్ 26 (ప్రభాతవార్త)



53వ వార్డులో శనివారం జెసీ -5 ఆర్‌జివి కృష్ణ ఆధ్వర్యంలో పైడిరాజు ఏసీ, ఎస్.జనార్ధన్, ఎస్ఎస్, పద్మావతి ఏపీడీ, మలేరియా ఎస్ఐ, వార్డు ఎస్ఐ, 53వ వార్డు ఎఫ్‌సిఐ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులకు ప్లాస్టిక్‌పై అవగాహన, విభజన ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎల్ఓ కార్యకలాపాలు, డోర్ టు డోర్ కలెక్షన్, యూజర్ ఛార్జీలు, సీఎల్‌పీ వెహికల్ చెకింగ్, డెంగ్యూపై అవగాహన తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

యలమంచిలి, నవంబర్ 26 (ప్రభాతవార్త)



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో పోలీసు సిబ్బందితో కొక్కిరాపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

## అణగారిన వర్గాలకు స్వాతంత్ర్యం వచ్చిన రోజు

ఎస్.రాయవరం, నవంబర్ 26 (ప్రభాతవార్త)



బడుగు బలహీన అణగారిన వర్గాలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిన రోజు అని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. శనివారం ఉదయం అడ్డరోడ్డులో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ అవగాహనా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని 1946 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్‌లో ప్రవేశ పెట్టిన రోజు అని, ఇది అన్ని అణగారిన వర్గాల అభ్యున్నతికి పెద్ద మలుపు తిప్పిన రోజని అన్నారు. ప్రస్తుతం యువత ఉద్యోగాలు రాలేదని, వ్యాపారాలు లాభసాటిగా లేవని నిరాశ చెందరాదన్నారు. అంబేద్కర్ మనకు అందించిన రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకుని రాజకీయాల వైపు రావాలని సూచించారు. ఈ రోజుల్లో ఉద్యోగ, వ్యాపార వర్గాలకు లేని గౌరవం రాజకీయాలకు ఉందని ఉద్బోధ చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఎవరైన ధిక్కరిస్తే వారిపై క్రిమినల్ కేసు నమోదవుతుందన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలని సూచించారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

అరకులోయ, నవంబర్ 26 (ప్రభాతవార్త)



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల రాజనీతి శాస్త్రం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్ రామకృష్ణ, అధ్యాపక బృందం చేతుల మీదుగా రాజ్యాంగ రచయిత డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ అతిగొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగం అని దీని రచనకు 2సం. నెలల 18 రోజుల పట్టిందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత మాట్లాడుతూ ఎన్నోదేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి మన రాజ్యాంగాన్ని రచించారన్నారు. రాజనీతి శాస్త్రి అధ్యాపకులు పి.నాగబాబు మాట్లాడుతూ రాజ్యాంగ విశిష్టతను తెలియజేసి, తదుపరి అధ్యాపకులు, విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చార్ట్‌లు ఎగ్జిబిషన్‌ను ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు, విద్యార్థులు తిలకించారు. ఎన్ఎస్ఎస్ పీఓ వై.విజయలక్ష్మి, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, జి.సుజాత, ఎవిఆర్ ప్రసాదరావు, ఎన్.నాగేశ్వరరావు, ఎం.అనితకుమారి, బి.గురవయ్య, ఎస్.రాజు, వి.కామేశ్వరరావు, ఎస్.అప్పారావు, కె.గోపాలకృష్ణ, జి.సంధ్య, ఎస్.అన్నపూర్ణ పాల్గొన్నారు.

## బహుమతుల పంట

అరకులోయ, నవంబర్ 26 (ప్రభాతవార్త)



ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో సెట్విన్ ఆధ్వర్యంలో జరిగిన యువజనోత్సవాల్లో మంచి ప్రతిభను కనపరిచారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆరు బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్‌నాయక్ తెలిపారు. మహిళా కళాశాల విద్యార్థినికి కూడా ఒక బహుమతి వచ్చినట్లు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రామకృష్ణ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

## ఉషా నేషనల్ పోటీలకు అయినాగండి జ్యోతి

నర్సీపట్నం, నవంబర్ 26 (ప్రభాతవార్త)

ఈ నెల 27 నుంచి 30 వరకు కాలికట్ కేరళలో జరుగు ఖేలో ఇండియా మహిళల ఉషా నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు నర్సీపట్నం నింజాస్ అకాడమీకి చెందిన గండి జ్యోతి 41 కేజీల విభాగంలో అండర్ 14 విభాగంలో పాల్గొంటుంది. జ్యోతి నర్సీపట్నం ప్రభుత్వ హైస్కూల్ మెయిన్‌లో 8వ తరగతి చదువుతుంది. తల్లి తులసి తండ్రి నానాజీ ఏరియా హాస్పిటల్ బయట చిన్న పకోడీ బజ్జీల ఫాస్ట్ ఫుడ్ దుకాణం నడుపుకుంటూ జ్యోతిని నేషనల్ స్థాయి వరకు తీసుకెళ్లారు. పేదరికంలో ఉన్నా సరైన ప్రోత్సాహం అందక పోయినా ఇది వరకు 2 సార్లు హిమాచల్ ప్రదేశ్, కన్యాకుమారిలోను జాతీయ స్థాయికి వెళ్లి వచ్చింది. స్కూల్ పిడి వరహాల బాబు వారి స్కూల్ పిల్లలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టే స్థానిక స్టేడియంకి ఉషా బాక్సింగ్‌లో ట్రైనింగ్‌కి పంపిస్తున్నారు. నేషనల్‌లో మెడల్ సాధించాలని అకాడమీ డైరెక్టర్స్ వెలగనారాయణ రావు, జగన్నాథ్, సుమ, సుతాపాల్లి శ్రావణ్, పారుపిల్లి శ్రీనివాసరావు, శివ అదిగన్రెర్ల సతీష్, ఉషా కోచ్ శేఖర్, శావ్ కోచ్ అబ్బూ అభినందించారు.

## అవంతిలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

భీమునిపట్నం, నవంబర్ 26 (ప్రభాతవార్త)



స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు జరిగాయని కళాశాల డైరెక్టర్ డా.ఎ.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాల ప్లేస్‌మెంట్స్, విద్యార్థులకు కళాశాల ఇస్తున్నటువంటి క్యాంపస్ ట్రైనింగ్‌లు, ఇతర సౌకర్యాలు గురించి విద్యార్థులకు తెలిపారు. కళాశాల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ విదేశాల్లో అవంతి పూర్వ విద్యార్థులు ఉన్నతమైన స్థానాల్లో ఉన్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఎంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి నటువంటి పి.రాజబాబు, కమిషనర్, జీవీఎంసీ, విశాఖపట్నం మాట్లాడుతూ సంపాదించుకున్న విజ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని, జీవితంలో ఎంత కష్టపడితే అంతటి స్థాయిని చేరుకోవచ్చని తెలిపారు. డా.గరుగుబెల్లి స్వామినాయుడు, రిజిస్టర్ జెఎన్‌టియు విజయనగరం మాట్లాడుతూ విద్యార్థులు టెక్నికల్ స్కిల్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్ అండ్ లైఫ్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలన్నారు.

## ఘనంగా వాల్తేర్ డివిజన్‌లో రాజ్యాంగ దినోత్సవం



విశాఖపట్నం, నవంబర్ 26 (ప్రభాతవార్త)

వాల్తేర్ డివిజన్‌లో లక్ష్మీపూర్, రాయగడలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. అనూప్ సత్పతి, డివిజినల్ రైల్వే మేనేజర్ వాల్తేర్, సీనియర్ అధికారులు, సిబ్బంది భారత రాజ్యాంగ ప్రవేశికను చదివి వినిపించారు. వాల్తేర్ డివిజన్‌లోని అన్ని సబ్ డివిజినల్ కార్యాలయాల్లో కూడా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది భారత రాజ్యాంగాన్ని చదివి వినిపించారు. డా. అంబేద్కర్ చిత్రపటానికి డిఆర్ఎం అనూప్ సత్పతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## 29న రక్ష ప్లాజా దుకాణాల లీజుకు బహిరంగ వేలం

### - అడ్మిన్ ఏడిసిపి ఏమార్కే రాజు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పరిధిలో కేజీహెచ్ డౌన్, రక్ష ప్లాజా షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న షాపు నెం.01, 13 లు లీజు నిమిత్తం బహిరంగ వేలం ప్రక్రియ నియమ నిబంధనలకు లోబడి నిర్వహించబడునని అడ్మిన్ ఏడిసిపి ఏమార్కే రాజు శనివారం ప్రకటనలో తెలిపారు. సదరు షాప్‌లకు అడ్వాన్సు చెల్లించి, ప్రతి సంవత్సరం 10 శాతం అద్దె పెంచబడునని పేర్కొన్నారు. కావున ఆసక్తి గల సభ్యులు నవంబర్ 29వ తేదీ సమయం ఉదయం 11 గంటలకు పోలీస్ బారెక్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్‌లో బహిరంగ వేలంలో పాల్గొనాలని పేర్కొన్నారు.

## అమ్మవారి మండప విస్తరణకు ఆర్థిక సాయం

గాజువాక, నవంబర్26, ప్రభాతవార్త



జీవీఎంసీ 72వ వార్డు ఉడాకాలనీ శివాలయంలో శ్రీ విశాలాక్షి విశ్వేశ్వర పంచాయితీ దేవస్థానంలో శ్రీ విశాలాక్షి అమ్మవారి మండప విస్తరణ పనులు నిమిత్తం 72వ వార్డు ఇంచార్జి పిరట్ల శ్రీనివాస్ 35వేలు విలువ గల ఒక లారీ ఇటుకను విరాళంగా ట్రస్టు సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సిరట్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, ట్రస్ట్ చైర్మన్ సత్యంరెడ్డి, సభ్యులు సుబ్బారావు, సునీత, జయప్రభ, త్రివేణి, రత్నం, హేమలత, త్రిసన్నిధి, మణిశర్మ పాల్గొన్నారు.

## 30న శివాజీ పార్క్‌లో లేడీస్ పిక్నిక్

### వినూత్న రీతిలో వీరూమామా బ్రాండ్ పిక్నిక్ నిర్వహణ -ముఖ్య అతిధిగా మిస్ టీన్ సూపర్ గ్లోబ్ తేజు నందన



గాజువాక, నవంబర్26, ప్రభాతవార్త

మహిళ లోకం అంత ఒకే దగ్గర కలిస్తే అది ఒక కోలాహలం. అలాంటి అద్భుతమైన పిక్నిక్ పార్టీకి సర్వం సిద్ధమని వీరూమామా తెలిపారు. మూడోసారి నిర్వహిస్తున్న ఈ మహిళా పిక్నిక్‌కు ఈ సారి లేడీస్ పిక్నిక్ పార్టీ అని నామకరణం చేశామని తగ్గేదేలే అన్నట్టు మహిళలు అందరు సెల్ఫీ రాణి, బెస్ట్ స్టైల్, చూడచక్కని అమ్మాయి, విజిల్ పోదు, తగ్గేదేలే, డాన్స్ కాంటెస్టు, మహిళా పంచ్, నైలా-నయగారా ఫాల, రిట్రోక్విన్, సినీ క్విజ్, స్పెషల్ గేమ్స్, వాలు జడ, బాపు బొమ్మ, బొట్టులో అందం, గాజుల గోదావరి, కాటుక కళ్ళు, తంబోలా ఇంకా ఎన్నో మరెన్నో ఆటలతో స్నాక్స్, లంచ్‌తో ఉర్రూతలూగే విధంగా ప్రణాళిక చేశారని పీలా వెంకటలక్ష్మి తెలిపారు. 5వందల రుపాయల విలువ చేసు హెయిర్ కట్ వోచర్ కూడా ఉచితమని యువశ్రీ తెలిపారు. వీటన్నిటికీ ప్రవేశ రుసుము 5వందల రుపాయలు మాత్రమేనని విజన్ వీవీ కె ప్రియ తెలిపారు. ఇలాంటి చక్కని కార్యక్రమాల వలన మహిళల్లో ఆత్మస్థైర్యం పోటీతత్వం పెరిగి, ఆనందంగా ఉంటారని మిస్ టీన్ సూపర్ గ్లోబ్ తేజు నందన అన్నారు. ఈ పిక్నిక్‌లో ఉదయం నుంచి సాయింత్రం వరుకు రకరకాల కాంటెస్టులుతో పాటు బహుమతులు, సిల్వర్ కాయిన్స్, ఇంపోర్టెడ్ సైకిల్ గెలుపొందే అవకాశం ఉందని, టికెట్సు కోసం 7207340513లో సంప్రదించాలని వాసంతి తెలిపారు. కార్యక్రమంలో పద్మజ, ఝాన్సీ, కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఉమ్మడి విశాఖ జిల్లా రీజనల్ కో-ఆర్డినేటర్ నూతనంగా జిల్లా కార్యక్రమానికి వచ్చిన వైవీ సుబ్బారెడ్డికి డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం- గాజువాక, ప్రభాతవార్త

## పాడేరు ఏజెన్సీలో మంచు వర్షం

### తడిసి ముద్దయిన ఏజెన్సీ రోడ్లు -చలికి వణుకు తున్న గిరిజనం:

పాడేరు,నవంబర్ 26,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో ఎముకలు కొరికే చలితో మంచు వర్షం కురిసింది.దీంతో చలిగాలులు వీస్తూ మన్య ప్రజలను గజగజ వణికిస్తూ ఉంది.శుక్రవారం రాత్రి నుంచి విపరీతంగా మంచు కురుస్తూ ఉండటంతో ఆదివారం ఉదయం నాటికి మన్యంలో ఉన్న రహదారులన్నీ తడిచి ముద్దయ్యాయి.చలి మంచు ఉదయం 10 గంటల వరకూ వీడకుండా ఉండటంతో వాహనచోదకులు లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా వాహనాలను నడుతూ ఉన్నారు.ఈ వారం రోజుల్లో మన్యంలో చలి తీవ్రంత మరింత ఎక్కువ కావడంతో ప్రజలు చలికి ఇబ్బందులకు గురౌతున్నారు.ప్రతీ ఒక్కరూ వారికి ఉన్న జర్కినీలు,స్వెట్టర్లు,మంకీ టోపీలు,శాలువాలు ధరిస్తూ చలి తీవ్రత కొంత వరకూ ఉపసమనం పొందుతున్నారు.కొంత మంది చలిమంటలను వేసుకుంటూ ఉపసమనం పొందుతున్నారు.వృద్ధులు చలికి తీవ్రిబ్బందులు పడుతున్నారు.మన్యంలో రోజు రోజుకూ ఉష్ణోగ్రత పడిపోతుండటంతో చలికి మన్య ప్రజలు నానా ఇబ్బందులు గురౌతున్నారు.రోజూ వారీ పనులకు వెళ్లే ప్రజలు శాలువాలు,జర్కినీలు వేసుకుంటూ వారి వారి పనుల్లో నిమగ్నమై ఉంటున్నారు.మంచు వర్షం కురిసేలా పడుతుండటంతో చెట్లు,మొక్కలు,ఇంటి పై భాగాలు,భవనాలు పై బాగాలన్నీ మంచు తో కప్పేసి ఉండటం కలిపించాయి.పాడేరు ఏజెన్సీలో మంచు కురుస్తుండటంతో పాటు వలిసె సాగు అందాలు ఎంతగానో పర్యాటకులను అలరిస్తూ ఉన్నాయి.చలి మంచుతో మన్యం ప్రత్యేక అందాన్ని సంతరించుకుంది.చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ద్వీఛక్రవాహనాలను నడిపే వ్యక్తుల చేతులు తిమ్మిర్లు ఎక్కుతూ గజగజలాడిస్తూ ఉంది.అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన స్వాములు చలి మంచులోనే ఆలయాలకు వెళ్లడం కనిపించింది.అలాగే విద్యార్థులు మంచు లోనే పాఠశాలలకు వెళూతూ ఉన్నారు.చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలు న్నాయని ఉష్టోగ్రత మరింత తగ్గిపోయే ప్రమాదం ఉంది.వృద్ధులు బయటకు రాకుండా ఇళ్లకే పరిమితం అవుతున్నారు.ఏదిఏమైనా మన్యంలో చలిపంజా ఎక్కువగా ఉండటంతో గిరిజన ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో అందరికీ సమన్యాయ పాలన ప్రభుత్వం

### రంపచోడవరం ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి



రాజవొమ్మంగి,నవంబర్ 26,ప్రభాతవార్త

భవిష్యత్ తరాలు ముందు చూపుతో మహోనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందిన రాజ్యాంగ లక్ష్యాన్ని అమలు చేస్తున్న ఏకైక ప్రభుత వ్ం వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం అని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి అన్నారు.శనివారం భారత రాజ్యాంగ దినోత్స వం సందర్భంగా కాజవొమ్మంగి ఎంపిడిఒ కార్యాలయ సమీపంలో ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.భారత నాజ్యాంగం గొప్ప వివిష్టత పొందిందని ఆమె అన్నారు.వైసిపి ప్రభుత్వంలో నవరత్నాలతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు.మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు, ఆరోగ్య శ్రీ,బిసి,ఎస్సీ,ఎస్టీసంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నుండి 400 మీటర్లు సిసి రోడ్డు నిర్మాణానికిఎంపిపి,జిల్లా కలెక్టర్ నిధులు రూ/- 20 లక్షల వ్యయంతోచేపడుతున్న రహదారికి ఎమ్మెల్యే ధనలక్ష్మి శంఖుస్థాపన పూజలు చేసారు.జెడ్డంగిలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ధనలక్ష్మి ప్రారంభించారు.దళారీలకు దాన్యాన్ని అమ్మి మోసపోకుండా రైతు శ్రేయస్సు కే దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే ధనలక్ష్మి తెలిపారు.దాన్యం కొనుగోలులో మహిళా సంఘాలకు గతంలో మాదిరిగా అవకాశాలు కల్పించాలని మహిళలు ఎమ్మెల్యేను కోరారు.వాలంటీర్లకు ప్రతిభా పురస్కారాల నగదు అందలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రామకృష్ణ,ఎంపిపి గోమువెంకటలక్ష్మి,జెడ్పీటిసి వడుగుల జ్యోతి,దాట్ల వెంకటేష్‌రాజు,కోఆప్షన్ సభ్యులు అడపా కామేష్,వైస్ ఎంపిపి సప్పా సత్య చంద్రరాణి,జుర్రా రాజేశ వ్రి,అగ్రికల్చర్ ఎడి కె.సావిత్రి,తహశీల్దార్ వైవి సుబ్రమణ్యాచారి,సర్పంచులు కొంగర మురళీకృష్ణ,గొల్లపూడి రమణి,చీడి శివ,దాసరి నాగేశ్వరరావు, మిరియాల గనిలక్ష్మి,మిరియాల సత్యవతి,బూసరి సత్యనారాయణ,తొంటా ఆదిరాజు,సవిరాల చంద్రుడు, కించు వెంకటలక్ష్మి,ఎంపిటిసిలు కానెం అచ్చియమ్మ,నిర్మలాదేవి,కనిగిరి గంగా దుర్గా,సుంద్రు లోవలక్ష్మి, బొడ్డువెంకటరమణ,చీడిపల్లి అప్పారావు,వైసిపి నాయకులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

### - డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు - ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతిజ్ఞ

నక్కపల్లి,నవంబర్26,ప్రభాతవార్త



భారత రాజ్యాంగ దినోత్స వం సందర భ్ంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్స వ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. జెడ్పిటిసి గోసల కాసులమ్మ, మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని, ఒకేతాటిపై నడిపించే రాజ్యాంగం మనదని, అటువంటి రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరూ గౌరవించినప్పుడే సమాజం ముందుకు కొనసాగుతుందని అన్నారు. ఇదిలా ఉండగా మండల పరిషత్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, నక్కపల్లి స్టేషన్‌తో పాటు పలు కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్స వ ప్రతిజ ్ఞ చేశారు. సి.ఐ నారాయణరావు, తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రి, ఈఓఆర్‌డి వెంకట నారాయణ, ఎస్.ఐ శిరీషా, ఎంఈఓ డివిడి ప్రసాద్‌తో పాటు పలువురు అధికారులు ఈకార ్యక్రమంలో పాల్గొ న్నారు. కుమారస్వామి, జ్యోతి, డి.టి నీరజ, పంచాయితీ రాజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



నర్సీపట్నం,నవంబర్26,ప్రభాతవార్త

భారత రాజ్యాంగ దినోత్స వాన్ని నర్సీపట్నం వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత దేశానికి దిశా, దశను నిర్మాణం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అబేద్కర్ అని, ఆయన అందించిన రాజ్యాంగంతో నేటి ప్రభుత్వాలు పరిపాలన చేసేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదర్శలను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఆచరించాలి ్సన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పర్సన్ జి. ఆదిలక్ష్మి, వైకాపా టౌన్ అధ్యక్షులు ఏకా శివ, వైకాపా నాయకులు జి.నాగేశ్వరావుతో పాటు పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఉన్నారు.

### నర్సీపట్నంలో

భారత రాజ్యాంగం దినోత్స వం సందర భ్ంగా నర్సీపట్నం ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి రాజ్యాంగ ప్రతిజ్ఞను నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జయరాం, ఏఎస్పీ కార్యాలయంలో ప్రవీణ్‌కుమార్, తహశీల్దార్ కార్యాలయంలో వి.వి.రమణ, సర్కిల్ కార్యాలయంలో సి.ఐ నమ్మి గణేష్ తదితర అధికారులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి భారత రాజ్యాంగ విశిష్టతను కొనియాడారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నర్సీపట్నం,నవంబర్26,ప్రభాతవార్త




నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు గాను మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆదిలక్ష్మి శనివారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. మున్సిపల్ కమీషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 7కోట్ల రూపాయలతో శాసన సభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో ఈ అభివృద్ధి పనులు జరుగనున్నాయని, ఈ అభివృద్ధి పనుల వల్ల బొడ్డేపల్లి ప్రాంతమంతా రూపురేఖలు మారనున్నాయని ఛైర్‌పర్సన్ చెప్పారు. అదే కాకుండా నర్సీపట్నం మున్సిపాలిటీలో ప్రధానమైన పనులన్ని 14,15 ఆర్థిక సంఘం నిధుల ద్వారా చేయనున్నామని ప్రజలందరూ సహకరించాలని ఛైర్మన్ ఆదిలక్ష్మిని కోరారు. ఆమెతో పాటు కౌన్సిలర్లు బేతిరెడ్డి రత్నం, పలువురు కౌన్సిలర్లు , వైకాపా నాయకులు ఉన్నారు.



భవన నిర్మాణాలు పరిశీలన మండలంలోని కాగిత పంచాయితీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భవనాల నిర్మాణాలను ఈఓపిఆర్‌డి వెంకటనారాయణ, శనివారం పరిశీలించారు. అనంతరం చెత్తనుండి సంపదను తయారీ చేసే కేంద్రాన్ని పరిశీలించి, పంచాయితీ నిర్వాహకులకు పలుసూచనలు చేశారు. రైతుభరోసా సచివాలయ భవనాలను పరిశీలించారు. ఏపిఓ ఈశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి నర్సింహారావు తదితరులు ఉన్నారు. -నక్కపల్లి, ప్రభాతవార్త

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం 27, నవంబర్ 2022



## విమానాశ్రయంలో వైవి సుబ్బారెడ్డికి ఘన స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు

అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త


విశాఖ విమానాశ్రయంలో శనివారం ఉదయం వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న మంత్రి గుడివాడ అమర్నాథ్, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లోకేష్ పాదయాత్ర ఎందుకు చేస్తున్నారో చెప్పాలి

**- ఎన్నియాత్రలు చేసినా టిడిపి అధికారంలోకి రాదు**

**పార్టీలోకి 'ఎవరు' వచ్చినా స్వాగతిస్తాం : రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్**



ప్రభాతవార్త, విశాఖపట్నం

లోకేష్ పాదయాత్ర ఎందుకు చేయాలనుకుంటున్నాడో చెప్పాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఇక్కడి మీడియాతో మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి చేసిన పాదయాత్రలకు అర్థం ఉందని, అప్పట్లో రాష్ట్రంలో మితిమీరిన అతినీతి పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని, ప్రలతో మమేకమై వారి కష్టసుఖాలు తెలుసుకునేందుకు పాదయాత్రలు చేశారని అమర్నాథ్ స్పష్టం చేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ళ తరువాత కూడా ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో వెళ్ళి తలెత్తుకు తిరుగుతున్నారని వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉండి తమల్ని ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తున్నారని వివరించారు. టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు ఏం మేలు చేశారో చెప్పే ధైర్యం పార్టీ నాయకులకు లేదని అమర్నాథ్ విమర్శించారు. లోకేష్ నాలుగువేల కిలోమీటర్ల కాదు కదా 40వేల కిలోమీటర్లు పాక్కుంటూ పాదయాత్ర చేసినా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురాలేరని ఎద్దేవా చేశారు. మూడు రాజధానులపై మళ్లీ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడతామని, త్వరలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విశాఖ నుంచి పాలన సాగిస్తారని అమర్నాథ్ స్పష్టం చేశారు.

**పార్టీలోకి ఎవరొస్తామన్నా ఆహ్వానిస్తాం....**

పార్టీలోకి ఎవరు వస్తామన్నా ఆహ్వానిస్తామని రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు వైసీపీలోకి వస్తున్నారన్న విషయాన్ని ఓ విలేకరి మం త్రి దృష్టికి తీసుకురాగా ఆయన పై విధంగా స్పందించారు. జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలనకు ఆకర్షితులైన వారు పార్టీలోకి రావడానికి సిద్ధపడుతున్నారని, సామాజిక వర్గం ఏదైనా ఆహ్వానం పలుకుతామని ఆయన అన్నారు.

## గిరిజన ప్రాంతంలో ఇళ్ళ నిర్మాణంపై వాడివేడిగా చర్చ

**యూనిట్ ధర పెంచాలంటూ అభ్యర్ధన- ఏజెన్సీలో ఆర్‌ఆఫ్‌ఆర్ భూముల్లో ఇళ్ళ నిర్మాణంపై అటవీ అధికారులు దాడులు- జాతీయ ఉపాధి హామీ నిధుల నుంచి రోడ్లు నిర్మించండి - జెడ్పీ సమావేశంలో సభ్యుల ఆవేదన**

విశాఖపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త





గిరిజన ప్రాంతంలో నిర్మించుకుంటున్న ఇళ్ళపై అటవీ అధికారులు దాడులు అధికమయ్యాయని ఆర్‌ఎఫ్‌ఆర్ భూముల పేరిట గిరిజనుల ఇళ్ళ నిర్మాణాన్ని అటవీ అధికారులు ఆఅడ్డుకుంటున్నారని ఉమ్మడి విశాఖ జిల్లా జెడ్పీ సర్వసభ్య సమావేశంలో పలువురు ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం ఉమ్మడి విశాఖ జిల్లా సర్వసభ్య సమావేశం జెడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జరిగింది. ఈ



సమావేశానికి మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, విశాఖ జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్, అనకాపల్లి ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, మాధవ్, జడ్పీటీసీలు పాల్గొన్న ఈ సమావేశం వాడివేడిగా జరిగింది. ఏజెన్సీలో లక్ష 80 వేలు ఇంటి నిర్మాణ ధర నుంచి నాలుగు లక్షలకు పెంచాలని పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కోరారు. గిరిజన ప్రాంతంలో నిర్మాణ సామాగ్రి ధరలు అధికంగా ఉండడంతో, కొండలపైకి నిర్మాణ సామాగ్రి రవాణా ఖర్చులు అధికం కావడంతో, చిన్న ఇళ్ళు నిర్మించుకోవాలన్న లక్షల్లో ఖర్చు అవుతుందని ఆ దశగా ప్రభుత్వం యూనిట్ ద్వారా పెంచాలని కోరారు. ప్రభుత్వమే సిమ్మెంటు, ఇసుక సప్లై చేయాలని పలువురు నిర్మాణకు అటవీ అధికారులు అడ్డుకున్నారని ఆ మండల జడ్పీటీసీ సభ్యులు సభలో తెలిపారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఇళ్ళ పట్టాలు ఇతరులకు అమ్ముకుంటూ కొంతమంది దళారులు, నేతలు వసూలుకు పాల్పడుతున్నారని మిగతా 11లో

## పారిశ్రామిక ప్రగతిలో దేశానికే రోల్ మోడల్ ఏపీ

**త్వరలో 10 పోర్టుల రాష్ట్రంగా ఏపీ**

**రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి**

ప్రభాతవార్త, విశాఖపట్నం



పారిశ్రామిక ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. దేశంలో అత్యధిక ఎగుమతి, దిగుమతులు నిర్వహించే 10 పోర్టులు ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీర ప్రాంత అభివృద్ధి, పోర్టుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టిసారించడం ద్వారా ఈ ఘనత సాధ్యపడిందని అన్నారు.

**ఏపీ సీఎం ఎంఎస్ యాప్‌తో పట్టణాల్లో రోడ్డు సమస్యలకు చెక్...**

పట్టణాభివృద్ధిశాఖకు సంబంధించి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే లక్ష్యంతో నిర్మాణాత్మక వ్యవస్థ ఏర్పాటుపై జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పారదర్శకత, సాంకేతికతకు పెద్దపీట వేసే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇందుకోసం ఏపీ సీఎం ఎంఎస్ పేరిట ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తోందని అన్నారు. ఈయాప్ ద్వారా నగరాలు, పట్టణాల్లో రోడ్డు సంబంధిత సమస్యలపై ప్రజలు ఫోటో తీసి అప్లోడ్ చేయగానే నిర్థిష్ట వ్యవధిలోగా మరమ్మతులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. నెల రోజుల్లో ఏపీ సీఎం ఎంఎస్ యాప్ అందుబాటులోకి రానుందన్నారు. రాజా య్యంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు శనివారం దేశ ప్రజలందరూ గుర్తు చేసుకున్నారని, ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటులో మిగతా 11లో

## రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తోంది ఏపీ ప్రభుత్వం ఒక్కటే

**విద్యా, వైద్యరంగాల్లో విప్లవాత్మక మార్పులు : ఉమ్మడి విశాఖ జిల్లాల వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి**

ప్రభాతవార్త, విశాఖపట్నం



దేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని బడుగు బలహీన వర్గాలను అన్ని రకాలుగా ఆదుకుంటున్నది ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమేనని, దీనికి ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి దార్శనికతే కారణమని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్, ఉమ్మడి విశాఖ జిల్లాల వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని స్థానిక మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలు తలెత్తుకు తిరగాలని, అంబేద్కర్ ఎంతో దూర దృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. భారతదేశం ఇంత గొప్ప ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందడానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణం అని అన్నారు. మహిళలు కూడా పురుషులతో సమాన హక్కులు కలిగి ఉండే హక్కును రాజ్యాంగం ప్రసాదించిన విషయాన్ని సుబ్బారెడ్డి గుర్తు చేశారు. ధనికుల మాదిరి పేదలకు విద్యా వైద్యం అందించాలని అంబేద్కర్ అప్పట్లోనే గుర్తించి ఈ అంశాన్ని రాజ్యాంగంలో పొందుపరచడం ముదావహమని అన్నారు. 2014-19 వరకూ ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన చంద్రబాబు రాజ్యాంగాన్ని ఏ విధంగా తూట్లు పొడిచాడన్న విషయాన్ని ప్రజలు గమనించి, గత ఎన్నికల్లో గద్దెదించి వైసీపీకి పట్టం కట్టారని సుబ్బారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జగన్మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు అభివృద్ధి ఫలాలు నవరత్నాల రూపంలో ఇళ్ళ ముంగిటకే చేర్చుతున్నారని విద్య వైద్య రంగాల్లో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు ఇందుకు నిదర్శమని సుబ్బారెడ్డి అన్నారు. దేశ విదేశాల్లో విద్యార్థులు మరింతగా రాణించేందుకు ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాలు మరింత మెరుగ్గా అమలు చేయడానికి జగన్మోహన్‌రెడ్డిని ఆదరి ంచే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ అణగారిన వర్గాలతో పాటు అందరికీ న్యాయం జరగాలన్న రాజ్యాంగ స్ఫూర్తిని జగన్మోహన్‌రెడ్డి ఒక్కరే నిలబెట్టారన్నారు. 75 ఏళ్ళ స్వాతంత్ర చరిత్రలో దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నది జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రమేనని ఆయన అన్నారు. ప్రపంచంలోని ఏ దేశంలోని గొప్ప రాజ్యాంగం మన దేశంలో ఉందని భారత ప్రజలందరూ అంబ్కేదర్‌కి రుణపడి ఉంటారని అన్నారు. వెనుకబడిన తరగతులకు చెందిన ఐదుగురికి జగన్మోహన్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇవ్వడమే కాకుండా, వెనుకబడిన తరగతులకు చెందిన 56 మందిని ఆయా కార్పొరేషన్ ఛైర్మన్‌లుగా నియమించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు ఎటువంటి వ్యవస్థలు లేవని, అటువంటి సమయంలో అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి బాలరాజు మాట్లాడుతూ అన్నివర్గాల వారికి సమాన హక్కులు కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనమన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళడానికి తాను ఒక కార్యకర్తలుగా పనిచేస్తానన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## స్వరూపానందేంద్రను కలిసిన బ్రాండిక్స్ దొరైస్వామి

విశాఖపట్నం, నవంబర్ 26 ప్రభాతవార్త



బ్రాండిక్స్ కంపెనీ ఇండియా పార్టనర్ దొరైస్వామి శనివారం విశాఖ శ్రీ శారదా పీఠాన్ని సందర్శించారు. రాజశ్యామలా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠ ప్రాంగణంలోని దేవతామూర్తులను దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. బ్రాండిక్స్ కంపెనీని సందర్శించి కార్మికులకు ఆశీస్సులు అందించాలని కోరారు.



## ప్రశాంతతకు నిలయం ఈస్ట్ షిరిడి సాయిబాబా ఆలయం

**గోశాల పుంగునూరు ఆవుల షెడ్డును ప్రారంభించిన ఆలయం నిర్వాహకులు అబ్బులు**

9లో

## పెద్ద నోట్లను వెనక్కి తీసుకోవాలి

**ఆర్‌బిఐ గవర్నర్‌కు మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు లేఖ**



విశాఖపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త

రూ.2 వేలు, రూ.5 వందల నోట్లను అత్యవసరంగా వెనక్కి తీసుకోవాలంటూ బీజేపీ మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, రిజర్వ్ బా ్యంకు గవర్నర్(ఆర్‌బిఐ) శక్తికంఠ దాస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. మొదటి దశలో రూ.2 వేలు నోట్లను, రెండవ దశలో రూ.5 వందల నోట్లను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ నోట్ల కారణంగా దేశంలో బ్లాక్ మనీ అధికమైందన్నారు. ఏపీ రాష్ట్రంలో వీటి ప్రభావం అధికంగా వుందని, మద్యం, ఇసుక, మైనింగ్, రియల్‌ఎస్టేట్ మాఫీయా 2024 ఎన్నికలను ప్రభావితం చేస్తాయని ఆయన వివరించారు. డిజిట్ లావాదేవీలను ప్రోత్సహించడంతో పాటు పరిమిత లావాదేవీలను రూ.లక్ష వరకూ పెంచాలని, లక్ష మించితే... ఎన్‌ఈఎఫ్టీ, ఆర్జీఎస్ తదితర వాటి పరంగా నిరుపేదలకు ప్రయోజనాల ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా వారి ఖాతాల్లోకి కాకుండా జరుగుతోందన్నారు. అక్రమ కార్యక్రమాలను నిలువరించేందుకు పెద్ద నోట్ల రద్దు అనేది ముఖ్యమైనదని విష్ణుకుమార్‌రాజు వివరించారు.

## గ్రావెల్ ఇక్కడ! మైనింగ్ అధికారులు ఎక్కడ!

**- పుష్కలంగా గ్రావెల్ అక్రమంగా తరలింపు**

**- జగనన్న కాలనీలు ప్రభుత్వ రోడ్లకు పర్మిట్ పొందిన గ్రావెల్ దొడ్డిదారిలో ప్రైవేట్ స్థలాలకు తరలింపు**

పాయకరావుపేట, నవంబర్ 26 ప్రభాతవార్త



పాయకరావుపేటలో అక్రమ గ్రావెల్ బతరలింపుకు కంట్రోల్ లేకుండా పోయింది. పబ్లిక్‌గా ప్రవేట్ స్థలాల్లో గ్రావెల్ తరలిస్తుంటే మైనింగ్ సంభందిత అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో అక్రమ గ్రావెల్ అమ్మకందారులు దందా మూడు పువ్వులు ఆరుకాయలు అన్న చందంగా కొనసాగుతుంది. వివరాలలోనికి వెళితే పాయకరావుపేట మండలంలో అనేకగ్రామాల్లో మిగతా 11లో

## మతపరమైన టోకెన్ల పంపిణీపై క్లారిటీ ఇచ్చిన విశాఖ పోలీసులు

**పోలీసు సిబ్బంది బాధ్యత రాహిత్యం ఉంటే క్రమశిక్షణ చర్యలు తప్పవు**

**మీడియా సమావేశంలో జోన్-2 ట్రాఫిక్ ఏసీపీ శరత్ రాజ్‌కుమార్**





11లో

## కనీస వసతులు కరువే....





యలమంచిలి, నవంబర్ 26 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలోని బాలుర బీసీ వసతి గృహంలో సమస్యలు తిష్టవేశాయి. 90 మంది విద్యార్థులు ఉంటున్న ఈ వసతి గృహంలో ఆరు బాత్రూంలు అండ్ లావెటరీలు ఉండగా ఒక్క లెవటరీ మాత్రమే ఉపయోగంలో ఉంది. గత 15రోజుల క్రితం లెవటరీలు బ్లాక్ అయినా హాస్టల్ వార్డెన్ పట్టించుకోకపోవడం ఏమిటని, వసతి గృహ పరిసరాలు అపరిశుభ్ర వాతావరణంలో మురుగు, పాచీ అధికంగా ఉండడంతో దోమల బెడదతో ఇబ్బందులకు గురవుతున్నారని శనివారం ఆకస్మికంగా హాస్టల్‌ని తనిఖీ చేసిన మున్సిపల్ వైస్ ఛైర్మన్ అరేపు గుప్తా అసహనం వ్యక్తం చేశారు. అదే విధంగా ఉదయం 9గం.కు అయినప్పటికీ కొంతమంది విద్యార్థులు పడుకుని ఉండడంతో పాటుగా మరికొంత మంది విద్యార్థులు తమ సెల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడుతూ ఉండడం గమనించిన గుప్తా హాస్టల్ విద్యార్థులను తెల్లవారు జామున లేపి స్టడీ అవర్స్ నిర్వహించాల్సిన బాధ్యత ఎందుకు తీసుకోవడం లేదని వార్డెన్‌ని ప్రశ్నించారు. తాను మరలా వచ్చేసరికి విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో లెవటరీ సమస్యని పరిష్కరించుకోకపోయినట్లయితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. వసతి గృహంలో అమలవుతున్న మెనూ, ఆహార నాణ్యత, రుచులపై అక్కడి విద్యార్థులను వార్తా విలేఖరు ప్రశ్నించగా హాస్టల్‌లో పెడుతున్న ఆహారం బాగోవడంలేదని వాపోయారు. దానికి ఉదాహరణగా హాస్టల్‌లో ఉన్న ఒక చెత్త డబ్బాను పరిశీలించగా విద్యార్థులు సగం తిని చెత్త డబ్బాలో దాని చుట్టుప్రక్కల పారబోసిన అన్నంతో కనిపించింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించాలని కోరుతున్నారు. ఈ విషయంపై బీసీ వసతి గృహాల అధికారి నాగేశ్వరరావును ఫోన్ లైన్లో సంప్రదించగా తక్షణమే మిగతా 11లో

## అందమైన నగరం... భద్రత అత్యంత ముఖ్యం

**గజ ఈతగాళ్ళకు నియామక పత్రాలను అందజేసిన వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి**

విశాఖపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త



అందమైన నగరమే కాదు.. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం కూడా.. అటువంటి నగరంలో భద్రత అనేది అత్యంత ముఖ్యమైనదని వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ(విశాఖ, అనకాపల్లి, విజయనగరం జల్లాల) సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి వివరించారు. విశాఖ నగరం అభివృద్దే లక్ష్యంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారని, రానున్న కాలంలో విశాఖను పరిపాలనా రాజధానిగా తీర్చిదిద్దనున్నారని ఆయన వెల్లడించారు. శనివారం సాయంత్రం ఆర్కే బీచ్, కాళీమాత ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్త నియామకమైన 38 మంది గజ ఈతగాళ్ళకు ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, విశాఖ నగర బీచ్‌ను సందర్శించుటకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి, విశాఖ వాసులందరూ సందర్శనకు వస్తున్నందున వారికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు దురదృష్టవశాత్తు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సీఎం ఆదేశాల మేరకు నైపుణ్యం కలిగిన గజ ఈతగాళ్ళను పారదర్శకంగా ఎంపిక చేసి నియామకం చేయాలని ఆదేశించారని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో మేయర్, కలెక్టర్, కమిషనర్, సీపీ సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. ఎంపికైన గజ ఈతగాళ్ళకు నియామక పత్రాలను అందజేశామని, బీచ్‌లో రాత్రి 11 గంటల వరకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా లైట్లు ఏర్పాటు చేయాలని ఆయన తెలియజేశారు. ఇదిలావుండగా, ఇందుకు ట్రయల్ రన్‌గా శనివారం ప్రారంభించారు. వాటర్ కొలనులు, గ్రీనరీ ఏర్పాటు చేయమని కూడా అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జిల్లా కలెక్టర్ మల్లి కార్జున, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మిగతా 11లో



# విశాఖ బీచ్‌లో పటిష్ట భద్రత

## -38మంది లైఫ్ సేవింగ్ గార్డుల నియామకం
## -పర్యాటకుల కోసం రాత్రివేళల్లో ఆధునాతన లైటింగ్ సిస్టం
## -టీటీడీ ఛైర్మన్ వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి

అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త




విశాఖ బీచ్‌కు వచ్చే పర్యాటకులకు గోవా తరహా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ వైఎస్సార్‌సిపి ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి ప్రాంతీయ సమన్వ యకర్త వై.వి.సుబ్బారెడ్డి చెప్పారు. ఈతకు దిగే పర్యాటకులెవరూ ప్రమాదాలచారిన పడకుండా సుశిక్షితులైన గజ ఈతగాళ్లకు శనివారం సాయంత్రం ఆర్కే బీచ్‌లో నియామక పత్రాలు అందజేసిన సందర భంగా ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో సరదాగతా బీచ్‌లోకి దిగి పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చలించిపోయారని పర్యాటకుల భద్రతీ కోసం అందుబాటులో ఉన్న అన్ని అధునాతన టెక్నాలజీలను వినియోగించాలని ఆదేశించారని చెప్పారు. విశాఖ నుంచి 40కిలో మీటర్ల తీర ప్రాంతమంతా



ఆహ్లాదాన్ని నింపేలా వాటర్ స్పోర్ట్స్ వంటి పర్యాటక క్షేత్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సముద్రంలో చిక్కుకున్న వాళ్లని కాపాడేందుకు రాష్ట్రంలో మొదటిసారిగా రోబోటిక్ బోట్స్ ప్రవేశపెట్టామని వైజాగ్ పరిసరాలలోనే ఈ బోట్స్ తయారవుతున్నందున త్వరలోనే ఈ తరహా బోట్స్ మరిన్ని సమకూర్చు కోనున్నామని వివరించారు. పర్యాటకులు రాత్రి 11-12 గంటల వరకు భయం లేకుండా గడిపేందుకు బీచ్‌లో పట్టపగలు తలపించేలా అధునాతన లైటింగ్ సిస్టం ను ఏర్పాటుచేయనున్నామన్నారు. గత ప్రభుత్వం సగానికి పైగా ఈతరాని వాళ్లను లైఫ్ గార్డులనుగా నియిమించిందని పర్యాటకులు ప్రాణాలు కాపాడే వారి ఎంపికలోనూ అవకతవకలను పాల్పడిందని విమర్శించారు పారదర్శకంగా ఉండేలా ఇండియన్ వాటర్ స్పోర్ట్స్ సిబ్బంది పర్యవేక్షణలో 38మంది సమర్ధలైన గజ ఈతగాళ్లను ఎంపిక చేయడంలో జిల్లా కలెక్టర్ మల్లికార్జున జివి ఎంసి కమిషనర్ రాజబాబు, పోలీసు కమిషనర్ శ్రీకాంత్, మేయర్ హరివెంకటకుమారి చొరవను సుబ్బారెడ్డి అభినందించారు లైఫ్ గార్డులను నియామక పత్రాలను అందించారు. అంతకుముందు సముద్రంలోలో రోబోటిక్ బోట్ పని తీరును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, తిప్పల నాగిరెడ్డి, ఆదీప్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రాం లో కో-కర్కిలర్ కార్యక్రమాలు

అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త




విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగగా కల్చరల్ కోకర్కిలర్ కార్యక్రమాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అని కళాశాల ప్రిన్సిపాల్ రాజీనల్ జాయింట్ డా.ఎస్ శోభారాణి తెలిపారు. సాంస్కృతిక సాహిత్య రంగాలలో విద్యార్థులు తమ ప్రతిభను నరూపించుకోవాలని తెలిపారు. తమ ప్రతిభను నిరూపించుకోవాలని తెలిపారు. కార్యక్రమం కోఆర్డినేటర్ ఎన్‌వి పద్మకుమారి, ప్రముఖ నృత్యహారిణి, డా. కెవి విజయవేణి, ఎకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డా.కె సుధ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఏహెచ్‌డి పుష్పలత కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డి అరుణపద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం



చోడవరం, నవంబరు 26, ప్రభాతవార్త

వైసీపీ చోడవరం కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బీఆర్అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ జెడ్పీటీసీ సూర్యనారాయణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏడువాక సత్యారావు, బెలికాం డైరెక్టర్ వేచలపు ప్రకాష్, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, వంచు రాంబాబు, చోడవరం పట్టణ ప్రెసిడెంట్ నెహ్రూ చోడవరం సర్పంచ్ శ్రీను, కోఆపరేటివ్ డైరెక్టర్ ఎం.శంకరరావు, కోన చంద్రరావు, ముత్యాలనాయుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో..

చోడవరం, నవంబరు 26, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల చోడవరంలో వివిధ కార్యక్రమాలను హెచ్ఎం బి.రవికళ ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి విద్యార్థులు రాజ్యాంగ పీఠిక పఠించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రవికళ భారత రాజ్యాంగ దినోత్సవం రాజ్యాంగ లక్షణాలు రాజ్యాంగ ఆర్టికల్స్ తదితర విషయాలను వివరించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించిన సాంఘిక శాస్త్ర మరియు ఇతర ఉపాధ్యాయులు రాజ్యాంగ గురించి వివరించారు. కార్యక్రమంలో సీఆర్పీ కేవీఎంనాయుడు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికలు



చోడవరం, నవంబరు 26, ప్రభాతవార్త

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ 2022 చోడవరం తాలూకా యూనిట్ ఎన్నికలు నిర్వహించారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ చోడవరం తాలూకా యూనిట్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలో 11మంది కార్యవర్గ సభ్యులు 11నామినేషన్లు మాత్రమే రావడం వలన ఎన్నికల అధికారి పివిఎస్ఎస్వి సుబ్రహ్మణ్యం జిల్లా ట్రెజరీ చోడవరం తాలూకా యూనిట్ ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. చోడవరం తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ కే.సత్యనారాయణ, కార్యదర్శిగా డీ.శేషుకుమార్, ట్రెజరర్గా బీ.పైడిరాజు, కే.పార్వతి, చోడవరం అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓ.రమణమ్మ, ఎస్.బాలకృష్ణ, బీ.వద్దు, వైస్‌ప్రెసిడెంట్ బీ.ఈశ్వరరావు, బీ.శ్రీనివాస్, బీ.గోవిందరాజు, జాయింట్ సెక్రెటరీలుగా ఎం.ఆర్.సత్యవతిలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ వై.నారాయణరావు, జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ కే.ఈశ్వరరావు, జిల్లా సెక్రెటరీ డీ.రమేష్‌బాబు, జిల్లా వైస్‌ప్రెసిడెంట్ ఉమా శ్రీనివాసు, ముఖ్యఅతిథిగా వి.కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం

చోడవరం, నవంబరు 26, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చోడవరం గ్రంథాలయంలో అధికారి జి.తిరుమల కుమారి అధ్యక్షతన కొత్తూరి పాఠశాల విద్యార్థులు మరియు గురుకుల విద్యార్థులు పాల్గొని తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ విస్తృత సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఎంతగానో శ్రమించారు. రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు శాసనసభల రూపకల్పన కొట్టాడి పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించాలన్నది ఆయన ప్రధాన ఆశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తైన రాజ్యాంగం రూపుదిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోనే అనేక దేశాల రాజ్యాంగం కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందిఅంటూ మన్ననలు పొందిందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 73వ భారత రాజ్యాంగ దినోత్సవాల్లో పాల్గొన్న అవంతి

పియంపాలెం నవంబర్ 26 ప్రభాతవార్త



73వ భారత రాజ్యంగ దినోత్సవం సందర్భంగా శనివారం జీవీయంసీ 6 వార్డు జోనల్ కార్యలయం వద్ద భీమిలి నియోజకవర్గ వైఎస్సార్‌సిపీ ఎస్సీ సెల్ ఇంచార్జి కనకరాజు సియ్యాద్రి, కుడితి రామారావు ఆధ్వర్యంలో 73వ భారత రాజ్యంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి సుమాంజలి ఘటించి జైభీమ్ అని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించి నేటికి 73 సంవత్సరాలు గడుస్తున్న శుభసందర్భంగా శుభాంకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక వర్గానికో ఒక మతానికో ఒక ప్రాంతానికో నాయకుడు కాదు భారతదేశ ప్రజలందరూ స్మరించాల్సినటేవంటి మహనీయులు ఆయన అఖండ మేధస్సు నుంచి పుట్టిందే మన దేశ రాజ్యంగ ఈ యొక్క భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు నుంచి ఈనాటి వరకు ప్రతీ వ్యక్తి స్వేచ్ఛ సమానత్వమును, హక్కులను కలిగి ఉన్నారని దేశ పరిపాలనా దశ దిశకు మాల స్తంభం రాజ్యాంగం అని ప్రపంచంలో కెల్లా అతిపెద్ద దృఢమైన రాజ్యాంగగా ఏదైనా ఉందంటే అది కేవలం అంబేద్కర్ రచించిన రాజ్యంగ రిజర్వేషన్ వలనే ప్రధాని కాగలిగానని అనడం ఆయన జ్ఞానానికి కృషికి తగిన గుర్తింపు అని ఆయన మన మధ్య లేకపోయినా దేశ రాజ్యంగ రూపంలో అంబేద్కర్ ఎప్పటికీ మనలోనే బ్రతికి ఉంటారని అంతటి మహనీయుని వేడుకల్లో పాల్గోనడం నాకు చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. అనంతరం అవంతి శ్రీనివాసరావు రాజ్యాంగ సృష్టికర్త అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కి మనం ఇచ్చే గొప్ప గౌరవం ఏదైనా ఉందంటే అది కేవలం ఆయన రచించిన రాజ్యంగం పట్ల గౌరవంతో మెలిగి రాజ్యంగంను కాపాడుకోవడమే అని విచ్చేసిన ప్రతీఒక్కరూ రాజ్యాగం పట్ల నిబద్ధత చిత్తశుద్ధి కలిగి ఉంటామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నగరాల కార్పొరేషన్ ఛైర్మన్ పిల్లా సుజాత సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు గాదె రోస్‌రెడ్డి, 6వ వార్డు అధ్యక్షులు బొట్టా అప్పలరాజు, 5వ వార్డు అధ్యక్షులు పోతిన హనుమంతు, 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాస్, 8వ వార్డు అధ్యక్షులు లొడగల అప్పారావు, ఎస్సీ సెల్ నాయకులు ప్రసాద్, శివ, బాబ్జి, రాము తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ నగర్‌లో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

పియంపాలెం నవంబర్ 26 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ విశాఖ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు ఎండ అప్పారావు ఆధ్వర్యంలో శనివారం ఏడో వార్డులో బాపూజీ నగర్‌లో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన తాతపూడి ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం 2015లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26న రాజ్యంగ దినోత్సవంగా ప్రకటించింది. 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారతం అవతరించింది 200 సంవత్సరాలు బ్రిటిష్ వాళ్ల పరిపాలనలో అనేక ఇబ్బందులు గురి చేస్తున్నటువంటి తరుణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కష్టపడి శ్రమించి ఎంతో మంది మేధావులు దాదాపు మూడు సంవత్సరాలు శ్రమించి రాజ్యాంగ రూపకల్పన చేసారు. అందుకే ప్రజాస్వామ్యం రాజ్యాంగ విలువలపై విద్యార్థులలో అవగాహన పెంచడానికి రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని 1950నవంబర్ 26 రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. 1979 అప్పటి సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎల్ఎం.సింగ్వి నవంబర్ 26న న్యాయవాదం దినోత్సవం జరుపుకోవడం తీర్మానించింది. రాజ్యాంగ దినోత్సవం రోజు స్కూల్‌లో విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత ముఖ్య ఘట్టాలను తెలియజేయాల్సిన పరిస్థితి ఎంతైనా టీచర్ల మీద ఉందని తాతపూడి ప్రదీప్ కుమార్ తెలియపరుస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన పడినటువంటి కష్టాలు విద్యార్థులకు తెలియజేయాలి. మొట్టమొదటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో రాజ్యాంగ సభ అంబ్దేకర్ ప్రంచ దేశాల్లో ప్రాముఖ్యమైనటువంటి భారత రాజ్యాంగా గుర్తించబడిన రాజ్యాంగ దినోత్సవంగా భారత రాజ్యాంగ ప్రపంచ దేశాల కన్నా ప్రాముఖ్యమైన భారత రాజ్యాంగం గుర్తింపబడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మయుడు అని తాతపూడి ప్రదీప్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి సింహాలు, ఏడవ వార్డు ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఆశరాజు పోతన ప్రసాద్, బాపూజీనగర్ కాలనీ వాసులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపిసి సింహాద్రిలో సంవిధాన్ దివాస్

పరవాడ, నవంబర్ 26, ప్రభాతవార్త



భారత రాజ్యాంగాన్ని ఆమెందిచిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని ఎన్టీపిసి సిజియం చౌక్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని సంవిధాన్ దివాస్‌గా దేశంలో జరుపుకుంటున్న ఈ తరుణంలో భారత రాజ్యాంగంకు కట్టుబడి ఉంటామని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలని అన్నారు. శనివారం ఎన్టీపిసి సింహాద్రిలో సంస్థ అధికారులు, ఉద్యోగులు రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను చదివి అందరు ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో సిజియ ం జిసి చౌక్, ఆర్‌కె ఝూ, పలువురు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సయాంక్ ఫార్మాకు జాతీయ స్థాయి పురస్కారం




పరవాడ, నవంబర్ 26, ప్రభాతవార్త

తమ సంస్థ ఉద్యోగులు, కార్మికులు అంకిత భావం మరియు శ్రమ ఫలితంగా జాతీయ స్థాయిలో హెల్త్ కేర్ రంగంలోని నేషనల్ అవార్డు ఫర్ ఎక్సలెన్స్ సంస్థ నుండి అవార్డు లభించిందని సయాంక్ ఫార్మా డైరెక్టర్ జెట్టి సుబ్బారావు తెలిపారు. శనివారం సియాంక్ ఫార్మాలో జరిగిన ఒక కార్యక్రమంలో డైరెక్టర్స్ సుబ్బారావు, దండమూడి శ్రీకాంత్‌లు మాట్లాడుతు తమ సంస్థకు ముంబై కేంద్రంగా జాతీయ స్థాయిలో హెల్త్ కేర్ రంగంలోని వివిధ విభాగాలకు సంభందించి య పురస్కారాలను అందించే నేషనల్ అవార్డు ఫర్ ఎక్సలెన్స్ సంస్థ 2022 సంవత్సరానికి గాను జాతీయ పురస్కారాలను ప్రకటించిందని అన్నారు. ఈ పురస్కారంకు జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటిలోగల తమ సయాంక్ సంస్థలో ఉత్తమ నాణ్యాత ప్రమాణాలును పాటించినందుకు గాను జాతీయ పురస్కారంకు ఎంపిక కావడంతో ఇటీవల ముంబై తాజ్ హోటల్‌ల్లో జరిగిన కార్యక్రమంలో బహుమతి ప్రధానం కార్యక్రమంలో తమకు పురస్కారం షీల్డు, సర్టిఫికెట్‌ను అందజేసారని తెలిపారు. ఈ గుర్తింపుతో తమ సంస్థకు అరుదైన ఆవార్డు రావడంతో రాబోయే రోజుల్లో ఫార్మా రంగంలో మరింతగా సంస్థను అభివృద్ధి పధంలో నడిపిస్తామని అన్నారు.

# పరవాడ మండలంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

పరవాడ, నవంబర్ 26, ప్రభాతవార్త



భారత రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రతి హక్కును ప్రజలకు అందించాలని ఎంపిపి పైల వెంకట పద్మలక్ష్మి అన్నారు. శనివారం 73వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను మండలపరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పతానికి పూల మాలలు వేసి నివాలర్పించారు. ఈసందర్భంగా ఎంపిపి పద్మలక్ష్మి మాట్లాడుతు రాజ్యాంగ స్పూర్తితో సమాజంలో అందరూ స్వేచ్ఛ సమానత్వాలను పెంపొందించుకోవాలని కోరారు. ప్రపంచంలోనే అత్యంత ప్రావీణ్యత కలిగిన గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అందరు భారత రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఎంపిటిసి2 పైల శ్రీనువాసరావు, ఎండిఓ హేమసుందరరావు, ఇఓఆర్‌డి పద్మజ, ఎఇ గండి రామారావు, పరవాడ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల ఎస్‌సి, ఎస్‌టి సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బాలికల వసతి గృహం, సమ్మింగిపాలెంలలో ఉన్న అంబేదక్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాల్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం రాసిన అంబేద్కర్ ఎస్‌సి, ఎస్‌టిల అభ్యున్నతి కోసం ప్రధమ ప్రాధాన్యత నిచ్చి అట్టడుగు వర్గాల వారికి రిజర్వేషన్‌లు కల్పించడానికి కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల ఎస్‌సి, ఎస్‌టి సంఘం అద్యక్షులు ఎండి రాజు, ఈరుగుల లక్ష్మి ప్రసాద్, గెద్దం చంద్రరావు, సమ్మింగి సోమేష్, శివలంక నరిసింగరావు, కణితి చిన సోమేష్ తదితరులు పాల్గొన్నారు. మండల సిఐటియు సంఘం నాయకుల అద్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల వసతిగృహంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కార్యదర్శి గణిశెట్టి సత్యనారాయణ, నాయకులు వివి శ్రీనువాసరావు, వెన్నల లక్ష్మి, ముత్యాలమ్మ, జయలక్ష్మి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫేర్

## -ఏపీ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కాయల వెంకటరెడ్డి

అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ దినోత్సవ వేడుకలు ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫేర్ నవంబర్ 17 నుంచి 27 వరకు యాంఫి దియేటర్-1, ప్రగతి మైదాన్ న్యూఢిల్లీలో అంగరంగ వైభవంగా కార్యక్రమం జరగుతున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పరిశ్రమల మౌళిక సదుపాయాలు పెట్టుబడులు వాణిజ్యం సమాచార సాంకేతిక శాఖా మంత్రి గుడివాడ అమర్నాధ్ ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రతినిధి, రాజ్యసభ



సభ్యులు పార్లమెంట్ స్టాండింగ్ కిమటీ రవాణ పర్యాటకం సాంస్కృతిక ఛైర్మన్ విజయసాయిరెడ్డి పెట్టుబడుల ప్రచారం విదేశి వ్యవహారాల సలహాదారు పరిశ్రమల శాఖ పీటర్ హాసన్, విశిష్ట అతిధులుగా ఆంద్ర ప్రదేశ్ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి ఛైర్మన్ ఏపిఐఐసి లిమిటెడ్ మెట్టు గోవిందరెడ్డి ఛైర్మన్ ఏపిటిపిసి కనుమూరు రవిచంద్రా రెడ్డి ఛైర్మన్ ఏపిహెచ్‌డిసి బడిగించల విజయలక్ష్మి, ఛైర్మన్ ఏపిఐడిసి బండి శివశక్తి



నాగేంద్ర పుణ్యశీల , ఛైర్మన్ ఏపి ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్, కార్పొరేషన్ వంకా రవీంద్రనాథ్, పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్కృతిక కార్యక్రమాలు కూచిపూడి దశావతారములు నవ రత్నాలు, వీరనాట్యం, తప్పెట గుళ్ళు, గరగలు, డప్పునృత్యం, డాల్ స్ప్రింగ్ నృత్యాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమ ఆహ్వానితలు కారికాల్ వలవన్ , ఆదిత్యనాథ్, డా.సృజన గుమ్మల్ల వ్యవహరించడం జరిగింది.

# ఎన్ఏఓబి నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం

## -కేంద్రరాష్ట్ర అధికారులతో కమిటీ ఏర్పాటు
## -మంత్రి అమర్నాధ్‌ను కలిసిన రాంబిల్లి మత్స్యకారులు

అనకాపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం పిఎఫ్ అండ్ పిడిఎఫ్ ఎన్ ఏ ఓ బి నిర్వాసితులకు న్యాయం చేస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మం త్రి గుడివాడ అమర్నాధ్ హామీ ఇచ్చారు. ఈ ప్రాంతానికి చెందిన నిర్వాసితు సంఘం ప్రతినిధులు శనివారం అమర్నాధ్ ను తన నివాసంలో కలిశారు. ఎన్ఏఓబి వలన మత స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని మంత్రికి తెలియజేశారు. నిర్వాసితుల సమస్యలను పరిస్కరించేందుకు ఏడాది జూలై లో అధికారులు ఇచ్చిన హామీలను అమలుచేయాని వారు మంత్రి అమర్నాధ్ ను కోరారు. జెట్టి నిర్మాణాన్ని తక్షణం పూర్తి చేయాలని నేవి కూలీ పనులకు పాస్‌తో సంబంధం లేకుండా ఆధార్‌కార్డులతో పర్మిషన్ ఇవ్వాలని వాడ నరసాపురం సబ్‌గేటును వెంటనే తెలరవాలన్న పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి అమర్నాద్ కు అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు పరిస్కరించేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి తో తాను చర్చించానని ఈ సమస్య పరిష్కరించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అధికారులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈలోగా మత్యకారుల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిర్వాసితులు ఒకటి ఒకటిగా పరిష్కరిస్తామని అని హామీ ఇచ్చారు. నిర్వాసితులు ఒకటి ఒకటిగా పరిష్కరిస్తామని అని చెప్పారు. సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపధ్యంలో ఎటువంటి ఆందోళన చేపట్టద్దని మంత్రి హితవు పలికారు. మంత్రి అమర్నాధ్ ను కలిసి వారిలో సర్పంచ్ చోడిపల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటికి సత్వరమే పరిష్కారం మార్గం

## -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త



జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 91వ వార్డు నందు గల ఎస్‌సి కాలనీ నందు ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా పూలమాలవేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం భారతదేశంలోనే కాకుండా యావత్ ప్రపంచ మొత్తం ఈ రాజ్యాంగంను చాలా వరకూ అనుసరిస్తుందని మరోసారి గుర్తుచేశారు. అనంతరం 91వ వార్డు పాత గోపాలపట్నం సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నందు పాల్గొని సుమారు 400 గడపలకు సందర్శించి వారు కి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అయ్యే విధానం లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను ఇతరేతర సమస్యల విషయాలను స్వయంగా తెలుసుకుని తక్షణమే చిన్ని చిన్న ఇబ్బందులను అధికారులతో సంప్రదించి పరిష్కరించియున్నారు. నిత్యం ప్రజా సంక్షేమమేను తపించి అమలుచేసే ఇటువంటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ని మనమందరం రాబోవు ఎలక్షన్ ల్లో 175స్థానాలు కి 175స్థానాలు గెలిపించి బహుమతిగా ఇవ్వాలని ప్రజలందరూ ఇస్తారని ఘంటాపథంగా చెప్పారని తెలిపారు ఈకార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు జి శ్రీనివాసరావు, 92 వార్డు అధ్యక్షులు గొర్లి అప్పలస్వామి నాయుడు, స్థానిక వైఎస్ఆర్‌సీపీ ముఖ్యనాయకులు సీనియర్‌నాయుకులు, పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, స్టేట్ జిల్లా సిటి సంఘాల సభ్యులు , అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, మహిళలు, యువత, సచివాలయం సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు న్యాయం చేసిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్


## నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

ప్రభాతవార్త, విశాఖపట్నం



భారత రాజ్యాంగంలో ఒక్క దళితుల కోసమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా శనివారం ఆమె క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ అతి పెద్ద ప్రజాస్వామ్యం దేశమైన ఇండియాను ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి మన అంబేద్కర్ అని కొనియాడారు. ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంలో ప్రభుత్వాన్నీ దశాబ్దాలుగా దోహదం చేస్తూ వచ్చాయన్నారు. అదేవిధంగా దేశ పౌరులందరికీ నాణ్యమైన జీవితాన్ని కల్పించే కృషిని ప్రోత్సహిస్తున్న ఆధునిక సంక్షేమ రాజ్యాంగంగా మారడానికి మన ప్రయాణాన్ని భారత రాజ్యాంగం సులభతరం చేసిందన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత గొలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం దిక్సూచి బాబా సాహెబ్



పాయకరావుపేట, నవంబర్ 26 ప్రభాతవార్త

భారతదేశాన్ని పరిపాలించుకోవడం ఎలాగో భారతరాజ్యాంగంలో పొందుపరచిన మహనీయుడైన అంబేధ్కర్ భారతదేశానికి దిక్సూచిగా దళితనాయకులు తెలియచేసారు. శనివారం రాజ్యాంగం ఆవిర్భావదినోత్సవం పురస్కరించుకుని పాయకరావుపేట మెయిన్‌రోడ్ పక్కన ఉన్న అంబేధ్కర్ విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వీరు మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని ఒక పండుగలా జరుపుకోవాలన్నారు. అంబేధ్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళితశ్రేణులు పెదపాటిమేఘరంజన్, దళితమహిళా నాయకు రాలు బందుల సుబ్బలక్ష్మి, ఇంజరపు సూరిబాబు, కువ్వలకుమార్, తాటిపాకలోవరాజు, ఇంజరపుమూర్తి, గారా రమేష్, బోడపాటిశ్రీను, గుర్రెమోసే, బద్దా సూరిబాబు, పెదపాటి నూకరాజు, చిరుకూరినాగరాజు, దువ్వాడ లక్ష్మణరావు, పల్లాబాల, రాయవరపు రాంబాబు, మురళీ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పంచకర్లను మర్యాదపూర్వకంగా కలిసిన ఆడారి



అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త

విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమితులైనటువంటి పంచకర్ల రమేష్‌బాబును ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపి మీ హాయాంలో పార్టీ మరింత పురోభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ నేపధ్యంలో పంచకర్ల మాట్లాడుతూ తిరిగి ఎన్నికలలో వైఎస్ఆర్‌సీపీ అధికారంలో వచ్చేవిధంగా మనమందరము ఒక సైనికులుగా పనిచేయాలని కోరారు. తిరిగి రెండోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని చూడాలని అన్నారు.

## అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కె కె రాజు



అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం పలు అన్నసమారాదన కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 47వ వార్డు కప్పరాడలో శ్రీ గౌరీ పరమేశ్వరు ఆలయం వద్ద శ్రీ గౌరీ పరమేశ్వరి సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన అన్నసమారాదన కార్యక్రమం. 55వ వార్డు తిక్కవానిపాలెం శ్రీ అన్నపూర్ణవిశ్వేశ్వర ఆలయం వద్ద గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 55వ వార్డు కార్పొరేటర్ కె వి యన్ శశికళ, కంటిపాము కామేశ్వరి, 48వ వార్డ ఇంచార్జి నీలిరవి, సుకుమార్, వసంతల అప్పారావు, వాసుదేవరావు, గంటా కమరాజు, కృపా, కనకరాజు, గురువాజి, నరసింగ్, అనిల్, సందీప్, బర్రి సతీష్, పొలరాజు, ఆలయకమిటి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకల్లో మహిళా నాయకురాలు పేడాడ



అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు ఇతర ప్రజా ప్రతినిధులుతో కలిసి వైసీపీ మహిళా నాయకులు, మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ కళంజియ సమాఖ్య 9వ మహాసభ ప్రదర్శన కార్యక్రమంలో కెకె రాజు



అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం డిఎల్‌బి గ్రౌండ్లో జరిగిన ధాన్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పడిన మహిళా పొదుపు సంఘాల సమాఖ్య శాంతినగర్ కళంజియ సమాఖ్య 9వ మహాసభ ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్‌చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీస్, 48వ వార్డు ఇంచార్జి నీలి రవి, ధాన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు శైలజ తదితరులు పాల్గొన్నారు.

## పంచకర్లను శాలువాతో ఘనంగా సత్కరించిన రొంగలి



అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా వైఎస్ఆర్‌సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పంచకర్ల రమేశ్‌బాబు ని వైఎస్ఆర్‌సీపీ కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయంలో శనివారం ఆయన వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.

## ప్రజాసేవతోనే ఉన్నత స్థాయి గుర్తింపు

### - ఉత్తరాంధ్ర అభివృద్ధికి సమిష్టి కృషి - గంట్లను సత్కరించిన ఉత్తరాంధ్ర విద్యార్థి సేన



అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త

ప్రజాసేవయే పరమావధిగా భావించి ముందుకు సాగిన వ్యక్తులు ఎవరైనప్పటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి తగిన గుర్తింపు లభించడం ఖాయమని ఎమ్మెల్సీలు పీవీఎన్ మాధవ్ వంశీకృష్ణ శ్రీనివాస్ ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్‌లు అన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడిగా సీనియర్ పాత్రికేయుడిగా విశేష సేవలందిస్తున్న వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు తాజాగా అంతర్జాతీయ విశాఖ విమానాశ్రయం సలహామండలి సభ్యుడిగా శనివారం ఇక్కడ పెదవాల్తేరులో ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అత్యంత ఘనంగా సత్కరించింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తొలుత రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలో ఒక సామాన్య కుటుంబంలో పుట్టి జర్నలిజం వృత్తిలో రెండు దశాబ్దాలకు పైగా సేవలందిస్తూ అంచలంచెలుగా ఎదిగిన గంట్ల శ్రీనుబాబుకి ఈ పదవి దక్కడం అభినందనీయమని కొనియాడారు. ఉన్నత విద్యాభ్యాసం సాగించి సైకాలజీలో గోల్డ్ మెడల్ పొందిన శ్రీనుబాబు నేటి విద్యార్థులకు కూడా ఆదర్శనయమని అన్నారు. మెట్రోపాలిటన్ సిటిలో మరింత మెరుగ్గా విమానాశ్రయ సేవలు ప్రజలకు అందేవిధంగా తనవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ పార్టీ రహింతంగా ఈ ప్రాంత అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్న శ్రీనుబాబు భవిష్యత్తులో మరింతగా సేవలందిచాలని కోరారు. జర్నలిజం వృత్తిలో ఉంటూ అనేక సేవా కార్యక్రమాల్లో కేడా చురుగ్గా పాల్గొనే శ్రీనుబాబుకి మరిన్ని ఉన్నత పదవులు వస్తాయని మాధవ్ ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ జర్నలిస్టులకు నాయకత్వం వహిస్తున్న గంట్లకు ఈ పదవి దక్కడం హార్షణాయమని ఇప్పటికే సింహాద్రినాధుడు భక్తులకు మెరుగైన సేవలందించే విధంగా ఆయన కృషి చేస్తున్నారన్నారు. రానున్న కాలంలో విమాన ప్రమాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు తోడ్పాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వామకులు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అధ్యక్షుడు డా.సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ ఎవరికీ ఏ కష్టం వచ్చినా నిరంతరం అందుబాటులో ఉండే శ్రీనుబాబు మరిన్ని ఉన్నత పధవులు రావాలని కోరారు. సామాన్య ప్రజానికానికి కూడా అండదండలుగా నిలుస్తున్న శ్రీనుబాబు ఉత్తరాంధ్ర అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని అటువంటి వ్యక్తి మరిన్ని మంచి అవకాశాలు ఇస్తే ఈ ప్రాంత అభివృద్ధి చెందుతుందన్నారు. ఉత్తరాంధ్ర యువతకు ప్రభుత్వాలు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ, సీనియర్ పాత్రికేయులు సుంకరి సూర్యం విజయకుమార్, స్టూడెంట్ యునైటెడ్ నెట్వర్క్ అధ్యక్షులు ఆర్.బసవ కృష్ణమూర్తి దళిత మేధావుల వేదిక అధ్యక్షులు సుందర్‌సింగ్ ఏపీ స్టడీ సర్కిల్ పూర్వ విద్యార్థులు సంఘం అధ్యక్షులు కె ఆనంద్‌కుమార్, పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రౌతు గోపి ఉత్తరాంధ్రవిద్యార్థి సేన క్యాంపస్ ఇంచార్జి సుబుద్ధి, శ్రీరామ్, విద్యార్థి నాయకులు చైతన్య వేణుగోపాల్ సన్యాసినాయుడు, ప్రసాద్‌లతో పాటు ఏయూకు చెందిన పలువురు పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖలో ప్రభుత్వ డెంటల్ కాలేజీ

### ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం -టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సిపి ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి





అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త

కాబోయే పరిపాలన రాజధాని విశాఖపట్నంలో ప్రభుత్వ డెంటల్ కాలేజీ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని టీటీడీ చైర్మన్ వైఎస్సార్‌సిపి ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి చెప్పారు. ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో శనివారం జరిగిన 41వ రాష్ట్ర డెంటల్ కాన్ఫరెన్స్‌లో ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కడప, విజయవాడల్లో మాత్రమే ప్రభుత్వ డెంటల్ కాలేజీలు ఉన్నాయని విశాఖలోనూ డెంటల్ కాలేజీ ఏర్పాటు చేయాలని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ కోరగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి తగిన నిర్ణయం తీసుకుంటామని సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. కొత్తగా ఏర్పాటు కానున్న మెడికల్ కాలేజీల్లో పూర్తి స్థాయి డెంటల్ డిపార్టమెంట్ ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారని పేర్కొన్నారు. డెంటల్ హెల్త్ పై ప్రజల్లో అవగాహన పెరగడంతో సిటీతో పాటు గ్రామీణంలో కూడా డెంటల్ ఆసుపత్రులు ఏర్పాటుతున్నాయని తెలిపారు. ఆధునిక టెక్నాలజీతో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి డాక్టర్లు చేస్తున్న కృషిని ప్రశంసించారు. వైద్యరంగానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి విశేష ప్రాధాన్యమిస్తూ రూ. 7880 కోట్లతో 17 మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నారని ఇందులో 5 కాలేజీల్లో వచ్చే ఏడాది నుంచి అడ్మిషన్లు ప్రారంభించాలని లక్ష్యంగా నిర్దేశించారని వివరించారు. పేదలందరికీ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావలనే సంకల్పంతో తమ ప్రభుత్వం కొత్తగా 3వేలకు పైగా రుగ్మతులను ఆరోగ్యశ్రీలో చేర్చిందని చెప్పారు. 41వ రాష్ట్ర డెంటల్ కాన్ఫరెన్స్ విజయవంతం కావాలని డెంటల్ డాక్టర్లందరికి కాన్ఫరెన్స్ ఒక దిక్సూచీలా ఉపయోగపడాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పంపిన సందేశంలో ఆకాంక్షించారు. అంతకుముందు డెంటల్ కాన్ఫరెన్స్‌ను సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కాన్ఫరెన్స్ సావనీర్‌ను పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సుబ్బారెడ్డిని ఘనంగా సన్మానించారు. 42వ డెంటల్ కాన్ఫరెన్స్ విజయవాడలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్, డాక్టర్ సతీష్‌రెడ్డి, డాక్టర్ శ్రీధర్ బిత్ర తదితరులు పాల్గొన్నారు.







## ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్‌లను అందజేసిన డిప్యూటీ సీఎం బూడి



కోటపాడు, నవంబర్ 26, ప్రభాతవార్త

ఆరోగ్యశ్రీ పథకం వర్తించని సాధారణ కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సీఎం జగన్మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. కోటపాడు, దేవరాపల్లి, మండలాలకు చెందిన టేకుమల్ల రాజేశ్వరి, కన్నం రెడ్డి నాగేశ్వరరావు, అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందారు. దీని నిమిత్తం అయిన ఖర్చును వివరాలతో సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకోగా ఈమేరకు రాజేశ్వరికి 1,00,000/- రూపాయలు నాగేశ్వరరావుకి 32,000/-రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడం జరిగింది. చెక్‌ను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సంబంధిత కుటుంబం సభ్యులకు అందజేశారు.



## ఉత్తర నియోజవకవర్గం కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు



అల్లిపురం నవంబర్ 26, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం లో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు శనివారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా విన్నవించారు. వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి తర్వలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## 8న విశాఖ పూరి మేరీ మాత మహోత్సవం



అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త

విశాఖ నగరం వన్‌టౌన్‌లో గల కొండ గుడి వద్ద డిసెంబర్ 8వ తేదీన విశాఖ పూరి మేరీమాత మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినున్నట్లు మహోత్సవం ప్రొవైన్షియల్ సుపీరియర్ అండ్ కన్సీనర్ ఫాదర్ బి సురేష్‌బాబు తెలిపారు. శనివారం డాబాగార్డెన్స్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక నిర్వహించే మాదిరగా డిసెంబర్ 8న ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6.30 వరకు ఆధ్యాత్మిక ప్రార్ధనలు మొక్కుబడులు చెల్లించవచ్చనన్నారు. తలనీలాలు సమర్పించానికి ప్రత్యేక ఏర్పాటు సదుపాయం చేసినట్లు తెలిపారు. నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు. మేరీ మాత పుణ్యక్షేత్రం అంతా సీసీ కెమెరాలు రియాక్షన్ లో ఉంటుందన్నారు. ఎనిమిదివ తేదీ మధ్యాహ్నం 1.30 నుంచి మేరీమాత స్వరూపముతో వన్‌టౌన్ సెయింట్ ఎలా విషెస్ స్కూల్ నుంచి ప్రదక్షిణ బయలుదేరుతుందన్నారు.

నగర నలుమూలల నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉంటుందన్నారు. నుంచి క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు నంపుతారన్నారు. దీంతోపాటు నవదిన ప్రార్ధనలు జరుగుతాయని ఇతరప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భకుతలు హాజరావుతారని ఫాదర్ బి సురేష్‌బాబు తెలిపారు. అంతేకాకుండా డిసెంబర్ 8నుంచి ఉదయం ప్రతిరోజు నాలుగు 15గంటలకు జపమాల దివ్య పూజ నవదిన ప్రార్ధనలు స్వస్థత ప్రార్ధనలు ఉంటాయని తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో విశాఖపురి మాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ పాధర్ కొండల జోసెఫ్ కోటక్ స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాడెంట్ మీడిమా ఇన్‌చార్జి జె ఎల్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ నగర్ అధ్యక్షుడు పంచకర్లకు లీగల్ సెల్ ఘన సత్కారం



అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త

వైఎస్ఆర్సీపీ నగర అధ్యక్షుడు పంచకర్లకు వైఎస్ఆర్సీపీ లీగల్ సెల్ ఘనంగా సత్కారించారు. వైఎస్ఆర్సీపీ నగర అధ్యక్షుడు నియమించబడిన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ను వైఎస్ఆర్సీపీ లీగల్సెన్ సభ్యులు ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వైసీపీ లీడర్ సభ్యులు రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి శశికళ, వాగుపల్లి చెన్నారావు, గుడివల్లి సుబ్బారావు పైన శ్రీనివాసరావు, పైడి తల్లి రాజారావు, నల్గోండ శ్రీనివాసరావు బంటు కృష్ణారావు తదితరులు అభినందనలు తెలిపారు.

## ప్రశాంతతకు నిలయం ఈస్ట్ షిరిడి సాయిబాబా ఆలయం



విశాఖపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త

ప్రశాంతమైన విశాఖ నగరంలో అధ్యాత్మకమైన కేంద్రం చినవాల్తేరు, ఈస్ట్ పాయింట్‌లోని షిరిడి సాయిబాబా దేవాలయం. ఈ దేవాలయంలోకి అడుగుపెడితే... ప్రశాంతమైన వాతావరణం. కడలి సొయగాల నడుమ ప్రశాంతత మాటేలావున్నా... ఈస్ట్ పాయింట్ కాలనీలో వున్న షిరిడి సాయిబాబా సన్నధిలో మాత్రం అత్యంత ప్రశాంతత వుంటుందనేది భక్తుల విశ్వాసం. అటువంటి ఆలయంలో శనివారం గోశాల పుంగునూరు ఆవుల షెడ్డును నిర్వాహకులు అబ్బులు ప్రారంభించారు. అనంతరం గోపూజను చేపట్టారు.



## మాడుగులలోని ఆమోద దినోత్సవ వేడుకలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు





అనకాపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్‌రెడ్డి రాజ్యాంగంలో రచించిన ఆదేశిక సూత్రాలను, ప్రాధమిక సూత్రాలను గౌరవిస్తూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి నుంచి అంబేద్కర్ ఆలోచనా విధానంతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంచి పరిపాలన అందిస్తున్నారని రాజ్యాంగంలో అంబేద్కర్ ఏదైతే పేర్కొన్నారో అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నారని ముఖ్యంగా సమాజంలో వెనకబడిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి వర్గాలను సమాజపరంగా రాజకీయంగా ఆర్ధికంగా పారిశ్రామికంగా అభివృద్ధిలోకి తీసుకురావాలనే ధ్యేయంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అంబేద్కర్ రాజ్యాంగంలో సూచించిన అంశాలను తూచతప్పకుండా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని నాయకులు అన్నారు. కోటపాడు చౌడవాడ, దేవరాపల్లి జంక్షన్, చీడికాడ నాలుగు మండలాల ప్రధాన కూడళ్లలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మండలాల ప్రజాప్రతినిధులు రాజ్యంగ ఆమోద దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు.

## సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పొట్టిమూర్తి

గాజువాక, నవంబర్26, ప్రభాతవార్త

విశాఖపట్నం విచ్చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, మూడు జిల్లాల వైసీపీ ఇంచార్జి వైవీ సుబ్బారెడ్డిని వైసీపీ నాయకులు, నటుడు పొట్టిమూర్తి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వయస్సులో మీరే పెద్దవారు అంటూ పొట్టిమూర్తిని శాలువాతో సత్కరించారు. పొట్టిమూర్తి మాట్లాడుతూ వారి చేతులతో శాలువా కప్పడం వారి పెద్ద మనస్సుకు నిదర్శనమన్నారు.




IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

# 31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

O.A. No. 1089/2019

Between:
Indian Bank, Rep by its Branch Manager, Anakapalli Branch, Visakhapatnam ... Applicant
And:
1. M/s. Adityayini non Woven Bags Manufacturing Plant, Prop B. Kanaka Raju, S/o. Venkata Rao, D.No. 4-61, Sarada Nagar, Main Road, Anakapalli, Visakhapatnam - 531001
2. Ch. Raghunadha Raju, s/o. Appala Narasimha Raju, D.No. 31-19-1/9, Masters Plazza-303, Kurmannapalem, Visakhapatnam - 530046.

SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION

1. WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of the Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal on 13.12.2022 answers the claim.
2. A copy of the application is enclosed herewith. The copies of the annexure are also enclosed. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents, you may file same with a list along with the written statement.
4. You should file your registered address and a memo a appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
5. Take notice that, in default of, your appearance of the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and the seal of the Tribunal on this the 19th day of November 2022

Signature of the Officer
Authorized to issue summons



IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

# 31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

O.A. No. 1179/2019

Between:
Indian Bank, Rep by its Branch Manager, Anakapalli Branch, Visakhapatnam ... Applicant
And:
1. Smt. J. Vijaya Lakshmi, W/o. Vijay Kumar, A1/E, 1st floor, Pragathi park lane residency, Eastpoint colony, Visakhapatnam - 530017.
2. Sri. J. Vijay Kumar, s/o. Shankara Rao, A1/E, 1st floor, Pragathi park lane residency, Eastpoint colony, Visakhapatnam - 530017.

SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION

1. WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of the Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal on 16.12.2022 answers the claim.
2. A copy of the application is enclosed herewith. The copies of the annexure are also enclosed. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents, you may file same with a list along with the written statement.
4. You should file your registered address and a memo a appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
5. Take notice that, in default of, your appearance of the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and the seal of the Tribunal on this the 19th day of November 2022

Signature of the Officer
Authorized to issue summons



CLASSIFIEDS

CHANGE OF NAME

★I, (DITTAKAVI BHARADWAJ) S/o (D Nagabhushana Rao) Born On (06/07/1990) Changed My Name To DITTAKAVI KRISHNA BHARADWAJ Vide Affidavit Dated (03/11/22) At Visakhapatnam.

(Ro.No.41310)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైనసంబంధం లేదు.

## సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే



మాధవధార, నవంబర్ 26 (ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సీనియర్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే యుఫోరియా వేడుకలు ఉత్సాహపూరిత నిర్వహించారు. ఈ ఫ్రెషర్స్ డేకి ముఖ్య అతిథులుగా జేయన్టియు గురజాడ విజయనగరం రిజిస్ట్రార్ డా.జి.స్వామినాయుడు, సీతం ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీ లక్ష్మి వచ్చారు. డా.స్వామినాయుడు మాట్లాడుతూ లక్ష్యంను నిర్దేశించుకుని దాని దిశగా అడుగులు వేయాలని, అప్పుడే కృషితో మాత్రమే ఉన్నత శిఖరాలను చేరుకోగలమని, జ్ఞానం సముపార్జించుటకు, విద్యాభ్యాసంలో ఆన్లైన్ ప్లాట్ఫామ్లను కూడా వినియోగించుకోవాలని, ఏ బ్రాంచి విద్యార్థులైనా ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్లను నేర్చుకోవడం ద్వారా కెరీర్లో ముందుకు సాగాలని అన్నారు. డా.బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ దేశంలో యువత ఉత్సాహంతో ముందడుగు వేస్తే దేశ పురోభివృద్ధి చాలా సులభతరం కాగలదని, విద్యార్థుల మధ్య సోదరభావం పెరగాలని, ఒక్క చదువులోనే కాకుండా అన్ని రంగాల్లో విద్యార్థులు అభివృద్ధి చెందాలని అన్నారు. మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యా సంస్థలు రావాలని, తద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఒక్క ఐటి రంగంలోనే కాకుండా అన్ని బ్రాంచ్ ల్లో కూడా ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, విద్యార్థులు దానిని సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు సమయపాలన, పర్యావరణం పట్ల విజ్ఞానం, ఆసక్తి పెంచుకోవాలని, గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను వినియోగించుకొని విజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ్ రావు మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవడంలోనూ, ఎటువంటి సమస్యనైనా సాధించగలిగే నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడంపై దృష్టి సాధించాలని అన్నారు. బొత్స పూజిత మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఏమైనా సాధించగలరని, విద్యార్థులు చదువుతున్న, కెరీర్ పైన మాత్రమే దృష్టి సారించాలని అప్పుడే ఉన్నత స్థితికి చేరుకోగలరని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామ్మూర్తి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరిగింది. చివరగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## సత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

మాధవధార, నవంబర్ 26 (ప్రభాతవార్త



సత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఎన్సీసీ రైజింగ్ డే సందర్భంగా టూ ఏ గర్ల్స్ బెటాలియన్ ఎన్సిసి సత్య డిగ్రీ కాలేజ్ వద్ద నిర్వహించడం జరుగుతుందని ఆదివారం 27న అందరూ ఈ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేస్తారని కోరుకుంటున్నాము సీతం ఫ్రెషర్స్ డే సందర్భంగా ఈ మెగా రక్తదాన శిబిరం పోస్టర్ని కళాశాల సెక్రటరీ డాక్టర్ బి ఝాన్సీ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

## వాలంటీర్ ఇంటెన్సీ ఎన్విరాన్మెంట్ కార్యక్రమం

ముంచంగిపుట్టు, నవంబర్ 26 (ప్రభాతవార్త



గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నెహ్రూ యువ కేంద్ర సంఘటన విశాఖపట్నం ఆధ్వర్యంలో పెదబయలు బ్లాక్ ముంచంగిపుట్టు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాలంటీర్ ఇంటెన్సీ ఎన్విరాన్మెంట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ డి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ యువత అందరూ కూడా సమాజసేవ దృక్పథం కలిగి ఉండాలన్నారు. సమాజ శ్రేయస్సు కొరకు పనిచేయాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ పీఓ రమేష్ మాట్లాడుతూ దేశ సేవలో యువత ముఖ్యంగా పాల్గొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. అలాగే పర్యవరణ పరిరక్షణ విద్యార్థుల పాత్రపై జాతీయ యువ వాలంటీర్ వి.జగన్, జి.అనిల్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దామోదరం, నూకరాజు, వేణుగోపాల్, లక్ష్మణ్, కోటిబాబు, రమణ, పి.సతీష్ పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ దినోత్సవ వేడుకలు

హుకుంపేట, నవంబర్ 26 (ప్రభాతవార్త



భారత రాజ్యాంగంప్రవేశ పెట్టిన గ్రంథాలయ దినోత్సవ వేడుకలు పుంస్కరించుకొని స్థానిక గ్రంధాలయ శాఖ అధికారిణి మానస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న తమ గ్రంథాలయ కార్యాలయం వద్ద విజ్ఞాన భారతి విద్యార్థిని, విద్యార్థులతో అంబేద్కర్ చిత్రపటం ఏర్పటు చేసి పూలమాల వేసి నివాళి అర్పించారు.విద్యార్థులతో విజ్ఞాన భారతి ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం భారత రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని వారు కోరారు. ఉపాధ్యాయులు రామలక్ష్మి, జానకి, పార్వతి విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో పేటతుల్లి

యలమంచిలి, నవంబర్ 26 (ప్రభాతవార్త



పట్టణంలో ప్రధాన రహదారిపై గల అయ్యప్ప స్వామి ఆలయ 22వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం అయ్యప్ప స్వామి ఆలయంలో అధిక మంది భక్తులతో ప్రత్యేక పూజలు గావించి, అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములంతా పట్టణ పుర వీధుల్లో అయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తూ రంగులు పూసుకుని పేట తుల్లి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. గురుస్వామి మంచిరాజు గణేష్, ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములు పాల్గొన్నారు.


## ఉపాధ్యాయులకు లిప్ శిక్షణ తరగతులు

ఎస్.రాయవరం, నవంబర్ 26 (ప్రభాతవార్త



మండలంలోని గణిత, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులకు లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రాం(లిప్) శిక్షణ తరగతులు నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి వివిఎస్ వివిఎస్ మూర్తి తెలిపారు. శనివారం ఉదయం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కొరుప్రోలు నందు, 26న గణిత ఉపాధ్యాయులకు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ధర్మవరం అగ్రహారం నందు వర్క్ వల్ శిక్షణా తరగతులను మండల విద్యాశాఖ అధికారి మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణా తరగతుల యొక్క ముఖ్య ఉద్దేశం బోధనా సామర్థ్యాలను పెంపుదల కోసం, వెనకబడిన విద్యార్థులకు ఏ విధంగా బోధించాలో అంశాలను వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఎస్వీ రమణారావు సూర్యనారాయణ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్లు వి.నూకరాజు ఎస్.ఎల్లాజీయమ్మ, నక్కపల్లి పాయకరావుపేట ఎస్.రాయ వరం మండల సోషల్ గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీని పరామర్శించిన మాజీ మంత్రి కిడారి



అనంతగిరి, నవంబర్ 26 (ప్రభాతవార్త

టీడీపీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ శోభ వీరభద్రరాజు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం మాజీ మంత్రి అరకు లోయ నియోజకవర్గ ఇన్చార్జ్ కిడారి శ్రావణ్ కుమార్ మాజీ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహం గుమ్మకోట పంచాయితీ భీమవరం స్వగ్రామంలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని భార్య ఎంపీటీసీ శోభ తిరుపతమ్మను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు మాజీ జెడ్పీటీసీ అప్పారావు, మాజీ ఎంపీటీసీ కొండమ్మ, నాయకులు బుజ్జిబాబు, ఆనంద్, జోగులు, గజ్జెల రామనాయుడు, నిర్మల, సుశీల, సుందరరావు, సన్నిబాబు, నరేంద్ర, లక్ష్మణ రావు, రామయ్య, నాగేశ్వరరావు, అప్పలస్వామి, బాకురు వెంకటరమణ, పాండురంగాస్వామి, దయానిధి, దొమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం కార్యక్రమం



చింతపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నేడు భారతదేశం విరాజిల్లడానికి కారణం దూరదృష్టితో తయారు చేసిన రాజ్యాంగమేనని ఆర్ఐటిఐ ప్రిన్సిపాల్ రాజారావు అన్నారు. శనివారం చింతపల్లి ఆర్ఐటిఐలో ఘనంగా నిర్వహించిన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమాన ఫలాలు అందేలా మొదటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో డా.బీఆర్ అంబేడ్కర్ నేతృత్వంలో రూపుదిద్దుకున్న రాజ్యాంగ ఆమోద దినోత్సవం దేశ ప్రజలందరికీ పండుగ రోజుగా ఆయన అభివర్ణించారు. మహిళలు, ఎస్సి, ఎస్టి, బిసి లందరూ తలెత్తుకుని నిలబడేలా రాజ్యాంగాన్ని రచించిన అంబేడ్కర్కు దేశమంతా రుణపడి ఉంటుందన్నారు. ఆ రాజ్యాంగ స్ఫూర్తిని మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కొనసాగిస్తూ అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆయన కొనియాడారు. మన్యంలో విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. నాడు-నేడు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్, రైతు భరోసా కేంద్రాలు, రాయితీపై విత్తనాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు విదేశీ విద్యలో పోటీ పడేందుకు ఆంగ్ల మాధ్యమాన్ని కూడా ప్రవేశపెట్టిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కె దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రవి కిరణ్, సిబ్బంది గిరిబాబు, భద్రమూర్తి, ధనుంజయ్, ఆనంద్. దొర, శివ, లక్ష్మి, సింహాచలం ఆర్ఐటిఐ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి

గూడెంకొత్తవీధి నవంబర్ 26ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్త వీధి మండలం యువజన రైతు మహిళ సంక్షేమ సంఘం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో టంగలగొంది గ్రామంలో విద్యార్థులకు నోట్బుక్లు, పెన్నులు, పెన్సిళ్లు టాంగల గుంది మహిళలకు దుస్తులు గుంట బుజ్జి బాబు ముక్కాల కళ్యాణి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కల మహేష్ టంగల గొంది గ్రామ పెద్దలు సిందరి లక్ష్మయ్య గెమ్మెలి కృష్ణ తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి కీర్తిశేషులు సురకత్తి అప్పారావు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## పి.ఎం.పాలెంలో ఘనంగా లా కాలేజీ ఫెస్ట్



మధురవాడ, నవంబర్ 26 ప్రభాతవార్త

ఎన్విపి న్యాయ కళాశాల, శ్రీనివాసా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెనేజ్మెంట్ అండ్ సైన్సెస్, సి.ఎం.టి బిజినెస్ స్కూల్ సంయుక్తంగా విరాట్-2022ను పి.ఎం.పాలెం లా కాలేజీలో నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపికా దాస్ మాట్లాడుతూ దీనిలో 19 ఈవెంట్స్ ఉంటాయిని ఈ కార్యక్రమాన్ని ఇ.ఎం.టీ, ఎన్.వి.పి. లా కళాశాల ముఖ్య అతిధులు రవీంద్ర ఎడ్యుకేషన్స్ చైర్మన్ సుంకరి రవీంద్ర, సమతా కళాశాల కరస్పాండెంట్ విజయారవీంద్ర, పైడా కృష్ణ ప్రసాద్, మల్లిక్ కంకటాల ప్రారంభిస్తారని తెలిపారు. వివిధ రకాల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, న్యాయ, మెనేజ్మెంట్ విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు.

## కొలతలు నాణ్యతా ప్రమాణాలు పాటించండి: జెసి శివశ్రీనివాసు

పాడేరు, నవంబర్ 26, ప్రభాతవార్త



రేషన్ షాపులలో సరైన బరువు కొలతలతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జె.శివశ్రీనివాసు డీలర్లను ఆదేశించారు. శుక్రవారం పాడేరు మండలం సుండ్రుపుట్టు చౌక ధరల దుకాణాన్ని తనిఖీ చేసిన జెసి మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు, బియ్యం కార్డుదారులకు అందించాలని, చౌకధరల దుకాణాలు సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చౌక ధరల దుకాణంలో నిల్వ ఉన్న స్టాక్ను వాటి నాణ్యతను జెసి పరిశీలించారు. అదేవిధంగా పోలవరం కార్డుదారులతో చర్చించి సరుకుల పంపిణీ నాణ్యతపై ఆరా తీశారు. పిఎంజికెఏవై ఉచిత బియ్యం పంపిణీ గూర్చి కూడా ఆరా తీశారు. బియ్యం పంపిణీ, ఇతర సరుకుల పంపిణీ పట్ల వినియోగదారులు జెసి వద్ద సంతృప్తి వ్యక్త పరిచారు. ఈ తనిఖీలో జిల్లా పౌరసరఫరాల అధికారి శివప్రసాద్, పౌర సరఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ గణేష్ కుమార్, పౌరసరఫరాల ఉప తహశీల్దార్ ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం



పాడేరు, నవంబర్26, ప్రభాతవార్త

శనివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా ప్రముఖ ఎం.ఎం.ల్. పాత్రుడు, ఎస్సి, ఎస్టీ హక్కు ల సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షులు పాంగి సోములు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆరెస్సెస్ జిల్లా కార్య వాహ పాంగి రామయ్య, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అల్లంగి మహేష్ బాబు, ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు మినుముల గోపాల పాత్రుడు, లకే భాస్కర్, పూజారి ఉపేంద్ర, కిల్లో మోహన్, సీసా సత్తిబాబు, మల్లేష్, బాబ్జి, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం


పాడేరు, నవంబర్26, ప్రభాతవార్త



73వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏ.ఎస్.ఆర్ జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో పోలీసు అధికారులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదనపు ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం నవంబర్ 26 అమలులోకి వచ్చి 73 సంవత్సరాలు అవుతుందని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య లిఖిత రాజ్యాంగం కలిగి ఉన్న దేశంగా ఇది ఎంతో గర్వకారణమన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో సామాన్యులు సైతం అత్యున్నత హెూదాకు చేరుకోవడానికి, ప్రజా స్వేచ్ఛకు లిఖిత పూర్వకంగా హక్కులు కల్పించిన రాజ్యాంగమని అనేక రక్షణలు కల్పించి పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా అంతిమంగా ప్రజలే సార్వభౌములు అనే విధానం ప్రకటించిందన్నారు. అంబేద్కర్ పేద, బడు గు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించారని, ఆ మహనీయుని జీవిత ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగ విలువలను, ప్రతిష్ఠతను ప్రతి ఒక్కరూ గుర్తుకు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది రాజ్యాంగ బద్ధంగా నడవాలని భారత రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేయించారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్కు ఘన నివాళులు

పాడేరు నవంబరు 26 ప్రభాతవార్త



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులు భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. 1949 నవంబర్ 26 వతేదీన రాజ్యాంగ సభ రాజ్యాంగ పీఠికను ఆమోదిం చిన రోజును పురస్కరించుకుని శనివారం ఐటిడిఏ కార్యాలయంలో రాజ్యాంగ పీఠిక దినోత్సవం నిర్వహించారు. రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎపిఓ (పిటిజి) ఎం.వేం కటేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగ పీఠికలోని అంశాలను వివరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ పీఠికను ఆమోదించగా జనవరి 26, 1950 నుండి అమలులోకి వచ్చిందన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఇఇడివి ఆర్ఎం రాజు, ఐటిడిఏ పరిపాలనా ధికారి హేమలత, సూపరిండెంట్ శ్రీనివాస రెడ్డి, ఐటిడిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో సిఐజిడి బాబు ముమ్మర వాహన తనిఖీలు

అరకులోయ నవంబర్ 26 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రాజధాని జంక్షన్లో శనివారం అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ జీడి బాబు తన స్పెషల్ టీం పోలీస్ సిబ్బందితో ముమ్మరంగా వాహనాలను తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా వాహన దారుల రికార్డ్లను పరిశీలించారు. అలాగే టూరిజం అనే ముసుగులో నేరస్తులు ఆర్టీసీ బస్సుల్లో, ఇతర వాహనాల్లో అక్రమంగా గంజాయి తరలిస్తున్నారనే సమాచారం మేరకు సిఐ స్వయంగా స్పెషల్ టీంను ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్క ఆర్టిసి బస్సులో, ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానితులను విచారించి, వాహనం రికార్డ్స్ లేని వారిని కౌన్సిలింగ్ చేసి వాహనం నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించవలసిన నిబంధనలు, రేస్ డ్రైవింగ్, ముఖ్యంగా వాహనం రికార్డ్స్ లేకపోతే కేసులు కడతామని తెలియజేశారు. కాగా సిఐ నేతృత్వంలో స్పెషల్ టీంను ఏర్పాటు చేసి ఎక్కడ ఎటువంటి అంఛనీయా సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా, గంజాయి రవాణా జరగకుండా ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.

## లక్కవరం పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం



చోడవరం నవంబర్ 26 ప్రభాతవార్త

చోడవరం మండలం లక్కవరం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జీజే సుందర్ సింగ్ ఆధ్వర్యంలో శనివారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతల జీవిత విశేషాలను తెలియజేశారు. పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు రాజ్యాంగ దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిద పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## శ్రీవారి సన్నిధిలో మాడుగుల కోలాటం

మాడుగుల నవంబర్ 26 ప్రభాతవార్త



తిరుమల తిరుపతి శ్రీవారి సన్నిధిలో మాడుగుల కోలాటం బృందం సభ్యులు శనివారం ఉదయం సాయంత్రం కోలాటాలు వాయిద్యాలు నిర్వహించారు. మాడుగుల శ్రీ కృష్ణ అకాడమీ ఆధ్వర్యంలో తిరుపతి పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో రెండు రోజులపాటు జరిగే కార్యక్రమంలో మాడుగుల కోలాట బృందం తమ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. శ్రీకృష్ణ అకాడమీ కన్వీనర్ వాడపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో వారంతా నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా టిటిడి అధికారులు అభినందించారు.

## ఇసుక తరలించకుండా బైండోవర్ కేసులు



చోడవరం నవంబర్ 26 ప్రభాతవార్త

అక్రమంగా ఇసుక తరలించకుండా ఉండేందుకు చూడడంకోసం పోలీసులు చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ఇసుక తరలించే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారు. దానిలో భాగంగా శనివారం చోడవరం మండలం, నరసయ్యపేట గ్రామం శారదనది (పెద్దేరు) నుండి ఇసుకను అక్రమంగా తరలించకుండా ఉండేందుకు, ఇసుక వేలం పాటలు నిర్వహించకుండా ఉండేందుకుగాను, చోడవరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస రావు 23 మంది నరసయ్యపేట గ్రామస్తులను సెక్షన్ 107 సీఆర్పీసీ ప్రకారం బైండోవర్ చేశారు.


## నరసయ్యపేటలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సమావేశం

చోడవరం నవంబర్ 26 ప్రభాతవార్త



నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు సీనియర్ న్యాయవాధులు కె.రమణ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బి.ఎ.కె.కుమార్ అధ్యక్షతన శనివారం అనకాపల్లి జిల్లా, చోడవరం మండలం, నరసయ్యపేట పాల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేషనల్ టాలెంట్ స్కూల్ డైరెక్టర్ వి.వి.రామరాజు, కో-ఆర్డినేషన్, ప్లానింగ్ హెచ్ఆర్సీ జిల్లా ఉపాధ్యక్షులు డి.నారాయణరావు, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ హెచ్ఆర్డి జిల్లా ఉపాధ్యక్షులు టి.వెంకటరమణ, వర్కింగ్ హెచ్ఆర్సీ జిల్లా సెక్రెటరీ రాంబాబు, సోషల్ వెల్ఫేర్ హెచ్ఆర్డి జిల్లా ఉపాధ్యక్షులు టీ.గురుమూర్తి, ఎండోమెంట్ హెచ్ ఆర్డి జిల్లా ఉపాధ్యక్షులు సిచ్.వి.ఎర్.ఎస్.శర్మ, అడ్మినిస్ట్రేషన్ హెచ్ఆర్సి జిల్లా ఉపాధ్యక్షులు బి.అమరనాదు డి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవ హక్కులు పరిధిలోనికి వచ్చే విషయాలు గురించి మాట్లాడుతూ, మానవ హక్కులు - పౌరహక్కులు, ప్రాథమిక హక్కులు గూర్చి వివరించారు. వివిధ దేవస్థానంలో విరాళాలు వచ్చినా అన్నదాన కార్యక్రమాలు సరిగ్గా జరగలేదని సమస్యలను సభ్యులు లేవనెత్తారు. వాటిపై భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పక్షపాతం చూపి సమానత్వ హక్కులు భంగం కలిగినట్లు ఫిర్యాదు వస్తే వాటిపై స్పందించటం జరుగుతుందని, కాని అధికరణ 25,26,27,28 ప్రకారం మతపరమైన కార్యకలాపాలకు సామాజిక, రాజకీయ, విషయాలలో అడ్డంకులు ఉండరాదని వివరించటం జరిగిందన్నారు. అలాగే భూమి హక్కులు భంగం కలుగుతున్నాయని సభ్యులు వివరించారు. వాటిపై ఆస్తి హక్కు భారత రాజ్యాంగం 44వ సవరణ ద్వారా 1978 ప్రకారం రద్దు చేసిన, ద్వారా సంక్రమించిన ఆర్టికల్ 300-ఎ చట్టప్రకారం వాటిపై స్పందించవచ్చని వివరించటం జరిగినది. వ్యక్తి గత స్వేచ్ఛకు భంగం కలిగించినట్లు అయితే అధికరణ (19(1)(ఎఫ్) ప్రకారం ఉద్యోగం, వృత్తి, వ్యాపారం చేసుకొని హక్కుకు భంగం వాటిల్లితే వాటిపై రాష్ట్ర అధ్యక్షులు సలహా తీసుకొని స్పందించాలని సూచించారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



పద్మనాభం, నవంబర్ 26 ప్రభాతవార్త

మండల అధ్యక్షులు కె.రాంబాబు పద్మనాభం మండలంలో గల నవభారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి సుమాంజలి ఘటిం చారు. ఎంపీపీ మాట్లాడుతూ కుల మత భేదాలు లేకుండా ప్రాంతం పార్టీ తారతమ్యాలు లేకుండా అందరికీ ఒకేలాగా వర్తింప చేసేలాగా రాజ్యాం గాన్ని రచించారని రాజ్యాంగానికి అందరం విధేయులమై ముందుకు వెళ్తున్నామని అదేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కులమత ప్రాంతం పార్టీ అనే భేదం లేకుండా పరిపాలన అంబేద్కర్ స్ఫూర్తితో చేస్తున్నారని అతను గుర్తుగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అని ఒక జిల్లాకు పేరు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం మండల ఆఫీస్ సమావేశ మందిరంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి సుమాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వైఎస్.ఆర్.సి.పి. అధ్యక్షులు కోరాడ లక్షణరావు, వైస్.ఎం.పీ.పీ ఈశ్వర్, సీనియర్ నాయకులు, పాండ్రంగి పిఎసిఎస్ చైర్మన్ ఏ.అప్పారావు మండల స్థాయి అధికారులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పటం పూజ

పద్మనాభం, నవంబర్ 26 ప్రభాతవార్త



పద్మనాభం మండలంలోని ఇసుకపాలెం గ్రామంలో అయ్యప్ప స్వామి పటం పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం మండల భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షులు హంస మహేష్ స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర గ్రామాలైన పద్మనాభం, కృష్ణాపురం, కురపల్లి, పాండ్రంగి, బోని, విలాస్ఖాన్ పాలెం, అచ్చుగునిపాలెం, తదితర గ్రామాల నుంచి అయ్యప్ప స్వామి భక్తులు, దుర్గాదేవి భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి పటం పూజను ఘనంగా నిర్వహించారు.

## మర్రిపాలెం డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం

కొయ్యూరు, నవంబర్26, ప్రభాతవార్త




శనివారం మండలంలోని మర్రిపాలెం మహిళాడిగ్రీకళాశాలలో రాజ్యాంగదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతవహించిన కళాశాల ప్రిన్సిపాల్ షేక్‌హరూన్ మాట్లాడుతూ రాజ్యాంగప్రాముఖ్యతను వివరించారు. రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పోషించిన కీలకపాత్రను విద్యార్థినులకు క్షుణ్ణంగా వివరించారు. రాజనీతిశాస్త్ర ఉపన్యాసకులు లోవరాజు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవించడం పౌరులందరి భాధ్యతగా గుర్తుచేసారు. 2015నుండి ప్రతీఏడాది రాజ్యాంగదినోత్సవాన్ని జరుపుకుంటున్న విషయాన్ని గుర్తుచేసారు. కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ–రాజ్యాంగం తయారుచేసిన మహనీయులందరినీ స్మరింపచేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో పి.మంగమ్మ, జి.ఆనంద్, విద్య, డి.శ్రీనివాస్ పలువురు విద్యార్థినులు పాల్గొన్నారు.

## జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి రమేష్



కొయ్యూరు, నవంబర్26, ప్రభాతవార్త

శనివారం విశాఖపట్నంలో జరిగిన ఉమ్మడివిశాఖ జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో మండలపరిషత్ అధ్యక్షులు బడుగురమేష్‌బాబు పాల్గొన్నారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి, జెడ్పీటిసి వారానూకరాజు, తదితర ప్రజాప్రతినిధులతో కలిసి సర్వసభ్యసమావేశంలో పాల్గొన్న ఎంపిపి బడుగురమేష్ మండలంలోని పలుధీర్ఘకాలిక ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను లేవనెత్తి, వాటిని పరిష్కరించాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తిచేసారు.

## పౌరహక్కులను ప్రసాదించిన భారతరాజ్యాంగం
### మండలకేంద్రంలో ఆడంబరంగా సాగిన దినోత్సవం

కొయ్యూరు, నవంబర్ 26, ప్రభాతవార్త



భారతరాజ్యాంగం పౌరులకు హక్కులను కల్పించి, తద్వారా ప్రతీపౌరునికి గుర్తింపునిచ్చిందంటూ పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం మండల కేంద్రంలో అల్లూరియూత్‌సభ్యుడు బల్లాప్రసాద్ నేతృత్వంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఆడంబరంగా నిర్వహించారు. రాజేంద్రపాలెంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు,నేతలు ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున రాజ్యాంగానికి అనుకూలంగా నినాదాలు చేసారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధులుగా విచ్చేసిన తహశీల్దార్ తిరుమలరావు, గురుకులకళాశాల ప్రిన్సిపాల్ సత్యరాజులు, తదితరులు మాట్లాడుతూ–రాజ్యాంగం రచించిన అంబేద్కర్‌ను కొనియాడారు. రాజ్యాంగంలేకపోతే ఓటుహక్కు ఉండేదికాదని, పౌరులకు గుర్తింపు ఉండేదికాదన్నారు. రాజ్యాంగం అంటే ఒక్క రిజర్వేషన్ మాత్రమేకాదని, ప్రజాస్వామ్యపరిపాలనా విధానమని తెలిపారు. ముందురోజు అల్లూరియూత్ సభ్యుడు బల్లాప్రసాద్ నేతృత్వంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకుబహుమతులు అందజేసారు. విద్యార్థుల పాటలు, నృత్యాలతో రాజ్యాంగదినోత్సవం సందడిగా సాగింది. కార్యక్రమంలో సర్పంచ్ పీటాసింహాచలం, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, సీ.అ,దుమంతిసత్యనారాయణ, విఆర్వో సత్యనారాయణ, పిడి అంబటినూకరాజు, గోకిరిచిన్నారావు, సిపిఎం అప్పలనాయుడు, కళాశాలసిబ్బంది, సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న గురుకుల పాఠశాల విద్యార్థుల ఆకృతి

కొయ్యూరు, నవంబర్26, ప్రభాతవార్త

శనివారం మండలంలోని కొయ్యూరు గిరిజనసంక్షేమ గురుకులపాఠశాలలో రాజ్యాంగదినోత్సవాన్ని వినూత్నంగా నిర్వహించారు. భారతదేశ ప్రజాస్వామ్య పాలనలో రాజ్యాంగంయొక్క ప్రాముఖ్యతగూర్చి, దానిని డా.అంబేద్కర్ తయారుచేసిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు. అటుపై పాఠశాల విద్యార్థులంతా ఎపిఆర్ఎస్ ఆంగ్లఅక్షరాల రూపంలో మానవహారంగా కూర్చున ఆకృతి చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, వైస్‌ప్రిన్సిపాల్ టివిఎం మోహన్, వార్డెన్ రమేష్, మరియు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

## సభ్యత్వ నమోదులో మండల టిడిపి నేతల బిజీబిజీ

కొయ్యూరు, నవంబర్26, ప్రభాతవార్త

పార్టీసభ్యత్వనమోదులో మండలటిడిపినేతలు బిజీబిజీగా ఉన్నారు. మండలటిడిపి అధ్యక్షుడు గొలిసింగినారాయణ, ప్రధానకార్యదర్శి తోటగొరబాబు, రాష్ట్రఎస్టీసెల్ కార్యదర్శి కొర్రురామమూర్తి, మండల టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి పొట్టుకూరి సన్యాసిరావు తదితరులు గతకొద్దిరోజులుగా మండలంలోని వివిధ గ్రామాల్లో పార్టీసభ్యత్వనమోదును ముమ్మరంగా చేయించడంతోపాటు సేవామిత్రలను నియమిస్తున్నారు. ఇందులోభాగంగా శనివారం మండలంలోని ఆడాకుల, బకులూరు పంచాయతీల్లో నేతలు దొరబాబు,సన్యాసిరావు తదితరులు పార్టీసభ్యత్వాలను నమోదుచేసి, సేవామిత్రలను నియమించారు.

## ఆడపిల్లలను బాలురుతో సమానంగా చూడాలి

కశింకోట, నవంబరు 26,ప్రభాతవార్త

కశింకోటలో లింగ వివక్షతపై ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు పెంటకోట జ్యోతి మాట్లాడుతూ జెండర్ క్యాంపైన్, లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా గ్రామ స్థాయిలో స్వయం సహాయక సంఘాలలో మహిళలకు,బాలికలకు వారికి భయం వివక్ష లేకుండా సమాజంలో గౌరవ ప్రదముగా జీవితాలను గడపడానికి వారి శక్తి సామర్థ్యాలను పెంపొందించి కోవాలి అని అన్నారు. ఆడపిల్లలపై అత్యాచారాలు అక్రమ రవాణా అరికట్టాలి, లింగ వివక్షను నిర్మూలించాలి, మహిళలపై హింసను అరికట్టాలి మహిళలపై చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. మహిళల రక్షణ మన అందరి బాధ్యత ఆడపిల్లలపై 18సం. నిండిన తర్వాతే పెళ్లి చేయాలని అన్నారు. ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంత్రి జయరతిని, ఏ.పి.ఎం.ఎస్ శ్రీనివాసరావు పంచాయతీ ఆఫీసర్ రమేష్, సీసీ సత్యనారాయణ వార్డు మెంబర్లు వెలుగు వి.ఓ.ఏలు పాల్గొన్నారు.

## బొడ్డేరు గెడ్డలో ఇసుక తవ్వకాలు ఆపాలి

గొలుగొండ నవంబర్ 26, ప్రభాతవార్త

బొడ్డేరు గెడ్డ నుండి ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయాలని గెడ్డను ఆనుకొని ఉన్న భూముల రైతులు స్పందనలో ఫిర్యాదు అందించినట్లు తెలిపారు. ప్రతి ఏటా జరుపుతున్న తవ్వకాలతో తమ భూములు కృంగిపోతున్నాయని,నిర్దేశించిన ప్రాంతాల్లో కాకుండా ఇష్టానుసారంగా త్రవ్వి ఇసుక రవాణా చేస్తు ముప్పు ఉందని అన్నారు. ఇలా తవ్వుకుంటూ పోతే తమ భూముల పరిస్థితి ఏమిటో పరిశీలించాలన్నారు.

## శ్రీకశ్యప్ డిగ్రీ కళాశాల నూతన విద్యార్థులకు ఆహ్వాన వార్షికోత్సవం

అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త




నగరంలోని రామాటాకీస్ దరి శ్రీ కశ్యప్ డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఫ్రెషర్స్ డే ఉత్సాహంగా ఆనందంగా జరుపుకున్నారు. నూతన విద్యార్థులు పరిచయ కార్యక్రమం లో భాగంగా సీనియర్ విద్యార్థులు చేసిన వినోద,సంగీత కార్యక్రమాలు అమితంగా ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ టిఆర్ఎస్ వర్మ, ప్రిన్సిపాల్ యస నారాయణమూర్తి, ప్రెసిడెంట్ పి సత్యనారాయణ, అకడమిక కోఆర్డినేటర్ కె వెంకటేశ్వరావు, వైస్ ప్రిన్సిపాల్ యల్ జ్యోత్స్న రెడ్డి, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్ ఉషారాణి వేదిక వద్ద జ్యోతిని వెలిగించి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ నేపధ్యంలో కరస్పాండెంట్ టిఆర్ఎస్ వర్మ మాట్లాడుతూ మా కళాశాలలో విద్యార్థులకు అధ్యాపకులు మౌళిక వసతులు ఉన్నందున విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుతామన్నారు. విద్యార్థులు కళాశాలలో అన్ని సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ తల్లిదండ్రులకు చదువుకున్న కళాశాలకు మంచి పేరు ప్రతిష్ఠలు తెచ్చారని ఆకాంక్ష వ్యక్తంచేశారు. ప్రిన్సిపాల్ నారాయణమూర్తి మాట్లాడుతూ కళాశాలలో క్రీడలకు మద్దతు ఇస్తుందని విద్యార్థుల శారీరక ఎదుగుదలకు ఇండోర్ అవుట్‌డోర్ క్రీడా సౌకర్యాలను కలిగి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు ఆనందోత్సవాల నడుమ ఘనంగా ఫ్రెషర్స్ డే వార్షికోత్సవం జరుపుకున్నారు.

## భూహక్కు కోసం పోరాటం చేసిన కామ్రేడ్ మేకా సూరిబాబు
### రాష్ట్ర సహాయక కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి

గొలుగొండ నవంబర్ 26, ప్రభాతవార్త

దివంగత సిపిఐ నాయకులు కామ్రేడ్ మేకా సూరిబాబు 35వర్ధంతి కార్యక్రమం పార్టీ నాయకులు కృష్ణాదేవిపేటలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ పార్టీ సహాయక కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ముందుగా స్థూపం వద్ద కుటుంబ సభ్యులతో కలసి జోహార్లు అర్పించారు. అనంతరం ర్యాలీగా సమావేశం సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ విశాఖ మన్యంలో ఎన్నో భూపోరాటాలు శాంతి యుతంగా నిర్వహించి ఎంతోమందికి హక్కు కల్పించారని గుర్తుచేసారు. పోరాటాలతో 34వేల ఎకరాలు గిరిజనులకు భూ హక్కు కల్పించారని అన్నారు. కామ్రేడ్ సూరిబాబు మరణించి 35ఏళ్ళు అవుతున్న అప్పటికీ నాటి పోరాట పటిమ ఆయన స్ఫూర్తితో పార్టీలో కొనసాగించాలన్నారు.

## పారిశ్రామిక ప్రగతిలో దేశానికే రోల్ మోడల్ ఏపీ

7వ పేజీ తరువాయి

భాగంగా కోనసీమ జిల్లాకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుపెట్టి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆ మహనీయునిపై ఉన్న గౌరవాన్ని చాటిచెప్పిందని గుర్తుచేశారు. ఆయన ఆశయాలు సాధనకు ప్రజలంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. దేశ వ్యాప్తంగా చిన్న పిల్లల్లో రోజు రోజుకీ పెరుగుతున్న మీజిల్స్ వ్యాధి కేసులు ఆందోళన కలిగించే అంశమని విజయసాయిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు వైద్య నిపుణులతో టీంలు, కమాండ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. మీజిల్స్ చికిత్సకు సంబంధించి సాధ్యమైన ప్రతి సహకారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అందించాలని కోరారు.

## గ్రావెల్ ఇక్కడ! మైనింగ్ అధికారులు ఎక్కడ!

7వ పేజీ తరువాయి

జగనన్న ఇల్లులు మంజూరయ్యాయి. కొంతమంది మంజూరు చేసిన స్థలాల్లో ఇళ్ళను నిర్మించుకుంటున్నారు. పునాది దశలో ఇసుకరేటు ఎక్కువగా ఉన్న నేపధ్యంలో గ్రావెల్‌తో పునాదులు పూడ్చుకుంటున్నారు. ఈ పునాదులు పూడ్చుకునేందుకు గ్రావెల్‌కు పర్మిషన్ ఇవ్వమని కొంతమంది లబ్ధిదారులు ప్రజాప్రతినిదులను తాసిల్దార్‌ను కోరారు. దీంతో తహశీల్దార్ కేవలం కొన్ని ట్రాక్టర్లకు నంబర్లు నమోదు చేసుకుని పర్మిషన్ ఇచ్చారు. ఇదే అదనుగా కొంతమంది వ్యాపారులు తహశీల్దార్ ఇచ్చిన పర్మిషన్ అడ్డంపెట్టుకుని జగనన్న కోలనీలు ప్రభుత్వగ్రావెల్ రోడ్లతోపాటు ప్రైవేట్ స్థలాల్లో కూడా గ్రావెల్‌ను తరలిస్తున్నారు. ఈ గ్రావెల్ తరలింపుదారులపై నిఘాలేకపోవడం వలన ఇష్టానుసారంగా గ్రావెల్‌ను యదేచ్ఛగా తరలించేస్తున్నారు. సంభందిత మైనింగ్ తదితర అధికారులు తరలిస్తున్న గ్రావెల్ టాక్టర్లను పట్టుకుని గ్రావెల్ టాక్టర్లకు పర్మిషన్ ఉందా లేదో చూడటమే కాకుండా ఆ గ్రావెల్ ఎక్కడకు తరలిస్తున్నారో అన్న దానిపై నిఘావేస్తే ప్రవేట్ స్థలాల్లో అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ తరలింపు ఆగిపోతుంది. అదేవిధంగా పాయకరావుపేటలో అనేక ప్రవేట్ స్థలాల్లో ఇటీవల గ్రావెల్ అక్రమ తరలింపు చేశారు. మైనింగ్ అధికారులు అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ టాక్టర్లను ఆపడానికి సమయం కుదరకపోతే కనీసం గ్రావెల్ తరలించిన స్తలాల వద్దకు వెళ్ళి ఈ గ్రావెల్ ఎక్కడనుండి వచ్చిందని యజమానిని ప్రశ్నిస్తే మొత్తం రామాయణం బయటపడుతుంది. మైనింగ్ అధికారులు గ్రావెల్ తరించుకుంటున్న ప్రవేట్ స్థలాల యజమానులకు ఫైన్‌వేస్తే ఆటోమేటిక్‌గా అక్రమ గ్రావెల్ తరలింపు ఆగిపోతుంది. అధికారులు ఈ పని ఎందుకు చేయడంలేదో ఎవరికీ అర్థంకావడం లేదు. ప్రజాప్రతినిధులు ఒత్తిడివల్ల మైనింగ్ అధికారులు ఈ అక్రమ గ్రావెల్ తవ్వకాలపై దృష్టిపెట్టడం లేదా,, లేక గ్రావెల్ అక్రమ తరలింపు దారులతో మైనింగ్ అధికారులు కుమ్మక్కయ్యారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## గిరిజన ప్రాంతంలో ఇళ్ళ నిర్మాణంపై వాడివేడిగా చర్చ

7వ పేజీ తరువాయి

పలువురు సభ్యులు లేవనెత్తారు. అర్హులకే ఇళ్ళు ఇవ్వాలని, గడప గడపకు కార్యక్రమం ద్వారా అనేకమంది అర్హుల జాబితా మళ్ళీ సిద్ధమవుతుందని వారందరికీ ఇళ్ళు మంజూరు చేయాలని సభ్యులు కోరారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పంటకాలువలు అభివృద్ధి చేయాలని, ప్రధానంగా పలు భవనాలు నిర్మాణాలను, రోడ్ల నిర్మాణంకు అధికారులు పనులు మంజూరు చేయాలని సభ్యులు కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో డోలుమోహతలను అరికట్టేలా రోడ్డు నిర్మించాలని సభ్యులు డిమాండ్ చేశారు. అనేక గ్రామాల్లో సోషల్ ఆడిట్‌లో ఉపాధి హామీ పనులోల అవినీతి జరిగిందని రుజువైనప్పటికీ కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్స్‌ను మళ్ళీ కొనసాగించడంపై పలువురు సభ్యులు మండిపడ్డారు. రైతు భరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు పనులు సక్రమంగా జరగలేదని ఎమ్మెల్యే ముత్తంశెట్టి సభలో ప్రశ్నించారు. అనేకచోటంల్ల ఓటిఎస్ కింద డబ్బులు చెల్లించినప్పటికీ పట్టాలు ఇవ్వకపోవడం అన్యాయం అని సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. మండల కేంద్రంలో జరిగే సమావేశాలకు స్థానిక ప్రజాప్రతినిథులను కూడా పిలవాలని పలువురు ఎంపీపీలు, జడ్పీటీ సభ్యులు అధికారలును కోరారు. రాంబిల్లి నావెల్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఆ మండల జడ్పీటీసీ సభ్యులు సభలో తెలిపారు. హాస్టల్స్‌లో మోనూ సక్రమంగా అమలు జరగడం లేదని, అల్లూరి జిల్లాలో ఉన్న గిరిజన హాస్టలను తనిఖీ చేయడానికి ఎవరినీ అనుమతించుకోవడంపై సభ్యులు మండిపడ్డారు. దీంతో ఆ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్న గుడివాడ అమర్‌నాథ్ హాస్టల్స్‌ను పాఠశాలలను తనిఖీ చేసే అధికారం ప్రజాప్రతినిధులకు ఉందని, మీడియా సభ్యులు కూడా అనుమతించాలని హాస్టల్స్ వార్డెన్స్‌కు ఆదేశాలు జారీచేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. విద్యా, వైద్యం తదితర సమస్యలపై ఈ సమావేశంలో పలువురు సభ్యులు లేవనెత్తారు. ఈ సమావేశానికి ముందుగా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులుర్పించారు.

## కనీస వసతులు కరువే....

7వ పేజీ తరువాయి

సమస్యలపై స్పందించి చర్యలు తీసుకుంటామని చెప్పినట్టుగా వార్త ఇవ్వాలని విలేఖరుకి ఆదేశాలు ఇచ్చినట్టు మాట్లాడారు. యలమంచిలి పట్టణంలో బీసీ బాలుర, బాలికల వసతి గృహాలతో పాటుగా చుట్టుప్రక్కల ప్రాంతాల్లో 8 హాస్టళ్లు ఉన్నాయి. సంక్షేమ వసతి గృహాల అధికారి ఉండే ప్రతి నిత్యం ఉండే పరిధిలోనే ఇలా ఉంటే చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఉండే వసతి గృహాల్లో ఉండే వసతి గృహాల్లో ఎన్ని సమస్యలు తిష్టవేస్తున్నాయి... ఏమాత్రం పరిష్కరిస్తున్నారో అంచనా వేయవచ్చు.

## అందమైన నగరం... భద్రత అత్యంత ముఖ్యం

7వ పేజీ తరువాయి

ఎమ్మెల్యేలు గణేష్‌కుమార్, నాగిరెడ్డి, అదీప్‌రాజ్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, డిప్యూటీ మేయర్లు శ్రీధర్, సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మతపరమైన టోకెన్ల పంపిణీపై క్లారిటీ ఇచ్చిన విశాఖ పోలీసులు

విశాఖ క్రైం – ప్రభాతవార్త

రైల్ ప్రయాణీకులకు పొరపాటున మతపరమైన టోకెన్లను పోలీస్ సిబ్బంది అందజేశారే తప్పా ఉద్ధేశ్యపూర్వకంగా జరిగింది కాదని విశాఖ పోలీసులు శనివారం క్లారిటీ ఇచ్చారు. శనివారం సిటీ పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జోన్–2 ట్రాఫిక్ ఏసీపీ శరత్‌రాజ్‌కుమార్ వివరాలను తెలియజేశారు.

### జరిగింది ఏంటంటే....

విశాఖ రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకులు సౌకర్యార్థం ప్రీపెయిడ్ ఆటో సర్వీస్ నిర్వహిం చబడుతున్న సంగతి తెలిసిందే. ఆటో డ్రైవర్లు ప్రయాణీకులు నుంచి అధిక ధరలు డిమాండ్ చేయకుండా ఉండడం కోసం ప్రయాణీకులు భద్రతా దృష్ట్యా ప్రీపెయిడ్ ఆటో సర్వీస్ బూత్‌కు ట్రాఫిక్ పోలీసుల సేవలు అందిస్తున్నారు. ప్రయాణీకులు ప్రీపెయిడ్ బూత్ వద్దకు వచ్చి. తాము వెళ్లవలసిన ప్రదేశం చెప్పినచో, డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది వారు సీరియల్ ప్రకారం వెయిటింగ్‌లో ఉన్న ఆటోను ప్రయాణీకుల కోసం అరెంజ్ చేస్తుంటారు. ఈ క్రమంలో ప్రయాణీకులు వెళ్లవలసిన ప్రదేశం, చెల్లించవలసిన చార్జీలు మొదలగు వివరాలతో కూడిన రెండు రసీదులను వ్రాసి ప్రయాణీకుల చేతికి ఒరిజినల్ ఇచ్చి, డూప్లికేట్‌ను రికార్డు నిమిత్తం భద్రపరుస్తారు. సదరు రసీదు బుక్‌లను అక్కడి ఆటో యూనియన్ వాళ్లే సమకూర్చుతారు. ఆటో యూనియన్ వాళ్లకి సదరు రసీదు బుక్‌లను కొన్ని వ్యాపార సంస్థలు స్పాన్సర్ చేస్తుంటాయి. ఈ క్రమంలో రసీదు బుక్‌లు అయిపోవడం వలన ప్రీపెయిడ్ బూత్‌లో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది స్పెషల్ రిజిస్టర్‌లో నమోదు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 7గం.ల నుంచి మధ్యాహ్నం 1గం. వరకు టూటౌన్ ట్రాఫిక్‌హెచ్‌సి ఎస్.వెంకటరావు, పీసీ బి.శ్రీనివాసరావు, మరికొందరు డ్యూటీలో ఉండగా శ్రీనివాసరావు అలియాస్ శాంసన్ అనే ఆటో డ్రైవర్ ఏసు ప్రభువు ప్రతిమ బైబిల్ వ్యాఖ్యలతో కూడిన ఖాళీ రసీదు పేపర్లను తెచ్చి, తాను ఈ విధమైన రశీదు బుక్‌లను స్పాన్సర్ చేస్తానని చెప్పగా, వాటిని హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాసరావు అదే సమయంలో తిరుమల ఎక్స్‌ప్రెస్ నుంచి దిగిన నలుగురు ప్రయాణీకులకు సదరు రసీదులను అందజేశారు. ఆ తర్వాత దాని మీద మతపరమైన గుర్తులు, వాఖ్యలు గుర్తించిన వెంటనే, అధికారులు వెంటనే వాటిని నిలుపుదల చేశారు. మతపరమైన టోకెన్ల పంపిణీ విషయంలో పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని జోన్–2 ట్రాఫిక్ ఏసీపీ శరత్‌రాజ్‌కుమార్ ఇందులో పోలీసు సిబ్బంది బాధ్యతా రాహిత్యం ఉంటే తప్పని సరిగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇది పోలీసులు ఉద్ధేశ్యపూర్వకంగా చేసింది కాదన్నారు.

## ప్రభుత్వాలకు దిశా నిర్ధేశం చేసేది రాజ్యాంగం
### గీతం న్యాయ దినోత్సవంలో డైరెక్టర్ అనితారావు

రుషికొండ, నవంబర్ 26, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ దినోత్సవం మరియు జాతీయ న్యాయదినోత్సవాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుభంధంగా గల గీతం స్కూల్ ఆఫ లా డైరెక్టర్ ప్రొఫెసర్ అనితారావు, పాల్గొని ప్రసంగిస్తూ దేశ ప్రజలకు సమన్యాయం అందించడంతో పాటు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి అధునిక భారత నిర్మాణానికి రాజ్యాంగం ఎంతో తోడ్పడిందని పేర్కొన్నారు. స్వాతంత్రానికి ముందు దేశ ప్రజలకు మనుషులుగా చూసే పరిస్థితి కూడా ఉండేదికాదని, తెల్లవారికి బానిసలుగా ఉంటూ కనీస హక్కులు కూడా అనుభవించని భారతీయులకు స్వాతంత్ర్యం తరువాత అతి తక్కువ కాలంలో రాజ్యాంగ నిర్మాతలు తరతరాలకు మార్గదర్శకమైన రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. రాజ్యంగంలోని ప్రవేశిక మొత్తం రాజ్యాంగానికి ఆత్మవంటిదని అందులో ప్రతి పదం ఎంతో విలువైనదని ఆమె పేర్కొన్నారు. కాలానుగుణంగా రాజ్యాంగంలో మార్పులు చేసుకునే వెసుల బాటును రాజ్యాంగ నిర్మాతలు కల్పించారని తెలిపారు. అందుకే భారత రాజ్యాంగంలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిందనానరు. భవిష్యతరాలకు ఉపయోగపడేలా లోతుగా ఆలోచించి భారత రాజ్యాంగ నిర్మాణం జరిగిందని దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు గడిచిన సంవత్సరాలలో కరదీపికగా ఉపయోగపడిందని పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులతో రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ లా సహాయ ప్రొఫెసర్ డా.జె ఉమారావు, కె లక్ష్మీ సంధాన కర్తలుగా వ్యవహరించారు. గీతం స్కూల్ ఆఫ్ లా ఆవరణలోని రాజ్యాంగ నిర్మాతలలో ఒకరైన డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులు, అద్యాపకులు , నివాళులు అర్పించారు.

## రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు



నక్కపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధ్యాన్యం కొనుగోలు చేయబడుతుందని వ్యవసాయ శాఖాధికారి ఉమాప్రసాద్ అన్నారు. ఈ పంటలో నమోదు చేసుకున్న రైతులు ప్రభుత్వం అందించే కనీస మద్దతు ధర క్వింటాళ్ళుకు రూ. 2040 సాధారణ రకంగానూ రూ2060 గ్రేడ్ ఏ రకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏరైతు తమ పంటలను మద్దతుధరకన్నా తక్కువధరలకు అమ్ముకోకూడదన్న ప్రభుత్వం ముఖ్యఉద్దేశ్యమన్నారు. ఇందులో భాగంగా నక్కపల్లి మండలం వేంపాడు, గొడ్డిచెర్ల, ఆర్‌బీకాలనీ, క్లస్టర్లను ఇవ్వడం జరిగిందన్నారు. శనివారం వేంపాడు రైతుభరోసా కేంద్రంలో రైతులకు వాలంట్రీలకు ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం సిబ్బంది ఆర్‌బీకె సిబ్బంది వీరందరితో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతులు తమ ధాన్యం ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు లోబడి ఉన్న వాటికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల ఉపతహశీల్దార్ అప్పలనాయుడు, ఆర్‌బికె సిబ్బంది, గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, రైతులు, రైతు సహాయకులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ సాధనకు అంబేద్కర్ అవిరామంగా కృషిచేశారు - కృష్ణస్వరూప్



పాయకరావుపేట, నవంబర్ 26 ప్రభాతవార్త

స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వంగల పునాదితో అన్ని వర్గాలకు చెందిన పౌరులకు సమానహక్కులు కల్పించి సామాజిక న్యాయసాధనకు అంభేద్కర్ అవిరామంగా కృషిచేసారని దళిత బహుజన జాతీయ పార్టీ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ అన్నారు. నవంబర్ 26 ఇండియా రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దళితబహుజన పార్టీ ఆధ్వర్యంలో శనివారం పాయకరావుపేట పాతపంచాయితీ కార్యాలయం ప్రక్కన ఉన్న అంభేద్కర్ విగ్రహానికి వడ్లమూరి కృష్ణస్వరూప్‌తోపాటుగా జిల్లాశాఖ అధ్యక్షులు దువ్వాడ దావీదు వీరంతా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా కృష్ణస్వరూప్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంభేద్కర్ రెండు సంవత్సరాల 11నెలల 18రోజుల పాటు ఎంతో శ్రమించి దేశరాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అంటూ కేంద్రరాష్ట్రప్రభుత్వాలు అవలంభిస్తున్న వైఖరిపట్ల స్వాతంత్రపోరాటానికి సిద్ధంకావాలని పిలుపుఇచ్చారు. అనంతరం అంభేద్కర్ విగ్రహం వద్దనుండి గౌతమ్‌జంక్షన్ అలాగే తాండవాబ్రిడ్జి మీదుగా తునిలోనికి ర్యాలీ ప్రవేశించింది. ఈ కార్యక్రమంలో పార్టీరాష్ట్రమహిళా అధ్యక్షురాలు దాసరిఅన్నపూర్ణ, పేటపట్టణశాఖ అధ్యక్షులు జక్కలసూరిబాబు, పార్టీతుని అసెంబ్లీఇంచార్జి సాకారాధాకృష్ణ, టౌన్ మహిళా అధ్యక్షురాలు బోడపాటిలక్ష్మి, మాలమహానాడు జిల్లాఅధ్యక్షులు బడుగుఅచ్చారావు, డిబిఎస్‌ఎఫ్ జిల్లాకన్వీనర్ పెదపాటినూకరాజు, నాయకులు వడ్లమూరిసత్తిబాబు, చిరుకూరి అర్జున్, కెనూకరాజు పాల్గొన్నారు.

## సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి ఏడాది క్రితమే తప్పుకున్నా సంఘం అధ్యక్షులు తనపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవం
### మత్స్యకారసంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు

పాయకరావుపేట, నవంబర్ 26 ప్రభాతవార్త



శ్రీశ్రీనివాసావాద బలిజసంఘం ఉపాధ్యక్ష పదవినుంచి తనను తొలగించినట్లు సంఘం అధ్యక్షులు చొక్కా అప్పారావు చెప్పిన మాటలు అన్నీ అవాస్తవాలని జాతీయ మత్స్యకారసంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సంఘం చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న నేపధ్యంలో సంఘం నిర్ణయాలతో ఏకీభవించలేక ఏడాదిక్రితమే సంఘం ఉపాధ్య క్ష పదవికి నుంచి తానే స్వయంగా తప్పుకున్నానని ఈ విషయాన్ని రాతపూర్వకంగా కూడా రాసిచ్చానని అప్పలరాజు పేర్కొన్నారు. భార్యాభర్తలు విడాకులు తీసుకోవలసిన పరిస్థితి వస్తే అదిచట్టపరంగా తీసుకోవాలని కానీ సంఘంసభ్యులు సంఘం తరపున విడాకులు ఇచ్చేస్తున్నట్లు భార్యాభర్తలకు కాగితాలు రాసిస్తున్నారని దీనిపై తాను పలుమార్లు ప్రశ్నించినా సంఘం తీసుకున్న నిర్ణయాలు శిరోభార్యం అన్నట్లు చెబుతున్నారని అన్నారు. అదేవిధంగా తాను జాతీయమత్స్యకారసంఘం రాష్ట్రఅధ్యక్షుడుగా నియమించబడినందున తనకు సంఘం మీటింగ్‌లకు వెళ్ళేందుకు కాళీలేకుండా పోతుందని అంతేకాక సంఘం తీసుకున్న నిర్ణయాలు నచ్చక సంఘం ఉపాధ్యక్షపదవికి రాజీనామాచేసి బైటకు వచ్చేసానని అన్నారు. తీరప్రాంతంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీల వల్ల మత్స్యకారులు నష్టపోతున్నారని ఈ విషయంతాను సంఘం సభ్యులకు ఎన్నిసార్లు చెప్పినా ఫ్యాక్టరీ ఇచ్చే కాసులకు కక్కుర్తిపడి వారికి వత్తాసుపలుకుతున్నారని అన్నారు. మత్స్యకారులకు నష్టం కల్పించే కంపెనీలకు మీరు మద్దతు పలుకుతున్నారా లేదో చెప్పాలని డిమాండ్ చేసారు. తాను ఎలాంటి తప్పులు చేయలేదని తాను ఏదోతప్పు చేస్తున్నట్టు సంఘం ఆరోపిస్తున్న నేపథ్యంలో నేను బహిరంగచర్చకు సిద్దమని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మత్స్యకారససంఘం నియోజక వర్గకన్వీనర్ పిక్కికోదండ, ట్రెజరర్ జయశంకర్, శ్రీను. మైలపల్లి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## దంత వైద్యులు పోటీని తట్టుకునేలా నైపుణ్యాలను పెంచుకోవాలి





రుషికొండ, నవంబర్ 26, ప్రభాతవార్త

దంత వైద్యులు పోటీని తట్టుకునేలా నైపుణ్యాలను పెంచుకోవాలని సంపాదన కోసం ఆవసరంలేని చికిత్స అందించే అనైతిక పద్ధతుల జోలికి పోకూడదని డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (డిసిఐ) ఉపాధ్యక్షుడు డా.సతీష్‌కుమార్‌రెడ్డి సూచించారు. గీతం దంత వైద్య కళాశాల, ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రత్యేక ప్రసంగం చేశారు. వైద్య వృత్తిని ఆదాయం సంపాదించే కోణంలో చూడటం మాని మనిషి ప్రాణాలు నిలపడానికి లభించిన అవకాశాంగా భావించాలని ఆయన ఉద్బోదించారు. వైద్య విద్యలో 50సంవత్సరాలు కిందట సరైన గ్రంధాలు తగినంత మంది బోధన సిబ్బంది లేని స్థితి నుంచి సమస్త సౌకర్యాలు గల మెరుగైన స్థితిలో నేడు వైద్య విద్యాలయాలు అభివృద్ధి చెందాయని ఆయన పేర్కొన్నారు. దంత వైద్యానికి క్రమేపి డిమాండ్ పెరుగుతోందని అయితే విలువలు పాటిస్తూ సరైన వైద్య విధానాలతో మాత్రమే వృత్తిలో ఎదగడానికి ప్రయత్నించాలని సూచించారు. దంత వైద్య అభ్యసించేవారి ఆలోచనలు ఎప్పుడూ వృత్తిపరంగా ఎదగడానికి అనుగుణంగా ఉండాలనానరు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ దంత వైద్యంలో పరిశోధనలపై దృష్టి సారించాలని గ్రామీణ ప్రాంతాలలో అవకాశాలను ఉపయోగించుకుని ప్రజలకు చేరువ కావాలని పిలుపునిచ్చారు. అమెరికాలో న్యూయార్క్ యూనివర్సిటీ ఆఫ్ డెంటల్ కాలేజ్ డైరెక్టర్ డా. పి బాపనయ్య దంతవైదుయలు తమ చదువును కొనసాగించడానికి ఆమెరికాలోని విద్యాలయాలలో కావలసిన అర్హతలు వివిధ కోర్సులలో ప్రవేశాలను వివరించారు. దంత వైద్యంలోని వివిధ అంశాల అధ్యానానికి ప్రపంచంలోని 50దేవాల నుంచి విద్యార్థులు అమెరికా వస్తున్నారని మెటీరియల్ సైన్స్ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ తదితర భిన్న నేపద్యాలు గల వారు సహితం దంత వైద్య విద్యపై ఆసక్తి కనబరుస్తున్నారని వివరించారు. భారతదేశం నుంచి దంత వైద్యంలో ఉన్నత విద్యకు వచ్చే వారి సంఖ్య ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎమ్ భరద్వాజ, గీతం దంత వైద్య కళాశాల , అసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఎస్ రాజు, సీనియర్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈపీడిసిఎల్‌లో ఘనంగా 73వ రాజ్యాంగ దినోత్సవం

అల్లిపురం, నవంబర్ 26, ప్రభాతవార్త



భారత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసి నేటికి 73ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఏపీ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ కార్పొరేట్ కార్లాయయంలతో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సంస్థ డైరెక్టర్లు బి రమేష్‌ప్రసాద్ డి చంద్రం కార్పొరేట్ కార్యాలయం సిబ్బంది నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పీఠికను డైరెక్టర్ల తో పాటు సంస్థ ఉద్యోగులంతా ముక్త కంఠంతో ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్లు సి శ్రీనివాసమూర్తి, వి విజయలలిత, ఎం సుమన్ కళ్యాణి, జె శ్రీనివాసరావు, ఎం రామకృష్ణ కార్పొరేట్ కార్యాలయంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు చట్టాలపై అవగాహన

అనకాపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అనకాపల్లిజిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మహిళలపై జరుగు హింస పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిర్మూలనపై అంతర్జాతీయ పక్షోత్సవాలు జరుపుచున్నారు. దానిలో భాగంగా ఆదినారాయణ మహిళా కళాశాల గవరపాలెం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధిగా అనకాపల్లి దిశ సబిన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాములమ్మ, టౌన్ పోలీస్ ఏఎస్ఐ మణికుమారి పాల్గొన్నారు. దిశా చట్టం పైన హెల్ప్‌లైన్ కాల్స్ మొదలైన వాటి గురించి అవగాహన కల్పించారు. కుమారి వల్లభాపురం యశస్విని లాయర్ పాల్గొని చట్టాల పట్ల అవగాహన కల్పించారు. దీనిలో 300మంది మహిళ విద్యార్థులు గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు మహిళా పోలీసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న కాలేజ్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ రూప సిడిపిఓ అనకాపల్లి ప్రభావతి, ప్రాజెక్ట్ డైరెక్టర్ సీతామహాలక్ష్మి, డొమెస్టిక్ వయోలెన్స్ యాక్ట్ కౌన్సిలర్ బి డి జ్యోతి తల , ఐసిపిఎస్ సిబ్బంది రమేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కౌశల్ 2022 క్విజ్, పోస్టల్ జిల్లా స్థాయి పోటీలు

కశింకోట, నవంబరు 26, ప్రభాతవార్త

భారతీయ విజ్ఞాన మండలి, ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ ఎండ్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్విజ్, పోస్టర్ కాంపిటీషన్ కౌశల్ 2022 పేరిట కశింకోటలో డీ.పి.ఎన్ జిల్లాపరిషత్ హైస్కూల్ నందు జరిగాయి 36 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నా 8,9,10 తరగతుల 108 మంది విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించబడ్డాయి.

## రవీంద్ర భారతీ పాఠశాలలో పుస్తక వారోత్సవాలు

**యలమంచిలి, నవంబర్ 26 (ప్రభాతవార్త)**



రవీంద్ర భారతి పాఠశాలలో పుస్తక వారోత్సవాలలో భాగంగా రెండో రోజైన శనివారం ప్రధానోపాధ్యాయురాలు ఎం.సత్యవతి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో విద్యార్థులు అందరితోనూ సామూహిక పుస్తక పఠనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తక పఠనం ఎందుకు చేయాలి? పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విటిపిఎం మూర్తి డి.ఐ గోవింద, ఉపాధ్యాయుల సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమాలను, అన్యాయాలను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

**యలమంచిలి, నవంబర్ 26 (ప్రభాతవార్త)**



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించుతూ రాష్ట్రంలో జరుగుతున్న పాలనపై నిరసన తెలియజేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ధూళి రంగ నాయకులు, జిల్లా సహాయ కార్యదర్శి కె.విజయబాబు, అర్.ఎస్ నాగేశ్వరరావు, వాణిజ్య విభాగం అధ్యక్షులు ఆడారి ఆదిమూర్తి, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రెటరీ ఆడారి రమణబాబు, రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు దిన్ బాబు, దొడ్డి శ్రీనివాసరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, మెరుగు బాబునాయుడు, పి.కొండ బాబు, సందారి శ్రీను, బి నాగేశ్వరరావు, నమ్మి రమణ, ఓమ్మి దేవుడు, కరణం రవి, గుర్రాల రాము, ఊడి రామకృష్ణ సుబ్బయ్యనాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుని వెలిగిద్దాం

**యలమంచిలి, నవంబర్ 26 (ప్రభాతవార్త)**



శిఖర సమైక్యవేదిక తెలుగు భాషా ఔన్నత్యం సుస్థిరస్థలో ఉండని శనివారం పట్టణంలోని గీతాంజలి, పుర్లసాయి, ఉషోదయ కళాశాలలో రిటైర్డ్ అధ్యాపకులు కె.రామ్మోహనరావు బృందం నిర్వహించిన తెలుగుని వెలిగిద్దాం అనే కార్యక్రమంలో అన్నారు. మొదటగా గీతాంజలి కళాశాల విద్యార్థులు తెలుగు భాష ఔన్నత్యాన్ని కొనియాడుతూ ఆలపించిన గానం తమను ఎంతగానో అలరించి విందని ఆ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ భావ దారిద్ర్యంతో మాతృభాష తెలుగుకు తెగులు అంటిస్తున్నామని పరభాషా తలకెక్కి, తెలుగును స్మరించక, విస్మరించి, ఉపాధికి పనికి రాదని అనుమానించి, అవమానించడం తెలుగు నేలపై తెలుగు పరాయి భాషగా పరిగణించబడడం ఆవేదనకు గురిచేసే అంశం అని సుమనోహరమైన అక్షరాల అల్లికతో, తేనెలూరే పదాల పొందికతో ప్రవాహ దృశ్యంలా సాగే ప్రాచీన భాష మన తెలుగు భాష అని గ్రాంథికమైనా, వ్యవహారికమైనా, పొగడ్తల కైనా, తెగడ్తల కైనా, ముచ్చటైన, ఒద్దికైన మురిపాల భాష మృగ్యమవుతుండగా ఆంగ్లభాషా వ్యామోహంతో అమ్మ భాషను త్యజించడం దారుణమన్నారు. తెలుగు భాషా ప్రాశస్త్యాన్ని కొనియాడ దానికి కొల బద్దలు లేవని, శతాబ్దాల చరిత్ర గల ప్రాచీన భాష తెలుగు అని ప్రస్తావించారు. ఏ భాషకూ చెందని శబ్దగ్రాహగాగా కొలవని ఉన్న తెలుగుభాషను నిర్లక్ష్యం చేయడం మనం కూర్చున్న కొమ్మను మనం నరుక్కున్న చందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి కళాశాల కరెస్పాండెంట్ పి.వి.ఎస్.ఈశ్వరదత్తు, వక్తలు ఎన్. తమ్మిరాజు, సి.ఎల్.ఎన్.శాస్త్రి, పి.అమరజ్యోతి, జి.రంగబాబు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాడీ ఆఫ్ క్రైస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**అనంతగిరి, నవంబర్ 26 (ప్రభాతవార్త)**



కివర్ల పంచాయితీ జలాడ గ్రామంలో బాడీ ఆఫ్ క్రైస్ట్ ప్రతినిధులు మెడికల్ క్యాంపు నిర్వహించారు. 200 మందికు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు. దురియా ఇమ్మానుయేలు శామ్యూల్‌బాబు కె.దావీదు, డా.సన్నీ జోయల్ విశ్వాస్, సుందరం పాల్గొన్నారు.

## సచివాలయ అభివృద్ధికి మరోమారు నిధులు మంజూరు

**చింతపల్లి నవంబర్ 26 (ప్రభాతవార్త)**



గిరిజన ప్రాంత సచివాలయ అభివృద్ధికి ఇచ్చిన రూ.20 లక్షల నిధులు సరిపోవని పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర కోరిన మీదట ముఖ్యమంత్రి మరో రూ.20 లక్షలు మంజూరు చేయడం పట్ల జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య కృతజ్ఞతలు తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశానికి హాజరైన ఆయన స్థానిక విలేకరులకు చరవాణిలో మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయ అభివృద్ధికి రూ.20 లక్షలు మంజూరు చేసారన్నారు. ఆ నిధులు సరిపోవని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లగా మరో రూ.20 లక్షలు మంజూరు చేయడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి తన తండ్రి లాగే గిరిజనులన్నా, గిరిజన ప్రాంతమన్నా ఎంతో మక్కువ ఎక్కువన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు.

## కుటీర పరిశ్రమల ఏర్పాటుతోనే అభివృద్ధి : సిఐటియు

**చింతపల్లి నవంబర్ 26 (ప్రభాతవార్త)**



చిన్న తరహా కుటీర పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమౌతుందని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. సిఐటియు 5వ, మండల మహాసభ స్థానిక గిరిజన భవన్‌లో పెంటమ్మ, లక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో పండే వాణిజ్య పంటల ద్వారానే కుటీర పరిశ్రమలు ఏర్పాటుచేసి ఈ ప్రాంతంలో ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అరకు, పాడేరు, చింతపల్లి వంటి కేంద్రాలలో ఈ పరిశ్రమలు నెలకొల్పితే వందలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాఫీ, మొక్కజొన్న, పసుపు లాంటి పంటలకు పాడి ప్యాకింగ్ చేసే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. అటవీ ఫలసాయాలైన అడ్డాకులు, చింతపండు లాంటి పరిశ్రమలు కూడా పెట్టవచ్చన్నారు. ప్రభుత్వ స్కీములలో పనిచేస్తున్న కార్మికులందరికీ రూ.26,000 వేలు కనీస వేతనం ఇవ్వేంతవరకు పోరాడుతూనే ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మ మిడ్ డే మీల్, కెబులాబు, వేములపూడి రామకృష్ణ, కిలో సింహాచలం, పాగిన చిరంజీవి, మండలంలోని వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

## బొలెరో వాహనంతో పాటు గంజాయి స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్

**పాడేరు, నవంబర్26, (ప్రభాతవార్త)**



పుష్ప తరహాలో గంజాయిని దర్జాగా తరలిస్తున్న ముఠాను అల్లూరి జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని ఐదు లక్షలు విలువైన ఎండు గంజాయి స్వాధీనం చేసుకుని, ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఎస్పీ డి.వి.జి.రాజా అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తమకు ముం దస్తుగా అందిన సమాచారం మేరకు డుంబ్రిగుడ మండలం కించుమండ సంత వద్ద బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా, వాహనం పైభాగంలో 65 ప్యాకెట్లలో 130 కేజీల గంజాయి భద్రపరచి చారని, ఒడిశా రాష్ట్రం, సీకరిపుట్టు గ్రామానికి చెందిన పాంగి మహేశ్వర్, డుంబ్రిగుడకు చెందిన కిల్లో రమేష్‌లను అరెస్ట్ చేసి, చిత్తూరుకు చెందిన వాహనం యజమానిపై కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు. పట్టుబడ్డ గంజాయి 5 లక్షల విలువ ఉంటుందని, ఈ దాడుల్లో జిల్లా టాస్క్‌ఫోర్స్ సిఐ జె.కుర్మారావు సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## మాడుగులలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**మాడుగుల నవంబర్ 26 (ప్రభాతవార్త)**



మాడుగుల గ్రామపంచాయితీలో శనివారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపిఎన్‌జిఒ కార్యాలయం ఎన్నికలు

**చింతపల్లి నవంబరు26 (ప్రభాతవార్త)**



చింతపల్లి ఎపిఎన్‌జిఒ కార్యాలయం ఎన్నికలు అల్లూరి జిల్లా సహాయ అధ్యక్షులు కే.ఈశ్వరావు, కార్యదర్శి కే.రమేష్, సుబ్రమణ్యం, ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌జిఒ కార్యాలయాలు శనివారం జరిగాయి. ఈ ఎన్నికలలో చింతపల్లి తాలుకా ఎన్‌జిఒ అధ్యక్షుడుగా ఎల్ మురళి (జర్రేల ఎంపిహెచ్‌ఇఒ), ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శి (హెల్త్ ఎడ్యుకేటర్ పీహెచ్సీ పెదవలస) కే.బాలయ్య అసోసియేట్ అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్, కోర్టు, రెవెన్యూ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి భూమి పూజ

**ముంచంగిపుట్టు, నవంబర్ 26 (ప్రభాతవార్త)**



మండలం కీలగాడ గ్రామపంచాయతీ రాయిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు నాడు-నేడు క్రింద రూ.38 లక్షల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని కావున పాఠశాల భవనానికి గ్రామపంచాయితీ సర్పంచ్ కె.శివశంకర్ చేతులమీదుగా శనివారం భూమి పూజ చేశారు. గ్రామపంచాయితీ సర్పంచ్ మాట్లాడుతూ నాడు నేడు ద్వారా గ్రామానికి కొత్తగా స్కూల్ బిల్డింగ్ రావడం చాలా సంతోషమని దీనికి గ్రామస్తులు, విద్యాకమిటి చైర్మెను కమిటి సభ్యులు కలిసి చూసుకోవలసిన బాధ్యత అందరిమీద ఉందన్నారు. రాబోయే భావితరాల పిల్లలందరికి మంచి ఉన్నతమైన స్థానాన్ని తీసుకెళ్లాలని కోరుకుంటున్నానన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులకు చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.సిద్దేశ్వరరావు ఇంజనీర్ ఎం.వాసు, విద్యాకమిటీ చైర్మెను పి.విజయకుమారి, వి.లక్ష్మణరావు, వి.రామకృష్ణ (వైఎస్సార్‌సీపీ) వాలంటీర్ పి.కామేశ్ పాలు పంచుకొని అభినందనలు తెలియజేశారు.

## భూ రీసర్వే పారదర్శకంగా నిర్వహించాలి

**ముంచంగిపుట్టు, నవంబర్ 26 (ప్రభాతవార్త)**



మండలంలో మండల రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో భూ రీసర్వే పారదర్శకంగా నిర్వహించటం లేదని వి.ఆర్.ఓ.లు భూ సర్వే అవకతవకలకు పాల్పడుతూ, సమగ్ర భూసర్వేలో ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నారని విఆర్వోలు సర్వేయర్లు, గిరిజనులకు, న్యాయం చేయటం లేదని, మండలంలో ఉన్న కర్రిముక్కిపుట్, పంచాయతీ, సచివాలయం పరిధిలో ఉన్న తంగుల, మొక్కపుట్, గ్రామాలలో, జర్రెల డేగలపుట్ పరిధిలో ఉన్న విఆర్వోలు పూర్తిగా నిర్లష్యంగా వ్యహరిస్తూ ఈ రెండు గ్రామాల మధ్య గొడవల సృష్టిస్తున్నారు. ఇది ముంచంగిపుట్టు గిరిజనసంఘం మండల కమిటీ దృష్టికి తీసుకొచ్చారని దీనిపైన తక్షణమే మండల తహశీల్దార్ చర్యలు తీసుకోవాలని గిరిజనసంఘం మండల నాయకులు ఎం.ఎం.శ్రీను, గలెల్ల నారాయణ, గలెల్ల జినబంధు, గిరిజన సంఘం, సీనియర్ లక్ష్మీపురం సర్పంచ్, కొర్ర త్రినాధ్, కొర్ర దోంబ్రు, లైకోన్, నాయకులు, తహశీల్దార్ ఆర్.వి.ఎస్.ఎల్.నరసమ్మకి వినతిపత్రం సమర్పించారు. దీనిపైనా తక్షణమే ప్రభుత్వం, సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన విఆర్వోపైన కఠిన చర్యలు తీసుకుని గిరిజనులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## గిరిజనులకు చీరల పంపిణీ

**ముంచంగిపుట్టు, నవంబర్ 26 (ప్రభాతవార్త)**



ముంచంగిపుట్టు మండలంలో విశాఖపట్నం సింహాచలం దేవస్థానం శ్రీవరాహలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న నిరుపేద ఆదివాసి గిరిజనులకు చీరలు పంపిణీ చేశారు. సుజనకోటతోపాటు మండలంలో వివిధ మారుమూల ఆదివాసీ గ్రామాలలో పేదలకు పంపిణీ చేశారు. తల్లి ఆశీస్సులతో భవిష్యత్తులో ఆదివాసీ గ్రామాలలో చీరలు, చిన్న పిల్లలకు వస్త్రాలు పంచుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ, సభ్యులు, కెబిఎస్.రాజు, రాజేష్, పి.ఈశ్వరరావు ఎం.కిశోర్. కె.రామకృష్ణ, పురోహితుడు, జైచంద్ర, ఆచార్యులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. సుజనకోట గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## బుదరాళ్ల ఘాటీలో ఆటో బోల్తా.. ఒకరు మృతి.. పలువురికి తీవ్ర గాయాలు

**గూడెంకొత్తవీధి నవంబర్ 26 (ప్రభాతవార్త)**

గూడెంకొత్తవీధి మండలం పెదవలస పంచాయితీ పరిధిలోని బూదరాళ్ల ఘాటి బొంతువలస సమీపంలో ఆటో బ్రేక్ ఫెయిల్ అయ్యి బోల్తా పడిన ఘటనలో మడిగుంట మల్లికార్జున్ (32) చీడుపాలెం గ్రామం గంగవరం మండలానికి చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. సుమారు ఆటోలో 8 మంది ప్రయాణిస్తూ ఉండగా ప్రమాదం సంభవించిందని గూడెంకొత్తవీధి సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి తెలిపారు. ఈ ప్రమాదంలో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. మాడుగుల మండలం వెన్నెల గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు.

## స్పందన కార్యక్రమంలో గొందిపల్లి రోడ్డు నిర్మాణానికై వినతిపత్రం

### గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు

**గూడెంకొత్తవీధి నవంబర్ 26 (ప్రభాతవార్త)**



అల్లూరిసీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం జీకేవీధి పంచాయితీ గొందిపల్లి గ్రామస్తులతో కలిసి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు పాడేరు కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి విచ్చేసి కొత్తూరు నుండి గొందిపల్లి వరకు రోడ్డు నిర్మించి మారుమూల గ్రామాల గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు స్పందన కార్యక్రమంలో దరఖాస్తుని సమర్పించారు. గొందిపల్లి గ్రామస్తులు, జీకే వీధి బిజెపి మండల ప్రెసిడెట్ వనపల జోగిరాజు పాల్గొన్నారు.

## దుచ్చరపాలెంలో నూతన ఆధార్ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి

**గూడెంకొత్తవీధి నవంబర్ 26 (ప్రభాతవార్త)**



గూడెంకొత్తవీధి మండలంలో రింతాడ-2 దుచ్చరపాలెం సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి సందర్శించారు. ఆధార్ కార్డు అన్ని సంక్షేమ పథకాలకు ముఖ్యం కావున కేంద్ర ప్రభుత్వం మార్చి లోపల 2010 నుండి 2016 మధ్యలో తీసుకున్న ఆధార్ కార్డులన్ని అప్డేట్ బయోమెట్రిక్ ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలనీ రింతాడ పంచాయితీ ప్రజలందరూ కూడా ఈ యొక్క ఆధార్ సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రింతాడ పంచాయతీ కార్యదర్శి అప్పల రెడ్డి, సోమేష్, వీఆర్వో కుమారి, డిజిటల్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు, వైసిపి నాయకులు బొబ్బిలి వెంకటరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఇంటింటికి జనసేన మాటలు.. సిద్ధాంతాలు

### జనసేన నాయకులు సాయిబాబా, రామకృష్ణ

**అరకులోయ నవంబర్ 26 (ప్రభాతవార్త)**



అరకు నియోజకవర్గ కేంద్రం పరిధిలో గల పెదలబుడు పంచాయితీ గంజాయిగూడ గ్రామంలో జనసేన పార్టీ మాజీ ఎంపీటీసీ దురియా సాయిబాబా, అల్లంగి రామకృష్ణ. కె.రాజభారత్, ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో నాయకులు శనివారం సాయంత్రం ఆయా గ్రామాల్లో పర్యటించి గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మాజీ ఎంపిటిసి సాయిబాబా మాట్లాడుతూ జనసేన మాటలు, జనసేన సిద్ధాంతాలు గిరిజనులకు క్లుప్తంగా వివరించారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని తెలిపారు. కావున రానున్న రోజుల్లో జనసేన పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని, 2024లో పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. జనసేన పార్టీ నాయకులు రాజ్‌భరత్, ప్రభాకర్‌రావు, కృష్ణ, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## బి.సి. స్టడీ సర్కిల్ నందు 1 నుంచి ఉచిత శిక్షణ తరగతులు

**పాడేరు, నవంబర్26, (ప్రభాతవార్త)**

గ్రూపు-4 సర్వీసెస్ రెవెన్యూశాఖలో జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ 670 పోస్టులు, గ్రూపు-3 దేవాదాయ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 60 పోస్టులకు ప్రిలిమినరీ పరీక్ష ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఏపీపీఎస్సీ వారు నిర్వహించబోయే గ్రూపు-4, గ్రేడ్-3 మెయిన్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా వెనుకబడిన తరగతుల అధ్యయన కేంద్రం, రాజమహేంద్రవరం నందు ఉచిత శిక్షణ ఇవ్వబడునని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారిత అధికారి కే.రాజేశ్వరి తెలిపారు. శిక్షణ కాలం 2 నెలలు ఉంటుందని, 60 మంది అభ్యర్థులకు ఒక్కొక్కరికి ప్రతినెలా రూ.1,500 బుక్ అలవెన్సు క్రింద రూ.700లు చొప్పున ఇవ్వబడుతుందని ఆమె వివరించారు. ఎంపికైన అభ్యర్థులకు డిసెంబర్ ఒకటవ తేదీ నుండి శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని ఆమె పేర్కొన్నారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన బి.సి, ఈ.బి.సి, ఎస్.సి, ఎస్.టి అభ్యర్థులు ఆఫ్ లైన్ ద్వారా వెనుకబడిన తరగతుల అధ్యయన కేంద్రం రాజమహేంద్రవరం వారికి దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో పాటు అన్నీ విద్యార్హతల నకలును, ఒక లక్ష లోపు ఆదాయం సర్టిఫికేట్, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, రూ.10లు స్టాంపులు అంటించిన సొంత చిరునామా గల కవరు దరఖాస్తుకు జతపరచి ఈ నెల 30వ తేదీలోగా సంచాకులు, వెనుకబడిన తరగతుల అధ్యయన కేంద్రం, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల కాంపౌండ్, వై జంక్షన్ దగ్గర, రాజమండ్రి వారికి పంపవలసినదిగా ఆమె కోరారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**పాడేరు, నవంబర్26, (ప్రభాతవార్త)**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్.రసూల్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జెకెసి చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.రామగోపాల్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నవయుగ వైతాలుకుడని ప్రశంసించారు. విద్యార్థిని విద్యార్థులకు రాజ్యాంగం యొక్క అంశాల గురించి వివరించారు. రాజనీతి శాస్త్ర విభాగ్యపతి డాక్టర్ బి.రమేష్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క విశిష్టత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క జీవిత చరిత్ర, ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఏ మురళీధర్‌రావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు, ఎస్.సాంబమూర్తి సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు రామకృష్ణ, ప్రభుదాసు కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇవ్వండి

### జెడ్పీ సర్వసభ్య సమావేశంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

**పాడేరు, నవంబర్26, (ప్రభాతవార్త)**



ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం కేటాయిస్తున్న 1.80 లక్షలు గిరిజన ప్రాంతంలో చాలడం లేదని వాటిని పెంచాల్సిన అవసరం ఉందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కోరారు. విశాఖపట్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న గృహ నిర్మాణ పథకంలో 1,80,000 గిరిజన ప్రాంతంలో చాలడం లేదని అందులో రూ.30 వేలు ఇసుకకే సరిపోతున్నాయని, అదీ కూడా మైదాన ప్రాంతం నుంచి అత్యధిక ధర చెల్లించి తీసుకు రావాల్సి వస్తుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని 1.80 లక్షలు ఉన్న ప్రస్తుత పథకాన్ని రూ.4 లక్షలకు పెంచాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాను గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో ఇంటి నిర్మాణం చేస్తున్న లబ్ధిదారులు ఆమెతో చెప్పినటువంటి సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. మైదాన ప్రాంతానికి ఏజెన్సీ ప్రాంతానికి ఇంటి నిర్మాణంలో ఉన్న వ్యత్యాసాన్ని వివరించే ప్రయత్నం చేశారు. ఇంటి నిర్మాణం భారీ వ్యయంతో కూడుకున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఉపాధి హామీ నిధులు ఎంత వచ్చాయి. ఎంతవరకు ఖర్చు అయ్యాయన్న విషయాన్ని అడిగి తెలుసుకుని తనకు ఆ వివరాలు అందజేయాలని అధికారులను కోరారు. ఈ అంశంపై మాట్లాడుతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పందిస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ప్రతి గ్రామ సచివాలయానికి రూ.40 లక్షలు కేటాయింపు చేసేలా చర్యలు తీసుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో ఇటీవల ఏజెన్సీ ప్రాంత శాసనసభ్యులతో జరిగిన చర్చల్లో అంగీకరించారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు ఆయా నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నప్పుడు ఆయా సచివాలయ పరిధిలో అప్పటికప్పుడు అభివృద్ధి పనులు చేసేందుకు ప్రభుత్వం ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల కేటాయించిందని గిరిజన ప్రాంతాల్లో ఒక సచివాలయానికి 60కి పైబడి గ్రామాల సంఖ్య ఉంటుందని గిరిజన శాసన సభ్యులందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు రావడంతో ఆయన గిరిజన ప్రాంతాల వరకు మరో రూ.20 లక్షలు అదనంగా ఇచ్చేందుకు అంగీకరించారని మంత్రి అమర్నాథ్ తెలిపారు.

## నాలుగు పెళ్లిళ్లు చేసుకున్న యువకుడు అరెస్ట్

**పాడేరు, నవంబర్26, (ప్రభాతవార్త)**



పాడేరు పట్టణం సుంద్రుపుట్టులో నివాసం ఉంటున్న యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాలుగు వివాహాలు చేసుకున్న డుంబ్రిగుడ మండలం, చెలిమరవలస గ్రామానికి చెందిన కొర్ర దామోదర్ (37) అనే యువకుడిని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు పాడేరు సిఐ సుధాకర్ తెలియజేశారు. కొర్ర దామోదర్ నాలుగు వివాహాలు ఒకరికి తెలియకుండా ఒకరిని చేసుకున్నాడ న్నారు. విషయం తెలుసుకున్న నాల్గవ భార్య అతని నుండి వేరుగా వుంటుందన్నారు. నాల్గవ భార్యతో శారీరకంగా కలిసినపుడు ఆమెకు తెలియకుండా కొన్ని వీడియోస్‌ని తీసుకొని వాటిని ఆమె స్నేహితుడికి వాట్సప్ ద్వారా పంపించాడు. అది తెలిసి నాల్గవ భార్య పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదు చేయడంతో అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్టు సిఐ సుధాకర్ తెలిపారు. ఈ సమావేశంలో పాడేరు ఎస్ఐ లక్ష్మణరావు పాల్గొన్నారు.

## గెస్ట్ హౌస్ నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం : ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ

**పాడేరు నవంబరు 26,(ప్రభాతవార్త)**

చింతపల్లి మండలం లంబసింగి జంక్షన్‌లో గల ఐటీడీఏ గెస్ట్ హౌస్‌ను, క్యాంటీన్లను రెండు సంవత్సరాలు లీజుకివ్వడానికి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ శనివారం తెలియజేశారు. చింతపల్లి మండలం పరిధిలో పదో తరగతి చదివి 21 సంవత్సరాలు నిండిన గిరిజన యువత దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ గెస్ట్ హౌస్‌ను పూర్తిగా ఆధునీకరించి సుందరంగా తీర్చిదిద్ది అందించడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించిన దరఖాస్తులు ఐటీడీఏ కార్యాలయంలో ఈనెల 29వ తేదీ నుండి అందుబాటులో ఉంటాయన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు రూ.500 చెల్లించి దరఖాస్తులు పొందాలన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను డిసెంబర్ 6వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు పాడేరు ఐటిడిఏ కార్యాలయంలో అందజేయాలన్నారు. గెస్ట్ హౌస్, క్యాంటీను నిర్వహణకు అవసరమైన సిబ్బందిని చింతపల్లి మండలం పరిధిలోగల యువతి, యువకులను నియమించుకోవలసి ఉంటుందన్నారు. గెస్ట్‌హౌస్ నిర్వహణకు, క్యాంటీన్ నడుపుటకు ఏడాదికి రూ.ఎనిమిది లక్షలు ఐటీడీఏకి చెల్లించవలసిందిగా నిర్ణయించడం జరిగిందన్నారు. దరఖాస్తులను పరిశీలించిన తరువాత అన్ని నియమ నిబంధనలతో కూడిన దరఖాస్తులు తీసుకొని వాటిలో ఒకరిని లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన చింతపల్లి మండలంలోని గిరిజన యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పాడేరు ఘాట్లో బోలెరో వాహనం బోల్తా.. తప్పిన పెనుప్రమాదం

**పాడేరు, నవంబర్26, (ప్రభాతవార్త)**



పాడేరు నుండి మైదాన ప్రాంతానికి కాయగూరలు, గుమ్మడి కాయలు, బీన్స్ లోడుతో వెళుతున్న బొలేరో పిక్ అప్ వాహనం, ఘాట్‌లోని రాజాపురం సమీపంలో ఆంజనేయస్వామి వ్యూ పాయింట్ వద్ద అదుపుతప్పి బోల్తాపడింది. పర్యాటకుల కార్లు నిలుపుదల చేయడంతో, వాటిని తప్పించే ప్రయత్నంలో అదుపుతప్పి కుడివైపున ఉన్న కొండను ఢీకొన్నట్లు డ్రైవర్ తెలిపారు. వాహనం పూర్తిగా ధ్వంసం కాగా, వాహనంలో ఉన్న ముగ్గురు బయటకు దూకి ప్రాణాలతో బయటపడ్డారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెనుప్రమాదం తప్పిందని, లేకుంటే పర్యాటకుల కార్లను ఢీకొంటే ప్రాణ నష్టం జరిగేదని స్థానికులు తెలిపారు.

## రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలి

### – ఐటిడిఎ పీవో నవ్య



సీతంపేట, ప్రభాతవార్త నవంబర్ 26 : భారత రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని ఐటిడిఎ పీవో నవ్య అన్నారు. శనివారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఐటిడిఎ పీవో బి నవ్య పూలమాలను వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు భారత రాజ్యాంగం పట్ల ప్రతీ ఒక్కరు విధేయత కలిగి ఉండాలన్నారు.అంబేద్కర్ కృషి ఫలితమే నేడు మనం జీవిస్తున్న స్వేచ్ఛాయుత జీవితం అని అన్నారు.అనంతరం అధికారులందరితో భారత రాజ్యాంగంలోని ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి,ఏవో విజయరాణి,పిఏవో హరిక్రిష్ణ,ఓఎస్డి ఎడ్యుకేషన్ యుగంధర్,ఐకెపి ఏపిడి నారాయణరావు,ఏటిడబ్ల్యుఓ మంగవేణి,పిఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎంపి భూమి పూజ



ఇచ్ఛాపురం, నవంబర్ 26 ప్రభాతవార్త : మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌లు భూమి పూజ నిర్వహించారు. అరకభద్ర, శాసనాంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. భిర్లంగి పంచాయతీ బి.తోటూరులో కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పెదిని బాబ్జీ, సాడి సహదేవరెడ్డి, సీపాన వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## అత్యున్నత నియమావళి భారత రాజ్యాంగం



రేగిడి, నవంబర్ 26 ప్రభాతవార్త : దేశ ప్రజలు, ప్రభుత్వం, పాలనా యంత్రాంగం, సంస్థలతో పాటు అందరూ పాటించే అత్యున్నత నియమావళి మన భారత రాజ్యాంగమని కొత్తవలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుదమ తిరుమలరావు అన్నారు. రాజాం పురపాలక సంఘ పరిధిలో గల కొత్తవలస ఎంపియుపి పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 నవంబర్ 26న ఆమోదం ముద్ర వేసుకున్న మన భారత రాజ్యాంగం ప్రపంచంలో గర్వించదగ్గ రాజ్యాంగమని తిరుమలరావు అన్నారు. ఉపాధ్యాయులు బలివాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ బాబూ రాజేంద్రప్రసాద్ భారత రాజ్యాంగ కమిటీ అధ్యక్షునిగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షునిగా ఇంకా 389 మంది 22 కమిటీలతో 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు తమ మేధాసంపత్తితో భారత రాజ్యాంగం రూపొందించారన్నారు. తొలుత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. నేట సాంఘికశాస్త్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులైన కుదమ తిరుమలరావును ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతగా నిలిచిన దేశళ్ల రాఘవేంద్ర, పెనుగుర్తి గిరిజాకుమారిలకు జ్ఞాపికలను బహుకరించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ రాజ్యాం ప్రవేశిక పఠనం, ప్రతిజ్ఞ చేశారు.

## జగనన్న కాలనీని సందర్శించిన ఎంపీపీ



సోంపేట, నవంబర్ 26 ప్రభాతవార్త : సోంపేట మండలం జింకిభద్ర గ్రామ పంచాయతీలో హౌసింగ్‌డే సందర్భంగా జగనన్న కాలనీలో లబ్ధిదారులతో అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా సోంపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎంపిపి దాసు మాట్లాడుతూ నవరత్నాలలో భాగంగా జగనన్న కాలనీలో ఉండే ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని అలాగే, ఇల్లు లేని వాళ్ల అర్హులు అయితే 90రోజుల్లో లబ్ధిదారులకు ఆమోదం వస్తుందని తెలిపారు. తదుపరి కార్యక్రమంలో జగనన్న కాలనీని సందర్శించి లబ్ధిదారులు పూర్తి చేసిన ఇళ్లను మరియు పూర్తి అవుతున్న ఇళ్లను పరిశీలించారు. ఎంపీపీ దాసుతో పాటు సర్పంచ్ ప్రతినిధి శేఖర్, బెంకిలి సర్పంచ్ ప్రతినిధి ధర్మేంద్ర, ఎంపిడిఓ బెందాళం వెంకటరమణ, తహశీల్దార్ రమేష్, ఈఓపిఆర్డి వాసుదేవ్, హౌసింగ్ డిఇ శేషయ్య, పిఆర్ జెఇ రమేష్, ఆర్‌డబ్ల్యుఎస్‌జెఇ మోహన్, హౌసింగ్ జెఇ శివరాం, ఎపిఎం రవణమ్మ, పంచాయతీ సక్రటరీ సునీల్, శ్రీనివాస్, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సిఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలు

### – వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ



ఆమదాలవలస, నవంబర్ 26 ప్రభాతవార్త ఆమదాలవలస నియోజకవర్గంలో దశాబ్దాల తరబడి పరిష్కారం కాని సమస్యలను సిఎం దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఆమదాలవలస వైసిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ నరసన్నపేటలో బహిరంగ సభకు విచ్చేసిన సిఎం దృష్టికి 38 ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలను సిఎం దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు. ఆమదాలవలసలో ఆర్ట్స్ గ్రూపులతో డిగ్రీ కళాశాల ప్రారంభించారని, ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా సైన్స్ గ్రూపులను ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. దీన్ని ప్రైవేటు కళాశాలలు సొమ్ము చేసుకుంటున్నాయని చెప్పారు. పొందూరు మండలంలో క్రీడాకారుల కోసం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని, బూర్జ మండలం ఓని గెడ్డను మినీ రిజర్వాయర్‌గా మార్చి తోటపల్లి కాలువకు అనుసంధానం చేయాలని సిఎంకు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ సానుకూలంగా స్పందించారని వివరించారు. ఈ సమావేశంలో నాయకులు పేడాడ వైకుంఠరావు, బత్తుల లక్ష్మణరావు, పైడి విజయ్, బి.రాజేష్, ఎం.ధర్మారావు, గురుగుబెల్లి శేఖర్, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



కొత్తూరు, నవంబర్ 26 ప్రభాతవార్త : కొత్తూరు మండలానికి చెందిన గురండి ఎంపియుపి పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తొగిరి రవి ఆధ్వర్యంలో 73వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ బోర సింహాద్రినాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశానికి దశ దిశను నిర్దేశించింది రాజ్యాం నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్న సంగతిని గుర్తు చేశారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు తొగిరి రవి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చదువుల రారాజు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకుని నవ సమాజ నిర్మాణానికి కృషి చేసయాలని సూచించారు. అలాగే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచన విధానాలే దేశానికి శరణ్యమన్నారు.

## అగ్నికి ఆహుతి అయిన చెరుకుతోట



సంతకవిటి, నవంబర్ 26 ప్రభాతవార్త : మండలంలో బొద్దూరు గ్రామంలో శనివారం చెరుకుతోట దగ్ధమైంది. చెరుకుతోటలో బోరు పంపు ఉండడంతో విద్యుత్ తీగలు చెరుకు తోట పై నుంచి ఉన్నాయి. వాటిపై 11కెవి కేబల్ వైర్ కూడా ఉండడంతో పక్షులు విద్యుత్ తీగలకు తగిలి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో మంటలు చెలరేగి ఎండి ఉన్న చెరుకు అంతా మంటల్లో కాలిపోయింది. చెరుకునుకాపాడడానికి రైతు, గ్రామస్తులకి పిలిచి నీరుచల్లారు. మంటలు ఎక్కువవ్వడంతో చెరుకు తోట దగ్గరకు వెళ్లలేకపోయారు. రాజాం ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేశారు. ఫైర్ ఇంజన్ రావడంతో మంటలను అదపు చేయగలిగారు. కాని మూడు ఎకరాల చెరుకుతోట దగ్ధమైనందున రైతు పొలంలో గగ్గోలు పెడుతున్నాడు.

## ఉన్నత పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



మందస, నవంబర్ 26 ప్రభాతవార్త : మండలంలో మందస, పొత్తంగి, సిరిపురం ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో భారత రాజ్యాంగం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి స్థానిక ప్రధానోపాధ్యాయులు సిహెచ్.విశ్వనాథం మరియు సిబ్బంది పూలమాలతో సత్కరించారు. విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు సోమనాథ్, సింహాచలపతి, భీమారావు, బాబూరావు, తుంబేశ్వర చౌదరి, రమణారావు, వేణుగోపాల్, హరితారాణి, లక్ష్మి, జయలలిత పాల్గొన్నారు.

## రాజ్యాంగం చాలా గొప్పది



హిరమండలం, నవంబర్ 26 ప్రభాతవార్త : రాజ్యాంగం చాలా గొప్పదని 72 ఏళ్లుగా రాజ్యాంగం సామాజిక వర్గాల చరిత్రను తిరగరాసి అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని మండల వైస్సార్ సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ పిఏసిఎస్ అధ్యక్షులు ఎ.వి.సురేష్‌లు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఎంపిడిఓ బి.శైలజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం చాలా గొప్పదని, మనకు క్రమశిక్షణ నేర్పిన మంచి పుస్తకం అని 80 దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి మన రాజ్యాంగం రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవుదల సుందరమ్మ, పోలయ్య, ఎంపిటిసి తట్ల శంకరరావు, నక్క ఆనంద్, గొర్లె తిరుపతిరావు, గొర్లెసురేష్, కరణం శశి, పంచాయతీ ఈఓ ఎ.నర్సింగరావు, వి.బాలరాజు, జోగి శ్రీనివాస్, అల్లాడ పద్మనాభం, యందవ తవిటయ్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వ్యవసాయ కమతముల గణన



జలుమూరు, నవంబర్ 26 ప్రభాతవార్త : జిల్లాలో 30 మండలాల్లో 1466 రెవెన్యూ గ్రామాల్లో సుమారుగా 29 లక్షల సర్వే నెంబర్లులో ఈ భూకమతాల ద్వారా చిన్నకారు, సన్నకారు, మీడియం, పెద్ద, అతిపెద్ద రైతులను ఎస్‌టి, ఎస్‌సి, ఓసి వర్గీకరణలో రెవెన్యూ గ్రామం వారీగా లెక్కించబడును. ఆ గ్రామం విఆర్వో ఎన్యుమరేటర్‌గా ఈ సర్వేను ప్రత్యేక యాప్ ద్వారా ఆన్‌లైన్ చేపడతారు. ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఈ గణన జరుగుతుంది. ప్రస్తుతం 2020-21 సంవత్సరం ప్రాతిపదికన ఈ సర్వే చేపట్టడం జరుగుతుంది. జలుమూరు మండలంలో 54 రెవెన్యూ గ్రామాల్లో 20 మంది విఆర్వోలు ఎన్యుమరేటర్లుగా ఈ సర్వేను చేపడతారు. తహశీల్దార్ బి.సత్యం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో 20మంది విఆర్వోలకు ఈ వ్యవసాయ కమతాల గణన శిక్షణ తరగతిని జిల్లా ఉపగణాంక అధికారి దేసూళ సురేంద్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌ఓ సుధాకర్, విఆర్వోలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



సంతబొమ్మాళి, నవంబర్ 26 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం సంతబొమ్మాళి సచివాలయం ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), వైస్ ఎంపిపి ప్రతినిధి నక్క భీమారావు, వైసిపి మండల కన్వీనర్ కోత సతీష్, రైతు సలహా మండలి చైర్మన్ ఎన్ని మన్మధరావు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అంజలి ఘటించారు. అలాగే సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ సేవలను పలువురు నాయకులు కొనియాడారు. రాజ్యాంగం ప్రతి భారతీయునికి పవిత్ర గ్రంథమని దీనిని ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా నవంబర్ 26వ తేదీన దినోత్సవం జరుపుకుంటున్నామని జెడ్పీటిసి వసంతరెడ్డి అన్నారు. అలాగే దండు గోపాలపురం, సీతానగరం పాఠశాలల్లో సంతబొమ్మాళి, నౌపడ శాఖా గ్రంథాలయాల్లో, సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి, దుక్కభూషణరెడ్డి, గ్రంథాలయం అధికారులు రామకృష్ణ, రూపావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

## ఇన్నోవా హైక్రాస్‌ని లాంచ్ చేసిన టయోటా కిర్లోస్కర్ మోటార్

బలగ, నవంబర్ 26 ప్రభాతవార్త : టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఇన్నోవా హైక్రాస్ అనే ఒక సెల్ఫ్ చార్జింగ్ గల శక్తివంతమైన హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్ (ఎన్‌హెచ్‌ఐవి)ని ప్రవేశపెట్టిందని టయోటా, ఇన్నోవా చీఫ్ ఇంజనీర్ హిడెకిమిజుమా చెప్పారు. ఇన్నోవా ఒక ఐకానిక్ వాహనంగా మారిందని, ఎస్యూవీ వంటి సరికొత్త ఇన్నోవా హైక్రాస్ లాంచ్ టీకెఎంలో కీలకంగా కొనసాగుతుందన్నారు. శక్తివంతమైన హైబ్రిడ్ ఎలక్ట్రిక్ సిస్టమ్‌తో టిఎన్‌ఎ 2.0 లీటర్ 4 సిలిండర్లగా సోలిన్ ఇంజిన్, ఇడ్రైవ్ సీక్వెన్షియల్ షిఫ్ట్‌తో మోనోకాక్ ఫ్రేంతో 137 కిలోవాట్ (186 పిఎస్) గరిష్ట పవర్ ఔట్‌పుట్‌ని అందిస్తుందన్నారు. ఇది వేగవంతమైన యాక్సిలరేషన్, సెగ్మెంట్ ఫ్యూయల్ ఎకానమీలో అత్యుత్తమంగా ఉంటుందన్నారు. టిఎన్ఎ 2.0 లీటర్ 4 సిలిండర్ గ్యాసోలిన్ ఇంజన్ని ఎంపిక చేసిన గ్రేడ్‌ల్లో డైరెక్ట్ షిఫ్ట్ సీవీటీ కలిగి ఉండి 128 కిలోవాట్ల (174 పిఎస్‌ఔట్‌పుట్‌ను అందిస్తుందన్నారు. కుటుంబ అవసరాల కోసం డిజైన్ చేసిన, ఫీచర్ లోడ్ చేసిన కొత్త ఇన్నోవా హైక్రాస్ గ్లామర్, ధృడత్వం, సౌకర్యం, భద్రత అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉండి అన్నిసందర్భాల్లో ఉపయోగపడుతుందని చెప్పారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
ఆదివారం, 27 నవంబర్ 2022

### తప్పుడు పోస్టింగ్స్ పెడితే

## నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదు



పలాస, నవంబర్ 26 ప్రభాతవార్త : సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టింగ్స్ పెడితే నాన్ బెయిల్‌బుల్ కేసులు నమోదు చేస్తామని కాశీబుగ్గ సిఐ జి.శ్రీనివాసరావు హెచ్చరించారు. తన కార్యాలయంలో మీడియా సమా వేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పాత్రికేయులను పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ప్రమా దాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మైనర్ బాలబాలికలు వాహ నాలను నడిపితే వారి తల్లిదండ్రులకు వాహన యజమానికి శిక్ష తప్పదని హెచ్చరించారు. అలాగే ట్రిపుల్ రైడింగ్, అధిక సామర్థ్యమున్నరేస్ వాహనాలపై దృష్టి సారిస్తామన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే ప్రమాదాన్ని ముందే నివారించే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే భారీ మూల్యం చెల్లించక తప్పదన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం



పాతపట్నం, నవంబర్ 26 ప్రభాతవార్త : పాతపట్నంలో వైఎస్సార్ పార్టీ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించింది. స్థానిక బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అలంకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ దేశాలు మనల్ని పొందిన గొప్ప మేధావి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించే దినంగా మనం జరుపుకోవడం భారతీయుల అదృష్టమని, ఇటువంటి సంఘంలో మహానుభావుల జ్ఞాపకాలు స్మరిస్తూ వారి ఆశయాలకు వారసులుగా నిలవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజిసి గేదెల సూర్యం, కోఆప్షన్ డైరెక్టర్ మంచు చంద్రయ్య, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునుడు, ఎఎంసి వైస్ చైర్మన్ మద్దు తాతయ్య, టంకాల సుధాకర్, మజ్జి వరదరాజు, పెద్దింటి సుందరరావు, పెద్దింటి నగేష్, పైల బోగిరాజు,పిన్నింటి ఫాల్గుణ, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు ఘన నివాళి



కోటబొమ్మాళి, నవంబర్ 26 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు అధికారులు ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికను చదివారు. అలాగే తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికిపూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే స్థానిక కోర్టులో ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి సి.హరిప్రియా ఆదేశాలపై కోర్టు సూపరింటెండెంట్ ఎం.వెంకటరావు కోర్టు ఆవరణలో రాజ్యాంగ పీఠికను చదివి భారతదేశ ప్రజలుగా దేశ సార భౌమత్వాన్ని, ఐక్యతను కాపాడాలని సిబ్బందితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ ఎస్.రాజేశ్వరమ్మ, సిహెచ్‌డిటి రాము, కార్యదర్శులు, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

## జనసేన పార్టీ కండువా కప్పుకున్న పలువురు నేతలు



పాలకొండ, నవంబర్ 26 ప్రభాతవార్త : పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం, పాలకొండ, సీతంపేట మండలాల నుండి పలువురు నేతలు జనసేన పార్టీ కండువాను కప్పుకున్నారు. శనివారం జనసేన పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ వారిని కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు పాలవలస యశస్విని ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గతంలో పిఆర్‌పి జిల్లా మహిళా కోఆర్డినేటర్‌గా వున్న కర్రి కళ్యాణి, నేతలు కిమడి సురేష్, పొట్నూరు శంకర్ సవర సింహాద్రి, సవర గణేష్ , సవర రాజేష్, జడ్డు దిలిప్ తదితరులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లో తీసుకువెల్లి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపుకు కృషిచేయాలని నాదెండ్ల వారికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జనసేన జాని, పోరెడ్డి ప్రశాంత్, పొట్నూరు రమేష్, జామి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి దేశం పార్టీతోనే సాధ్యం

### – ఎంపి రామ్మోహన్‌నాయుడు



కంచిలి, నవంబర్ 26 ప్రభాతవార్త : ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం కంచిలి మండలం మఠం సరియాపల్లి మోడల్ స్కూల్ వసతి గృహంలో ఎంపి ల్యాడ్స్ పది లక్షలు నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ఓ మినరల్ వాటర్ సోలార్ విద్యుత్ సరఫరాను ఎమ్మెల్యే బెందాళం అశోక్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు వీరిద్దరికీ ఘనస్వాగతం పలికారు. ఎంపి రామ్మోహన్‌నాయుడు పాఠశాలలో గల అంబేద్కర్ విగ్రహానికి, సరస్వతి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో అన్ని మోడల్ పాఠశాలలకు ఎంపి నిధులతో ఆర్ఓ ప్లాంట్ సోలార్ విద్యుత్ సరఫరాను పంపిణీ చేసినట్లు చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా విద్యార్థులకు మంచినీరు అందించాలనే ఉద్దేశ్యంతో చదువుకునేటప్పుడు విద్యుత్‌కు అంతరాయం లేకుండా ఉండేందుకు ఈ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎంఎస్‌పల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర్‌పాడి, బుడ్డెపు భాస్కర్‌రెడ్డి, బుడ్డెపు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# ధమాకా నుంచి డు డు. సాంగ్



మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్ త్రినాధరావు నక్కి, మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. రవితేజ సరసన టాలీవుడ్ భామ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని టిజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తు న్నారు.. ఇప్పటికే విడుదలైన ధామా కా పాటలు, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో సినిమాపై భారీ అంచనాలు పెంచాయి.. ధమాకా నుంచి విడుదలైన డు డు సాంగ్ ప్రోమో పాటపై అంచనాలు పెంచింది. శనివారం పూర్తి పాటను విడుదల చేశారు. బీమ్స్ సిసి రోలియో ఈ పాటను మాస్ మహారాజా రవితేజ ఫ్యాన్స్‌కు కిక్ ఇచ్చే ఎక్స్‌ట్రార్డినరీ మాస్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. ఈపాటలో రవితేజ స్టైలిష్ డ్యాన్స్ మూమెంట్, స్వాగ్ మైండ్ బ్లోయింగ్‌గా ఉన్నాయి.. రామ జోగయ్యశాస్త్రి సాహిత్యం ఈచిత్రంలో రవితేజ పవర్‌ఫుల్ రోల్‌ని తెలియ జేస్తోంది.. ఈ పాటను పృధ్వీ చంద్ర ఫెంటాస్టిక్‌గా అలపిం చారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అండ్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై రూపొందుతోంది.. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహ రిస్తున్నారు. డిసెంబర్ 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# 'ఎపి04 రామాపురం' ట్రైలర్ విడుదల

ఆర్ఆర్ క్రియేటివ్ క్రియేషన్స్ పతాకంపై ఎస్వి శివరెడ్డి సమర్పణలో రామ్‌జాక్కల, అకిల ఆకర్షణ, సిఎన్‌రాజ్, సునీల్ మల్లెం, నటీనటులుగా హేమ రెడ్డి దర్శకత్వంలో రామ్‌రెడ్డి అంధూరి నిర్మించిన చిత్రం ఎపి04 రామాపురం.. ఈసినిమా టైటిల్, మోషన్ పోస్టర్లను ప్రముఖ సినీ, రాజకీయ నాయకులు ఆవిష్కరించారు.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్, జెస్సీలతపాటునటుడు పృధ్వీ పాల్గొన్నారు. నిర్మాత



మాట్లాడుతూ, చిన్నసినిమా పెద్ద సినిమా అని కాకుండా మా సినిమాను ఎంకరేజ్ చేయటానికి వచ్చిన అందరికీ థాంక్స్ అన్నారు. మాకున్న చిన్న బడ్జెట్‌లో ఈసినిమాను చేశామని, ఇంకొంచెం ఎక్కువ డబ్బులు ఉటే ఇంకా మంచి సినిమా తీసేవాళ్లమన్నారు.. మా సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, 19 ఏళ్ల అపుడు సినిమా రాయటం స్టార్ట్‌చేశానని, 23 ఏళ్లకు డైరెక్షన్ చేశానన్నారు. సినిమా ఇండస్ట్రీలో సపోర్ట్ ఉండదని అంటారని, కానీ నా సినిమా కోసం ఇంతమంది వచ్చి ఎంకరేజ్ చేశారని అందుకు చాలా పెద్ద థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్, నటుడు పృధ్వీరాజ్, బిగ్‌బాస్ జెస్సి, హీరో నందు తదితరులు మాట్లాడారు.

# వచ్చేనెల్లో రాబోతున్న 'పంచతంత్రం'

డాక్టర్ బ్రహ్మానందం, స్వాతిరెడ్డి , సముద్రఖని రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్, నరేష్ అగస్త్య, దివ్య ద్రిష్టి ,వికాస్‌ముప్పల తదితరులు నటిస్తున్న యాంథాలజీ పంచతంత్రం.. టికెట్ ఫ్యాక్టరీ ఒరిజినల్స్ పతాకాపలై అఖిలేష్ వర్ధన్, సృజన్ యరబోలు నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి హర్ష పులిపాలక దర్శకత్వం వహిస్తున్నారు.. డిసెంబర్ 9న ఈచిత్రం గ్రాండ్‌గా రిలీజ్‌కానుంది.. శనివారం ఈసినిమాట్రైలర్‌ను స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న విడుదల చేసి యూనిట్‌కు అభినందనలు తెలిపారు. పంచతంత్రం ట్రైలర్ ను గమనిస్తే.. ఇది 5 జ ంటలకు సంబం ధించిన కథ అని అర్ధమవుతుంది. డాక్టర్ బ్రహ్మానందం ఈ అయిదు కథలకు పంచేంద్రియాలు అనే పేరుపెట్టి తన కోణంలో స్టార్ట్‌చేస్తారని ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది.. జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఉంటాయి.. సంతోషాలే కాదు, బాధలు కూడ వస్తుం టాయి.. అలా వచ్చినపుడు మనం వాటిని ఎలా స్వీకరించాం.. మన పనులను ఎంత బాధ్యతగా పూర్తిచేస్తూ ముందుకెళ్లామనేది కథాంశం అని క్లియర్‌గా తెలుస్తుంది.. సినిమాలో మనకు కన్పించబోయే అయిదు జంటలకు ఒక్కో కథ.. ఒక్కోరకమైన ప్రయాణం.. అవన్నీ ఎలాంటి ముగింపుతో ఎండ్ అయ్యాయనే పంచతంత్రం సినిమా ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా హార్ట్ టచింగ్ ఎమోషన్స్‌తో ముందుకు సాగుతుంది.. ప్రతి కథలో మన చుట్టూ ఉన్న సమాజాన్ని అందులో వ్యక్తుల వ్యక్తిత్వాలను దర్శకుడు హర్ష ఎంతో అర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లినట్టు తెలుస్తోది.. ఇలాంటి ఫీల్‌గుడ్ యాంథాలజీని దర్శకుడు ఎలా ట్రీట్ చేశారనే ఎగ్జయిట్‌మెంట్ కూడ కలుగుతుంది..విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది.







# లవ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'నేనెవరు'



కౌశల్ క్రియేషన్స్ పతాకంపై భీమి నేని శివప్రసాద్, తన్నీరు రాంబాబు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం నేనెవరు.. యువ ప్రతిభాశాలి నిర్ణయ్ పల్నాటి దర్శకత్వంలో లవ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈచిత్రంరూపొందుతోంది.. ఈచిత్రానికి పూనమ్ చంద్, కుమావత్, కిరణ్‌కుమార్ మోటూరి సహనిర్మాతలు. ప్రముఖ ఎడిటర్ దివంగత కోలా భాస్కర్ తనయుడు కోలా బాలకృష్ణ హీోగా, సాక్షిచౌదరి హీరోయిన్‌గా నటిస్తు న్నారు. తనిష్క్ రాజన్, గీత్ షా,భాహుబలి ప్రభాకర్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తు న్నారు. రాధ గోపీ తనయుడు ఆర్‌జి సారధి ఈచిత్రం ద్వారా సంగీత దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం డిసెంబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోది. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. లవ్, సస్పెన్స్ అండ్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందింది.. ఈచిత్రం కచ్చితంగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి పంచుతుందని దర్శకుడు నిర్ణయ్ పల్నాటి తెలిపారు.. హీరో కోలా బాలకృష్ణ, దర్శకుడు నిర్ణయ్, సంగీత దర్శకుడు ఆర్‌జి సారధిలకుచాలా మంచి పేరు తెసు_్తందని నిర్మాతలు భీమినేని శివప్రసాద్, తన్నీరు రాంబాబు పేర్కొన్నారు. ఈచిత్రంలోరాజా రవీంద్ర, దిల్ రమేష్, డిఎస్ రావు, తాగుబోతు రమేష్, వేణు, సుదర్శన్‌రెడ్డి, నీరజ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.

# మాస్ కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్: హీరో విష్ణు విశాల్

**హీరో విష్ణు విశాల్ హీరోగా చెల్ల అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫ్యామిలీ, స్పోర్ట్స్ డ్రామా 'మట్టికుపస్తీ'.. ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్.. ఆర్‌టి టీమ్ వర్క్స్ , విష్ణువిశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.. ఈ నేపథ్యంలో హీరో విష్ణు విశాల్ మీడియాతో మాట్లాడారు.**



**'మట్టి కుస్తీ' గురించి చెప్పండి?**

మట్టి కుస్తీ భార్యభర్తల ప్రేమకథ.. భార్యభర్తల మధ్య జరిగే ఇగో కుస్తా కథలో కుస్తీ స్పోర్ట్స్ కూడ భాగంగా ఉంటుంది.. కేరళలో మట్టికుస్తీ అనే స్పోర్ట్ ఉంది. ఇందులో హీరోయిన్ కేరళ అమ్మాయి.. అలా ఈచిత్రానికి మట్టికుస్తా. అనే పేరుపెట్టాం.. పెళ్లి తర్వాత భార్యభర్తలకు కొన్ని అంచనాలు ఉంటాయి.. ఆ ంచాలను అందుకోలేనపుడు ఇగోలు మొదలవుతాయి.. మట్టికుస్తీ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీఎంటర్‌టైనర్. స్పోర్ట్స్ కూడ లైట్ హార్టెడ్‌గా ఉంటుంది. సినిమాచాలా వినోదాత్మకంగా ఉంటుంది. మట్టికుస్తా నా కెరీర్‌లో మొదటి అవుట్ అండ్ అవుడ్ మాస్ కమర్షియల్ మసాలా ఫిల్మ్..

**స్పోర్ట్స్ 20 నిమిషాలే ఉంటుందా?**

ఇందులో చాలా సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్ ఉంటాయి.. స్పోర్ట్స్ ఇరవై నిమిషాల కంటే ఎక్కువే ఉంటుంది.. ఇందులో నేను కబడ్డీ ప్లేయర్‌ని, కానీ కుస్తా ఆటకు వెళ్తాను.. అలా ఎందుకు వెళ్లాల్సి వచ్చిందో.. సినిమా చూసినపుడు ఇది చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది.. మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ బలంగా ఉంటాయి.. ట్రైలర్‌లో వెయ్యి అబద్ధాలాడైనా ఒక పెళ్లి చేయమని చెప్పారు.. కానీ రెండు అబద్ధాల ఆడి ఈ పెళ్లి చేశాం.. అని డైలాగ్ ఉంటుంది.. ఈ రెండు అబద్ధాలు మీకు సినిమా చూసినపుడు తెలుస్తాయి. ఈసినిమా ట్రైలర్ కట్ చేయటం నా కెరీర్‌లో పెద్ద సవాల్‌గా అన్పించింది.. సర్‌ప్రైజ్ రివీల్ చేయకుండా కంటెంట్‌ను చెప్పటం ఒక ఛాలెంజ్.. ఫస్ట్‌ఉలక్ నుంచి ట్రైలర్ విడుదల చేయటం వరకు చాలా జాగ్రత్తలు తీసుకున్నాం.. ఫస్ట్‌లుక్ చూస్తే ఇది స్పోర్ట్స్ మూవీ అన్పించింది.. తర్వాత ఒక్కొక్కటిగా రివీల్ చేస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచి థియేటర్‌లో చూడాలనే ఆసక్తిని కల్గించే ప్రయత్నంచేశాం..

**భార్య భర్తల నేపథ్యం అంటే హాస్యానికి కూడ అవకాశం ఉంటుంది కదా?**

మట్టికుస్తీలో కూడ చాలా కామెడీ ఉంది.. ఒక రిలేషన్‌షిప్‌లో ఉన్నపుడు కచ్చితంగా ఇగో ఉంటుంది.. అయితే ఇందులో ఆడ, మగ సమానమని చెప్పే సందేశం కూడ ఉంది.. అయితే దీన్ని ఒక సందేశంలా కాకుండా వినోదాత్మకంగా చెప్పాం.. మహిళా ప్రేక్షకులు కూడ ఈచిత్రాన్ని చాలా ఇష్టపడతారు..

**రవితేజ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

ఎఫ్ఐఆర్ సినిమాను తెలుగులో విడుదల చేసే సమయంలో ఒక ఫ్యామిలీ ఫ్రెండ్ ద్వారా రవితేజగారిని కలిశాను. నేను చేసే సినిమాలు రవితేజ గారికిచాలా నచ్చాయి.. ఎఫ్ఐఆర్ ట్రైలర్ ఆయనకు చాలా బాగా నచ్చింది. ఆసినిమాను ప్రజెంట్ చేశారు. ఆ సమయంలోనే తక్వాత ఏం చేస్తున్నావని అడిగారు. ఇపుడు ఈ లైన్ చెప్పాను.. అది వినగానే కచ్చితంగా విజయం సాధిస్తుందని ప్రోడ్యూస్ చేస్తా నని అన్నారు. అలా జర్నీ మొదలైంది.. రవితేజగారు నన్ను ఎంతో నమ్మారు.. 14ఏళ్లుగా తమిళ ఇండస్ట్రీలో ఉన్నాను.. ఏదైనా ఒక ప్రాజెక్టు గురించి ఎవరినైనా కలిస్తే నా బిజినెస్, మార్కెట్ గురించిమాట్లాడేవారు. కానీ రవితేజ గారు ఒక్క మీటింగ్‌లో నన్ను సంపూర్ణంగా నమ్మారు. ఆయన నమ్మకం నాకు ఎంతో కాన్ఫిడెన్స్ ఇచ్చింది.. ఆయనకి మనసులో ఎపుడూ ప్రత్యేకస్థానం ఉంటుంది.

**డ్రీమ్‌రోల్స్ ఏమైనా ఉన్నాయా?**

క్రికెటర్‌గా చేయాలని ఉంది.సూపర్‌హీరో పాత్ర చేయాలని ఉంది.

**ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీపై తమిళ ఇండస్ట్రీ దృష్టికోణం ఎలా ఉంది?**

ప్రతి ఇండస్ట్రీకి ఒ యూనిక్ నెస్ ఉంటుంది.. బాహుబలితో తెలుగు సినిమా ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.ఆర్ఆర్ ఆర్, పుష్ప, కేజీఎఫ్, కాంతారా, విక్రమ్, సిఎస్ 1 ఇలా అన్ని పరిశ్రమల నుంచి మంచి చిత్రాలు వస్తున్నాయి. ఇపుడు సౌత్‌లో గొప్ప వాతావరణం ఉంది. సౌత్ గురించి మాట్లాడుకోవటం చూస్తున్నాం.

**కొత్త సినిమాల గురించి?**

నా నిర్మాణంలో ఇంకా మూడు చిత్రాలు ఉన్నాయి. మోహన్‌దాస్ చిత్రం చిత్రీ కరణలోఉంది.. సత్య జ్యోతి దర్శకత్వంలో ఓ సినిమా ఉంటుంది. జనవరిలో మరోసినిమా ప్రకటన వస్తుంది. అంతే కాకుండా రజనీకాంత్‌గారి లాల్ సలాం చిత్రంలో నటిస్తున్నా.

# వరుస ప్రాజెక్టుల్లో యంగ్ హీరో



టాలీవుడ్ యంగ్ సెన్సే షన్ హీరో కిరణ్ అబ్బవరం ఇపుడు వరుస హిట్ చిత్రాలతో కెరీర్‌లో అడుగులు వేస్తున్నారు.. 2019లో 'రాజావారు రాణిగారు'తో ఎంట్రీ ఇచ్చిన ఈ హీరో ఆ సినిమా మంచి హిట్ అందుకోవటంతో యువతను ఆకట్టుకున్నారు. 2021లో కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఎస్ఆర్ కల్యాణ మండపం బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్ల రాబట్టుకుంది.కాగా ఈ ఏడాదిలో ప్రేమకథ. కమర్షియల్ సినిమా తర్వాత ఆయన కాన్సెప్ట్ బేస్డ్‌థ్రిల్లర్ సెబాస్టియన్ పిసి 524ను ప్రయత్నించారు. ఇందులో ఆయన నైట్ బ్లైండ్ పోలీసు పాత్రలో ఆకట్టుకున్నారు. ఆ తర్వాత సమ్మతమే, హిట్ అందుకుంది.. ఈచిత్రం మల్టీప్లెక్స్ ప్రేక్షకులను ఎంతగానో అలరించింది.. సెప్టెంబర్‌లో విడుదలైన నేను మీకు బాగా కావాల్సినవాడిని విడుదలైంది. మైత్రీ మూవీ మేకర్స్, గీతా ఆర్ట్స్, ఏఎం రత్నం, ఏషియన్ సినిమాస్ వంటి బ్యానర్లలతో ఆయన లైనప్‌ను పరిశీలిస్తే తెలుస్తోంది.. 2023లో ఫుల్ బిజీగా వరుస ప్రాజెక్టులను లైన్‌లో పెట్టారాయన.. కాగా వినరో భాగ్యము విష్ణుకథపై అందరి దృష్టి ఉంది. దీని తర్వాత మరో 2 సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి..



# 'ఇంటింటి రామాయణం' టీజర్

ప్రముఖ తెలుగు ఓటిటి 'ఆహా'కు తోడుగా ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ చేతులు కలిపింది. వీరి కాంబినేషన్‌లో రూపొందిన తెలుగు ఒరిజినల్ ఫిల్మ్ ఇంటింటి రామాయణం.. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఆహాలో డిసెంబర్ 16 నుంచి స్ట్రీమింగ్‌కానుంది.. ఈ మూవీ టీజర్‌ను తాజాగా విడుదల చేశారు.. ప్రముఖ దర్శకుడు మారుతి ఈసినిమాకు షో రన్నర్‌గా వ్యవహరించారు. టీజర్ లాంచ్ సందర్భంగా మారుతి మాట్లాడారు.. ఆహాలో ఇంతకు ముందు త్రీ రోజెస్‌ను రూపొందించిన సంగతి తెలిసిందే అన్నారు. ఆ అనుభవంతో చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఇంటింటి రామాయణంను రూపొందించినట్టు తెలిపారు. ఈ కథ మీ హృదయానికి హత్తుకోవటమే కాకుండా, మీరు ప్రేమించిన వ్యక్తుల్లో గడిపిన మధుర క్షణాలను గుర్తుకుతెస్తుందన్నారు.. నేటి రోజుల్లో మన వ్యక్తిగత జీవితాల్లోని భావోద్వేగాలను ఎమోజీల రూపంలో వ్యక్తంచేస్తున్నామని, కానీ ఆహాలో రాబోతున్న ఈ ఇంటింటి రామాయణం సినిమాను వీక్షించేటపుడు మీ ఇంటి సభ్యులకు ఫోన్‌చేసి మాట్లాడతారన్నారు.. ఒకవేళ వారు ఇతర ప్రాంతాల్లో ఉంటే వెంటనే టికెట్ బుక్ చేసుకని వెళ్లి వారిని కలుసుకుకోవాలనే కోరిక కలుగుతుందన్నారు. అంత సరళంగా అందరికీ అర్ధమయ్యేలా ఉండటమే ఈసినిమాకు ప్రధాన బలం అన్నారు.. మనం ఇది వరకు చూసిన గ్రామీణ మధ్యతరగతి జీవిత కథలను ప్రతిబింభించే సినిమాయే ఇంటింటి రామాయణం అన్నారు.. కరీంనగర్ నేపథ్యంలో సినిమా తెరకెక్కిందన్నారు. ఇప్పటికే ఆహా క్యాటలాగ్‌లో ఎన్నో విలువైన చిత్రాలున్నాయని, వాటి సరసన ఇంటింటి రామాయణం కూడ చేరనుందని అన్నారు. డిసెంబర్ 16నుంచి అందరూ వీక్షించవచ్చని అన్నారు.



## 60 కోట్ల 15 లక్షలతో అంచనా బడ్జెట్



కురుపాం, నవంబర్ 26 ప్రభాతవార్త : కురుపాం మండల పరిషత్ 2023-24నకు రూ.60 కోట్లు, 15 లక్షలతో అంచనా బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం 2022-23 సవరణ బడ్జెట్, 2023-24అంచనా బడ్జెట్‌పై ఎంపిపి శెట్టి పద్మావతి ఆధ్వర్యంలో బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ వి.వి శివరామప్ప విద్య, మహిళా, సంక్షేమం, నీటి సరఫరా, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, సామాజిక భద్రత సంక్షేమం పెన్షన్లు, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, ఇతర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలకు ఇంతవరకు ఖర్చు పెట్టిన బడ్జెట్ 48 కోట్ల ఎనిమిది లక్షల 97 వేలు కాగా రానున్న సంవత్సరానికి 60 కోట్ల 15 లోలు 84 వేల రూపాయలు అవసరమైనటువంటి అంచనా బడ్జెట్‌ను చదివి వినిపించారు. ఈ బడ్జెట్‌ను సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపిలు బి.అన్నాజీరావు, ఎ.రంగారావు మండలంలో గల ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

### దళితులు, క్రైస్తవుల మనోభాలను దెబ్బతీసేలా వ్యవహరించిన

## రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

### – సిపిఎం మండల కార్యదర్శి బి.వి.రమణ డిమాండ్



గరుగుబిల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త : దళితులు, క్రైస్తవులు మనోభాలను దెబ్బతీసేలా వ్యవహరించిన గరుగుబిల్లి మండల రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి, తొలగించిన జీసస్ మేరీమాత విగ్రహాలను పునరుద్ధరించాలని సిపిఎం మండల కార్యదర్శి బి.వి.రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గరుగుబిల్లి మండల తహాశీల్దార్ కార్యాలయం ఎదుట దళితులు, క్రైస్తువులతో ర్నా నిర్వహించి అనంతరం ఉప తహాశీల్దార్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లిభద్ర రెవెన్యూ పరిధిలోని కొండపోరంబోకు స్థలంలో గత పది సంవత్సరాలుగా దివ్య కారుణ్య పుణ్యక్షేత్రం ఏర్పాటు చేసుకుని క్రైస్తువులు భక్తి శ్రద్దలతో పూజా కార్యక్రమం నిరంతరం నిర్వహిస్తున్నారు. ఆ ప్రాంత అభివృద్ధికి గరుగుబిల్లి, పార్వతీపురం, కొమరాడ, వీరఘట్టం మండలాలతో సహ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు లక్షలాది రూపాయలు చందాలు రూపంలో వసూలు చేసుకుని ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని ఈ కార్యక్రమాలు అన్నింటిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ శాఖాధికారులు కూడా బాగస్వాములు అయ్యారని అంతటి పుణ్యక్షేత్రంగా నిస్తున్న ఆ ప్రాంతానిన గురువారం రాత్రి గరుగుబిల్లి మండల తమశీల్దార్ ఇతర రెవెన్యూ అధికారులు ధ్వంసం చేయడం పట్ల బి.వి.రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులు క్రైస్తువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించే అధికారం అధికారులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు? కారుణ్య దివ్య పుణ్యక్షేత్రాన్ని మినహాయించి మిగిలిన స్థలం ఫారెస్టు అదికారులకు అప్పగించుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు అహంకారంతో కూలగొట్టిన విగ్రహాలను వెంటనే పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఫాదర్ ప్రసాద్ మట్లాడుతూ అనేక మంది క్రైస్తువుల త్యాగాల ఫలితగా ఈ పుణ్య క్షేత్రం ఏర్పాటు చేయబడ్డదని దీనిని అధికారులు ఇలా కూలదోసి, స్వరూపాలను ధ్వంసం చేయడం మమ్మల్ని చాలా బాధ పెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తమ నిర్ణయాన్ని పునరాలోచించుకుని ఈ స్థలంలో పూజా కార్యక్రమాలు యధా విధిగా నిర్వహించుకునేందుకు క్రైస్తవులు, దళితులకు అవకాశం కల్పించాలని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బొండపల్లి ప్రసాదరావు, బోనెల వెంకటి, గొర్లి దాసు, అర్లప్ప, పకీరు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రైస్తువులు దళితులు పాల్గొన్నారు.

## జీడి తోటలలో ప్రయోగాత్మకగా ప్రకృతి వ్యవసాయం సాగు



పాచిపెంట,నవంబర్ 26 ప్రభాతవార్త : జీడితోటలో ప్రయోగాత్మకంగా ప్రకృతి వ్యవసాయ సాగు ఎంతో లాభదాయకమని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. మండలంలో శనివారం కంకణాపల్లి ఏజెన్సీ గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న జీడి పంటలు టి దోమ ఆశించడం వలన జీడి తోటలో పూత రాలిపోయిన చెట్టుకు కనీసం కేజి జీడిపెక్కలు రాని పరిస్థితి దాపురిస్తుందని ఆయన అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఉందని రైతులు ఇప్పటి నుంచి జాగ్రత్త వహిస్తే తప్పనిసరిగా మంచి దిగుబడి వస్తుందని ఆయన అన్నారు. ఏరాపటు చేసిన రైతు సమావేశంలో మాట్లాడుతూ జీడి తోటలలో మగ పుష్పాలు ఆడ పుష్పాలతో పాటుగా ద్విలింగ పుష్పాలు కూడా ఉంటాయని మగ పుష్పాలు ముందుగా రాలిపోతాయని కాబట్టి పుష్పడిదిలింగ పుషాప్పలపై పడి ఫలదీకరణం చెందాలంటే కీటకాల సహయం చాలా అవసరమని కానీ ఈ దశలోనే టీదోమ తేనెమంచు పురుగు వంటి వాటి నివారణకు రైతులు ఎక్కువగా రసాయనాలు వాడుతున్నారని వీటి వలన ఫలదీకరణకు ఉపయోగపడే కీటకాలు కూడా చనిపోతున్నాయని కాబట్టి ప్రకృతి సేద్య పద్దతులు ద్వారా జీడి తోటలలో దిగుబడులను గణనీయంగా పెంచుకోవచ్చని వ్యవసాయ అధికారి తెలిపారు. ముందుగా రసం పీల్చు పురుగులు ఆశించకుండా పేడ మూత్రం ఇంగువ ద్రావణాన్ని పిచికారి చేసుకోవానలి తదుపరి పది రోజులకు పుల్లటి మజ్జిగ ఆ తరువాత పది రోజులు వ్యవధిలో పంచవ్య రెండుసార్లు పిచికారి చేసినట్లయితే జీడి తోటలలో ఆశాజనకమైన దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకృతి సేద్య ప్రతినిధులు మాట్లాడుతూ జీడి తోటలు సుమారుగా ఈ గ్రామంలో యాభై ఎకరాలు ఉన్నాయని వాటికి కావాల్సిన కషాయాలను సిద్ధం చేసి ఉంచుతామని రైతులు తప్పకుండా పిచికారి చేసుకోవాలని సూచించారు.

### అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా

## వైకాపా ప్రభుత్వం పనిచేస్తోంది

### – అంబేడ్కర్‌కి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే అలజంగి



పార్వతీపురం, నవంబర్ 26 ప్రభాతవార్త : మహోన్నత ఆశయంతో రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌కి 73 రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజలు స్వేచ్ఛా స్వాంత్ర్యాలతో జీవించేందుకు రాజ్యాంగంలో పేర్కొనే అంశాలే ప్రధాన కారణంగా ఉన్నాయన్నారు. రాజ్యాంగంలో పీటిక, ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక బాధ్యతలు ప్రజలకు కవచాలైతే మిగిలిన విభాగాలు రాజ్యాంగాన్ని తీర్చిదిద్దాల్సిన మార్గాలను, రాజ్యాంగంలో జీవించే హక్కు అందరికీ సమానంగా రక్షణ కల్పించే హక్కు, స్వేచ్ఛ, దోపిడీకి వ్యతిరేకంగా రక్షణ, ఇష్టమైన మతాన్ని అనుసరించే హక్కు, అల్పసంఖ్యాక వర్గాలకు రక్షణ, ఆ హక్కుల్ని పొందడానికి దేశ ఉన్నత న్యాయస్థానానికి వెళ్లే ప్రత్యేక హక్కు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంబేడ్కర్ ఆలోచన విధానంతో అణగారిన వర్గాల అభ్యున్నతే పని చేస్తోందన్నారు. ఎస్.సి,ఎస్.టి బి.సి, మైనారిటీ వర్గాలను సామాజిక, రాజకీయ, ఆర్థిక పారిశ్రామిక అభివృద్ధిలోకి తీసుకురావాలనే ధ్యేయంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ ఛైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, మూడు మండలాల పార్టీ అద్యక్షులు బొంగు చిట్టిరాజు, ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశయాల ప్రతిబింబమే రాజ్యాంగం



గజపతినగరం, నవంబర్ 26 ప్రభాతవార్త : కోట్లాది మంది భారత ప్రజల ఆశయాల ప్రతిబింబమే రాజ్యాంగమని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో చేపట్టిన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆయన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వ విధివిధానాలు కోసం చట్టాలు రూప కల్పన మాత్రమే కాదన్నారు. ప్రపంచంలో అతిపద్ద రాజ్యాంగం మనదేనన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కృషి పట్టుదల కారణంగానే మహోన్నతమైన రాజ్యాంగాన్ని రూపొందించుకోగలిగామన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంతో రాజ్యాంగం కీలక భూమిక పోషించిందన్నారు. రాజ్యాంగం రచించిన నేటికి 73 వేళ్ళు పూర్తి కావడం, దీనిని సమర్థవంతంగా అమలు చేయడం దేశ ఐక్యతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గారతవుడు, ఎఎంసి ఛైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, మండల పార్టీ అద్యక్షులు బూడి వెంకటరావు, వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ సామంతుల పైడిరాజు, పల్లి సంజీవరావు, మండల సురేష్, కర్రి నానాజీ, కర్రి రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి



శృంగవరపుకోట, నవంబర్ 26 ప్రభాతవార్త : ఎస్.కోట జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రత్యేక ఉప కలెక్టర్ సుదర్శన్ దొర తెలిపారు. మండలంలో శనివారం కొట్టాం, మామిడిపల్లి గ్రామంలో హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టాం, మామిడిపల్లి గ్రామాల్లో హసింగ్ లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలను ఉప కలెక్టర్ సుదర్శనదొర పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, డిసెంబర్ 21న రాష్ట్రం మొత్తం మీద లే అవుట్‌లలో సామూహిక గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని, ఆలోపు నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. అలాగే ఇప్పటి వరకు నిర్మించిన ఇళ్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయనున్నామ ని అందువలన ఇళ్ల నిర్మాణదారులు అవసరమైన ఆధార్, రేషన్ కార్డులను అందజేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీనివాసరావు, హౌసింగ్ ఎ.ఇ చినబాబు, సచివాలయం సిబ్బంది, కొట్టాం గ్రామ పెద్ద శానపతి చంద్రరావు పలువురు ఇళ్ల నిర్మాణ లబ్దిదారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అస్తవ్యస్త పాలన కొనసాగుతోంది

### – మాజీ మంత్రి పతివాడ



నెల్లిమర్ల, నవంబరు 26 ప్రభాతవార్త : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలో పాలన అస్తవ్యస్థంగా సాగుతున్నదని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకుడు పతివాడ నారాయణ స్వామినాయుడు విమర్శించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రామతీర్థం జంక్షన్‌లో మాజీ మంత్రి పతివాడతో పాటు పార్టీ నాయకులు వైసిపి పాలనా లోపాలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. జంక్షన్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పతివాడ ఆద్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పతివాడ మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన వక్రమార్గంలో పయనిస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యం కనుమరుగయిందని ఆయన ఆరోపించారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టులు చేయడం ఆనవాయితీగా మారిందని ఆయన విమర్శించారు. అభివృద్ధి కుంటుపడిందన్నారు. సంక్షేమ పథకాల అమలుపై ఆంక్షల కత్తి వేలాడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, భోగాపురం సామాజిక ఆసుపత్రి అభివృద్ధి కమిటి మాజీ ఛైర్మన్ పతివాడ తమ్మినాయుడు, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, పూసపాటిరేగ మండల కమిటి అద్యక్షుడు మహంతి శంకరరావు,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న,బొంతు వెంకటరమణ, జిల్లా మహిళా కార్యదర్శి కింతాడ కళావతి,నరవ రామలక్ష్మి, మహిళా నాయకురాలు చీకటి సుహాసిని,పొడుగు కృష్ణవేణి,కాళ్ల రాజశేఖర్, బగ్గ లక్ష్మణరావు, రామారావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన టీడీపీ



సాలూరు, నవంబర్ 26 ప్రభాతవార్త : రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా టిడిపి జాతీయ అద్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సిఎం జగన్మోహన్‌రెడ్డి రాజ్యాంగ వ్యతిరేక పాలనపై టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు జి.సంధ్యారాణి స్థానిక పెద్దవీధిలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ బొమ్మకు వినతి పత్రం అందించారు. శనివారం ఉదయం టిడిపి శ్రేణులతో అక్కడికి చేరుకుని సంధ్యారాణి చేతుల మీదుగా అంబేడ్కర్ బొమ్మకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలన చూసి ఏమిటి ఈ కర్మ అని ప్రజలు గగ్గోలు పెడుతున్నారని, నాడు ఫ్రీడమ్ ఫైటర్స్ ఎన్నో ఏళ్ళుగా నిర్మించిన వ్యవస్థను నేడు చిన్నాభినం చేస్తూ సిఎం వికృతానందం పొందుతున్నారన్నారు. ఏపిలో ప్రజాస్వామ్యం పరిహాసమైందని, ప్రజాస్వామయ్యవ్యవస్థలో ప్రజాస్వామ్యం మాయమైందని ఆవేదన చెందారు. ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాలరాసి, అనైతికమైన ప్రజాస్వామ్య విధానాల ద్వారా ప్రజల గొంతుకు ఆణిచి వేయాలని వైకాపా ప్రభుత్వం కుట్ర పన్నిందని, జగన్ పాలనలో హింస రాజ్య విధానం అయ్యిందని తెలియజేశారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, చిట్టి వేణు, ప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోలు దొరకక వినియోగదారులకు ఇక్కట్లు!



వేపాడ, నవంబర్ 26 ప్రభాతవార్త : మండల కేంద్రమైన వేపాడ పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ లేకపోవడంతో వాహనచోదకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్న తమకు బంకులో పెట్రోల్ వేయించుకుంటామని ఎంతో ఆశగా వస్తున్నామని తీరా వచ్చేసరికి సిబ్బంది పెట్రోల్ లేదని చెప్పడంతో ఏం చేయాలో తెలియని అయోమయ పరిస్థితిలో అనేక అవస్థలు పడుతున్నామని పలువురు వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బంకు నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో తరుచుగా ఈ సమస్య ఎదురవుతుందని ఒక్కొక్కసారి పది రోజుల పాటు పెట్రోల్ దొరకడం లేదని పలువురు వినియోగదారులు ఆరోపించారు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే సోంపురం-ఆనందపురం రహదారిలో ఉన్న ఈ బంకులో ప్రస్తుతం శుక్రవారం నుంచి పెట్రోలు దొరకడం లేదని సిబ్బందిని అడిగితే సోమవారం వస్తుందని చెప్పడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండల కేంద్రమైన వేపాడలో వినియోగదారుల అవసరాలు తీర్చలేని ఈ బంకును మార్పు చేయాలని లేనిచో నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుని నిత్యం వినియోగదారులకు పెట్రోల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మండలంలోని వాహన చోదకులు కోరుతున్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
ఆదివారం, 27 నవంబర్ 2022

### రాజ్యాంగ స్ఫూర్తిని

## ప్రతి ఒక్కరూ అర్ధం చేసుకోవాలి

### – జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి



విజయనగరం (ప్రభాత వార్త) : రాజ్యాంగంలో పీఠికలో పొందుపరిచిన అంశాలను ప్రతి ఒక్కరూ అర్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. మన దేశాన్ని గణతంత్ర ప్రజాస్వామ్యంగా తీర్చిదిద్దుకున్న రోజుగా జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం రాజ్యాంగ ప్రస్తావన ప్రతిజ్ఞను కలెక్టర్ చదవగా అధికారులంతా ఆమెతో పాటు చదివి ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదం పొందిన ప్రతి నవంబర్ 26న రాజ్యంగ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగు తోందన్నారు. రాజ్యంగ ప్రస్తావన చదవడం ద్వారా మన రాజ్యాంగ గొప్పతనాన్ని మనం అర్ధం చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, డిప్యూటీ కలెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు, సర్వే ఎడి త్రివిక్రమరావు, జిల్లా అధికారులు, పలు శాఖలకు చెందిన సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జెడ్పి ఛైర్‌పర్సన్



విజయనగరం (ప్రభాత వార్త) : తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డిని విశాఖపట్నంలో ఓ ప్రైవేటు హోటల్‌లో విజయనగరం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల విజయనగరం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్‌గా చిన్న శ్రీను నియమితులైన సందర్భంగా దుస్సాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. వైవి సుబ్బారెడ్డిని కలిసినవారిలో ఎస్.కోట నియోజకవర్గం వైసీపీ పార్టీ పరిశీలకులు కె.వి.సూర్యనారాయణరాజు (పులి రాజు) పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



విజయనగరం కలెక్టరేట్, నవంబర్ 26 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ వేదికలపై జరిగిన ఈ వేడుకల్లో భాగంగా రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అందులో భాగంగా స్థానిక జెఎన్టీయు-జివిలో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ బాబులు,ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీకుమార్‌లు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ప్రజాసేవ పట్ల అంకిత భావం,అనురక్తి ఉండాలని,అందరూ రాజ్యాంగానికి లోబడి పని చేయాలన్నారు.పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆయన శ్రమించిన తీరును వివరించారు. ప్రిన్సిపాల శ్రీకుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మిళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఎంతో శ్రమించారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు,వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలి



గంట్యాడ, నవంబర్ 26 ప్రభాతవార్త : జనసేన పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తవెలగాడ గ్రామంలో గల గ్రీన్ బ్రీజ్ రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలందరికీ అర్హత ప్రామాణికంగా ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందరినీ కలుపుకొనిపోతూ పనిచేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పని చేసే వారికి సముచిత స్థానాన్ని కల్పించడంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. గ్రామాల్లో భూ అక్రమణలు, దౌర్జన్యాలు, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పార్టీ దృష్టికి తీసుకొచ్చి కష్టపడి పని చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, ఎం.ఎస్.ఎన్.మాస్టర్, పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగ క్రీడల్లో శ్రీరాంనగర్ విద్యార్థులకు పతకాలు పంట



గరివిడి, నవంబర్ 26 ప్రభాతవార్త : ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగరంలో జరిగిన క్రీడా వేడుకల్లో శ్రీరాంనగర్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న వికలాంగ పాఠశాలల విద్యార్థులకు పతకాల పంట పండింది. వందమీటర్లు, 200 మీటర్లు పరుగు పందాల్లో ప్రధమ బహుమతులు క్యారమ్స్, చెస్ పోటీల్లో ప్రథమస్థానాలు సాధించిన విద్యార్థులు తొమ్మిది పతకాలు సాధించి తమ ప్రతిభను ప్రదర్శించుకున్నారు. క్యారమ్స్‌లో, 200 మీటర్ల పరుగు, 80 మీటర్ల పరుగులో ద్వితీయసాథనాలు ఈ పాఠశాల విద్యార్థులు సాధించి తమ పాఠశాల కీర్తిని జిల్లాస్థాయిలో ఇనుమడింపజేశారు. షాట్‌పుట్ బాలుర విభాగంలోనూ ఈ పాఠశాల విద్యార్థి ప్రథమస్థానాన్ని సాధించారు. వికలాంగ విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడల్లో బహుమతులు సాధించడం పట్ల సంస్థ ఉపాధ్యక్షులు జి.రామకృష్ణ, ఫేకర్ సిఇ ఎం.ఎస్.ఎస్‌శర్మ శ్రీరాం విద్యాపీఠ్ కార్యదర్శి టి.కమలాకరరావు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. అలాగే పి.కుమార్‌తోపాటు పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన, ఉపాధ్యాయ బృందానికి శర్మ, రామకృష్ణ కమలకరరావులు ప్రశంసించారు. జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కూడా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.




# రెండో వన్డేపైనే టీమిండియా ఫోకస్

## నేడు హామిల్టన్‌లో భారత్ వర్సెస్ కివీస్

**హామిల్టన్:** న్యూజిలాండ్‌తో భారత్ తలపడే రెండో వన్డే మ్యాచ్‌కు వర్షం గండం పొంచి ఉంది. ఆక్లాండ్ వేదికలో తొలిమ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో ఓడిన భారత్ రెండో వన్డేపై కన్నేసింది. సిరీస్‌లో నిలవాలంటే గబ్బర్‌సేన ఈమ్యాచ్ గెలవాలి. అలాగే కివీస్‌జట్టుకూడా తొలిమ్యాచ్ విజయంతో మంచి జోరుమీదుంది. రెండోమ్యాచ్‌గెలిచి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసంచేసుకోవాలని చూస్తోంది. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం గండం పొంచి ఉంది. ఇపుడు రెండో వన్డే ఆదివారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కానున్నది. దీనితో హామిల్టన్‌లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. మైదానంలో హైటెక్‌డ్రైనేజి వ్యవస్థ ఉంది. ఉష్ణోగ్రతలు 16 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతుండగా గంటకు 17 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. హామిల్టన్ సెడెన్‌పార్క్ పిచ్ బ్యాటింగ్‌కు సానుకూలంగా ఉంటుంది. ఈ గ్రౌండ్ బ్యాటర్లకు మంచిదే. ఇక్కడ సగటు స్కోరు 240గానే ఉంది. ఇటీవలే నెదర్లాండ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో కివీస్ 333 పరుగుల భారీస్కోరు చేసింది. మైదానం బౌండరీలు చిన్నగా ఉండటం బ్యాటర్లకు కలిసొస్తుంది. 2020 నుంచి మూడు వన్డేలుజరిగాయి. వీటిలో రెండుసార్లు 330కిపైగా స్కోరుచేసారు. ఒకసారి టీమిండియా 347 పరుగులుచేసింది.

భారత్‌పరంగా తుదిజట్టులో శిఖర్‌ధావన్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్‌యాదవ్, దీపక్‌హుడా, రిషబ్‌పంత్, సంజూశాంసన్, వాషింగ్టన్‌సుందర్, శార్దూల్‌ఠాకూర్, దీపక్‌చాహర్, ఉమ్రాన్ మాలిక్, అర్షదీప్‌సింగ్, యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారు. న్యూజిలాండ్ జట్టులో ఫిన్ అలెన్ దేవాన్ కాన్వే, కేన్ విలియమ్సన్; టామ్ లాథమ్, డారిల్‌మిచెల్, గ్లేన్‌ఫిలిప్స్, జేమ్స్‌నీషమ్, మిచెల్ వాంట్నర్, టిమ్‌సౌథీ, మ్యాట్‌హెన్రీ, లాకీ ఫెర్గుసన్‌లు ఉన్నారు.



# భార్య గెలుపుకోసం రంగంలోకి జడేజా

**అహ్మదాబాద్:** గాయంతో భారత జట్టుకు దూరం అయినా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా తన భార్య గెలుపు బాధ్యతలు భుజానకెత్తుకున్నాడు. గుజరాత్ అసెంబ్లీకి జడేజా భార్య రివాబా జడేజా బిజెపి అభ్యర్థిగా జామ్‌నగర్ నార్త్ నియోజకవర్గంనుంచి పోటీలో ఉంది. ఆమెకు మద్దతుగా ఇపుడు జడేజా నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారంచేస్తున్నాడు. జామ్‌నగర్ నార్త్‌నియోజకవర్గంలో జడేజా శనివారం తన సతీమణితోకలిసి ప్రచారంలో పాల్గొన్నాడు. ఆరుర్యాలీల్లో బిజెపిని గెలిపించాలని ఓటర్లను కోరాడు. అయితే జడేజా సోదరి నైనా కాంగ్రెస్ తరపున పోటీచేస్తోంది.



వదినామరదళ్లపోటీ జామ్‌నగర్ నార్త్‌నియోజకవర్గంలో మరింత ఎన్నికల వేడిని పెంచింది. ఎన్నికల ప్రచారంలో చిన్నపిల్లలను వాడుతోందని వదిన రివాబాజడేజాపై నైనా విమర్శలు చేస్తోంది. కాంగ్రెస్‌తరపున నైనా పార్టీ టికెట్ ఆశించినా కాంగ్రెస్ హైకమాండ్‌మాత్రం బిపిందర్‌సింహ్ జడేజావైపే మొగ్గుచూపించారు. ఆయన గెలుపుకోసం నైనా తీవ్రంగా కృషిచేస్తోంది. రివాబా జడేజా రాజకీయ మూలాలున్న మహిళే. కాంగ్రెస్‌కు చెందిన హరిసింగ్ సోలంకి మేనకోడలు. 2016లో రవీంద్రజడేజాను పెళ్లాడింది. 2019 లోక్‌సభ ఎన్నికలకుముందు బిజెపిలోచేరింది. ఆమె ఆస్తుల విలువ రూ.97 కోట్లుగా వెల్లడించింది. ఇపుడు ఈమె గెలుపు జడేజాకు సైతం ప్రతిష్టాత్మకంగామారడంతో ఎన్నికల ప్రచారంలోముమ్మరంగా పాల్గొంటున్నాడు.




# ఆరెంజ్ ఆర్మీ కెప్టెన్సీ రేసులో ముగ్గురు!

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కు కొత్త కెప్టెన్ ఎవరవుతారన్నది ఇప్పటినుంచే అంచనాలు జోరందుకున్నాయి. వచ్చేనెల 23వ తేదీ మినీవేలం జరగనున్న తరుణంలో ముందుగానే కెప్టెన్సీపై ఆలోచనలు అవివేకమే అయినా సోషల్‌మీడియాలో కెప్టెన్సీపై జోరుగా కథనాలు వెల్లడవుతున్నాయి. దక్షిణాఫ్రికా ప్లేయర్ ఎయిడెడ్‌మార్‌క్రమ్, భువనేశ్వర్‌కుమార్, రాహుల్ త్రిపాఠిల పేర్లు ఎక్కువ వినిపిస్తున్నాయి. వీరిలో మార్క్‌రమ్‌పేరుపైనే ఎక్కువ ప్రచారం జరుగుతోంది.

గడచిన కొంతకాలంగా నిలకడగా ఆడుతున్న మార్‌క్రమ్‌అయితే జట్టుకు విజయాలు తీసుకురాగలడన్న అంచనాలతో ఆరెంజ్ ఆర్మీ మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఇంగ్లండ్‌ప్లేయర్ బెన్‌స్టోక్స్‌పేరుకూడా విస్తృతంగా వినవస్తోంది. ఆతడిని వేలంలో కొనుగోలుచేస్తే సన్‌రైజర్స్ కెప్టెన్సీ ఆతడికే మేనేజ్‌మెంట్ అప్పగిస్తుందని సమాచారం.

# ఫుట్‌బాల్ నయాహీరో రిచర్లిసన్!

**దోహా:** బ్రెజిల్ ఫార్వార్డ్‌ప్లేయర్ రిచర్లిసన్‌పేరు ఇపుడు ప్రపంచం మొత్తంమారుమోగుతోంది. ఇక్క ఖతర్నాక్ బైసికల్ కిక్‌తో ఆయువ ప్లేయర్ అందరి కళ్లలోపడ్డాడు. ఫుట్‌బాల్‌లో ఎబిసిడికూడా తెలియనివాళ్లుకూడా ఆతడిగురించే మాట్లాడుతున్నాడు. స్టార్‌ప్లేయర్ నెయ్‌మార్ గాయంతో జట్టుకు దూరం కావడంతో బ్రెజిల్ జట్టులోకి వచ్చిన రిచర్లిసన్ తొమ్మిదినిమిషాల వ్యవధిలోనే రెండు గోల్స్‌కొట్టి ఫుట్‌బాల్ నయాహీరోగా అవతరించాడు. ఈ రెండు గోల్స్‌లో ఆతడు కొట్టిన బౌసికల్ కిక్ అభిమానులను ఆకర్షిస్తోంది. ఈ ఒక్కగోల్‌తో రిచర్లిసన్ ఫుట్‌బాల్ దిగ్గజాలు క్రిస్టియానో రొనాల్డో లియోనల్‌మెస్సీ, నెయ్‌మార్ సరసన చేరిపోయాడు. రిచర్లిసన్ కుటుంబం గురించి ఆరాతీస్తున్నారు. బ్రెజిల్‌లోని నోవా వెనిసియా స్లమ్‌లో పుట్టిన ఆతడికి అన్నీ కష్టాలే. తండ్రి దినసరికూలీ, తల్లి చిన్న పనులుచేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటోంది. స్నేహితుల్లో ఎక్కువమంది స్మగ్లర్లు. రిచర్లిసన్‌మాత్రం తల్లికి సాయం చేసేందుకు ఐస్‌క్రీమ్‌లు చాక్లెట్లు అమ్మి, కార్లుకూడా కడిగేవాడు. తండ్రి ప్రోత్సాహంతో రిచర్లిసన్ ఫుట్‌బాల్‌వైపు వచ్చాడు. ఆతడి ఆటతీరుచూసిన ఓ వ్యాపారవేత్త మెనిరో క్లబ్‌లోచేర్పించాడు. ఆతడిని 60 మిలియన్‌పౌండ్లువెచ్చించి టొటోన్‌హామ్ దక్కించుకుంది. బ్రెజిల్ తరపున ఇప్పటివరకూ 39 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 19 గోల్స్ కొట్టాడు.





# ట్యునీషియాపై ఆస్ట్రేలియా గెలుపు

**దోహా:** ఫిఫా ఫుట్‌బాల్‌ప్రపంచకప్‌లో సంచలనప్రదర్శనలు రికార్డవుతున్నాయి. అర్జంటీనాపై సౌదీ అరేబియా గెలుపు, జర్మనీపై జపాన్‌జట్లు గెలిచి సంచలనం సృష్టించాయి. ఆస్ట్రేలియా ఫుట్‌బాల్‌జట్టుకూడా శనివారం తనకంటే బలమైన జట్టు ట్యునీషియాపై విజయం సాధించింది. గ్రూప్‌డిలోభాగంగాజరిగిన ఈమ్యాచ్‌లో ఆస్ట్రేలియా 1:0గోల్ తేడాతో ట్యునీషియాపై నెగ్గింది. గ్రూప్‌డిలో జరిగిన తొలిపోరులో ఆస్ట్రేలియా ఫ్రాన్స్‌చేతిలో ఓడింది. అయితే తాజా గెలుపుతోగ్రూప్‌డిలో ఆస్ట్రేలియా మూడు పాయింట్లతో రెండోస్థానానికి పెరిగింది. ఆట ఆరంభంలో ఆస్ట్రేలియా ప్లేయర్లు దూకుడు ప్రదర్శించారు. ఫ్రాన్స్‌పై ఆరంభంలోనే గోల్‌చేసినట్లే ఇక్కడ కూడా గోల్‌సాధించారు. 23వ నిమిషంలో లెఫ్ట్‌ఫ్లాంక్‌నుంచి గూడ్‌విన్ ఇచ్చినపాస్‌ను హెడర్‌తో గోల్‌పోస్టులోకి పంపిన మిచెల్‌డ్యూక్ ఆసీస్‌కు ఆధిక్యం తెచ్చాడు. తర్వాత ఇరుజట్లుకూడా గోల్‌కోసం పలుమార్లు ప్రయత్నించాయి. దాంతో తొలి అర్థభాగం 1:0తో ముగిసింది. రెండో అర్థభాగంలో ట్యునీషియా దూకుడు చూపించింది. పదేపదే ఆస్ట్రేలియా డీబాక్స్‌లోకి చొచ్చుకువచ్చి గోల్‌కోసం ప్రయత్నించింది. ఆసీస్ దుర్భేధ్యమైన డిఫెన్స్ ట్యునీషియా గోల్‌చేసే ఛాన్స్‌లన్నీ అడ్డుకుంది. చివరిపదినిమిషాల్లో అయితే ట్యునీషియా అటాకింగ్ ఆటతో కొనసాగింది. అదేసమయంలో ఆసీస్ పూర్తి డిఫెన్స్‌కేమొగ్గుచూపించింది. ట్యునీషియాకు కొన్నిసార్లు గోల్‌చేసే ఛాన్స్ వచ్చినా ఆసీస్ గోల్‌కీపర్ వాటిని అడ్డుకున్నాడు. రాత్రి మరో మూడు మ్యాచ్‌లున్నాయి. గ్రూప్‌సిలో పోలండ్‌తో సౌదీ అరేబియా, గ్రూప్‌డి మ్యాచ్‌లో డెన్మార్క్‌తో ఫ్రాన్స్, అర్థరాత్రి మ్యాచ్‌లో అర్జంటీనాతో మెక్సికోజట్లు తలపడనున్నాయి.

# వాణిజ్యం

# పేటిఎం దరఖాస్తు తిరస్కరించిన ఆర్‌బిఐ

**ముంబై, నవంబరు 26:** చెల్లింపు అగ్రిగేటర్‌గా పనిచేయడానికి లైసెన్స్ కోసం పేటిఎం పేమెంట్స్ సర్వీసెస్ (పిపిఎస్‌ఎల్)దరఖాస్తును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తిరస్కరించింది. పిపిఎస్‌ఎల్ తన పిఎ దరఖాస్తును 120 రోజులలోపు తిరిగి సమర్పించవలసి ఉంటుందని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఇన్వెస్ట్‌మెంట్ కోసం అవసరమైన ఆమోదం పొందడం అవసరం ఆర్‌బిఐ తన లేఖలో చేయలేదని కంపెనీ పేర్కొంది. దీనిపై పేటిఎం స్పందించింది. అవసరమైన అనుమతులను సకాలంలో స్వీకరించి, దరఖాస్తును మళ్లీ సమర్పించగలమని మేము ఆశిస్తున్నామని కంపెనీ తెలిపింది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వెబ్‌సైట్ ప్రకారం, కంపెనీకి 100 మిలియన్ కెవైసి కస్టమర్లు ఉన్నారు. ఇది ప్రతి నెలా 0.4మిలియన్ల వినియోగదారులను యాడ్ చేసుకుంటుంది. మేము 8 మిలియన్‌లకు పైగా ఫాస్ట్‌ట్యాగ్ యూనిట్‌లను జారీచేసిన అతిపెద్ద ఫాస్ట్‌ట్యాగ్ జారీదారుగా కూడా ఉన్నామని వెబ్‌సైట్ పేర్కొంది. చెల్లింపు అగ్రిగేటర్ కస్టమర్ల నుంచి చెల్లింపు సాధనాలకు ఆమోదించడం ద్వారా




వ్యాపారులు, ఇ-కామర్స్ సైట్‌లకు చెల్లింపు సేవలను అందిస్తుంది. ఇందులో భాగంగా కస్టమర్ల నుంచి వచ్చిన నిధులను పూల్ చేసి, నిర్ణీత సమయం తర్వాత వ్యాపారులకు బదలీ చేస్తారు. నగదు, చెక్కుల లావాదేవీలు, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ టచ్ పాయింట్‌ల వంటి ఏకీకృత చెల్లింపు ఎంపికలను సులభతరం చేయడంతో పాటు, వ్యాపారులకు నేరుగా బ్యాంకుతో ఖాతాలను సెటప్ చేయాల్సిన అవసరం లేకుండా బ్యాంకు బదలీలను అనుమతించడం వంటి సేవలలో ఉన్నాయి.

# సెకనుకు వెయ్యి డాలర్లు ఈ కంపెనీల రాబడులు!

**వాషింగ్టన్, నవంబరు 26:** ప్రపంచ పెద్దన్నగా కొనసాగుతున్న అమెరికాలో కంపెనీల ఆదాయం కూడా అదే స్థాయిలో ఉంది. ధనికుల సంపాదన, సామాన్యుల ఆదాయాల మధ్య వ్యత్యాసం చూస్తే ఔరా అనిపిస్తుంది. పెద్ద కంపెనీలు సెకనుకు ఎంతో సంపాదిస్తాయో తెలిస్తే నోరెళ్ల పెడతాం. అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ ఆర్థిక సాంకేతిక సంస్థ టిపాల్టీ అమెరికా కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఆపిల్, గూగుల్ ప్రతి సెకనుకు దాదాపు వెయ్యి డాలర్లు సంపాదిస్తున్నాయి. అంటే రోజుకు సుమారు 100 మిలియన్ డాలర్లకుపైగా సంపాదిస్తున్నాయి. ఇదే సమయంలో సగటు అమెరికన్ కార్మికుడు తన జీవితకాలంలో 1.7 మిలియన్ డాలర్లు సంపాదిస్తున్నట్లు అధ్యయనం వెల్లడించింది. ఐఫోన్ మేకర్ ఆపిల్ ప్రతి సెకనుకు సుమారు 1,820 డాలర్లను ఆర్జిస్తోంది. భారత్ కరెన్సీ ప్రకారం దాదాపు రూ.1.58 లక్షలు. ఈ లెక్కన కంపెనీ రోజుకు 15.7 మిలియన్ డాలర్లు అంటే రూ.1,282 కోట్ల లాభాన్ని సాదిస్తూ మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా మైక్రోసాఫ్ట్ రెండో స్థానంలో ఉంది. ఈ కంపెనీ సెకనుకు 1,404 డాలర్లు అంటే రూ.1.14 లక్షల రూపాయలు సంపాదింస్తుంది. ఇక మూడవ స్థానంలో భారతీయుడు సుందర్ పిచాయ్ నేతృత్వంలో



నడుస్తున్న గూగుల్ 1c277 డాలర్లను సంపాదిస్తోంది. దీని తర్వాత స్థానంలో ఉన్న ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా సెకనుకు 924 డాలర్లను సాధిస్తోంది. ఈ జాబితాలో టాప్-10 స్థానాల్లో ఒక్క భారతీయ కంపెనీ కూడా లేదు. అయితే ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ సెకనుకు 213. 60 డాలర్లను ఆర్జిస్తూ 40వ స్థానంలో నిలిచింది. 72వ స్థానంలో టాటాలకు చెందిన టిసిఎస్, 93వ స్థానంలో దేశీయ ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నిలవడం విశేషం.

# ట్విట్టర్ యాప్ తొలగిస్తే ఆలోచిస్తా: ఎలాన్‌మస్క్

**వాషింగ్టన్, నవంబరు 26:** ఈ మధ్యకాలంలో ఎలాన్ మస్క్ ఏదో ఒక విధంగా రోజూ వార్తల్లో నిలుస్తున్నారు. నా రూటే సెపరేటు అన్నట్లు ఆయన వ్యవహరిస్తున్నారు. ఒకరిని అనుకరించకుండా, తనదైన బాటలో ఆయన అడుగులు వేస్తుంటారు. అందుకే ప్రపంచ మేధావుల్లో ఒకడిగా ఆయనకు గుర్తింపు కూడా ఉంది. ఇటీవలే రూ.3.6 లక్షల కోట్లకు ట్విట్టర్‌ను కొనుగోలుచేసిన మస్క్ దాన్ని రైట్ ట్రాక్‌లో పెట్టే పనిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ట్విట్టర్‌లపై ఓ యూజర్ ఆసక్తికరమైన ప్రశ్న సంధించగా, మస్క్ అదే విధంగా బదులిచ్చారు. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ స్టోర్ నుంచి ట్విట్టర్ యాప్‌ను తొలగిస్తే ఏం చేస్తారు అని ఒక కస్టమర్ నుంచి మస్క్‌కు ప్రశ్న ఎదురైంది. కొత్త ఫోన్‌ను మార్కెట్ పరిచయం చేస్తారా అని అడిగారు. అలా జరగదని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. కానీ మరో ఇతరచాయిస్ లేనప్పుడు నేను ప్రత్యామ్నాయ ఫోన్‌ను తీసుకొస్తాను అని మస్క్ సమాధానమిచ్చారు. దీనికి నథింగ్ కంపెనీ వ్యవస్థాపకుడు కార్ల్ పీ స్పందించారు. మస్క్ తదుపరి ఏంచేస్తారో చూడాలన్న ఆసక్తితో ఉన్నట్లు పేర్కొన్నారు. గూగుల్, ఆపిల్ తమ యాప్ స్టోర్లలో లాంచ్ చేసే యాప్ డెవలపర్లనుంచి లోగడ 30శాతం కమీషన్ తీసుకునేవి, తర్వాత 15శాతానికి తగ్గించాయి. దీన్ని ఎలాన్‌మస్క్ గతంలో విమర్శించారు.

# స్థిరంగా బులియన్ మార్కెట్

**ముంబై, నవంబరు 26:** బులియన్ మార్కెట్లో శనివారం స్థిరత్వం కనిపించింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు, 24 క్యారెట్ల బంగారం ధరలో పెద్దగా మార్పులేవీ చోటు



చేసుకోలేదు. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.48,850గా నమోదవగా, 24 క్యారెట్ల ధర రూ.53,290గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640, ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.48,400, 24 క్యారెట్ల ధర రూ.52,800గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.48,300, 24 క్యారెట్ల ధర రూ.52,700, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640గా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.48,280, 24 క్యారెట్ల ధర రూ.52,670, నాగ్‌పూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర 52,640 రూపాయలుగా, విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర 48,250 రూపాయలు, 24 క్యారెట్ల ధర 52,640రూపాయలుగా నమోదైంది. అమరావతిలో 22 క్యారెట్ల ధర 48,250 రూపాయల, 24 క్యారెట్ల ధర 52,640 రూపాయల మేర నమోదయ్యాయి. పాట్నాలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.48,300, 24 క్యారెట్ల ధర రూ.52,700, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,300, 24 క్యారెట్ల ధర రూ.52,700లుగా నమోదయ్యాయి. జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,400, 24 క్యారెట్ల ధర రూ.52,800, విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640 మేర నమోదైంది.

# 'హెచ్‌డిఎఫ్‌సి'ల విలీనంలో పెరుగుతున్న జాప్యం




**ముంబై, నవంబరు 26:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి దేశ కార్పొరేట్ చరిత్రలో విలీనం కానున్న విషయం విదితమే. అయితే ఈ విలీనానికి మరో 8 నుంచి 10 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి హెచ్‌డిఎఫ్‌సి చైర్మన్ దీపక్ పరేఖ్ విలీనంపై ఓ ప్రకటన చేశారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన ఫ్లాగ్‌షిప్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌తో విలీనాన్ని వచ్చే యేడాది సెప్టెంబర్ నాటికి పూర్తి చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం షేర్‌హోల్డర్ల ఆమోదం కోసం హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేశాయి. ఈ సమావేశంలో విలీనంపై చర్చించారు. 2022 ఏప్రిల్ 4న విలీనం ప్రకటన రాగా ఈ రెండు కంపెనీల విలీనానికి 12 నుంచి 18 నెల సమయం పట్టొచ్చని తెలిపాయి. గత పద్ధతులు, గత ట్రెండ్‌లను పరిగణనలోకి తీసుకుంటే విలీన తేదీ ప్రకటించడానికి సుమారు 8 నుంచి 10 నెలల సమయం పడుతుందని మేము నమ్ముతున్నామని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ శశిధరన్‌జగదీశన్ చెప్పారు. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ మెరుగైన మూలధన సమృద్ధి నిష్పత్తి ద్వారా ఈ విలీనం కొత్త సంస్థ మూలధన సమృద్ధి నిష్పత్తిని 0.20నుంచి 0.30 శాతం పెంచడంలో సహాయపడుతుందని ఆయన అన్నారు. హెచ్‌డిఎఫ్‌సికి చెందిన 1.61లక్షలమంది ఉద్యోగుల జాబితాలో 3,500మందికిపైగా ఉద్యోగులు చేరుతారని, కొద్దిమంది మినహా దాదాపు హెచ్‌డిఎఫ్‌సి లోని 508 శాఖలు కూడా విలీనం కానున్నాయని తెలిపారు.

# డిసెంబర్‌లో బ్యాంకు సెలవులు

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ప్రతి నెలా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకుల సెలవులను ప్రకటిస్తుంటుంది. బ్యాంకు లావాదేవీలు జరిపే వినియోగదారులు ముందస్తుగా సెలవులను గమనించి ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు సెలవులను గమనించి ముందస్తు ప్లాన్ చేసుకోవడం ద్వారా మీ సమయం వృధా కాకుండా ఉంటుంది. వచ్చే నెల డిసెంబర్‌లో 13 రోజుల పాటు బ్యాంకులు మూసి ఉండనున్నాయి. బ్యాంకులు మూసి ఉన్నా ఆన్‌లైన్ సర్వీసు కొనసాగుతోంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, యుపిఐద్వారా చేసే పని సులభంగా చేయవచ్చు. 4 ఆదివారాలు కాకుండా, డిసెంబర్‌లో వచ్చే సెలవుల్లో రెండవ, నాలుగవ శనివారాలు కూడా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంకు ప్రతి నెలా బ్యాంకుల సెలవులు జాబితాను విడుదల చేస్తుంటుంది. డిసెంబరు 3 శనివారం సెయింట్ జేవియర్స్ ఫీస్ట్, గోవాలో బ్యాంకు మూసివేత. డిసెంబర్ 4 ఆదివారం. డిసెంబరు 10 రెండో శనివారం దేశ వ్యాప్తంగా బ్యాంకులు మూసి ఉంటాయి. డిసెంబరు 12 సోమవారం పా-టాగన్ నెంగ్మింజ సంగం, మేఘాలయలో సెలవు. డిసెంబరు 18 ఆదివారం. డిసెంబర్ 19 సోమవారం గోవా విమోచన దినం, గోవాలో బ్యాంకులు బంద్. డిసెంబరు 24 నాలుగవ శనివారం దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసి ఉంటాయి. డిసెంబర్ 25 ఆదివారం. డిసెంబరు 26 సోమవారం క్రిస్మస్, లాసంగ్, నమ్సంగ్-మిజోరం, సిక్కిం, మేఘాలయలో సెలవు. డిసెంబరు 29 గురువారం గురు గోవింద్ సింగ్ జి పుట్టిన రోజు ఛండిగఢ్‌లో బ్యాంకు మూసివేత. డిసెంబరు 30 శుక్రవారం యు కియాంగ్ నంగ్వా మేఘాలయలో సెలవు. డిసెంబరు 31 శనివారం నూతన సంవత్సర వేడుకలు మిజోరంలో సెలవు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.